# డిగ్రీ ప్రవేశాలు ఇక ఆన్‌లైన్‌లో

- వచ్చే విద్యాసంవత్సరం నుంచి...
- రాష్ట్రస్థాయిలో నాణ్యత అంచనా విభాగం
- విశ్వవిద్యాలయాల్లో డాటా కేంద్రాలు
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి

ఈనాడు – అమరావతి

వచ్చే ఏడాది నుంచి డిగ్రీ కళాశాలల ప్రవేశాలను ఆన్‌లైన్ చేయనున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలకే ఆన్‌లైన్‌లో ప్రవేశాలు జరుగుతుండగా ఇకపై ప్రైవేటుకూ వర్తింప చేయనున్నారు. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశాలు ఆశించే విద్యార్థులు నేరుగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని చెప్పారు. ఉన్నత విద్యామండలి అనుమతి ఉన్న, విశ్వవిద్యాలయం అనుబంధ గుర్తింపు పొందిన కళాశాలల జాబితాలు, పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో ఉంటాయని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మూడేళ్లుగా అనుబంధ గుర్తింపు లేని వాటికి నోటీసులు జారీ చేశామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్లు లక్ష్మమ్మ, రామమోహన్‌రావు

### ఇతర ముఖ్యాంశాలు...

- ★ ప్రతిభ, హాజరు ఆధారంగా బోధన రుసుముల చెల్లింపుపై ప్రతిపాదన.
- ★ రాష్ట్రంలోని మొత్తం కళాశాలలు, వాటిలోని విద్యార్థులు, అధ్యాపకుల వివరాలతో ప్రత్యేక పోర్టల్ రూపకల్పన.
- ★ విశ్వవిద్యాలయాల్లో డాటా కేంద్రాల ఏర్పాటు. వాటి పరిధిలోని కళాశాలల పూర్తి వివరాల నమోదు.
- ★ రాష్ట్రస్థాయిలో నాణ్యత అంచనా విభాగం ఏర్పాటు. విద్యార్థుల అభిప్రాయాలు, ఆన్‌లైన్ సమాచార సేకరణతో నాణ్యత ప్రమాణాల అంచనా.
- ★ విద్యా సంస్కరణలకు నియమించిన బాలకృష్ణన్ కమిటీ సూచనలకు అనుగుణంగా నిర్ణయాలు. 25 శాతంలోపు ప్రవేశాలున్న కళాశాలలపై చర్యలు.
- ★ డిగ్రీలో చేరుతున్న వారిలో 40 శాతం మంది చివరి ఏడాది పరీక్షలు రాయడం లేదు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి.
- ★ ఇంజినీరింగ్ కోర్సును ఐదేళ్లు చేసే అంశంపై ఏఐసీటీఈకి లేఖ.
- ★ నాలుగేళ్ల డిగ్రీలో ఆరో సెమిస్టర్‌లో నైపుణ్య సర్టిఫికెట్లు. చివరిఏడాది మొత్తం అప్రెంటిస్‌షిప్.
- ★ అన్ని కళాశాలలకు తప్పనిసరిగా న్యాక్ అక్రెడిటేషన్.
- ★ ఒంగోలులోని ప్రకాశం పంతులు విశ్వవిద్యాలయం, విజయనగరంలోని గురజాడ అప్పారావు వర్సిటీలను దూరవిద్య, ఉపాధ్యాయ విద్య వర్సిటీలుగా మార్పుపై ప్రతిపాదన.

# ప్రభుత్వ ఆధీనంలోకి ఎయిడెడ్ కళాశాలలు?

- పరిశీలిస్తున్న అధికారులు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలను ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వానికి అప్పగించేందుకు అనుకూలంగా ఉన్నారో లేదో తెలపాలంటూ కళాశాలలను కోరింది. రాజమహేంద్రవరం, కాకినాడ, పార్వతీపురంలోని కళాశాలలు ప్రభుత్వానికి అప్పగించేందుకు అంగీకరించగా అమలాపురం, అనకాపల్లిలోని ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. మిగతా వాటి నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదు. దీంతో విద్యా చట్టంలోని కొన్ని సెక్షన్ల ఆధారంగా వాటిని స్వాధీనం చేసుకునేందుకు ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

### ఇదీ పరిస్థితి..

రాష్ట్ర వ్యాప్తంగా 130 వరకు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఉండగా.. వీటిలో మైనార్టీ ఎయిడెడ్ కళాశాలలు 10 వరకు ఉన్నాయి. దాదాపు 40 కళాశాలల్లో 50 శాతంలోపు ప్రవేశాలున్నాయి. ఎయిడెడ్‌లో దాదాపు 10 ఏళ్లుగా అధ్యాపకుల నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారు. కొన్ని ఎయిడెడ్ కళాశాలలు అధ్యాపకుల సమస్య కారణంగా ఎయిడెడ్‌లోనే అన్ ఎయిడెడ్ తరగతులను ప్రారంభించాయి. కొన్ని చోట్ల విద్యార్థులు లేక పోవడంతో అధ్యాపకులను ప్రభుత్వ కళాశాలలకు బదిలీలు చేశారు. ఎయిడెడ్ కళాశాలలకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) నిధులను ఇస్తోంది. వీటితో చాలా చోట్ల విద్యార్థులకు మౌలికసదుపాయాలు కల్పించారు.

ఈనాడు 02-01-2021

# University development a continuous process: AKNU V-C

HANS NEWS SERVICE

Rajamahendravaram: Adikavi Nannaya University (AKNU) Vice-chancellor Prof P Suresh Varma has said that the University will be developed on all fronts during this year also including the post-graduation centres at Kakinada and Tadepalligudem.

Participating in the New Year Day celebrations held at the Campus here on Wednesday, he said the students as well as faculty, should take a resolution during this year to strengthen the university. Coordination is very important among faculty members for the smooth functioning of the university. It is the duty of students and staff to uphold the values of the university and affiliated college managements were directed to follow the guidelines of the university, he said.

Dr K Subba Rao, Dr N Nooka Ratna, S Linga Reddy and others were present on the occasion.



Adikavi Nannaya University V-C Prof P Suresh Varma and Registrar Prof S Teki releasing the new year calendar on the campus in Rajamahendravaram on Wednesday

THE HANS INDIA 2-1-2020

# నూతనోత్సాహంతో వర్సిటీని అభివృద్ధిచేద్దాం

నన్నయ వైస్-ఛాన్సలర్ ఆచార్య సురేష్ వర్మ

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 1: ఉభయ గోదావరి జిల్లాలకు విద్యా ప్రదాయినిగా వున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని నూతన ఉత్సాహంతో అభివృద్ధి చేద్దామని వీసీ ఆచార్య పి సురేష్ వర్మ అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. విశ్వవిద్యాలయం కేలండర్, డైరీలను వీసీ సురేష్ వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని డిగ్రీ, పీజీ కళాశాలలకు, కాకినాడ, తాడేపల్లిగూడెంలో ఉన్న నన్నయ క్యాంపస్ సిబ్బందికి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఉత్సాహంతో విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని వీసీ కోరారు. నూతన ఆలోచనలను ఆచరణలోకి తెచ్చి అభివృద్ధి పరుస్తామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ టేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు డా.పి మట్టారెడ్డి, డా. ఎన్ నూకరత్నం, డా.కె సుబ్బారావు, ఎస్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య సురేష్ వర్మ

ఆంధ్రభూమి తూర్పు గోదావరి

2-1-2020



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య సురేష్‌వర్మ, తదితరులు

# సమష్టి కృషితోనే వర్సిటీ అభివృద్ధి

'నన్నయ' వీసీ సురేష్‌వర్మ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అన్ని విభాగాలవారు సమష్టిగా కృషి చేయాలని వర్సిటీ వీసీ పి.సురేష్‌వర్మ కోరారు. విశ్వవిద్యాలయంలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగంగా అనేక నూతన ఆలోచనలు ఉన్నాయని, వాటిని ఆచరణలోకి తీసుకొస్తామన్నారు. రిజిస్ట్రార్ ఎస్.టేకి, అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు 2-1-2020

## 'నన్నయ' యూత్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

ఉపకులపతి సురేష్‌వర్మ



ఈనాడు 3-1-2020

## నన్నయలో యూత్ ఫెస్టివల్

- వీసీ ఆచార్య సురేష్ వర్మ



ఆంధ్రభూమి తూర్పు గోదావరి

3-1-2020

## యువజనోత్సవాలను జయప్రదం చేయండి

'నన్నయ' ఉపకులపతి సురేష్‌వర్మ



ఆంధ్రజ్యోతి 3-1-2020

## 31 నుంచి 'నన్నయ'లో యూత్ ఫెస్టివల్

ప్రజాశక్తి-రాజమండ్రి సిటీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియట్ యూత్ ఫెస్టివల్ జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య పి.సురేష్ వర్మ తెలిపారు. [illegible] 9912662600 [illegible] 8639161214 [illegible]

ప్రజాశక్తి తూర్పుగోదావరి

3-1-2020



Adikavi Nannaya University V-C Prof P Suresh Varma along with Registrar Prof S Teki and others releasing the youth festival wall poster in Rajamahendravaram on Thursday

## AKNU to hold two-day youth fest from Jan 31

HANS NEWS SERVICE

Rajamahendravaram: A two day youth festival of Adikavi Nannaya University (AKNU) will be held on January 31 and February 1 in the campus.

Speaking to the media here on Thursday, Vice-chancellor Prof P Suresh Varma said that competitions would be held in solo and group dance, classical music, folk and tribal dances. He said that all the students of AKNU and its affiliated colleges in the twin Godavari districts were eligible to participate in the two-day festival. The festivals help to tap the hidden talents of the students, he added. Participating in such cultural activities would boost the self-confidence of the students which would, in turn, lead to an all-round development of their personalities.

In this connection, principals of all affiliated colleges were directed to participate in the programme, he added. He said that students should also take interest in sports, apart from academic activities.

Registrar Prof S Teki is the chairman and Prof K Sri Ramesh is secretary for the two-day youth festival.

THE HANS INDIA

3-1-2020

### 31 'నన్నయ'లో యూత్ ఫెస్టివల్

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 31వ తేదీ నుంచి ఇంటర్ కాలేజియట్ యూత్ ఫెస్టివల్ ప్రారంభం కానుంది. రెండు రోజులపాటు జరిగే ఈ యూత్ ఫెస్టివల్‌కి పోస్టర్‌ని వీసీ డాక్టర్ సురేష్‌వర్మ గురువారం ఆవిష్కరించారు. దీనికి ఛైర్మన్‌గా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, కార్యదర్శిగా ఎస్. ఉదయ్ భాస్కర్‌లు వ్యవహరించనున్నారు. వివిధ రకాల [illegible] సంగీతం, జానపదం సాహిత్యాలతోపాటు డ్యాన్సు పోటీలు నిర్వహించనున్నారు.

సాక్షి 24|7 తూర్పుగోదావరి

3-1-2020

## 11న 'నన్నయ'లో అలుమ్ని సమావేశం

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఆదికవి నన్నయ యూనివర్సిటీలో తొలి సారిగా ఈనెల 11న అలుమ్ని (పూర్వ విద్యార్థుల) సమావేశాన్ని నిర్వహించను న్నారు. ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానాలు పంపిస్తున్నామని వీసీ ఆచార్య డి.సురేష్ వర్మ శనివారం తెలిపారు. యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. టేకితో కలిసి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2006లో యూనివర్సిటీ ఏర్పడితే 2008లో మొదటి బ్యాచ్‌గా పీజీ విద్యార్థులు బయటకు వెళ్లారన్నారు. ఈ విధంగా ఇంత వరకు విద్యను పూర్తి చేసి, బయట వెళ్లిన విద్యార్థులు చాలా మంది రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాలలో కూడా ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. అలుమ్ని కో ఆర్డినేటర్లుగా డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ కమల కుమారి తదితరులను నియమించినట్లు వీసీ తెలిపారు.

సాక్షి 24|7 తూర్పుగోదావరి

5-1-2020

## 11న నన్నయ పూర్వ విద్యార్థుల సమావేశం

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 4: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తొలి అలుమ్ని సమావేశం ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్న నన్నయ విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వీసీ ఆచార్య పి సురేష్ వర్మ తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం వీసీ ఆచార్య పి సురేష్ వర్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 2006లో ప్రారంభమైందని, 2008లో పీజీ పూర్తిచేసుకుని తొలిసారిగా విద్యార్థులు బయటకు వెళ్లారన్నారు. 2008 నుంచి 2019 విద్యా సంవత్సరం వరకు విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తిచేసుకుని వెళ్లినవారంతా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులేనన్నారు. ఏపీతోపాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నన్నయ పూర్వపు విద్యార్థులు ఆయా సంస్థల్లో పనిచేస్తున్నారని చెప్పారు. వారందరూ ఈ పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. నన్నయ పూర్వ విద్యార్థులు ఇపుడు విశ్వవిద్యాలయ అభివృద్ధిని చూసి చాలా సంతోషిస్తారని చెప్పారు. చదువు



విలేఖరులతో మాట్లాడుతున్న వీసీ సురేష్ వర్మ, చిత్రంలో రిజిస్ట్రార్ ఎస్ టేకి

లమ్మ చెట్టు నీడకు రావాలనే ఆశ ప్రతీ విద్యార్థికి ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ అలుమ్ని కో ఆర్డినేటర్లుగా డా. డి జ్యోతిర్మయి, డా. ఎం కమలకుమారిలను నియమించామన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో ఆయా విభాగాల అధ్యాపకులతో పూర్వ విద్యార్థులకు ఇప్పటికే సమాచారం అందించామన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

ఆంధ్రభూమి తూర్పు గోదావరి

5-1-2020

## 11న 'నన్నయ' అలుమ్ని సమావేశం

దివాన్‌చెరువు, జనవరి 4: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తొలి అలుమ్ని సమావేశం 11న నిర్వహిస్తున్నామని నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.సురేష్‌వర్మ తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వెయ్యి మంది పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి హాజరు కావచ్చుని భావిస్తున్నామన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి 12 వరకూ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. విశ్వవిద్యాలయ అలుమ్ని కోఆర్డినేటర్లుగా డి.జ్యోతిర్మయి, ఎం.కమల కుమారిలను నియమించామన్నారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించాలని కోరారు. సమావేశంలో నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపకులపతి

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

5-1-2020

## 11న 'నన్నయ'లో ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తొలి అలుమ్ని సమావేశాన్ని ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నామని శనివారం వర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీసీ ఆచార్య పి.సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వం విశ్వవిద్యాలయానికి వీసీగా పనిచేసిన వారు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర అన్ని రాష్ట్రాల్లో ఉన్న వర్సిటీ విద్యార్థులను పాల్గొనవల్సిందిగా ఆయన ఆహ్వానించారు. ఈ అలుమ్నిని వర్సిటీలో ఏర్పాటు చేసిన తొలి సమావేశం అని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం 2006లో ప్రారంభం అయ్యి 2008లో తొలి పీజీ కోర్సుతో విద్యార్థులు బయటకు వెళ్లరని తెలిపారు. 2008 నుండి 2019 విద్యా సంవత్సరం వరకూ వర్సిటీలో విద్యాభ్యాసం చేసిన వారందరూ పూర్వ విద్యార్థులేనని తెలిపారు. ఈ విద్యార్థులందరూ పూర్వవిద్యార్థి సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆకాంక్షించారు. చదువులయ్య చెట్టునీడకు రావాలనే ఆశ ప్రతీ ఒక్కరిలో ఉంటుంది కాబట్టి ఈ కార్యక్రమన్ని ఏర్పాటు చేసినట్లు వీసీ తెలిపారు. అలుమ్ని కో ఆర్డినేటర్లుగా డాక్టర్ డి.జ్యోతిర్మయి, డాక్టర్ ఎం.కమలకుమారి లను నియమించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మరింత సమాచారం కోసం www.aknu.edu.inను సంప్రదించాలని సూచించారు.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

5-1-2020



# నన్నయలో ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 4: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయం ఉమెన్ సెల్, డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య సురేష్ వర్మ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మగ్గం వర్క్ శిక్షణ నిమిత్తం వచ్చిన మహిళలకు మగ్గం వర్క్ పరికరాలను వీసీ అందజేశారు. వీసీ మాట్లాడుతూ డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ విశ్వవిద్యాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించడానికి సహకరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యతోపాటు ఏదో రంగంలో నైపుణ్యాన్ని సముపార్జించుకోవాలని, మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఉమెన్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె సూకరత్నం మాట్లాడుతూ ఈ మగ్గం వర్క్ ఉచిత శిక్షణా కార్యక్రమంలో ప్రస్తుతం రెండు బ్యాచ్‌లను ప్రారంభించామని, మంద మంది చేరారన్నారు. వీరికి 12 లేక 18 శిక్షణా తరగతులు నిర్వహించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. పీజీ తరగతుల వారికి క్లాసులు పోకుండా ఉండే విధంగా శని, ఆదివారాల్లో శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ టేకి, ప్రముఖ న్యాయవాది పి ఉమామహేశ్వరి, డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ ఎస్ వెంకటేశ్వరరావు, సభ్యులు నాగేశ్వరరావు, వీరాస్వామి, ఉమెన్ సెల్ సభ్యులు డాక్టర్ వి పెర్సిస్, డాక్టర్ ఎస్ సజనా రాజ్, డాక్టర్ పి ఉమామహేశ్వరి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె రమణేశ్వరి, సీడీసీ డీన్ డాక్టర్ ఎం కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు మగ్గం వర్క్ పరికరాలను అందజేస్తున్న వీసీ వర్మ

ఆంధ్రభూమి తూర్పు గోదావరి 5-1-2020



# 'నన్నయ' సెలవులను అన్ని ప్రైవేట్ కళాశాలలు పాటించాలి

దివాన్‌చెరువు, జనవరి 4: నన్నయ విశ్వ విద్యాలయం క్యాలెండర్‌లో పేర్కొన్న ప్రభుత్వ సెలవ దినాలను అన్ని ప్రైవేట్ కళాశాలలు ఖచ్చితంగా పాటించాలని ప్రైవేట్ టీచర్, లెక్చరర్స్ యూనియన్‌లోని నన్నయ యూనివర్శిటీ డిగ్రీ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు ఎస్.అనిల్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి ఎంఎ రాజకుమార్ విజ్ఞప్తి చేశారు. నన్నయ విశ్వ విద్యాలయంలో శనివారం వారు మాట్లాడారు. నన్నయ క్యాలెండర్‌లోని సెలవులను కొన్ని ప్రైవేట్ కళాశాలలు సక్రమంగా పాటించడం లేదని ఆరోపించారు. ఇటీవల క్రిస్మస్‌కు నన్నయ విశ్వవిద్యాలయం క్యాలెండర్‌లో మూడు రోజులు సెలవు ప్రకటించగా కొన్ని ప్రైవేట్ కళాశాలలు సెలవు రోజుల్లో యధావిధిగా తరగతులు నిర్వహించారని ఆరోపించారు. సంక్రాంతి సందర్భంగా విశ్వ విద్యాలయం కళాశాలలకు ఈనెల 11 నుంచి 18 వరకూ ఇవ్వనున్న సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వారన్నారు. ఈ విషయమై నన్నయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ టేకిని కలిసి లేఖ ఇచ్చామని దానిని సీడీసీకి పంపుతామన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు వై.వీరాస్వామి, కన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నన్నయ యూనివర్శిటీ డిగ్రీ లెక్చరర్ల సంఘం నాయకులు

ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి 5-1-2020

## డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - రాజానగరం

ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న డిగ్రీ మొదటి సెమిస్టర్, ప్రొఫెషనల్ కోర్సుల మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదల చేశామని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డి తెలిపారు. డిగ్రీలో బిఎ, బికామ్, బిఎస్సీ, వాటి అనుబంధ కోర్సులు, బిబిఎ, బిసిఎ కోర్సులకు సంబంధించి మొత్తం 33,404 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. వీరిలో 17,288 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణతా శాతం 51.75గా ఉందన్నారు. అలాగే ప్రొఫెషనల్ కోర్సుల మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశామన్నారు. బి.ఇడిలో 1,587 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1,306 మంది ఉత్తీర్ణులైయ్యారని, ఉత్తీర్ణత శాతం 82.29గా నమోదైందన్నారు. బిపిఇడిలో 210 మంది విద్యార్థులకు 174 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఉత్తీర్ణత శాతం 82.86గా ఉందన్నారు. డిపిఇడిలో 182 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 158 మంది ఉత్తీర్ణులైయ్యారని ఉత్తీర్ణతా శాతం 86.81గా ఉందని చెప్పారు. పరీక్ష ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
9-1-2020

## ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 8: ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న డిగ్రీ మొదటి సెమిస్టర్, ప్రొఫెసనల్ కోర్సుల మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్టు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ లింగారెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయంలో బుధవారం ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, అనుబంధ కోర్సులు, బీబీఏ, బీసీఏ కోర్సులకు సంబంధించి 33404 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 17288 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణతా శాతం 51.75గా వుందని చెప్పారు. అలాగే ప్రొఫెషనల్ కోర్సుల మూడవ సెమిస్టర్‌లో బీఈడీలో 1587 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1306 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణతా శాతం 82.28గా వుందన్నారు. బీపీఈడీలో 210 మందికి 174 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణతా శాతం 82.88గా వుందన్నారు. డీపీఈడీలో 182 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 158 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణతా శాతం 86.81గా వుందని చెప్పారు. పరీక్షా ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచినట్టు తెలియజేశారు.

### బంద్ విఫలం

కోరుకొండ, జనవరి 8: దేశ వ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక బంద్ కోరుకొండలో విఫలమైంది. బంద్ ప్రభావం ఏ మాత్రం కానరాలేదు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పెట్రోలు బంకులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు యధావిధిగా నడిచాయి. ఆర్టీసీ బస్సులు యధావిధిగా నడిపారు. బంద్‌లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మిడ్డేమీల్ వర్కర్లు మాత్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

ఆంధ్రభూమి
తూర్పు గోదావరి
9-1-2020

## డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సు ఫలితాలు విడుదల

రాజారాజనరేంద్రనగర్ (రాజానగరం): ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి సంవత్సర సెమిస్టర్, ప్రొఫెషనల్ కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బుధవారం సాయంత్రం విడుదల చేశారు. డిగ్రీలోని బీఏ, బీకాం, బీఎస్సీ, వాటి అనుబంధ కోర్సులు బీబీఏ, బీసీఏ కోర్సులకు సంబంధించిన పరీక్ష ఫలితాల వివరాలను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డి విలేకరులకు తెలియజేశారు. ఈ పరీక్షలకు 33,404 మంది విద్యార్థులు హాజరుకాగా 17,288 మంది (51.75 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అలాగే ప్రొఫెషనల్ కోర్సులు మూడో సెమిస్టర్‌లో బీఈడీలో 1,587 మందికి 1,306 మంది (82.29 శాతం), బీపీఈడీలో 210 మందికి 174 మంది (82.86 శాతం), డీపీఈడీలో 182 మందికి 158 మంది (86.81 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

సాక్షి 24|7
తూర్పు గోదావరి
9-1-2020

ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి



కాకినాడ రూరల్ అచ్చంపేట ఏయూలోని అక్నూ క్యాంపస్‌లో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గీత, నన్నయ రెక్టార్ సురేష్‌వర్మ, విద్యార్థులు

THE HANS INDIA

10.01.2020



Adikavi Nannaya University new Vice-Chancellor Prof Mokka Jagannadha Rao

## Prof Mokka appointed V-C of AKNU

HANS NEWS SERVICE

Rajamahendravaram: Prof Mokka Jagannadha Rao of Andhra University (AU) was appointed as vice-chancellor of Adikavi Nannaya University (AKNU). He is the head of the Geology Department and also acted as the Dean of Foreign Relation Affairs and director of Data Studies Institute and Information Management Centre of Andhra University.

In the year 2017, he bagged the Scientist of the Year award from National Environmental Science Academy and he acted as guide for 17 Ph D scholars. He will assume charge shortly as V-C.

The government appointed a regular Vice-chancellor after 13 months of the retirement of Prof Murru Muthyala Naidu and during this period as many as three professors acted as in-charge vice-chancellors.

... and not to waste time in the hostel as their parents want to see them in good positions.

Later, he said that necessary funds also be allotted for the construction ...



MP Margani Bharat Ram and ONGC Rajamahendravam Asset manager RP Patil distributing blankets to the inmates of SC Girls Hostel in Rajamahendravaram on Thursday

... rest of Naidu here on Thursday, the duo said the arrest was against to the rules and YSRCP government was afraid of Chandrababu Naidu.

The police accorded permission for bus yatra and later obstructed them, Amravathi. Unfortunately, Chief Minister Y S Jaganmohan Reddy shattered their dreams, they lamented.

TDP leaders K Navaeen Kumar, K Satish and many others were present on the occasion.



TDP leader Ganni Krishna speaking at the dharna held at Gokavaram Bus Station in Rajamahendravaram on Thursday


నన్నయ కొత్త వీసీ నేడు బాధ్యతల స్వీకరణ

ఆంధ్రభూమి తూర్పు గోదావరి

10-1-2020


నేడు నన్నయ్య నూతన ఉపకులపతి బాధ్యతలు

ప్రజాశక్తి తూర్పుగోదావరి

10-1-2020


నేడు నన్నయ వీసి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం

10-1-2020


'నన్నయ' వీసీ నేడు బాధ్యతల స్వీకరణ

సాక్షి 24 7 10-1-2020


'నన్నయ' వీసీగా నేడు జగన్నాథరావు బాధ్యతల స్వీకరణ

ఆంధ్రజ్యోతి

10-1-2020

ఈనాడు 10-1-2020

# సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



సంబరాల్లో పాల్గొన్న ఎంపీ వంగా గీత, రెక్టార్ ప్రొఫెసర్ సురేష్‌వర్మ, ప్రత్యేకాధికారిణి ఆచార్య ప్రశాంతిశ్రీ తదితరులు

- 'నన్నయ' కాకినాడ పీజీ క్యాంపస్‌లో భోగిమంటలు
- సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల హల్‌చల్

కాకినాడ గ్రామీణం (సర్పవరం జంక్షన్), న్యూస్‌టుడే: నిరంతరం జ్ఞాన సరస్వతీదేవి ఒడిలో చదువులు కొనసాగించే ఆ ప్రాంగణమంతా ఒక్కసారి సందడిగా మారింది. ఎప్పుడూ ఏకరూప దుస్తుల్లో కనిపించే విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి కనువిందు చేశారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు, అధ్యాపకులనే తేడా లేకుండా అందరూ ఆడుతూ, పాడుతూ గడిపారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ముందస్తు సంక్రాంతి సంబరాలకు కాకినాడ గ్రామీణం తిమ్మాపురంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మల్లాడి సత్యలింగ నాయకర్ కాకినాడ పీజీ క్యాంపస్ వేదికైంది. ఈ వేడుకలకు క్యాంపస్ ప్రత్యేకాధికారిణి ఆచార్య ప్రశాంతిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ వంగా గీత, విశ్వవిద్యాలయం రెక్టార్ సురేష్‌వర్మలు హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ పీజీ క్యాంపస్‌లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి కురసాల కన్నబాబుతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని ఆమె పేర్కొన్నారు. రెక్టార్ సురేష్‌వర్మ మాట్లాడుతూ విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా పాల్గొనడం నయనానందకరంగా ఉందన్నారు. ప్రాంగణమంతా విద్యార్థినులు రంగవల్లులతో తీర్చిదిద్దారు. సంప్రదాయ పిండివంటలతో సహపంక్తి భోజనాలు చేశారు. విద్యార్థులకు స్వయంగా భోజనాలు వడ్డించడంతో పాటు ఎంపీ వంగా గీత భోగిమంట

ఈనాడు 10-1-2020

## 'నన్నయ' పూర్వ విద్యార్థుల సమ్మేళనం వాయిదా

### రిజిస్ట్రార్ ఆచార్య టేకి

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 11న జరగాల్సిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని(అలుమ్ని) కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో అలుమ్ని తేదీని ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులంతా ఈ మార్పును గమనించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సమావేశం వాయిదా సమాచారాన్ని అందరికీ చేరవేశామన్నారు. ఆయా విభాగాల వారీగా పూర్వ విద్యార్థులందరికీ సంక్షిప్త సందేశాల ద్వారా సమాచారం అందించామన్నారు.

## గవర్నర్‌ను కలిసిన నన్నయ్య ఉపకులపతి



రాజానగరం జనవరి 20, ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీన జరగనున్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్‌ను ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆహ్వాన పత్రిక అందజేశారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కోరారు. తొలిసారిగా విశ్వవిద్యాలయానికి గవర్నర్ రానున్నారని ఉపకులపతి తెలిపారు.

వార్త 21-1-2020

## గవర్నర్‌ను కలిసిన నన్నయ ఉపకులపతి



గవర్నర్‌కు మొక్క అందిస్తున్న ఉపకులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 20: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సోమవారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను కలిశారు. గవర్నర్ కార్యాలయంలో వీసీ కలిసి నన్నయ విశ్వ విద్యాలయంలో ఈనెల 24న జరగనున్న స్నాతకోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నన్నయ విశ్వ విద్యాలయానికి గవర్నర్ తొలిసారిగా వస్తున్నారన్నారు. ఈనెల 24న జరిగే స్నాతకోత్సవంలో గవర్నర్ పట్టాలు, పతకాలను అందజేస్తారన్నారు. ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఛాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డి హాజరై ప్రసంగిస్తారన్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి
21-1-2020

## 'నన్నయ' స్నాతకోత్సవానికి ఆహ్వానం



గవర్నర్‌ను స్నాతకోత్సవానికి ఆహ్వానిస్తున్న నన్నయ వీసీ జగన్నాథరావు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నారు. దీనికి హాజరు కావాలని కోరుతూ సోమవారం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు ఆహ్వాన పత్రికను వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు అందించారు. అమరావతిలో గవర్నర్‌ను ఆయన స్వయంగా కలిశారు. ఈ మేరకు గవర్నర్ తొలిసారిగా విశ్వవిద్యాలయానికి రానున్నారని వీసీ తెలిపారు. అలాగే రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఛాన్సలర్, పాలకమండలి చైర్మన్ ఆచార్య కేసీ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. వీసీ వెంట రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి ఉన్నారు.

సాక్షి 24|7 తూర్పుగోదావరి 21-1-2020

The Indian EXPRESS

HIGHER EDUCATION 23.01.2020

# APSCHE workshop on NAAC accreditation at Nagarjuna varsity today

EXPRESS NEWS SERVICE
@ Vijayawada

THE Andhra Pradesh State Council of Higher Education (APSCHE) will organise a workshop on 'quality assurance and role of IQAC in promoting quality and preparation for NAAC accreditation' at Acharya Nagarjuna University (ANU) in Guntur on Thursday.

Disclosing the details to the media at Tadepalli on Wednesday, APSCHE Vice-Chairman K Rama Mohana Rao said out of the 2,443 affiliated colleges in the State, only 254 colleges -- a meagre 10.5 per cent, have got NAAC accreditation. Out of the 15 universities in the State, nine got NAAC accreditation. Four universities got 'A' and A+ grading and others were graded B and B+. "We are planning to get NAAC accreditation for all universities and colleges in the State within five years," he said.

Rao said the quality of higher education is one of the key concerns. The workshop aims at enlightening the colleges and universities on the importance of getting NAAC accreditation so as to receive funding from Central agencies such as Rashtriya Uchchatar Shiksha Abhiyan (RUSA), which has sanctioned ₹850 crore in two phases so far for improving infrastructure of higher educational institutions in the State. Dr BR Ambedkar University in Srikakulam and Vikrama Simhapuri University in Nellore have secured UGC 12 (B) Grade recently.

> We are planning to get NAAC accreditation for all universities and colleges in the State within five years
>
> K Rama Mohana Rao, APSCHE Vice-Chairman

The APSCHE Vice-Chairman said Jawaharlal Nehru Technological University Kakinada organised a similar workshop for all its affiliated colleges in November last year. The APSCHE, in association with ANU, is organising the workshop. An interactive session on 'Higher education quality, skills and opportunities' will be organised at AC College in Guntur as part of the workshop.

APSCHE Chairman K Hemachandra Reddy will participate in the interactive session as a chief guest, he added.

ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి

# రేపు 'నన్నయ' స్నాతకోత్సవం

గవర్నర్ రాక
ఏర్పాట్లు పరిశీలించిన వీసీ



స్నాతకోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, జనవరి 22: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం పరిశీలించారు. ఎన్టీ ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి వీసీ మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు జరిగే స్నాతకోత్సవానికి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హాజరై పట్టాలు, పతకాలను అందజేస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్‌నాలెడ్జ్ టెక్నాలజీ ఛాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డి హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వ విద్యాలయం పరిధిలోని పీజీ, పీజీ డిప్లమో, యూజీ వృత్తి కోర్సులకు సంబంధించి 2018, 2019 విద్యా సంవత్సరాలకు చెందిన విద్యార్థులు ఈ స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. 587 మంది విద్యార్థులకు పట్టాలు, ఎనిమిదిమందికి స్వర్ణపతకాలు, ఆరుగురికి పీహెచ్‌డీలు ప్రదానం చేస్తారని ఆయన తెలిపారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ నన్నయ విశ్వ విద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరచిన సూచనలను పాటించి హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు యూనివర్శిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని వీసీ సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ కె.శ్రీరమేష్, కె.రమణేశ్వరి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, డీన్‌లు వై.శ్రీనివాసరావు, ఏ.మట్టారెడ్డి, ఎం.కమలకుమారి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సమష్టి కృషితో.. అభివృద్ధి పథాన**



23-1-2020

సాక్షి 24|7
తూర్పుగోదావరి





# సమష్టి కృషితో.. అభివృద్ధి పథాన



గవర్నర్ రాకకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

- జిల్లాలో 400 అనుబంధ కళాశాలలు రెండు పీజీ సెంటర్లు..
- సుమారు 1.5 లక్షల మంది విద్యార్థులు
- రూ.10 కోట్లతో కన్వెన్షన్ భవనం
- వివిధ విద్యా సంస్థలతో 40 వరకూ ఎంఓయూలు
- దినదిన ప్రవర్ధమానంగా నన్నయ వర్సిటీ
- రేపు స్నాతకోత్సవం

రాజమహేంద్రవరం (రాజానగరం): ...

## ఐదు జిల్లాలకు విస్తరించిన 'నన్నయ' విద్యాకుసుమాలు..

## చిట్టడవి నుంచి ప్రారంభమై..

## స్నాతకోత్సవానికి రానున్న గవర్నర్

రాజమహేంద్రవరం (రాజానగరం): ...

## 'నాక్' సాధించాలి





ఇంజినీరింగ్, ఆర్ట్స్ కాలేజీ భవనాలు

సాక్షి 24|7
తూర్పుగోదావరి

24.01.2020

## స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం

- నేడు 'నన్నయ' కాన్వొకేషన్
- హాజరు కానున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

స్నాతకోత్సవ వివరాలను సబ్ కలెక్టర్ మహేష్‌కుమార్‌కు వివరిస్తున్న వీసీ జగన్నాథరావు (అంతరచిత్రం) గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగే స్నాతకోత్సవ సంబరానికి సర్వం సిద్ధమైంది. ఈ ఉత్సవానికి రాష్ట్ర గవర్నర్, వర్సిటీ చాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ హాజరుకానున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ డాక్టర్ రావిలాల మహేష్‌కుమార్, పోలీసు అధికారులు, వర్సిటీ అధికారులు గురువారం పరిశీలించారు. ఉదయం 9.30 గంటలకు గవర్నర్ గన్నవరం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.10 గంటలకు గైట్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకుంటారు. కళాశాల అతిథి గృహంలో కొద్దిసేపు విశ్రమిస్తారు. 10.35 గంటలకు కారులో బయలుదేరి 10.40 గంటలకు నన్నయ వర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌కు

- మిగతా 2లో

## స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

చేరుకుని, ముఖ్యులు నాటి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. 11 నుంచి మధ్యాహ్నం 12.55 గంటల వరకూ వర్సిటీ 11వ, 12వ స్నాతకోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని, విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందజేస్తారు. అనంతరం గవర్నర్ అక్కడి నుంచి గైట్ కళాశాలకు చేరుకుని మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో గన్నవరం చేరుకుంటారు. గైట్ కళాశాలలోని హెలిప్యాడ్, నన్నయ వర్సిటీలో స్నాతకోత్సవం జరిగే కన్వెన్షన్ సెంటర్ తదితర ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఆచార్య మొక్క జగన్నాథరావు, రెక్టార్ డాక్టర్ పి.సురేష్‌వర్మ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పీ లతామాధురి, ఆర్అండ్‌బీ ఎస్ఈ వీడీ విజయకుమార్, జిల్లా వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ టి.రమేష్ కిశోర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.కోమలి, డీఎస్పీ రవికుమార్, వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఈఈ తిలక్, ఏడీఈ రత్నాలరావు, గైట్ కళాశాల జీఎం డాక్టర్ పి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి వార్త

## నన్నయ్యకు నేడు గవర్నర్ రాక- స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం



రాజానగరం జనవరి 23 ప్రభాతవార్త

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో 24వ తేదీన శుక్రవారం జరిగే 11, 12వ స్నాతకోత్సవానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హాజరవుతున్నారని వైస్ చాన్సలర్ మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నన్నయ్య యూనివర్సిటీకి రావటం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో 567మంది విద్యార్థులకు పీజీ పట్టాలను, 8మందికి బంగారు పతకాలను, ఆరుగురికి పిహెచ్‌డి అవార్డులను గవర్నర్ అందిస్తారని తెలిపారు. ఉదయం 9గంటలకు విద్యార్థులంతా స్నాతక భవనంలో హాజరుకావాలని గం10ల45నిమిషాలకు గవర్నర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారని అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని, గం12ల50వరకూ కన్వెన్షన్ సెంటర్‌లో స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ముఖ్య అతిథిగా రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ చాన్సలర్, పాలక మండలి ఛైర్మన్ ఆచార్య కె సి రెడ్డి హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ప్రాంగణంలో ఏర్పాట్లను సబ్ కలెక్టర్ మహేష్‌కుమార్ పోలీస్ అధికారులు ఏర్పాట్లు పరిశీలించి హెలిప్యాడ్ నుండి కన్వెన్షన్ సెంటర్‌వరకూ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తూర్పుగోదావరి

## నేడు నన్నయకు గవర్నర్ రాక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో జనవరి 24న నిర్వహించే స్నాతకోత్సవానికి గవర్నర్, హరిచందన్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక గైట్ ఇంజనీరింగ్ కళాశాల నన్నయ్య విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో అధికారులు, విశ్వవిద్యాలయం అధికార ప్రతినిధులు పరిశీలించారు. నన్నయ విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే 11 మరియు 12వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు. సభలో విద్యార్థులకు పట్టాలు, స్వర్ణ పతకాలు అందజేస్తారని సబ్ కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. 24వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 10.10 గంటలకు గైట్ కళాశాలకు చేరుకుంటారు. కొంతసేపు విశ్రాంతి అనంతరం వర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. 11 గంటల నుంచి 12.50 గంటల వరకూ నిర్వహించే స్నాతకోత్సవంలో ఆయన పాల్గొంటారు. గైట్ కళాశాల నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి వెళతారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో వీసీ ఎమ్.జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఎస్.టికి, ఏఎస్‌పి లతా మాధురి అధికారులు పాల్గొన్నారు.

24.01.2020

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

## గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



గైట్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ మహేష్‌కుమార్, తదితరులు

### గైట్‌లో హెలీప్యాడ్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్



నన్నయ విశ్వవిద్యాలయం నుంచి గైట్ కళాశాల ప్రాంగణంలోకి వెళ్తున్న గవర్నర్ కాన్వాయ్ (ట్రయల్ రన్)

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగే స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ విశ్వభూషణ్ హరిచందన్ రానున్న సందర్భంగా ఏర్పాట్లను రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ మహేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. గవర్నర్ హెలికాప్టర్ దిగేందుకు గైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను మహేష్‌కుమార్ పరిశీలించారు. గవర్నర్ బస కోసం సిద్ధం చేసిన ఛాంబర్, మధ్యాహ్నం భోజనం చేసే అతిథిగృహాన్ని పరిశీలించారు. గవర్నర్ పర్యటనకు సంబంధించి కళాశాలలో చేస్తున్న ఏర్పాట్లను చైతన్య సంస్థల జనరల్ మేనేజర్ ఎ.నరేష్‌రాజు, గైట్ జనరల్ మేనేజర్ పి.సుబ్బారాజులు సబ్‌కలెక్టర్‌కు వివరించారు. హెలిప్యాడ్ ఏర్పాట్ల పరిశీలనలో నన్నయ వీసీ ఎం.జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఎస్.టేకి, రాజమహేంద్రవరం అదనపు ఎస్పీ లతామాధురి, తదితరులు పాల్గొన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం నుంచి గైట్ ఇంజినీరింగ్ కళాశాలలోకి గవర్నర్ కాన్వాయ్ ట్రయల్ రన్ గురువారం సాయంత్రం నిర్వహించారు.

**పర్యటన సాగేదిలా..**

గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పర్యటన వివరాలను రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ మహేష్ కుమార్ విలేకరులకు వివరించారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 10.10 గంటలకు గైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు గవర్నర్ చేరుకుంటారు. 10.15 నుంచి 10.35 గంటల వరకు గైట్ గెస్ట్ హౌస్‌లో సేదదీరుతారు. 10.35 గంటలకు బయలుదేరి 10.40 గంటలకు నన్నయ విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. 10.45 నుంచి 10.55 మధ్య రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు స్నాతకోత్సవంలో పాల్గొంటారు. 12.50 గంటలకు బయలుదేరి 12.55 గంటలకు గైట్ కళాశాలకు చేరుకుంటారు. 12.55 నుంచి 1.10 గంటల వరకు గైట్ కళాశాల గెస్ట్ హౌస్‌లో ఉంటారు. 1.15 గంటలకు బయలుదేరి గన్నవరం వెళ్తారు.

ఆంధ్రభూమి



తూర్పు గోదావరి

# నేడు గవర్నర్ రాక

### నన్నయ స్నాతకోత్సవంలో పాల్గొననున్న బిశ్వభూషణ్

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 23: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శుక్రవారం పర్యటించనున్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించే స్నాతకోత్సవానికి గవర్నర్ విచ్చేయనున్న సందర్భంగా గురువారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ 24వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి 10.10 గంటలకు గైట్ ఇంజినీరింగ్ (మిగతా 8వ పేజీలో)



గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న సబ్-కలెక్టర్ మహేష్‌కుమార్

**నేడు గవర్నర్ ..**

కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.15 గంటల నుంచి 10.35 వరకు నన్నయ విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. 10.45 గంటలకు కన్వెన్షన్ సెంటర్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. 10.45లకు రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. 11 గంటల నుంచి 12.50 గంటలకు వరకు నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. 12.55 గంటలకు గైట్ కళాశాలకు చేరుకుంటారు. 1.10 గంటల వరకు గైట్ కళాశాల గెస్ట్‌హౌస్‌లో వుంటారు. 1.15 గంటలకు బయలుదేరి, గన్నవరం విమానాశ్రయం వెళ్తారు. పర్యటన ఏర్పాట్లలో సబ్‌కలెక్టర్‌తో పాటు వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ టేకి, అడిషనల్ ఎస్పీ లతా మాధురి, ఆర్ అండ్ బి ఎస్ ఈ విజయకుమార్, డాక్టర్ టి రమేష్ కిషోర్, డాక్టర్ పి కోమలి, డీఎస్పీ రవికుమార్, వెంకటరావు, విద్యుత్ శాఖ ఈఈ తిలక్, ఏడీఈ రత్నాలరావు, గైట్ కళాశాల సీఈవో పి సుబ్బారాజు, తదితరులు పాల్గొన్నారు.

25.01.2020

ప్రజాశక్తి తూర్పుగోదావరి

## గవర్నర్‌కు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌కు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో నైట్ కళాశాలకు వచ్చిన ఆయనకు హెలికాప్టర్ వద్ద కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్, నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.జగన్నాథ రావు, రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ షిమోషీ బాజ్‌పేయ్, సబ్ కలెక్టర్ డాక్టర్ అర్.మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అభిషిక్త్ కిషోర్, మాజీ శాసన మండలి సభ్యులు కెవివి.సత్యనారాయణ రాజు తదితరులు ఉన్నారు.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ మురళీధర్

ఆంధ్రభూమి



తూర్పు గోదావరి

## ముంగండ విద్యార్థికి యోగాలో యూనివర్సిటీ ఫస్టు

పి.గన్నవరం, జనవరి 24: మండల పరిధిలోని ముంగండ గ్రామానికి చెందిన నందెపు మహిత యోగాపీజీలో రాజమహేంద్రవరం నన్నయ యూనివర్సిటీలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. శుక్రవారం నన్నయ యూనివర్సిటీలో జరిగిన కాన్వకేషన్‌లో యూనీ వీసీ జనార్దనరావు మహితకు ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈసందర్భంగా మహితను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, వైసీపీ నాయకులు నక్కా వెంకటేశ్వరరావు, యన్నాబత్తుల ఆనంద్, సాధనాల రమేష్, జంగా చంద్రమౌళి, నరెళ్ళ అప్పారావు, తేదేపా నాయకులు పడాల వెంకటేశ్వరరావు, తోట రామకృష్ణ, ముత్యాల సాయిసత్యనారాయణ తదితరులు అభినందించారు.



మహితకు ప్రశంసా పత్రాన్ని ఇస్తున్న వీసీ

THE HANS INDIA

# Tumultuous welcome to Governor



Nannaya University Vice-chancellor Prof Mokka Jagannadha Rao welcoming Governor Biswabhushan Harichandan at the helipad in Rajamahendravaram on Friday

HANS NEWS SERVICE

Rajamahendravaram: A tumultuous welcome has been accorded to Governor Biswabhushan Harichandan at the helipad arranged on GIET college premises here on Friday.

He came to the city to participate in the convocation ceremony of the Nannaya University.

Vice-Chancellor Prof M Jagannadha Rao, District Collector D Muralidhar Reddy, MP Margani Bharat Ram, Sub-Collector R Mahesh Kumar and others welcomed him at the helipad. Later, he after participating in the convocation ceremony at the University, he left for Vijayawada.

ఆంధ్రభూమి తూర్పు గోదావరి

4 శనివారం, 25 జనవరి 2020 తూర్పుగోదావరి

# గవర్నర్ బిశ్వభూషణ్‌కు ఘనస్వాగతం



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్, నన్నయ యూనివర్సిటీ వీసీ

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి శుక్రవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో జైట్ కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ఘనస్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డి మురళీధర్‌రెడ్డి, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, నన్నయ్య వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ షిమోషీ బాజ్‌పేయి, సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్ మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అభిషిక్త్ కిషోర్, మాజీ శాసన మండలి సభ్యులు కేవీవీ సత్యనారాయణరాజు తదితరులు స్వాగతం పలికారు.



ఆంధ్రజ్యోతి 7

దేశ ప్రగతిలో పట్టభద్రులు

# భాగస్వామ్యం కావాలి

మాఘ మాసమొచ్చింది..

పెళ్లిసందడి తెచ్చింది..!

ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి



గవర్నర్‌కు జ్ఞాపిక అందిస్తున్న వీసీ



వర్సిటీలో గవర్నర్ బిశ్వభూషణ్ ప్రసంగం

## దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలి

- పట్టభద్రుల వినూత్న ఆలోచనలు ఎంతో అవసరం
- నేటి తరంలో మన దేశం అనే భావన కొరవడుతోంది
- కాలుష్యం, పచ్చదనం అంశాల్లో యువత పాత్రే కీలకం
- రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
- ఘనంగా నన్నయ యూనివర్సిటీ స్నాతకోత్సవం
- గవర్నర్ చేతుల మీదుగా పురస్కారాల అందజేత
- ఆచార్య కేసీ రెడ్డికి గౌరవ డాక్టరేట్
- 8 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు
- ఆరుగురికి పీహెచ్‌డీలు
- 567 మందికి పట్టాలు

సాక్షి 24|7 తూర్పుగోదావరి



- సమాజ ప్రగతిలో యువత ముందుండాలి- గవర్నర్ ఉద్బోధ
- ఆచార్య కేసీ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం
- 567 మంది విద్యార్థులకు పట్టాలు, 8 మందికి బంగారు పతకాలు

స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

## నన్నయలో స్నాతకోత్సాహం



కార్యక్రమంలో ప్రమాణం చేస్తున్న పట్టభద్రులు

సమాజ ప్రగతిలో యువత కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. పట్టభద్రులు వినూత్న ఆలోచనలతో ముందడుగు వేస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ 11,12 స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ చాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డికి గవర్నర్ నన్నయ వర్సిటీ తరఫున గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. 567 మంది విద్యార్థులకు పట్టాలు, ఎనిమిది మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఆరుగురికి పీహెచ్‌డీలు అందజేసి, వర్సిటీలో మొక్కలు నాటి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మెయిన్‌లో...

ప్రజాశక్తి తూర్పుగోదావరి



## వినూత్న ఆలోచనలతో దేశాభివృద్ధి

గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
ఘనంగా నన్నయ స్నాతకోత్సవం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం సిటీ

పట్టభద్రుల వినూత్న ఆలోచన దేశానికి ఎంతో అవసరమని విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. దేశానికీ, పర్యావరణానికీ అది మరింత మేలు చేస్తుందన్నారు. రాజానగరం మండలం వెలుగుబందలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ 11, 12 స్నాతకోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా గవర్నర్ కన్వెన్షన్ సెంటర్ సమీపంలో గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడే మొక్కను నాటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. స్నాతకోత్సవ రోబ్‌ను సంతరించి స్నాతకోత్సవ మందిరానికి చేరుకున్నారు. ఆర్‌జీయూకేటీ చాన్సలర్ ఆచార్య కెసి రెడ్డికి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున గౌరవ డాక్టరేటును గవర్నర్ ప్రదానం చేశారు. ఎనిమిది మందికి స్వర్ణ పతకాలు.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న నన్నయ్య వీసి

ఈనాడు



ఆర్జీయూకేటీ చాన్సలర్ కేసీరెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

## యువశక్తితోనే దేశాభివృద్ధి

నన్నయ వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్

ఆంధ్రభూమి 25.01.2020

# టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి

## బానిసలు కావద్దు ❖ యువతకు గవర్నర్ హరిచందన్ పిలుపు



నన్నయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 24: యువత టెక్నాలజీకి బానిసలు కాకూడదని, సాంకేతిక విజ్ఞానాన్ని సమాజ ప్రయోజనానికి వినియోగించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, సమాజం కోసం వినూత్నంగా ఆలోచించే పట్టభద్రులుగా తయారుకావాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 11వ, 12వ స్నాతకోత్సవంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య చాలా ముఖ్యమైనదని, అయితే విద్యతో పాటు వినయ విధేయతలు కూడా చాలా అవసరమన్నారు. సమాజానికి ఏంచేయాలి అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం చాలా కీలకమైన దేశంగా ఉందని, దానిని ఇంకా ముందుకు తీసుకెళ్లడంలో యువత పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. దేశం కోరుకుంటున్న లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మక విద్యను అందించడానికి చర్యలు చేపడుతోందన్నారు. ప్రపంచ దేశాల్లో గొప్పదైన భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి కొన్ని ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, హక్కులను పొందే క్రమంలో బాధ్యతలను కూడా గుర్తెరిగి వ్యవహరించాలన్నారు.

నేటి తరంలో మన దేశం అనే భావన కొరవడుతోందని, ప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా దేశాన్ని పరిసరాల పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలపడంలో భాగస్వాములు కావాలని యువతకు గవర్నర్ పిలుపునిచ్చారు. కాలుష్యాన్ని అరికట్టడంలో, పచ్చదనం పెంపులో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ ఛాన్సలర్, పాలక మండలి చైర్మన్ ఆచార్య కేసీ రెడ్డి మాట్లాడుతూ భారత్‌లో యువ జనాభా అధికమని, అందుచే ప్రపంచ దేశాలు యువ భారత్‌గా భావిస్తాయని చెప్పారు. భారతదేశంలో 2030 నాటికి 140 మిలియన్ల జనాభా చేరుకుంటారని, ప్రతీ నలుగురిలో ఒక భారతీయుడు పట్టభద్రులుగా ఉంటారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విద్యా సంస్కరణల్లో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందన్నారు. ప్రతీ జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న వైఎస్సార్ ఆలోచనలలో భాగంగా గోదావరి జిల్లా వాసుల కోసం ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఉద్యోగావకాశాలకు కొదవ లేదని, అయితే అందుకు అవసరమైన నైపుణ్యాలను, సామర్థ్యాలను యువత పెంపొందించుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోగలరన్నారు.

ఆంధ్రభూమి 25.01.2020

టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి

బానిసలు కావద్దు ❖ యువతకు గవర్నర్ హరిచందన్ పిలుపు



నన్నయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, జనవరి 24: యువత టెక్నాలజీకి బానిసలు కాకూడదని, సాంకేతిక విజ్ఞానాన్ని సమాజ ప్రయోజనానికి వినియోగించాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, సమాజం కోసం వినూత్నంగా ఆలోచించే పట్టభద్రులుగా తయారుకావాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 11వ, 12వ స్నాతకోత్సవంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య చాలా ముఖ్యమైనదని, అయితే విద్యతో పాటు వినయ విధేయతలు కూడా చాలా అవసరమన్నారు. సమాజానికి ఏంచేయాలి అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం చాలా కీలకమైన దేశంగా ఉందని, దానిని ఇంకా ముందుకు తీసుకెళ్లడంలో యువత పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. దేశం కోరుకుంటున్న లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మక విద్యను అందించడానికి చర్యలు చేపడుతోందన్నారు. ప్రపంచ దేశాల్లో గొప్పదైన భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి కొన్ని ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, హక్కులను పొందే క్రమంలో బాధ్యతలను కూడా గుర్తెరిగి వ్యవహరించాలన్నారు.

నేటి తరంలో మన దేశం అనే భావన కొరవడుతోందని, ప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా దేశాన్ని పరిసరాల పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలపడంలో భాగస్వాములు కావాలని యువతకు గవర్నర్ పిలుపునిచ్చారు. కాలుష్యాన్ని అరికట్టడంలో, పచ్చదనం పెంపులో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ ఛాన్సలర్, పాలక మండలి చైర్మన్ ఆచార్య కేసీ రెడ్డి మాట్లాడుతూ భారత్‌లో యువ జనాభా అధికమని, అందుచే ప్రపంచ దేశాలు యువ భారత్‌గా భావిస్తాయని చెప్పారు. భారతదేశంలో 2030 నాటికి 140 మిలియన్ల జనాభా చేరుకుంటారని, ప్రతీ నలుగురిలో ఒక భారతీయుడు పట్టభద్రులుగా ఉంటారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విద్యా సంస్కరణల్లో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందన్నారు. ప్రతీ జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న వైఎస్సార్ ఆలోచనలలో భాగంగా గోదావరి జిల్లా వాసుల కోసం ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఉద్యోగావకాశాలకు కొదవ లేదని, అయితే అందుకు అవసరమైన నైపుణ్యాలను, సామర్థ్యాలను యువత పెంపొందించుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోగలరన్నారు.

తూర్పు గోదావరి వార్త
ఆదివారం 23, ఫిబ్రవరి 2020 8 పేజీలు

## గోదావరి పరిరక్షణ సమిష్టి కృషితోనే సాధ్యం- డాక్టర్ రాజేంద్ర సింగ్

రాజానగరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జీవనది అయిన గోదావరి నది కాలుష్యంతో నిండిపోయిందని నది పరిరక్షణ మనందరి బాద్యత అని వాటర్‌మేన్ అఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్రసింగ్ అన్నారు. శనివారం నన్నయ్య విశ్వవిద్యాలయంలో గోదావరి పరిరక్షణ యాత్ర ముగింపు సమావేసాన్ని నిర్వహించిన సందర్భంగా అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన గౌతమ మహాముని జన్మదినం సందర్భంగా గోదావరీ జన్మస్థలం నాసిక్‌లో యాత్ర ప్రారంబించామని 21వ తేదీన అంతర్వేది వరకూ యాత్ర కోనసాగిందని అన్నారు. వీసీ మోక్కా జగన్నాదరావు మాట్లాడుతూ శరీరంలో ఒక చోట అనారోగ్యం వచ్చి నిర్లక్ష్యం చేస్తే అది ప్రబావం చూపించిన విదంగా గోదావరి నది కాలుష్యం నిర్మూలించకపోతే అది నదికి ముప్పుగా మూరుతూందని అన్నారు. భూగర్బ జల శాస్త్రవేత్తగా ప్రస్తుత కాలంలో నది కాలుష ్యం బారిన వడిందని అన్నారు. నదిని శాస్త్రీయబద్దంగా పరిరక్షించుకోవాల్సిన విదానాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల



యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కె రమేష్ అద్యక్షత వహించగా జల్ బిరాదరీ బోటిశెట్టి సత్యన్నారాయణ, ప్రిన్సిపాల్ కె రమణేశ్వరి, సుబ్బారావు, డీన్ వై శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

తూర్పుగోదావరి
ఆదివారం : 23 : ఫిబ్రవరి : 2020
సాక్షి

# కాలుష్యమయంగా గోదావరి

- తక్షణం పరిరక్షించుకోవాలి
- లేకుంటే భావి తరాలకు ముప్పు
- వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్రసింగ్
- ముగిసిన గోదావరి పరిరక్షణ యాత్ర



డాక్టర్ రాజేంద్రసింగ్‌ను సత్కరిస్తున్న నన్నయ వర్సిటీ వీసీ తదితరులు

రాజానగరం: జీవనది అయిన గోదావరి నది ఆది నుంచి అంతం వరకు కాలుష్యంతో నిండి పోతోందని, దీన్ని పరిరక్షించుకోకపోతే భావి తరాల జీవనానికి ముప్పుతప్పదని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన డాక్టర్ రాజేంద్రసింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు ఒక కుటుంబంగా ఏర్పడి, కాలుష్యం బారిన పడకుండా గోదావరి నదిని కాపాడుకో వాలన్నారు. డాక్టర్ రాజేంద్రసింగ్ గోదావరి పరిరక్షణ యాత్ర పేరుతో గౌతమ మహాముని జన్మించిన ఫిబ్రవరి 4న, గోదావరి జన్మస్థల మైన మహారాష్ట్రలోని నాసిక్‌లో ప్రారంభించారు. ఈ యాత్ర ఈ నెల 21న అంతర్వేదిలో ముగిసింది. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో శనివారం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఈ బాధ్యతను గుర్తు చేసి, వారిలో చైతన్యం తీసుకురావడం కోసం తాను ఈ యాత్ర చేపట్టానన్నారు. గోదావరి పుట్టిన ప్రాంతంలోనే నదిని సిమెంటు పైపులతో మళ్లించి, కాంక్రీట్ కట్టడాలతో బంధించి, ప్రవాహాన్ని అడ్డుకుంటున్నారన్నారు. నాసిక్‌లోను నగర మురికి కాలువ మాదిరిగా గోదావరిని మళ్లించడంతోనే నది కాలుష్యం ఆరంభమైందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తున్నవి గోదావరి ఉప నదులేగాని, అసలు గోదావరి కాదన్నారు. నీటిని తోడేయడం ద్వారా తెలంగాణలో గోదావరి కాలువగా మారిపోయిందని తెలిపారు. మన రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో ప్రవహిస్తున్న గోదావరి నీరు కేవలం శబరి నీరు మాత్రమేనన్నారు. తెలంగాణ నుంచి వచ్చే నీరు కొద్దిపాటిదేనని, అది కూడా ఖమ్మం సమీపంలోని కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే విష పదార్థాలు, హైదరాబాద్‌లోని మురుగు నీరు మంజీరా నది ద్వారా గోదావరిలోకి వదులుతున్నదేనని చెప్పారు. ఈ విధంగా వరదల సమయంలో మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలలో పేరుకుపోయిన కాలుష్యం, వ్యర్థాలు గోదావరిలో ప్రవహిస్తూ దిగువకు రాజమహేంద్రవరానికి వస్తున్నాయన్నారు. ఈ కారణంగా గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు ఒక కుటుంబంగా ఏర్పడి, కాలుష్యం బారిన పడకుండా నదిని కాపాడుకోవాలని కోరారు. గోదావరి నది మనందరి జీవనాడి, దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందంటూ సమావేశంలో పాల్గొన్న వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మాట్లాడుతూ శరీరంలో ఒకచోట అనారోగ్యం వచ్చి, నిర్లక్ష్యం చేస్తే అది శరీరమంతటా వ్యాపిస్తుందన్నట్టుగా కాలుష్యం బారిన పడిన గోదావరి నదిని కాపాడుకోకపోతే అది జీవమనుగడకు ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు. నది జన్మస్థల ప్రదేశాన్ని యవ్వన నదిగా, ఉప నదులతో కలసి ఉన్న మధ్య భాగాన్ని పరిపక్వం చెందిన నదిగా, సముద్రంలో కలిసే భాగాన్ని వృద్ధ నదీ భాగంగా పిలుస్తారని భూగర్భశాస్త్రవేత్తగా ఆయన వర్ణించారు. ప్రస్తుత కాలంలో గోదావరి నది ఈ మూడు దశలలోనూ కలుషితంతోనే ఉందన్నారు. డాక్టర్ రాజేంద్రసింగ్‌ను యూనివర్సిటీ తరఫున ఘనంగా సత్కరించి, నన్నయ విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సదస్సు జాతీయ కన్వీనర్ బి.సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**EENADU** EASTGODAVARI **28.02.2020**

# యాంటీ ర్యాగింగ్‌పై గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్ అఫైర్స్ డీన్, మహిళా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్‌పై రూపొందించిన గోడపత్రికను ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో ర్యాంగింగ్, వేధింపులు, డ్రగ్ అబ్యూస్, మద్యం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యాంపస్‌లో ఉన్న అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఎదుటి వారిని ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వర్సిటీలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా స్టూడెంట్ అఫైర్స్ డీన్, విమెన్ సెల్‌లను సంప్రదించాలని సూచించారు. నేరుగా సంప్రదించలేనివారు 94921 95195 నంబరులో కాని studentshelpaknu@gmail.com మెయిల్‌లోగాని ఇబ్బందులు చెప్పవచ్చన్నారు. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, మహిళా కమిటీ కోఆర్డినేటర్ నూకరత్నం, స్టూడెంట్స్ అఫైర్స్ అసిస్టెంట్ డీన్ ఎస్. ఉదయభాస్కర్, ప్రిన్సిపల్ కె. శ్రీరమేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**HANS INDIA** **28.02.2020**

# CLUBS CARNIVAL INAUGURATED AT AKNU

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) vice-chancellor Prof Mokka Jagannadha Rao has said that clubs help in exchanging views and opinions among the students.

Inaugurating a Clubs Carnival at the campus here on Thursday, the Vice-chancellor said the clubs also help the students to make new inventions.

The logos made by the students are very interesting and enthusiastic. The students should put their endeavour to achieve their goals, he added.

University College of Engineering Principal Dr V Persis said an incentive of Rs 10,000 would be given to best club in the University to encourage the students.

All the departments should start the clubs to tap the hidden talent of the students.

All the four departments in the college started the clubs with the encouragement of vice-chancellor, she added.

Professors PS Varma, S Teki and others were present on the occasion.




Adikavi Nannaya University Vice-Chancellor Prof Mokka Jagannadha Rao addressing the students after inaugurating a club carnival on the campus on Thursday

SAKSHI EASTGODAVARI 28.02.2020

# క్యాంపస్‌లో ర్యాగింగ్‌కి పాల్పడితే ఉపేక్షించం

## 'నన్నయ' వీసీ హెచ్చరిక

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): గోదావరి తీరాన మహనీయుని పేరుతో ఏర్పడిన యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులు పెంచే విధంగా ప్రతి ఒక్కరి నడవడిక ఉండాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో ర్యాంగింగ్, మద్యపానం వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. స్టూడెంట్ అఫైర్స్ అండ్ ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను గురువారం ఆయన విడుదల చేశారు. క్యాంపస్‌లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు స్నేహ పూర్వకంగా ఉండాలన్నారు. ఎదుటివారిని ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. యూనివర్సిటీలో ఉన్న ప్రశాంతతను కాపాడటం కోసమే



యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న వీసీ జగన్నాథం తదితరులు

ఈ పోస్టర్‌ను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఉమెన్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.నూకరత్నం, స్టూడెంట్ అఫైర్స్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

EENADU EASTGODAVARI 28.02.2020

# 85 మంది నన్నయ విద్యార్థులకు ఉద్యోగాలు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ ఎంపికల్లో వర్సిటీకి చెందిన 85 మంది విద్యార్థులు శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గురువారం తెలుగు, ఆంగ్లం, గణితం, రసాయనశాస్త్రం, బయోలజీ, కంప్యూటర్ సైన్సు తదితర సబ్జెక్టుల్లో పీజీ, బీఈడీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంపికలు నిర్వహించారు. సుమారు 225 మంది విద్యార్థులు హాజరుకాగా వారికి రాత పరీక్ష, డెమో, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు నిర్వహించి ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఎంపికైన అభ్యర్థులకు ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ బీఈడీ, పీజీ పరీక్షలు పూర్తయిన తరువాత ఉద్యోగాల్లో చేరాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయ వృత్తిలో రాణించాలన్నారు. వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంటు సహాయ అధికారులు నారాయణ, రామకృష్ణ, సుజాత, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఉద్యోగ నియామక పత్రం అందిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

SAKSHI RAJANAGARAM 28.02.2020

# అడ్‌హాక్ అధ్యాపకులకు న్యాయం చేసేందుకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): యూనివర్సిటీలో పని చేస్తున్న అడ్‌హాక్ అధ్యాపకులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీలో గురువారం జరిగిన అడ్‌హాక్ అధ్యాపకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇతర వర్సిటీలలో మాదిరిగా ఉద్యోగ, ఆరోగ్య పరంగా అన్ని సదుపాయాలూ వర్తించేలా ఇక్కడి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. బోధనపరంగా సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ వర్సిటీ ప్రగతిలో కీలకపాత్ర పోషించే బాధ్యతలను ఎన్నడూ మరువరాదన్నారు. పరిశోధనలు చేసే వారికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాలుగా అడ్‌హాక్ అధ్యాపకులు పడుతున్న ఇబ్బందులను, ఉద్యోగ భద్రత కోసం చేస్తున్న పోరాటాలను వివరించారు. వారందరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వ పరంగా తాము కూడా కృషి చేస్తామన్నారు. అడ్‌హాక్ అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వాసు, డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ భాస్కర్, డాక్టర్ రాజు తమ సమస్యలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు కూడా పాల్గొన్నారు.

SAKSHI EASTGODAVARI 28.02.2020

# ఉపాధ్యాయ వృత్తిది ప్రత్యేక స్థానం



ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న వీసీ జగన్నాథరావు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని, దానిని కాపాడుకుంటూ విలువలతో కూడిన విద్యాబోధనతో ముందడుగు వేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ నియామకాల నిమిత్తం యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన రిక్రూట్‌మెంట్‌లో 85 మందిని ఎంపిక చేశారు. తెలుగు, ఇంగ్లిష్, ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుల్లో జరిగిన ఈ నియామకాలకు 222 మంది పీజీ, బీఈడీ ఫైనలియర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 85 మందిని రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి, వీసీ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎంపికైన వారికి తెలుగు రాష్ట్రాల్లో రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకూ, ఇతర రాష్ట్రాల్లో రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకూ వేతనాలు ఇస్తారన్నారు. చదువు పూర్తయిన వెంటనే వారు ఉద్యోగాల్లో చేరవచ్చన్నారు. కార్యక్రమంలో ఏటీపీఓ డాక్టర్ నారాయణరావు, రామకృష్ణ, డాక్టర్ సుజాత, డాక్టర్ శ్రీనివాసరాజు, శ్రీచైతన్య విద్యాసంస్థల అధ్యాపకులు పాల్గొన్నారు.

## SAKSHI 29.02.2020 EASTGODAVARI

# మహిళా శాస్త్రవేత్తలే స్ఫూర్తి



సర్ సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న 'నన్నయ' యూనివర్సిటీ అధ్యాపకులు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): భారతదేశంలో విజ్ఞానశాస్త్రంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళా శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకుని విజ్ఞానశాస్త్రంలో విద్యార్థులు కూడా ముందడుగు వేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు సూచించారు. యూనివర్సిటీలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉమెన్ ఇన్ సైన్స్ అనే అంశంతో ఈ ఏడాది జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకోవడం హర్షణీయమన్నారు. విజ్ఞానశాస్త్రంలో మహిళలను ప్రోత్సహించడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ఈ యూనివర్సిటీలో మహిళ విద్యార్థులే అధికంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, విజ్ఞానశాస్త్రంలో పరిశోధనలు చేసేవిధంగా ముందంజ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ ఆక్వా కల్చర్ విద్యార్థులు ప్రదర్శించిన 'ఇన్టిగ్రేటెడ్ షిప్పింగ్ ఫార్మింగ్' ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని గత వారం రోజులుగా విద్యార్థినులకు డాక్యుమెంటరీ, పీపీటీ, పెయింటింగ్, స్కిట్లు, ఎలోకేషన్ వంటి వాటిలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ మట్టారెడ్డి, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ కల్యాణి, డాక్టర్ నూకరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

# EENADU 29.02.2020 EASTGODAVARI



పరీక్షలను పర్యవేక్షిస్తున్న రిజిస్ట్రార్ గంగారావు

## ఉపాధ్యాయ శిక్షణ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఉభయగోదావరి జిల్లాల్లో ఉన్న 15 కళాశాలల్లో ఉపాధ్యాయ శిక్షణ మొదటి సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నన్నయ వర్సిటీ క్యాంపస్‌లో పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, బీవోఎస్ ఛైర్మన్ ఆచార్య కె.సుబ్బారావు పరిశీలించారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థికి హాల్ టికెట్‌తోపాటు కళాశాల గుర్తింపు కార్డు ఉండాలన్నారు. పరీక్ష ఇన్విజిలేటర్లు, పరిశీలకులకు పలు సూచనలు చేశారు. బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య సుబ్బారావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లోని 15 పరీక్ష కేంద్రాల్లో 3,890 మంది బీఈడీ, 438 మంది బీపీఈడీ, 298 మంది డీపీఈడీ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. మార్చి 5వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

# EENADU 29.02.2020
# EASTGODAVARI




వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులతో వర్సిటీ అధికారులు

## 'నన్నయ' విశ్వవిద్యాలయంలో..

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: మహిళలు విజ్ఞాన శాస్త్ర రంగంలో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య వై. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'సైన్సులో మహిళల పాత్ర' అంశంపై ఈ ఏడాది సైన్సు దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలను విజ్ఞాన శాస్త్రంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞానశాస్త్రంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళా శాస్త్రవేత్తల స్ఫూర్తిని అందిపుచ్చుకుని విద్యార్థినులు ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. వర్సిటీ సైన్సు అండ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు రిజిస్ట్రార్‌ను సత్కరించి జ్ఞాపిక అందించారు. సైన్సు దినోత్సవం సందర్భంగా పీపీటీ, డాక్యుమెంటేషన్, క్విజ్, ఎలోకేషన్, స్కిట్లు తదితర పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రిజిస్ట్రార్ చేతులమీదుగా బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

## ANDHRAJYOTHI EASTGODAVARI 29.02.2020

# 2 నుంచి నన్నయలో జానపద విజ్ఞాన సదస్సు

### యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మొక్కా జగన్నాథరావు

దివాన్‌చెరువు(రాజమహేంద్రవరం), ఫిబ్రవరి 28:

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మార్చి 2 నుంచి నిర్వహించనున్న జానపద విజ్ఞాన సదస్సును జయప్రదం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పిలుపునిచ్చారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జానపద విజ్ఞాన-ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ భారతీయ జానపద విజ్ఞాన పరిషత్ కేరళ, తెలుగు జానపద విజ్ఞాన పరిషత్-ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలుగు శాఖాధిపతి డాక్టర్ తరపట్ల సత్యనారాయణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్య అతిథిగా ప్రజా గాయకుడు వంగపండు ప్రసాదరావు హాజరవుతారన్నారు. తెలుగు భాషాభిమానులు, జానపద సాహిత్య అభిమానులు, పరిశోధన విద్యార్థులు హాజరై రెండు రోజుల సదస్సును విజయవంతం చేయాలన్నారు. కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ మార్చి 2, 3 తేదీల్లో జాతీయ సదస్సుకు సంబంధించిన జానపద సాహిత్యాంశాలు, జానపద కళలు, జానపదుల జీవన శైలి, సాంఘిక ఆచారాలు, జానపద వస్తు సంస్కృతి, జానపదుల ఆహార సంస్కృతి, జానపద వైద్యం, విజ్ఞానవేత్తల కృషికి సంబంధించిన పరిశోధనలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్లు తలారి వాసు, కేవీఎన్‌డీ ప్రసాద్, లక్ష్మీనరసమ్మ, జి.ఎలీషా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

## PRAJASAKTHI 29.02.2020 EASTGODAVARI

# జనజీవన సంస్కృతికి ప్రతిబింబం జానపదం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

భారతీయ జనజీవన సంస్కృతికి ప్రతిబింబం జానపద విజ్ఞానమనీ, దానిని పరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆదికవి నన్నయ్య తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ యూనివర్సిటీలో మార్చి 2, 3 తేదీల్లో 'జానపద విజ్ఞానం-ప్రపంచీకరణ ప్రభావం'పై అనే అంశంపై కేరళ రాష్ట్ర తిరువనంతపురానికి చెందిన జానపద విజ్ఞాన సంస్థ, అమరావతిలోని తెలుగు జానపద విజ్ఞాన పరిషత్, ఆదికవి నన్నయ్య తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాతీయసదస్సు జరుగనుంది. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం విసి జగన్నాథరావు, రిజిస్ట్రార్ బట్టు గంగాధరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిసంప్రదాయాలకు ప్రతిబింబంగా జానపద కళారూపాలు నిలుస్తున్నాయన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో జానపద విజ్ఞానం అదృశ్యమయ్యే ప్రమాదం పొంచివుందన్నారు. గ్రామీణ సంస్కృతి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నందున దానిని కాపాడుకోవాలన్నారు. పల్లె జీవనం, తెలుగుభాష, పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలు వంటి వాటిని పరిరక్షించేందుకు అందరం కృషిచేయాలని కోరారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకూ 24 జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, కార్యశాలలు, ఉగాది శతకవి, శత మహిళా కవి సమ్మేళనం, వచన కవితా శతావధానం, మహిళా అష్టావధానం, ఆరు అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవాలను నిర్వహించినట్లు వివరించారు. తమ విశ్వవిద్యాలయం తెలుగు బాష, సాహిత్య సాంస్కృతిక కళారూపాల పరిరక్షణకు ఎంతగానో కృషిచేస్తోందని వివరించారు. ఆదికవి నన్నయ్య తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ జానపద సాహిత్యాంశాలపై అధ్యాపకులు, పరిశోధకులు, పత్ర సమర్పకులు, విద్యార్థుల నుంచి పరిశోధనా పత్రాలను స్వీకరించామని తెలిపారు. ప్రామాణికత గల పరిశోధనా పత్రాలను యుజిసి, కేర్ జర్నల్ భావవీణలో ప్రత్యేక సంచికగా తీసుకొస్తున్నామని వివరించారు. ఈ సదస్సుకు ప్రజాగాయకుడు వంగపండు ప్రసాద్ హాజరవుతాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు కో-కన్వీనర్ డాక్టర్ తలారి వాసు, డాక్టర్ లక్ష్మీనరసమ్మ, డాక్టర్ జి.ఎలీషా, డాక్టర్ ఎస్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి తదితరులు

**ANDHRAJYOTHI** EASTGODAVARI 04.03.2020

# సాంకేతికతతో జానపద విజ్ఞానాన్ని.. భావితరాలకు అందించవచ్చు

» 'నన్నయ' ఉపకులపతి జగన్నాథరావు
» ముగిసిన జాతీయ జానపద విజ్ఞాన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**దివాన్‌చెరువు, మార్చి 3:** ప్రపంచీకరణను కూడా జానపద విజ్ఞాన ప్రగతిగా ఉపయోగించుకోవాలని, సాంకేతికతను ఉపయోగించుకుని జానపద విజ్ఞానాన్ని భావితరాలకు అందించవచ్చని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ జానపద విజ్ఞానం సదస్సు మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత జీవన విధానానికి డేటా బేస్‌లాగ జానపద విజ్ఞానం పనిచేస్తుందని చెప్పారు. లాలిపాటలు, వీరగాథలు వంటి ప్రాచీన చరిత్రను, సంస్కృతిని తెలియజేస్తాయన్నారు. గ్లోబలైజేషన్ కంటే లోకలైజేషన్‌కు ప్రజలు ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటు చేయడానికి నన్నయ విశ్వ విద్యాలయం సహకరిస్తుందన్నారు. తెలుగు సారస్వత అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ జానపద గేయాలకు ఎంతో ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాజమహేంద్రవరంలో ఎంతో నిరాడంబరంగా జానపద విజ్ఞానానికి సేవలు అందించిన నేదునూరి గంగాధరం సేవలను కొనియాడారు. సదస్సు కన్వీనర్ తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ 22 విశ్వవిద్యాలయాలనుంచి 65మంది అధ్యాపకులు పరిశోధకులు వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను సమర్పించారు. వీటిలో కనుమరుగవుతున్న జానపద కళలు, ఆచార సంప్రదాయాలు, జానపద వైద్యం, కాలగర్భంలో కలిసిపోతున్న శ్రామిక గేయాలు, సామెతలు, పొడుపు కథలు వంటి అంశాలపై క్షేత్ర పర్యటనతో కూడిన పరిశోధనా పత్రాలను సమర్పించారన్నారు. సదస్సుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అతిథులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని పత్ర సమర్పణ చేసిన పరిశోధకులకు వీసీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.జ్యోతిర్మయితో పాటు ఆచార్య కృష్ణారెడ్డి, ఆచార్య జయదేవ్, ఎస్, సుధారాణి, బి.వెంకట్రావు పాల్గొన్నారు.

**PRAJASAKTI** EASTGODAVARI 04.03.2020

# జానపదం రక్షణ అందరి బాధ్యత

## జాతీయ సదస్సు ముగింపు సభలో నన్నయ విసి జగన్నాథరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జాన పదాల రక్షణ అందరి బాధ్యత అని, దీని రక్షణకు సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని నన్నయ యూనివర్సిటీ విసి మొక్క జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన 'జానపద విజ్ఞానం - ప్రపంచీకరణ ప్రభావం' సదస్సు మంగళవా రంతో ముగిసింది. ఆర్ట్స్ అండ్ కామర్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచీకరణ వల్ల ప్రజల జీవన విధానం మారిందన్నారు. ప్రజల వృత్తులు మారాయన్నారు. ఫలితంగా సంస్కృతి సంప్రదాయాలు మారాయన్నారు. కళలు కనుమరుగవు తున్నాయన్నారు. ఇందులో జానపదాలు కూడా ఉన్నాయన్నారు. జానపద విజ్ఞానం గత తరపు జీవన శైలిని చాటతాయన్నారు. ఆధునిక భాషలో చెప్పాలంటే గత జీవన విధానానికి డేటాబేస్‌లా జానపద విజ్ఞానం ఉంటుందన్నారు. లాలి పాటలు, వీరగాథలు వంటి ప్రాచీన చరిత్రను, సంస్కృతిని



సదస్సులో మాట్లాడుతున్న విసి జగన్నాథరావు

తెలియజేస్తాయన్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని జానపద విజ్ఞానాన్ని భావితరాలకు అందించే వీలుందన్నారు. ప్రపంచీకరణను కూడా జానపద విజ్ఞాన అభివృద్ధికి ఉపయోగించుకో వాలన్నారు. గ్లోబలేజేషన్ కంటే లోకలేజేషన్‌కు ప్రజలు ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. కూల్ డ్రింక్స్ బదులు కొబ్బరి నీటిని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటు చేయడానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సహకరిస్తుందని తెలిపారు. రెండు రోజుల సదస్సును నిర్వహించిన నిర్వాహకులను వీసీ అభినందించారు. తెలుగు సారస్వత అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ జానపద గేయాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ప్రజలను ఉత్సాహపరచాడానికి, చైతన్యం చేయడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. నేడు జానపద సాహిత్యం వెంటిలేటర్‌పై ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. జానపద విజ్ఞానానికి సేవలందించిన నేదునూరి గంగాధరం సేవలను కొనియాడారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ 22 విశ్వవిద్యాలయాల నుంచి 65 మంది అధ్యాపకులు, పరిశోధకులు వివిధ అంశాలపై పరిశోధన పత్రాలను సమర్పించారన్నారు. జానపద వైద్యం, కలగర్భంలో కలిపోతున్న శ్రామిక గేయాలు, సామెతలు, పొడుపు కథలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయన్నారు. సదస్సు నిర్వహణకు సహకరించిన విసి, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, దక్షిణ భారతీయ జానపద విజాన సంస్థ, తెలుగు జానపద విజ్ఞాన పరిషత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులను సన్మానించారు. పత్రసమర్పణ చేసిన పరిశోధకులకు విసి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణారెడ్డి, ఆచార్య జయదేవ్, డాక్టర్ ఎస్.సుధారాణి, డాక్టర్ బొలుసు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ANDHRAJYOTHI EASTGODAVARI 04.03.2020

# నెట్‌బాల్ టోర్నమెంట్‌కు అక్నూ జట్టు



అఖిల భారత స్థాయి పోటీలకు వెళుతున్న నన్నయ జట్టుతో వీసీ

**దివాన్‌చెరువు, మార్చి 3:** అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల నెట్ బాల్ పురుషుల టోర్నమెంట్‌కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జట్టు పయనమైనట్టు నన్నయ విశ్వ విద్యాలయం క్రీడా బోర్డు కార్యదర్శి బి.రామగోపాల్ మంగళవారం తెలిపారు. కేరళలోని కాలికట్‌లో యూనివర్సిటీ ఆఫ్ కాలికట్‌లో ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. పురుషుల జట్టులో ఉభయ గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలలకు చెందిన 12 మంది క్రీడాకారులు ఉన్నారన్నారు. జట్టుకు మేనేజర్‌గా పి.శ్రీనివాసరావు, కోచ్‌గా పి.దావూద్‌ఖాన్ వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు సభ్యులను నన్నయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అభినందించారు.

ANDHRAJYOTHI EASTGODAVARI 04.03.2020

# జానపద సంపదను భావితరాలకు అందించాలి

## గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటుకు సహకరిస్తాం:నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు

ఆంధ్రభూమి బ్యూరో

రాజమహేంద్రవరం, మార్చి 3: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని గత జీవన విధానానికి స్మృతిగా వున్న జానపద విజ్ఞానాన్ని డేటా బేస్‌గా చేసి భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గోదావరి జానపద మ్యూజియం ఏర్పాటు చేయడానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సహకరిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ జానపద విజ్ఞానం సదస్సు మంగళవారంతో ముగిసింది. ముగింపు సభలో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ జానపద గేయాలకు, కళలకు మన బాల్యం చక్కని ఉదాహరణ అన్నారు. ప్రపంచీకరణ వల్ల ప్రజల జీవన విధానం మారిందని, ప్రజల వృత్తులు మారాయని, జానపద విజ్ఞానం గత జీవన శైలిని గుర్తుచేస్తుందన్నారు. ఆధునిక భాషలో చెప్పాలంటే గత జీవన విధానానికి డేటాబేస్‌గా జానపద విజ్ఞానం పని చేస్తుందని వర్ణించారు. తెలుగు సారస్వత అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ జానపద గేయాలకు ఎంతో ప్రత్యేకత వుందన్నారు. ప్రజలను ఉత్సాహపర్చడానికి, ఉద్యమ స్ఫూర్తిని నింపడానికి జానపదాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేడు జానపద సాహిత్యం వెంటిలేటర్‌పై వుందని, దానిని కాపాడుకునే బాధ్యత అందరిపై వుందన్నారు. రాజమహేంద్రవరంలో ఎంతో నిరాడంబరంగా జానపద విజ్ఞానానికి సేవలందించిన నేదునూరి గంగాధరం సేవలను కొనియాడారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ 22 విశ్వవిద్యాలయాల నుంచి 65 మంది అధ్యాపకులు, పరిశోధకులు వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించారన్నారు. వీటిలో కనుమరుగవుతున్న జానపద కళలు, ఆచార సంప్రదాయాలు, జానపద వైద్యం, కాలగర్భంలో కలిసిపోతున్న గ్రామిక గేయాలు, సామెతలు, పొడుపు కథలు వంటి అంశాలపై క్షేత్ర పర్యటనతో (మిగతా 6వ పేజీలో)



సర్టిఫికెట్లు అందిస్తున్న వీసీ జగన్నాథరావు

### జానపద సంపదను...

కూడిన పరిశోధన పత్రాలను సమర్పించారన్నారు. వాటి పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై ప్రత్యేక దృష్టితో రాశారన్నారు. సదస్సు నిర్వహణకు సహకరించిన వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు, దక్షిణ భారతీయ జానపద విజ్ఞాన సంస్థకు, తెలుగ జానపద విజ్ఞాన పరిషత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పత్ర సమర్పకులకు వీసీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఆర్ట్స్, కామర్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి జ్యోతిర్మయి, ఆచార్య కృష్ణారెడ్డి, ఆచార్య జయదేవ్, డాక్టర్ ఎస్ సుధారాణి, డాక్టర్ బొలుసు వెంకట్రావు పాల్గొన్నారు.

HANS INDIA 12.03.2020

# AKNU signs MoU with CPF

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) on Wednesday signed a memorandum of understanding (MoU) with Charoen Pokphand Foods (CPF) India Private Limited to enable aqua culture training to student. In the presence of Vice-Chancellor prof Mokka Jagannadha Rao, University Registrar prof B Ganga Ram CPF representatives Yuttapon, Selvin and Jaya Rao signed the MoU.

The MoU would pave the way for collaboration between the two institutions in training students in aqual culture and organise research-oriented p;rogrammes. The Vice-Chancellor said the MoU would help the students. The university is contemplating entering into MoU with various reputed institutions.

University faculty Dr Ramaneswari, Y V Rao and others were present.

THE HINDU 12.03.2020

# AKNU to conduct entrance test for PG courses from May 12

Last date for submitting online applications is April 26

STAFF REPORTER
RAJAMAHENDRAVARAM

Adikavi Nannaya University (AKNU) will conduct AKNU CET-2020, the entrance test for the admission to 31 PG courses, from May 12.

Vice-Chancellor M. Jagannadha Rao released the notification for the test on Wednesday. About 6,220 post-graduation seats are available on the Rajahmahendravaram, Kakinada and Tadepalligudem campuses and all the other affiliated colleges.

"The entrance test will be held in 10 centres in East Godavari, West Godavari and Visakhapatnam districts. The last date for submitting applications online is April 26. Hall tickets can be downloaded from May 8," said Mr. Jagannadha Rao.

The candidates can apply for the test online at www.aknu.edu.in. The fee for the general candidates is ₹500.

As many as 3,550 seats in the science stream and 2,670 seats in humanities streams are available in the AKNU campuses and its affiliated colleges.

**Collaborative research**

Meanwhile, the AKNU signed a memorandum of understanding (MoU) with Charoen Pokphand Foods (CPF) India Private Limited for collaborative research in the aqua industry of Andhra Pradesh. Both the parties will also share academic and industry experiences.

**Employment generation**

Mr. Jagannadha Rao said that the MoU would help create employment opportunities in the Charoen Pokphand Foods, among the leading aqua food production firms in coastal Andhra Pradesh. The students would be offered internships and projects in the field of aquaculture, he said.

AKNU Science and Technology College principal K. Ramaneswari, CPF representatives Yuttapong Suro and Selvin Jaya Rao were present on the occasion.

**EENADU** **EASTGODAVARI** **12.03.2020**

# నన్నయ సెట్-2020 విడుదల

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్ టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2020 ప్రకటనను ఉప కులపతి మొక్కా జగన్నాథరావు బుధవారం విడుదల చేశారు. రాజమహేంద్రవరంలోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నన్నయ సెట్-2020 వివరాలను ఆయన వెల్లడించారు. నాలుగు జిల్లాల్లోని పది కేంద్రాల్లో మే 12 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులు www.aknu.edu.in లేదా www.aknudoa.in లేదా www.nannayacet.in వెబ్‌సైట్లను సందర్శించి ఏప్రిల్ 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 8వ తేదీ నుంచి వర్సిటీ వెబ్‌సైట్లలో విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుకు ఏమైనా ఇబ్బందులుంటే మార్చి 16వ తేదీ నుంచి మే నాలుగో తేదీ మధ్య పరిష్కరిస్తామన్నారు.



ప్రకటన విడుదల చేస్తున్న వీసీ జగన్నాథరావు

✦ జిల్లాకు సంబంధించి అమలాపురంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల, కాకినాడలోని నన్నయ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్, రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల, రంపచోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు.

**PRAJASAKTI**
**EASTGODAVARI 12.03.2020**

## 'నన్నయ' డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేశామని విసి మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో బుధవారం దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికల కారణంగా యుజి, పిజి పరీక్షలను వాయిదా వేస్తున్నామని చెప్పారు. ముందుగా ప్రకటించిన తేది ప్రకారం యుజి పరీక్షలు మార్చి 19 నుంచి ఏప్రిల్ 20వరకూ జరగాల్సి ఉందన్నారు. ఎన్నికల కారణంగా వీటిని మార్చి 31 నుంచి ఏప్రిల్ 29 వరకూ నిర్వహిస్తున్నామని తెలిపారు. పీజీ పరీక్షలు మార్చి 20 నుంచి ఏప్రిల్ 1వరకూ జరగాల్సి ఉండగా ఏప్రిల్ 4వ తేదికి వాయిదా వేశామని తెలిపారు. ఈ సమాచారాని సంబంధిత కళాశాలకు పంపిచామని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనిర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

**ANDHRAPRABHA EASTGODAVARI 12.03.2020**

### నన్నయ విశ్వవిద్యాలయం

## యూజి, పీజి పరీక్షలు వాయిదా

**రాజానగరం, ప్రభన్యూస్** : ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ మరియు పీజీ పరీక్షలను వాయిదా వేసామని వీసీ మొక్కా జగన్నాథరావు తెలియజేసారు. విశ్వవిద్యాలయంలో బుధవారం దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేసారు. స్థానిక ఎన్నికల కారణంగా యూజీ మరియు పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నామని అన్నారు. ముందుగా ప్రకటించిన తేది ప్రకారం యూజీ పరీక్షలు మార్చి 19వ తేది నుండి ఏప్రిల్ 20వ తేది వరకూ జరగాల్సి ఉందని ఎన్నికల కారణంగా వీటిని మార్చి 31వ తేది నుండి ఏప్రిల్ 29 వరకూ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే పీజీ పరీక్షలు మార్చి 20వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకూ జరగాల్సి ఉండగా వీటిని ఏప్రిల్ 4వ తేదికి వాయిదా వేసామని అన్నారు. దీనికి సంబంధించిన వాయిదా సమాచారాన్ని విశ్వవిద్యాలయ క్యాంపస్ లతో పాటు, అనుబంధ కళాశాలలకు పంపించడం జరిగిందని తెలిపారు. మరిన్ని వివరాలను యూనిర్సిటీ వెబ్ సైట్ లో పొందుపరుస్తున్నామని అన్నారు.

**EENADU**
**EASTGODAVARI 12.03.2020**

## యూజీ, పీజీ పరీక్షలు వాయిదా

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ, పీజీ కోర్సుల పరీక్షలను వాయిదా వేసినట్లు వీసీ జగన్నాథరావు బుధవారం తెలిపారు. డిగ్రీ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు జరగాల్సి ఉండగా వీటిని మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు నిర్వహించనున్నామన్నారు. పీజీ పరీక్షలు మార్చి 20వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగాల్సి ఉండగా వీటిని ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి నిర్వహిస్తామన్నారు.

**ANDHRAJYOTHI**
**EASTGODAVARI 12.03.2020**

## 'నన్నయ' యూజీ, పీజీ పరీక్షలు వాయిదా

**దివాన్‌చెరువు, మార్చి 11:** ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వ విదాత్యాలయంలో పరిధిలో డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేశామని వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు బుధవారం తెలిపారు. స్థానిక ఎన్నికల కారణంగా ఈపరీక్షలను వాయిదా వేశామన్నారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం యూజీ పరీక్షలు మార్చి 19నుంచి ఏప్రిల్ 20వరకు జరగాల్సి ఉందన్నారు. ఎన్నికల కారణంగా వీటిని మార్చి 31 నుంచి ఏప్రిల్ 29 వరకు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పీజీ పరీక్షలు మార్చి 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగాల్సి ఉండగా వీటిని ఏప్రిల్ 4కి వాయిదా వేశామన్నారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని విశ్వవిద్యాలయంతోపాటు అనుబంధ కళాశాలలకు పంపించామన్నారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నామన్నారు.

VARTHA EASTGODAVARI 12.03.2020

# నన్నయ సెట్ 2020 నోటిఫికేషన్ విడుదల

**- ఉభయ గోదావరి జిల్లాల్లో పిజీ కోర్సుకు నన్నయసెట్ తప్పనిసరి**

**- వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**

రాజమహేంద్రవరం, మార్చి 11, (ప్రభాతవార్త ప్రతినిధి):

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (నన్నయ సెట్-2020)కి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. విశ్వవిద్యాలయ రాజమహేంద్రవరం క్యాంపస్‌తో పాటు ఉభయగోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల్లోనూ కాకినాడ, తాడేపల్లి గూడెంలో గల క్యాంపస్‌ల్లోనూ పోస్టు గ్రాడియోషన్ చెయ్యాలనుకునే విద్యార్థులకు నన్నయ సెట్- 2020 ప్రణాళికను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు విడుదల చేశారు. అర్హత కల్గి ఆశక్తి ఉన్న అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్ ఎకెఎన్‌యుడాట్ ఈడిఎడాట్‌ఇన్, డబ్లూ ్యడబ్ల్యూడబ్ల్యూడాట్ ఎకెఎన్‌యుడిఓఎడాట్‌ఇన్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌నన్నయసెట్‌డాట్‌ఇన్ వెబ్‌సైట్లను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సెట్‌కు అప్లైచెయ్యాలనుకునే జనరల్ కేటగిరికి చెందిన అభ్యర్థులు రూ.500, మరియు ఎస్టీ, ఎస్టీ, పిహెచ్ కేటగిరికి సంబంధించిన అభ్యర్థులు రూ.300 రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలన్నారు. రుసుమును ఆన్‌లైన్లో డెబిట్, క్రెడిట్‌కార్డు మరియు నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చునన్నారు. ఈరోజు నుంచి అనగా 11వతేదీ నుండి వచ్చే నెల అంటే ఏప్రిల్ 26వ తేదీ వరకూ ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చునన్నారు. అపరాధ రుసుము రూ.1000తో (రూ.500 రెగ్యులర్ ఫీజు ప్లస్ రూ.500 లేట్ ఫీజ్) అన్ని కేటగిరిలకు చెందిన అభ్యర్థులు మే నెల 16వతేదీ నుంచి మే 4వతేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్ 12వతేదీ నుండి జరిగే నన్నయ సెట్-2020 ఎంట్రన్స్ పరీక్షకు మే 8వతేదీ నుండి హాల్‌టికెట్లను అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్ ఎకెఎన్‌యుడాట్ ఈడియుడాట్‌ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌ఎకెఎన్‌యుడిఓఎడాట్‌ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌నన్నయసెట్‌డాట్‌ఇన్ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఎంట్రన్స్‌కు సంబంధించి ఈ క్రింది విధంగా సైన్స్-6, ఆర్ట్స్-5 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## కామన్స్ టెస్ట్ నేమ్ కోర్సుల వివరాలిలా..

101కు సంబంధించి లైఫ్ సైన్స్‌సెస్ ఎంఎస్‌సి బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, బోటనీ, అక్వాకల్చర్, జుయాలజీ, మైక్రోబయోలజీ, క్లినికల్ న్యూట్రిషన్, 102కు సంబంధించి ఫిజికల్ సైన్సెసెస్ ఎంఎస్‌సి ఫిజిక్స్, జిఈఓ ఫిజిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్, 103కు సంబంధించి మేథమెటికల్ సైన్సెస్, ఎంఎస్‌సి అప్లైడ్ మేథమెటిక్స్, మేథమెటిక్స్, 104కు సంబంధించి కెమికల్ సైన్సెస్, ఎంఎస్‌సి అప్లైడ్ మేథమెటిక్స్ మరియు మేథమెటిక్స్, 105కు సంబంధించి జియాలజీ ఎంఎస్సీ జియోలజీ(పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్), 106కు సంబంధించి కంప్యూటర్ సైన్స్ ఎంఎస్‌సీ కంప్యూటర్ సైన్స్, 201కు సంబంధించి హ్యూమనటీస్ సోషల్ సైన్సెస్ ఎంకాం, ఎంహెచ్‌ఆర్‌ఎం ఎంఈడి, ఎంఎ ఎకానామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్సెస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఫిజియాలజీ, ఎకనామిట్రిక్స్, 202కు సంబంధించి ఎంఎ ఇంగ్లీస్, 203కి సంబంధించి ఎంఎ తెలుగు, 204కు సంబంధించి ఎంఎ హిందీ, 205కు సంబంధించి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంపిఈడిలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## పరీక్షలు ఈ జిల్లాల్లోని కేంద్రాల్లో..

కృష్ణాజిల్లా విజయవాడ ఎస్ఆర్ఆర్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పిజీ కళాశాల(ఎ), తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోని ఎస్‌కెబిఆర్ డిగ్రీ కళాశాల, కాకినాడలోని ఎంఎస్ఎన్ క్యాంవస్ డిగ్రీ కళాశాల అక్కున్న, రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటీ కళాశాల, రంపచోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోని సిఆర్‌రెడ్డి పిజీ కళాశాల, భీమవరంలోని కెజిఆర్ఎల్ కళాశాల ఆప్ పిజీ కోర్సెస్, జంగారెడ్డి గూడెంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెంలోని క్యాంపస్ కళాశాల అక్కుల్లో జరుగుతాయి. ఏకారణం చేతనైనా పైన తెలిపిన ఏ ఒక్క పరీక్షా కేంద్రాన్ని రద్దుచేసే అధికారం విశ్వవిద్యాలయానికి ఉంది. ఈ క్రింది సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కేంద్రాల్లో ఒరిజినల్స్ సర్టిఫికేట్స్ వెరిఫికేషన్, కౌన్సిలింగ్ జరుగుతుంది. ఆ వివరాలిలా.. ఏలూరులోని సిహెచ్ఎస్‌డిఎస్టీ తిశార కళాశాల ఫర్ ఉమెన్(ఎ), రాజమండ్రిలోని ఆదిత్య డిగ్రీ కళాశాల, భీమవరంలోని డిఎన్ఆర్ కళాశాల(ఎ), కాకినాడలోని ఎంఎస్ఎన్ క్యాంపస్ అక్కున్న, అమలాపురంలోని ఎస్‌కెబిఆర్ పిజీ కళాశాలలో జరుగుతాయి.

## కోవిడ్-19 ప్రభావంతో 'నన్నయ' విద్యార్థులకు సెలవులు

నన్నయ విశ్వవిద్యాలయం: కోవిడ్-19 ప్రభావంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థులందరికీ పరీక్షల వరకు సెలవులు ప్రకటించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కోవిడ్-19(కరోనా) దృష్ట్యా ప్రభుత్వ సూచనలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నన్నయ రాజమహేంద్రవరం క్యాంపస్, కాకినాడ, తాడేపల్లిగూడెం పీజీ సెంటర్లు, వర్సిటీ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ పరీక్షల వరకు సెలవులు ఇచ్చామన్నారు. తిరిగి పరీక్షలు రాసేందుకు మాత్రమే విద్యార్థులు కళాశాలలు, వర్సిటీ క్యాంపస్‌లకు వస్తారన్నారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులను హాస్టల్ వదిలి ఇళ్లకు వెళ్లాలని సూచించామన్నారు. వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, పీజీ సెంటర్లు ఈ ఉత్తర్వులను అనుసరించాలన్నారు.

**EENADU**
**EASTGODAVARI**
**15.03.2020**

**ANDHRAJYOTHI**
**EASTGODAVARI 15.03.2020**

## కోవిడ్-19 ప్రభావంతో 'నన్నయ'కు సెలవులు

**నన్నయ రిజిస్ట్రార్ గంగారావు**

**దివాన్‌చెరువు, మార్చి 14:** కోవిడ్-19 ప్రభావంతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం విద్యార్థులకు శనివారం నుంచి సెలవు ప్రకటించినట్టు నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు తెలిపారు. కోవిడ్-19 దృష్ట్యా ప్రభుత్వం సూచనల మేరకు సెలవులు ప్రకటించామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లతోపాటు అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులందరికీ సెలవు ప్రకటించామన్నారు. హాస్టల్‌లోని విద్యార్థులందరూ హాస్టల్‌ను వదిలి ఇంటికి వెళ్లాలని కోరామని తెలిపారు. యూజీ పరీక్షలు ఈనెల 31 నుంచి, పీజీ పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. విద్యార్థులు తమ పరీక్షల కోసం తిరిగి వస్తారని చెప్పారు. విశ్వవిద్యాలయ సిబ్బంది ప్రభుత్వ పనిదినాలలో యథావిధిగా విధులకు హాజరుకావాలన్నారు. ఈ ఉత్తర్వులు కాకినాడలో ఏకేఎన్‌యూ ఎంఎస్‌ఎం యూజీ క్యాంపస్, తాడేపల్లిగూడెంలోని యూజీ క్యాంపస్‌లకు కూడా వర్తిస్తుందన్నారు. ఉభయ గోదావరి జిల్లాలోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అన్ని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు దీనిని అనుసరించాలని తెలిపారు.

# కోవిడ్-19 ప్రభావంతో 'నన్నయ' విద్యార్థులకు సెలవులు


నన్నయ విశ్వవిద్యాలయం: కోవిడ్-19 ప్రభావంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని విద్యార్థులందరికీ పరీక్షల వరకు సెలవులు ప్రకటించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కోవిడ్-19(కరోనా) దృష్ట్యా ప్రభుత్వ సూచనలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నన్నయ రాజమహేంద్రవరం క్యాంపస్, కాకినాడ, తాడేపల్లిగూడెం పీజీ సెంటర్లు, వర్సిటీ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ పరీక్షల వరకు సెలవులు ఇచ్చామన్నారు. తిరిగి పరీక్షలు రాసేందుకు మాత్రమే విద్యార్థులు కళాశాలలు, వర్సిటీ క్యాంపస్‌లకు వస్తారన్నారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులను హాస్టల్ వదిలి ఇళ్లకు వెళ్లాలని సూచించామన్నారు. వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, పీజీ సెంటర్లు ఈ ఉత్తర్వులను అనుసరించాలన్నారు.

**EENADU
EASTGODAVARI
15.03.2020**

**EENADU**
**EASTGODAVARI**
**16.03.2020**

# 'నన్నయ' పరీక్షల తేదీల్లో మార్పుల్లేవు: వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడిన నేపథ్యంలో పరీక్షల తేదీలు ముందుకు వచ్చాయని జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. యూజీ పరీక్షలు మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 29 వరకు జరుగుతాయన్నారు. ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి పీజీ పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు. తేదీల్లో ఎలాంటి మార్పులు రాలేదని, వర్సిటీ ప్రకటించిన తేదీల్లోనే పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.



వసతి గృహాలను పరిశీలిస్తున్న రిజిస్ట్రార్

EENADU RAJANAGARAM 16.03.2020

## వసతి గృహాల పరిశీలన

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల వసతి గృహాలను రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు ఆదివారం పరిశీలించారు. కరోనా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో విద్యార్థులకు సెలవులు ప్రకటించిన క్రమంలో వారు ఇంటికి వెళ్లిందీ, లేనిదీ పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాల శుభ్రతగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ANDHRAJYOTHI RAJANAGARAM 16.03.2020

### వసతి గృహాల పరిశుభ్రత పట్ల
## ప్రత్యేక శ్రద్ధ అవసరం

**దివాన్‌చెరువు, మార్చి 15:** విశ్వవిద్యాలయ విద్యార్థుల వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగరావు సిబ్బందికి సూచించారు. విశ్వవిద్యాలయంలోని మహిళల, పురుషుల వసతి గృహాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ గంగారావు

**EENADU EASTGODAVARI 18.03.2020**



వర్సిటీ ప్రాంగణంలో సర్వే చేస్తున్న భూగర్భజలవనరుల శాఖ అధికారులు

# 'నన్నయ'లో నీటి సమస్యను పరిష్కరించాలి

## భూగర్భజల శాఖ అధికారులకు వీసీ సూచన

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నీటి సమస్యను శాస్త్రీయబద్ధంగా పరిష్కరించాలని భూగర్భ జలశాఖ అధికారులకు ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సూచించారు. వర్సిటీలోని వసతిగృహాల్లో విద్యార్థుల నీటి సమస్యను ఆయన భూగర్భ జలశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భూగర్భజలశాఖ అధికారులు మంగళవారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీలో ఇప్పటికే రెండు గొట్టపు బావులున్నాయని, మరో మూడు బావులను ఏర్పాటు చేసి నీటి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. భూగర్భజల గణాంకాలను తెలుసుకునే హైడ్రాలజీ ప్రాజెక్టును క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. దీని ద్వారా క్యాంపస్‌లోని భూగర్భ నీటి నాణ్యత తెలియడంతోపాటు జియాలజీ విద్యార్థులకు పరిశోధనల పరంగా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం భూగర్భ జల శాఖ అధికారులు వర్సిటీలోని మూడు ప్రాంతాలను గుర్తించి నమూనాలను సిద్ధం చేసుకున్నారు. హైడ్రాలజీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాంతాన్ని పీజో మీటరు సహకారంతో సర్వే చేశారు. కార్యక్రమంలో వర్సిటీ ఇంజినీర్ డాక్టర్ కె.నూకరత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ వై.శ్రీనివాస్, క్షేత్ర అధికారి రాధాకృష్ణ, జియాలజిస్టు ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

SAKSHI KAKINADA CITY 18.03.2020

## ప్రగతి వైపు పయనించండి

**నన్నయ వర్సిటీ వీసీ జగన్నాథరావు**

**బాలాజీచెరువు:** పట్టభద్రులైన విద్యార్థులు ప్రగతి పథం వైపు పయనించాలని నన్నయ వర్సిటీ వీసీ ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. ఐడియల్ డిగ్రీ కళాశాల పట్టభద్రుల దినోత్సవం మంగళవారం సాయంత్రం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ జగన్నాథరావు విద్యార్థులకు విద్య విలువలను తెలియజేస్తూ సందేశాత్మ కాన్ని ఉదాహరణగా తెలిపారు. వర్షపు చుక్కలు సముద్రంలో పడితే ఉప్పు నీరుగా మారుతాయని, అదే శంఖంలో పడితే ముత్యంగా మారుతాయని, అలాగే ప్రతి విద్యార్థి ఆణిముత్యంలా మారి సంఘానికి మేలుచేసే పరిశోధనలు చేపట్టి అభివృద్ధి మార్గానికి బాట వేయాలన్నారు. కృషి నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుందని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం, టాటాబిర్లాల వంటి జీవిత చరిత్ర విజయాలు ఉదాహరణగా వివరించారు. జేఎన్‌టీయూకే మాజీ వీసీ డాక్టర్ అల్లం అప్పారావు మాట్లాడుతూ భావి ఇంజనీర్లు స్టార్టప్ ఐడియాలతో ముందుకు వచ్చి సహజ వనరులను వినియోగించి ఆధునిక సాంకేతికత సహాయంతో వ్యవస్థాపకులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్, పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంటెంట్ డాక్టర్ పి.చిరంజీవినికుమారి, ప్రిన్సిపాల్ ఝాన్సీలక్ష్మి, పీఆర్‌ఓ సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టభద్రుల దినోత్సవంలో మాట్లాడుతున్న నన్నయ వర్సిటీ వీసీ జగన్నాథరావు

EENADU EASTGODAVARI 18.03.2020

## పట్టుదలతో లక్ష్యం ఛేదించాలి

**నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు**

విద్యుత్తు నగర్(ఇంద్రపాలెం): విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు అన్నారు. మంగళవారం విద్యుత్తు నగర్‌లోని ఐడియల్ కళాశాలలో జరిగిన 2018-2019 డిగ్రీ విద్యార్థుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతర శ్రమ, కఠోర దీక్షతో చదివితే ర్యాంకులు వస్తాయన్నారు. నిబద్ధత, అవగాహనతో చదివితే జీవిత ఆశయాన్ని నెరవేర్చుకోవచ్చన్నారు. దేశంలో 46 శాతం పట్టభద్రులు ఉద్యోగాల వేటలో ఉన్నారని తెలిపారు. ఉద్యోగాల కోసం పరుగెత్తకుండా స్వయం ఉపాధి కల్పనపై దృష్టి సారించి, నూతన ఆవిష్కరణలతో సమాజానికి మార్గదర్శనం చేయాలన్నారు. అలాంటప్పుడే పోటీ ప్రపంచం మనలను గుర్తిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూకే మాజీ వీసీ అల్లం అప్పారావు, ఆర్‌జేడీ డేవిడ్ కుమార్ స్వామి, పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ, కళాశాల అధ్యక్షుడు మూర్తి, ఛైర్మన్ కృష్ణంరాజు, కరస్పాండెంట్ చిరంజీవనికుమారి పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు


స్నాతకోత్సవానికి హాజరైన విద్యార్థులు

ANDHRAJYOTHI KAKINADA CITY 18.03.2020

## విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలి

» అక్నూ వీసీ జగన్నాథరావు » ఐడియల్ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

కాకినాడ రూరల్, మార్చి 17: విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని, కొంత సమాజసేవకు కృషి చేయాలని అక్నూ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. మంగళవారం కాకినాడ విద్యుత్‌నగర్‌లోని ఐడియల్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్నూ వీసీ, గౌరవ అతిథిగా జేఎన్‌టీయూకే మాజీ వీసీ, ఎన్‌ఐటీటీటీఆర్ ఛైర్మన్ అల్లం అప్పారావు, ఆర్‌జేడీ డేవిడ్ కుమార్‌స్వామి, కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తి, కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవినీకుమారి, డైరెక్టర్ కృష్ణంరాజు, పీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ చప్పిడి కృష్ణ, సీతః ప్రసాద్, డాక్టర్ సోమరాజు, నిర్మలారాణి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కె.ఝాన్సీలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ విద్యారులకు వ్యక్తిత్వం, పట్టుదల, భావవక్తీకరణలు ముఖ్యమన్నారు. లక్ష్యం పెద్దదిగా ఉండాలని ప్రణాళికతో కూడిన శ్రమ చేస్తే దేనినైనా సాధించవచ్చని తెలిపారు. ఆంగ్లాన్ని ప్రతీ విద్యార్థి బాగా నేర్చుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అల్లం అప్పారావు మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ముందుచూపు ఉండాలని, సమయాన్ని వృథా చేయరాదని చెప్పారు. అధ్యాపకులు నిత్యం నూతన విషయాలను నేర్చుకుని విద్యార్థులను మరింత ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ముఖ్య అతిథులు 2019 బ్యాచ్‌కు చెందిన సుమారు 250 మంది బీఏ, బీకామ్, బీఎస్సీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మందికి పతకాలను ప్రదానం చేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అక్నూ వీసీ



మాట్లాడుతున్న అల్లం అప్పారావు

ANDHRAJYOTHI KAKINADA CITY 18.03.2020

# విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలి

» అక్నూ వీసీ జగన్నాథరావు » ఐడియల్ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే




కార్యక్రమంలో మాట్లాడుతున్న అక్నూ వీసీ

కాకినాడ రూరల్, మార్చి 17: విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని, కొంత సమాజసేవకు కృషి చేయాలని అక్నూ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. మంగళవారం కాకినాడ విద్యుత్‌నగర్‌లోని ఐడియల్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్నూ వీసీ, గౌరవ అతిథిగా జేఎన్‌టీయూకే మాజీ వీసీ, ఎన్ఐటీటీటీఆర్ చైర్మన్ అల్లం అప్పారావు, ఆర్‌జేడీ డేవిడ్ కుమార్‌స్వామి, కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తి, కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవినీకుమారి, డైరెక్టర్ కృష్ణంరాజు, పీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ చప్పిడి కృష్ణ, సీఈ ప్రసాద్, డాక్టర్ సోమరాజు, నిర్మలారాణి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కె.ఝాన్సీలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు




మాట్లాడుతున్న అల్లం అప్పారావు

మాట్లాడుతూ విద్యారులకు వ్యక్తిత్వం, పట్టుదల, భావవక్తీకరణలు ముఖ్యమన్నారు. లక్ష్యం పెద్దదిగా ఉండాలని ప్రణాళికతో కూడిన శ్రమ చేస్తే దేనినైనా సాధించవచ్చని తెలిపారు. ఆంగ్లాన్ని ప్రతీ విద్యార్థి బాగా నేర్చుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అల్లం అప్పారావు మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ముందుచూపు ఉండాలని, సమయాన్ని వృథా చేయరాదని చెప్పారు. అధ్యాపకులు నిత్యం నూతన విషయాలను నేర్చుకుని విద్యార్థులను మరింత ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ముఖ్య అతిథులు 2019 బ్యాచ్‌కు చెందిన సుమారు 250 మంది బీఏ, బీకామ్, బీఎస్సీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మందికి పతకాలను ప్రదానం చేశారు.

EENADU EASTGODAVARI 18.03.2020

# పట్టుదలతో లక్ష్యం ఛేదించాలి

## నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు

విద్యుత్తు నగర్(ఇంద్రపాలెం): విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు అన్నారు. మంగళవారం విద్యుత్తు నగర్‌లోని ఐడియల్ కళాశాలలో జరిగిన 2018-2019 డిగ్రీ విద్యార్థుల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతర శ్రమ, కఠోర దీక్షతో చదివితే ర్యాంకులు వస్తాయన్నారు. నిబద్ధత, అవగాహనతో చదివితే జీవిత ఆశయాన్ని నెరవేర్చుకోవచ్చన్నారు. దేశంలో 46 శాతం పట్టభద్రులు ఉద్యోగాల వేటలో ఉన్నారని తెలిపారు. ఉద్యోగాల కోసం పరుగెత్తకుండా స్వయం ఉపాధి కల్పనపై దృష్టి సారించి, నూతన ఆవిష్కరణలతో సమాజానికి మార్గదర్శనం చేయాలన్నారు. అలాంటప్పుడే పోటీ ప్రపంచం మనలను గుర్తిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూకే మాజీ వీసీ అల్లం అప్పారావు, ఆర్‌జేడీ డేవిడ్ కుమార్ స్వామి, పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ, కళాశాల అధ్యక్షుడు మూర్తి, ఛైర్మన్ కృష్ణంరాజు, కరస్పాండెంట్ చిరంజీవనికుమారి పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు


స్నాతకోత్సవానికి హాజరైన విద్యార్థులు

SAKSHI EASTGODAVARI 16.03.2020

## మార్చి 31 నుంచే 'నన్నయ' డిగ్రీ పరీక్షలు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): కరోనా వ్యాధి కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు వారాలపాటు వాయిదా పడిన నేపథ్యంలో యూనివర్సిటీ పరిధిలో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలు రద్దు చేసిన తేదీలలో (మార్చి 19 నుంచి) జరుగుతాయంటూ కొందరు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కారణంగా ఈ పరీక్షలను మార్చి 31కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికలు వాయిదా పడినందున పాత తేదీలలోనే పరీక్షలు జరుగుతాయంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఈ ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని, తాము ప్రకటించిన విధంగా డిగ్రీ పరీక్షలు మార్చి 31 నుంచి, పీజీ పరీక్షలు ఏప్రిల్ 4 నుంచి జరుగుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

EENADU
EASTGODAVARI
16.03.2020

### 'నన్నయ' పరీక్షల తేదీల్లో మార్పుల్లేవు: వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడిన నేపథ్యంలో పరీక్షల తేదీలు ముందుకు వచ్చాయని జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. యూజీ పరీక్షలు మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 29 వరకు జరుగుతాయన్నారు. ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి పీజీ పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు. తేదీల్లో ఎలాంటి మార్పులు రాలేదని, వర్సిటీ ప్రకటించిన తేదీల్లోనే పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

ANDHRAJYOTHI EASTGODAVARI 16.03.2020

### 'నన్నయ' విద్యార్థుల ఇంటి బాట



కరోనా వైరస్ ప్రచారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, దాని పరిధిలోని కళాశాలలకు సెలవులు ప్రకటించారు. దీంతో వర్సిటీలోని వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు ఆదివారం ఇంటి ముఖం పట్టారు...7లో

### 'నన్నయ' నుంచి ఇంటికి.

దివా
న్చెరువు: కోవిడ్-19 ప్రభావంతో నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు సెలవు ప్రకటించామని, సిబ్బంది విధులకు హాజరుకావాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి.గంగారావు స్పష్టం చేశారు. హాస్టల్‌లోని విద్యార్థులంతా హాస్టల్‌ను వదిలి ఇంటికి వెళ్లాలని వర్సిటీ అధికారులు ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో వసతిగృహాల సందర్శన సమయంలో ఇంకా అక్కడే ఉన్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. సుదూర ప్రాంతాలకు చెందిన తమకు మధ్యాహ్న సమయంలోనే రైలు సౌకర్యం ఉన్నందున తమ ఇళ్లకు బయలుదేరి వెళ్తున్నామన్నారు. వర్సిటీ ప్రాంగణంలోని హాస్టల్స్‌లో ఉంటున్న చాలామంది విద్యార్థులు ఆదివారం ఇంటిముఖం పట్టారు. పురుషుల, మహిళల వసతిగృహాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన వెయ్యిమంది విద్యార్థులు ఉంటున్నారు. ఆదివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత తమ గ్రామాలకు పయనమయ్యారు.

# సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆన్‌లైన్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలను విసి మొక్కా జగన్నాథరావు బుధవారం ప్రారంభించారు. లాక్ డౌన్ నేపథ్యంలో తన స్వగృహం నుంచే ఆయన ఆన్ లైన్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సర్వీసెస్ వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ 'నన్నయ్య న్యూస్ టీవీ' అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా మాట్లాడారు. యుజిసి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సూచనతో సామాజిక బాధ్యతగా విశ్వవిద్యాలయం నుంచి ఆన్ లైన్ మానసిక కౌన్సెలింగ్ సేవలను ప్రారంభించామన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 24 గంటల ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కరోనా వైరస్ కారణంగా లాక్‌డౌన్‌లో ఉన్న ప్రజల మానసిక స్థితుల్లో మార్పులు వస్తుంటాయని అటువంటి వారు ఆన్‌లైన్‌లో సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలను ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఆందోళన, నిరాశ, భయాలు, ఇతర మానసిక క్షోభ వంటి సమస్యలున్న వారు కౌన్సెలింగ్ సేవలను పొందొచ్చన్నారు. కోవిడ్-19 బాధిత వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులకు, మెడికల్ అండ్ పారా మెడికల్ స్టాఫ్‌నకు, మున్సిపల్, శానిటరీ సిబ్బందికి, పోలీసులకు, డయాబెటిస్, బిపి, మత్తు పదార్థాలకు బానిసైన వారికి, విభిన్న మానసిక క్షోభ ఉన్న విద్యార్థులకు ఈ సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు ఎంతో అవసరమన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 30 మంది సభ్యులు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వారి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. కౌన్సెలింగ్ సేవలు అవసరమైన అభ్యర్థులు వారిని ఆన్‌లైన్‌లో సంప్రదించొచ్చన్నారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సేవలకు సహకరించిన వారికి ఈ సందర్భంగా వీసీ అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి Thu, 09 April 2020
epaper.prajasakti.com/c/50783105

## యూజీసీ సూచనల మేరకే వర్సిటీ పరీక్షలు, అడ్మిషన్లు

రాజానగరం: యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు పరీక్షలు, అడ్మిషన్లు జరుగుతాయని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు ప్రకటించారు. ఈ విషయమై ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని ఆయన పేర్కొన్నారు. లాక్ డౌన్ నేపథ్యంలో పరీక్షలు జరగనందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ అధ్యాపకులకు, వర్సిటీ సిబ్బందికి తరచూ ఫోన్లు చేస్తున్నారు. వాటిపై స్పందిస్తూ ఆయన పై విధంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సాక్షి Fri, 01 May 2020
https://epaper.sakshi.com/c/

ఈనాడు
epaper.eenadu.net

## పరీక్షలపై ఆందోళన వద్దు: నన్నయ వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు పరీక్షలు, ప్రవేశాలు జరుగుతాయని, విద్యార్థులు ఆందోళన చెందవద్దని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వర్సిటీ అధికారులకు ఫోన్లు చేసి ఆందోళన చెందుతుండడంపై ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెమిస్టర్ పరీక్షలు, వాటి ఫలితాలు, ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్లు వంటి అన్ని విద్యాపరమైన అంశాలు ఆలస్యమైనా ఏటా జరిగినట్లే యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. లాక్‌డౌన్ తరువాత పరిమితమైన గడువుతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వర్సిటీలోని అధ్యాపకేతర సిబ్బందిగా పనిచేస్తున్న ఎస్.శ్రీరామమూర్తి మృతికి వీసీ, తదితరులు గురువారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

Date : 01/05/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## విద్యార్థులూ ఆందోళన చెందవద్దు

▸ నన్నయ వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, ఏప్రిల్ 30: విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందవద్దని యూజీసీ, ఉన్నత విద్యామండలి సూచన మేరకు పరీక్షలు, ప్రవేశాలు జరుగుతాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. గురువారం దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. యూజీసీ కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసిందని, వాటిని ఉన్నత విద్యామండలితో చర్చించి మెరుగైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సెమిస్టర్ పరీక్షల నిర్వహణ, అడ్మిషన్ ప్రక్రియ, ప్రవేశ పరీక్షల వంటి అన్ని అంశాలు ఆలస్యమైనా ఈ ఏడాది యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. లాక్‌డౌన్ తర్వాత పరిమితమైన గడువుతో పరీక్షలు, ఫలితాలు, ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వీటి నోటిఫికేషన్లను పత్రికా ప్రకటన, విశ్వవిద్యాలయ వెబ్‌సైట్, నన్నయ యూట్యూబ్ ఛానల్ ద్వారా ముందుగానే తెలియజేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 01 May 2020 https://epaper.andhraj

## ఆన్‌లైన్ విద్యావిధానానికి ప్రాధాన్యం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మే 6: ఆధునిక కాలంలో ఆన్‌లైన్ విద్యావిదానానికి ఎంతో ప్రాధాన్యం పెరిగిందని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జగన్నాధరావు తెలిపారు. స్థానిక విశ్వవిద్యాలయంలో సైన్స్ బయోటిక్ సహకారంతో అడ్వాన్స్ క్రిమోటోగ్రఫీ టెక్నిక్స్ అండ్ ఇండస్ట్రీ ఆర్గనైజేషన్ అనే అంశంపై బుధవారం డిజిటల్ సెమినార్ నిర్వహించారు. యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వీసీ ముఖ్యఅతిధిగా ప్రారంబోపన్యాసం చేస్తూ భవిష్యత్‌లో డిజిటల్ సెమినార్ల వినియోగం ఎంతో ఉందన్నారు. లాక్‌డౌన్ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులకు ఇటువంటి సెమినార్లు ఎంతో అవసరమన్నారు. సైన్స్ విద్యార్థులకు పరిశోధకులకూ, అధ్యాపకులకూ ఉపయోగపడేలా ఇటువంటి సెమినార్లు ఇంకా జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు మాట్లాడుతూ ఆధునిక కోమోటోగ్రఫీకి సంబంధించిన అంశాలపై సెమినార్‌లో చర్చించామన్నారు. అనంతరం శివకుమార్, రాయ్‌మాడా తమ ప్రజంటేషన్లు అందించారు. ఉభయగోదావరి జిల్లాలోని క్యాంపస్‌లు, అనుబంద కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 07 May 2020
https://epaper.andhrajyothy.com/c/51

## 'నన్నయ'లో డిజిటల్ సెమినార్

రాజానగరం: అధ్యాపకులు, పరిశోధకులతో జూమ్ యాప్ ద్వారా స్పిన్కో బయోటెక్ సహకారంతో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'అడ్వాన్స్‌డ్ క్రోమాటోగ్రఫీ టెక్నిక్స్ అండ్ ఇండస్ట్రీ అప్లికేషన్' అనే అంశంపై బుధవారం డిజిటల్ సెమినార్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమణేశ్వరి కో ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు ప్రారంభోపాన్యాసం ఇస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యారంగంలో కూడా మార్పులు అనివార్యమన్నారు. హెచ్‌పీఎల్‌సీ బేసిక్స్‌పై శివకుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, కాకినాడ, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లు, ఉభయ గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 07 May 2020
https://epaper.sakshi.com/c,

ఈనాడు
epaper.eenadu.net

## పరీక్షలపై ఆందోళన వద్దు: నన్నయ వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు పరీక్షలు, ప్రవేశాలు జరుగుతాయని, విద్యార్థులు ఆందోళన చెందవద్దని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వర్సిటీ అధికారులకు ఫోన్లు చేసి ఆందోళన చెందుతుండడంపై ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెమిస్టర్ పరీక్షలు, వాటి ఫలితాలు, ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్లు వంటి అన్ని విద్యాపరమైన అంశాలు ఆలస్యమైనా ఏటా జరిగినట్లే యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. లాక్‌డౌన్ తరువాత పరిమితమైన గడువుతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వర్సిటీలోని అధ్యాపకేతర సిబ్బందిగా పనిచేస్తున్న ఎస్.శ్రీరామమూర్తి మృతికి వీసీ, తదితరులు గురువారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

Date : 01/05/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## రేపటినుంచి 'నన్నయ'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్: వీసీ

దివాన్‌చెరువు, మే 9: నన్నయ విశ్వవిద్యాలయంలో ఈనెల 11 నుంచి 15 వరకు ఆన్‌లైన్ ఫ్యాకల్టీ నిర్వహిస్తున్నట్టు వీసీ ఎం.జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆన్‌లైన్ ద్వారా శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవిడ్-19 తర్వాత బోధనా, దాని సవాళ్లు-వ్యూహాలు అనే అంశంపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముంబైకి చెందిన రీసెర్చ్‌ఫోరమ్, యూనివర్సిటీ ఆఫ్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 10 May 2020
https://epaper.andhrajyothy.com/c/5176629

## విద్యార్థులకు ఆన్‌లైన్‌లో సృజనాత్మక పోటీలు

### నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు మే 10: విద్యార్థుల సృజనాత్మకతను పెంచడానికి క్వారంటైన్ డైరీ పేరుతో ఆన్‌లైన్ పోటీలు నిర్వహిస్తున్నామని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎం.జగన్నాథరావు ఆదివారం తెలిపారు. కరోనాకు సంబంధించిన 8 రకాల అంశాలపై వ్యాసరచన, కవిత్వం, స్లోగన్, పోస్టర్ వంటి నాలుగు కేటగిరిజీలలో పోటీ నిర్వహిస్తామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌తోపాటు ఉభయగోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలల విద్యార్థులందరూ పోటీకి అర్హులేనన్నారు. ఈనెల 25వ తేదీ లోపు విద్యార్థులు తాము రూపొందించిన అంశాలను పీడీఎఫ్ ఫైల్ రూపంలో ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నన్నయ వెబ్‌సైట్, నన్నయ యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 11 May 2020
https://epaper.andhrajyothy.com/c.

## 'నన్నయ' విద్యార్థులకు ఆన్‌లైన్ పోటీలు

**రాజానగరం:** లాక్‌డౌన్ కారణంగా ఇళ్లకే పరిమితమైవున్న ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్, అనుబంధ కళాశాలల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే దిశగా 'క్వారంటైన్ డైరీ' పేరుతో ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించనున్నారు. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌కు సంబంధించిన ఎనిమిది అంశాలపై వ్యాసరచన, కవిత్వం, నినాదం (స్లోగన్), పోస్టర్ వంటి నాలుగు కేటగిరీల్లో ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.మూడు వేలు, ద్వితీయ బహుమతిగా రూ.రెండు వేలు అందించనున్నారు. ఇందుకుగాను ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను పీడీఎఫ్ ఫైల్‌లో ఆన్‌లైన్‌లో సమర్పించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఈ పోటీలకు కో ఆర్డినేటర్‌గా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, ఎం.శ్రీనివాసరావు అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు. ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్/నన్నయ యూట్యూబ్ చానల్‌ను సందర్శించాలన్నారు.

సాక్షి Mon, 11 May 2020
https://epaper.sakshi.com/c/51793203

## ఆధునిక విద్యా బోధన ఎంతో అవసరం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మే 11: మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానాలు కూడా మార్పు చెందాలని, ఆధునిక బోధన ఎంతో అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యంగ్ రీసెర్చ్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో 'పోస్ట్ కొవిడ్-19లో బోధనా విధానం-సవాళ్లు, వ్యూహాలు' అంశంపై ఐదురోజులపాటు జరిగే ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. ప్రాచీనకాలంనుంచి ఆధునిక కాలం వరకు విద్యావిధానంలో అనేక మార్పులు వచ్చాయని వీసీ అన్నారు. కరోనా మహమ్మారి కారణంగా బోధన సవాల్‌గా మారిన నేటికాలంలో గురువులకు ఆధునిక రీతిలో బోధన ఎంతో అవసరమని తెలిపారు. రిజిస్ట్రార్ బి.గంగారావు మాట్లాడుతూ అధ్యాపకులంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఆచార్య జీజీ ఠాగూర్ కీలకోపన్యాసం చేశారు.

ఆంధ్రజ్యోతి Tue, 12 May 2020
https://epaper.andhrajyothy.com/c/51823999

## సమష్టి కృషితో ఆర్థిక వ్యవస్థ పటిష్టం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, మే 23: కరోనా కారణంగా కుదేలైన భారతదేశ ఆర్థిక వ్యవస్థను సమష్టి కృషితో పటిష్టపరచాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం, ఫరిదాబాద్‌లోని అరుణ్‌జైట్లీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆన్‌లైన్ సదస్సు నిర్వహించారు. కోపియింగ్ స్ట్రాటజీస్ ఫర్ ఇండియాస్ ఎకానమి డ్యూరింగ్ పోస్ట్ కొవిడ్-19 అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ కొవిడ్-19 కారణంగా దేశానికి రోజుకు రూ.38వేలకోట్లు నష్టం వాటిల్లుతోంద న్నారు. నష్టాన్ని భర్తీ చేసేందుకు వ్యాపారం, రవాణా వంటి రంగాల్లో నూతన విధా నాలను అవలంభించాలన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకుని విద్య, మార్కెట్, వినోదం వంటి రంగాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. సాంకేతిక పని విధానాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 24 May 2020
https://epaper.andhrajyothy.com/c/

epaper.eenadu.net

## గ్రంథాలయ వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలి: వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అంబేడ్కర్ కేంద్రీయ గ్రంథాలయం, ఆంధ్ర వర్సిటీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని 'నన్నయ' వర్సిటీ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సూచించారు. సోమవారం ఆయన దీనికి సంబంధించిన వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు. 'ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్ అండ్ టెక్నిక్స్ ఫర్ రీసెర్చర్స్' అనే అంశంపై ఆన్‌లైన్‌లో వెబినార్‌ను నిర్వహించనున్నామన్నారు. ఆసక్తిగల వారు 27వ తేదీలోపు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.

Date : 26/05/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## 29న 'నన్నయ'లో వెబినర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో వెబినార్ నిర్వహిస్తున్నట్లు నన్నయ విసి ఆచార్య మొక్కా జగన్నాథ రావు తెలిపారు. 'ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్, టూల్స్ అండ్ టెక్నిక్స్ ఫర్ రిసెర్చర్స్' అనే అంశంపై మధ్యాహ్నం 2:30 గంటలకు ఆన్‌లైన్‌లో ఈ వెబినర్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్, ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్ ఇన్ సైన్సెస్, ప్లాగియారిజం అండ్ రీసెర్చ్ ఎథిక్స్ వంటి పలు అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తామని తెలిపారు. ఈ వెబినార్‌కు కన్వీనర్‌గా డాక్టర్ టి.సింహాచలం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ వి.ధనరాజు వ్యవహరిస్తున్నారని తెలిపారు. పరిమితితో కూడిన రిజిస్ట్రేషన్లతో జాతీయ స్థాయిలో వివిధ వ్యక్తులు ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. 27వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

Tue, 26 May 2020
epaper.prajasakti.com/c/52240862

## మేధో సంపత్తి హక్కుల్ని పరిరక్షించుకోవాలి

### 'నన్నయ' ఉప కులపతి జగన్నాథరావు

దివాన్‌చెరువు, మే 26: పేటెంట్ హక్కులను పొందడంలో మన దేశం పదోస్థానంలో ఉందని, మేధో సంపత్తి హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగం, అవర్ స్టెఫింగ్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఇంటలెక్చువల్ ప్రోపర్టీ రైట్స్- కరెంట్ ఇష్యూస్, ఛాలెంజస్' అంశంపై మంగళవారం జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. పేటెంట్ హక్కులపై భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయన్నారు. దేశానికి మరిన్ని ఉపయోగకరమైన పేటెంట్లు కనుగొని హక్కులను సంపాదించుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. సదస్సు నిర్వాహకుల్ని రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారామ్ అభినందించారు.

### రేపటి నుంచి అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్వర్యంలో గురువారం నుంచి రెండ్రోజులపాటు అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు జరుగుతుందని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు మంగళవారం తెలిపారు. 'తెలుగు సాహిత్యం-సామాజిక చైతన్యం' అంశంపై తెలుగు శాఖాధిపతి తరపట్ల సత్యనారాయణ కన్వీనర్‌గా జరిగే సదస్సును సద్వినియోగం చేసుకోవాలని పరిశోధకులు, విద్యార్థులు, భాషాభిమానులకు విజ్ఞప్తి చేశారు. ప్రాచీన సాహిత్యం, నవలా సాహిత్యం, అధునిక కవిత్వం, వచన కవిత్వం అంశాలపై సదస్సులో చర్చిస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 27 May 2020
https://epaper.andhrajyothy.c

## పేటెంట్ హక్కులు పొందడంలో ముందుండాలి

### 'నన్నయ' వీసీ జగన్నాథరావు

రాజానగరం: దేశంలో అపారమైన మేథోసంపత్తి ఉన్నా పేటెంట్ హక్కులను పొందడంలో మాత్రం ప్రపంచంలో పదో స్థానంలో ఉన్నామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పేటెంట్ హక్కులపై అనేక సమస్యలు వచ్చే అవకాశాలున్నందున ఇకనైనా వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగం, అవర్ స్టెఫింగ్ సొల్యూషన్స్‌తో కలసి 'ఇంటలెక్చువల్స్ ప్రాపర్టీ రైట్స్–కరెంట్ ఇష్యూస్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై మంగళవారం ఆన్‌లైన్ సదస్సు నిర్వహించారు. దేశానికి మరిన్న ఉపయోగపకరమైన పేటెంట్లను కనుగొని, వాటి హక్కులను సంపాదించుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. దేశం నలుమూలల నుంచి 270 మంది విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు పాల్గొన్న ఈ ఆన్‌లైన్ సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డి, కోకన్వీనర్‌గా డాక్టర్ కె.దీప్తి వ్యవహరించారు.

### 28, 29 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు వెబినార్

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలుగు సాహిత్యం – సామాజిక చైతన్యం' అనే అంశంపై ఈనెల 28, 29లలో అంతర్జాతీయ తెలుగు వెబినార్‌ను నిర్వహించనున్నామని వీసీ ఆచార్య జగన్నాథరావు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12.45 గంటల వరకు జరిగే ఈ ఆన్‌లైన్ సదస్సుకు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు.

సాక్షి Wed, 27 May 2020
https://epaper.sakshi.com/c/5227

ఈనాడు
epaper.eenadu.net

మారి కసు నమోదు చేశారు.

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును ఇటీవల ఏర్పాటైన వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ సమష్టి కృషితో వర్సిటీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 31/05/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవాలి

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీలోని ఈసీఈ, ఈఐఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆన్‌లైన్ సదస్సు నిర్వహించారు. 'రోల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ ఎనలైటికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్' అంశంపై జరిగిన వెబినార్‌కు వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పెర్సిస్ అధ్యక్షురాలిగా వ్యవహరించగా వీసీ ముఖ్య ఉపన్యాసం చేశారు. ఇంజినీరింగ్ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఎనలైటికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌పై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. దీనిపై లోతైన పరిశోధనలు చేసి నిష్ణాతులుగా ఎదగాలన్నారు. హైదరాబాద్‌లోని ఎన్‌సీసీఎం సీనియర్ వైజ్ఞానిక అధికారి నరసింహం రిసోర్స్ పర్సన్‌గా హాజరై పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, కన్వీనర్లు శ్రీనివాసరాజు, విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

Date : 31/05/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 02

## అనలిటికల్ ఇన్స్టిట్యూమెంట్స్‌పై పరిశోధనలు జరగాలి

**» నన్నయ వీసీ జగన్నాథరావు**

దివాన్‌చెరువు, మే 30: అనలేటికల్ ఇన్స్టిట్యూమెంట్స్‌పై మరిన్ని లోతైన పరిశోధనలు జరగాలని నన్నయ వీసీ జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఈసీఈ, ఈఐఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వెబినర్ శనివారం నిర్వహించారు. రోల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ అనలేటికల్ ఇన్స్టిట్యూమెంటేషన్ అనే అంశంపై జరిగిన కార్యక్రమములో వీసీ మాట్లాడారు. ప్రస్తుతం అనలిటికల్ ఇన్స్టిట్యూమెంటేషన్‌కు ప్రాధాన్యం ఉందని, ఇంజనీరింగ్ అధ్యాపకులు, పరిశోధకులు దీనిపై పూర్తి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టి కృషితో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని వీసీ జగన్నాథరావు అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఈసీ సభ్యులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వర్సిటీ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. త్వరలోనే ఈసీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు పి.అశోక్, టి.జగన్మోహన్‌రెడ్డి, సాధిక, సునీత పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 31 May 2020
https://epaper.andhra

## వెబినార్‌లను సద్వినియోగం చేసుకోండి

**'నన్నయ' విసి మొక్కా జగన్నాథరావు**

రాజమహేంద్రవరం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఆయా విభాగాలు నిర్వహిస్తున్న వెబినార్‌లను అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం వెబినార్‌లకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. జూన్ 4న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'క్రియేటివ్ రైటింగ్ ఆఫ్ రీసెర్చ్ ప్రపోజల్స్ అండ్ ఆర్టికల్స్ -2020' అనే అంశంపై వెబినార్ జరుగుతుందని దీనికి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎపి స్టేట్ బయో డైవర్సిటీ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ వి.పద్మావతి కన్వీనర్‌గా 'పోస్టర్ బయో డైవర్సిటీ నర్చర్ నేచర్' అనే అంశంపై వెబినార్ జరుగుతుందని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'క్రిప్టోగ్రఫీ అండ్ కరెంట్ ట్రెండ్స్ ఇన్ సెక్యూరిటీ ఫర్ ప్రీవియస్ అప్లికేషన్స్' అనే అంశంపై వెబినార్ జరుగుతుందని చెప్పారు. జూన్ 6న డాక్టర్ పి.విజయనిర్మల కన్వీనర్‌గా 'కోవిడ్-19 రీసెర్చ్ స్ట్రేటజీస్ అండ్ థెరపెయుట్స్' అనే అంశంపై ఇంటర్నేషనల్ వెబినార్ జరుగుతుందని తెలిపారు. ఈ వెబినార్లలో దేశ, విదేశాలకు చెందిన ఆయా రంగాలలో నిష్ణాతులైన వారు పాల్గొంటారని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని మరిన్ని విభాగాలు వెబినార్‌లను నిర్వహిస్తున్నాయని వాటి వివరాలు త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.aknu.edu.inను సంప్రదించాలని తెలిపారు.

Thu, 04 June 2020
epaper.prajasakti.com/c/52501145

# వెబినార్‌లను సద్వినియోగం చేసుకోండి

## నన్నయ వీసీ జగన్నాథరావు

దివాన్ చెరువు, జూన్ 3: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలు ఈనెల4వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వెబినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు కోరారు. వెబినార్‌లకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన వెల్లడించారు. 4న నన్నయ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్రియేటివ్ రైటింగ్ ఆఫ్ రీసెర్చ్ ప్రపోజల్స్ ఆర్టికల్స్ 2020 అనే అంశంపై, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 5న నన్నయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్ బయోడైవర్సిటీ నర్చర్ నేచర్ అనే అంశంపై, మధ్యాహ్నం సీఎస్‌సీ ఆధ్వర్యంలో క్రిప్టోగ్రఫీ అండ్ కరెంట్ ట్రెండ్స్ ఇన్ సెక్యూరిటీ ఫర్ ప్రివియస్ అప్లికేషన్స్ అనే అంశంపై వెబినార్ జరుగుతుందన్నారు. 6న కొవిడ్-19 రీసెర్చ్ స్ట్రాటజీస్-థెరిపియట్స్ అనే అంశంపై అంతర్జాతీయ వెబినార్ జరుగుతుందని చెప్పారు. వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 04 June 2020
https://epaper.andhrajyothy.co

# ప్రాజెక్టుల్లో నైపుణ్యత అవసరం

## నన్నయ విసి జగన్నాథరావు

రాజమహేంద్రవరం : రీసెర్చ్ ప్రాజెక్టులు, రీసెర్చ్ పేపర్లకు సంబంధించిన ప్రతిపాదనల్లో నైపుణ్యాలు చాలా అవసరమని నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గురువారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'క్రియేటివ్ రైటింగ్ ఆఫ్ రీసెర్చ్ ప్రొపోజల్స్ అండ్ ఆర్టికల్స్ -2020' అనే అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. ఈ వెబినార్‌కు డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహించారు. విసి ముఖ్యఅతిథిగా కీలక ఉపన్యాసాన్ని అందించారు. పరిశోధన ప్రతులు, ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలు ఎంతో కీలకమైనవని తెలిపారు. ఆయా కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలతో పాటు డిఎస్‌టి, యుజిసి, సిఎస్ఐఆర్, డిఒడి, డిఒఎ వంటి సంస్థలకు ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసినప్పుడు ప్రతిపాదనలు చాలా స్పష్టత ఉండాలన్నారు. తాను పరిశోధకునిగా ఎదురైన అనుభవాలను విసి గుర్తు చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ ఇటువంటి సెమినార్లు కేవలం ఒక విభాగానికి సంబంధించినవి కాదన్నారు. అన్ని విభాగాల వారు ఇటువంటి పరిశోధన అంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెబినార్‌ను నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తరువాత గౌహతి ఐఐటికి చెందిన డాక్టర్ డి.పాము, తమిళనాడుకు చెందిన డాక్టర్ ఎ.అలెగ్జాండర్ క్రియేటివ్ రైటింగ్ ఆఫ్ రీసెర్చ్ ప్రొపోజల్స్ అండ్ ఆర్టికల్స్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమణేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు...

ప్రజాశక్తి Fri, 05 June 2020
epaper.prajasakti.com/c/52525988

# ప్రాజెక్టు ప్రతిపాదనల్లో నైపుణ్యాలు ఉండాలి

రాజానగరం: పరిశోధన ప్రాజెక్టులు, పరిశోధన పేపర్లకు సంబంధించిన ప్రతిపాదనల నైపుణ్యాలు భావి పరిశోధకులకు ఎంతో అవసరమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'క్రియేటివ్ రైటింగ్ ఆఫ్ రీసెర్చ్ ప్రొఫెషల్స్ అండ్ ఆర్టికల్స్–2020' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలతోపాటు డీఎస్టీ, యూజీసీ, సీఎస్ఐఆర్, డీఓడీ, డీఓఏ వంటి సంస్థలకు ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసినప్పుడు ప్రతిపాదనల్లో చాలా స్పష్టత ఉండాలన్నారు. తాను పరిశోధకుడిగా ఎదురైన అనుభవాలను వీసీ మననం చేసుకున్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 05 June 2020
https://epaper.sakshi.com/c/525

## 'నన్నయ' క్వారంటైన్ డైరీ విజేతలు

రాజానగరం: లాక్‌డౌన్ సమయంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆన్‌లైన్‌లో నిర్వహించిన 'క్వారంటైన్ డైరీ' పోటీల విజేతల వివరాలను ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథ రావు శనివారం ప్రకటించారు. లాక్‌డౌన్ వేళ విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించేలా, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ఈ పోటీలు నిర్వహించారు. కరోనాకు సంబంధించిన ఎనిమిది అంశాలపై వ్యాసరచన, కవిత్వం, నినాదం (స్లోగన్), పోస్టర్ వంటి నాలుగు కేటగిరీల్లో నిర్వహించిన ఈ పోటీలకు అపూర్వ స్పందన వచ్చిందని వీసీ తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో వేర్వేరుగా జరిగిన ఈ పోటీల్లో ప్రథమ స్థానం వచ్చిన వారికి రూ.3 వేలు, ద్వితీయ స్థానం వారికి రూ.2 వేలు చొప్పున నగదు బహుమతి అందిస్తామని వివరించారు. వీరితో పాటు ప్రతిభ కనబరచిన మరికొందరికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చని వీసీ తెలి

**విజేతల వివరాలివీ..**

**తెలుగు విభాగం**

**వ్యాసరచన** : ఐ.మైథిలి (అమలాపురం) ప్రథమ, చల్లా నవీన్ (కాకినాడ) ద్వితీయ.

**కవిత్వం**: కె.మహాలక్ష్మి ప్రథమ, ఎస్.పహట్న (రాజమహేంద్రవరం) ద్వితీయ.

**స్లోగన్** : డి.పవన్‌కుమార్ (రాజమహేంద్రవరం) ప్రథమ, గంపా శ్రీనివాస్ (పిఠాపురం) ద్వితీయ.

**ఇంగ్లిష్ విభాగం**

**వ్యాసరచన** : కోరుకొండ యోజన (తుని) ప్రథమ, డి.మోహన్‌కృష్ణ (రాజమహేంద్రవరం) ద్వితీయ.

**కవిత్వం** : టీఎల్ఎస్ మేఘన (తణుకు) ప్రథమ, పి.జాహ్నవి (ఏలూరు) ద్వితీయ.

**స్లోగన్** : టీఎల్ఎస్ మేఘన (తణుకు) ప్రథమ, మోహిత మహాలక్ష్మి (రాజమహేంద్రవరం) ద్వితీయ.

**పోస్టర్** : జంగా మిథిలేష్ ప్రథమ, ఎ.సంతోష్ (రాజమహేంద్రవరం) ద్వితీయ.

సాక్షి Sun, 07 June 2020
https://epaper.sakshi.com/c/

## కొవిడ్-19పై పరిశోధనలు అవసరం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, జూన్ 6: కొవిడ్-19పై వ్యూహాత్మక పరిశోధనలు అవసరమని నన్నయ యూనివర్సిటీ వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. కోవిడ్-19 రీసెర్చ్ స్ట్రాటజీఫర్పటీసీ అనే అంశంపై శనివారం అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నేటితరం పరిశోధకులు కోవిడ్-19పై ఏయే దేశాలు ఎటువంటి విధానాలను అనుసరించి మందులు తయారు చేస్తున్నారే అంశంపై పరిశోధనలు చేయవచ్చన్నారు. నన్నయ క్వారంటైన్ డైరీ పేరుతో నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలకు విశేష స్పందన లభించిందన్నారు. కేటగిరీల వారీగా విజేతలను ప్రకటించారు.

ఆంధ్రజ్యోతి Sun, 07 June 2020
https://epaper.andhrajyothy.

## 'క్వారంటైన్ డైరీ' పోటీలు విజయవంతం

**రాజమహేంద్రవరం** : విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 'క్వారంటైన్ డైరీ' పోటీలు విజయవంతం అయ్యాయని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. ఆన్‌లైన్ పోటీల ఫలితాలను విసి వెల్లడించారు. పోటీలకు మంచి స్పందన వచ్చిందని తెలిపారు. నన్నయ క్యాంపస్, ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు దీనిలో పాల్గొన్నారని తెలిపారు. కరోనాకు సంబంధించిన ఎనిమిది అంశాలపై వ్యాసరచన, కవిత్వం, నినాదం(స్లోగన్), పోస్టర్ వంటి నాలుగు కేటగిరీలలో పోటీలను నిర్వహించామని అన్నారు. ఈ నాలుగు కేటగిరీలలో తెలుగు మరియు ఇంగ్లీషు భాషలకు వేరువేరు ప్రథమ స్థానం కైవసం చేసుకున్న వారికి రూ.మూడు వేలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.రెండు వేలు నగదు అందిస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి Sun, 07 June 2020
epaper.prajasakti.com

## ప్రకృతి ఒడిగా నన్నయ విశ్వవిద్యాలయం

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో భూగర్భ జలాలను పెంచుతామని ప్రకతి ఒడిగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దుతామని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని విశ్వవిద్యాలయం ఆచరణాత్మకంగా చేయాలనే ఉద్దేశంలో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి చెందిన రిటైర్డ్ జియో ఇంజినీరు ఆచార్య వి.వెంకటేశ్వరరావును నన్నయ విశ్వవిద్యాలయానికి విసి ఆహ్వానించారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణమంతా రాతినేల కావడంతో నీటి ఎద్దడి ఎక్కువ ఉంటుందన్నారు. భూగర్భ జలాలను పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అనంతరం వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ ఇంజినీర్ డాక్టర్ సూకరత్నం, జియాలజీ విభాగాధ్యాపకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ పీటర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీరమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sun, 07 June 2020
epaper.prajasakti.com/c/52574904

## 'నన్నయ'లో కరోనా కట్టడికి జాగ్రత్తలు

దివాన్‌చెరువు, జూన్ 8: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కరోనా కట్టడికి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు సోమవారం తెలిపారు. వర్సిటీలోని అన్ని తరగతి గదులతోపాటు పరిపాలనా భవనం, అన్ని విభాగాల్లోనూ సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయించామన్నారు. అన్ని భవనాలకు, విభాగాలకు శానిటైజర్లు సరఫరా చేశామని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తాత్కాలికంగా నిలిపేశామన్నారు. త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది వ్యక్తిగత జాగ్రత్తలు పాటిస్తూ కరోనా కట్టడికి సహకరించాలని వీసీ కోరారు.

ఆంధ్రజ్యోతి Tue, 09 June 2020
https://epaper.andhrajyothy.com/c/52619

# పరీక్షల నిర్వహణకు 'నన్నయ' సిద్ధం

**రాజానగరం:** కరోనా వైరస్ లాక్ డౌన్‌తో ఆగిపోయిన డిగ్రీ పరీక్షలను త్వరలోనే నిర్వహించేందుకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ సిద్ధమవుతుంది. ఇందులో భాగంగా సోమవారం సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయించి యూనివర్సిటీలోని అన్ని గదులను పరిశుభ్రపరిచారు. ఇప్పటికే వారం రోజుల నుంచి సిబ్బంది విధులకు హాజరవుతుండగా, విద్యార్థులు కూడా పరీక్షల కోసం రానున్న నేపథ్యంలో కరోన వైరస్ కట్టడి కోసం అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథ రావు తెలిపారు. యూనివర్సిటీలోకి ప్రవేశించే ప్రధాన ముఖద్వారం వద్ద థర్మల్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి, టెంపరేచర్ ఆధారంగా మాస్కులు ధరించి లోపలికి అనుమతిస్తున్నామన్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేశామన్నారు. యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని కళాశాలలు ఈ విధమైన నియమాలను పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు.



**యూనివర్సిటీలోని తరగతి గదుల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారీ చేస్తున్న దృశ్యం**

సాక్షి Tue, 09 June 2020
https://epaper.sakshi.com/c/52619222

# అదను.. సృజనకు పదును..

● క్వారంటైన్ డైరీ పేరుతో 'నన్నయ' ఆన్‌లైన్ పోటీలు ● లాక్‌డౌన్ సమయాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, నన్నయ విశ్వవిద్యాలయం

కరోనా మహమ్మారి ప్రభావం విద్యారంగంపై అధికంగా పడింది. జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో మార్చిలో జరగాల్సిన పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా వర్సిటీ ఆధ్వర్యంలో అనేక ఆన్‌లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల మానసిక పరిస్థితుల్లో మార్పులు తీసుకొచ్చేలా వారి సృజనకు మెరుగులద్దుతున్నారు. ప్రస్తుత పరిస్థితులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇటీవల నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల్లోని అన్ని కళాశాలల విద్యార్థులకు క్వారంటైన్ డైరీ పేరుతో నాలుగు విభాగాల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సృజనాత్మక పోటీలకు విశేష స్పందన వచ్చింది. సుమారు 300 మందికిపైగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆయా విభాగాల్లో వివిధ ప్రదర్శనలు చేశారు. వ్యాసరచన, కవిత్వం, నినాదం, పోస్టర్ ప్రజెంటేషన్ విభాగాల్లో విద్యార్థులు వారి ప్రతిభను ఆన్‌లైన్‌లో వర్సిటీ అధికారులకు వివరించారు. వర్సిటీలో ఓ కమిటీ వాటిని పరిశీలించి విజేతలను ఎంపిక చేసింది.

వారిలో సుమారు అన్ని విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.



పోటీల్లో విజేతల వివరాలను విడుదల చేస్తున్న ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు

## సేవలకు సలాం..



కరోనా వైరస్ నేపథ్యంలో పోలీసులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ వారిపై కవిత రాశా. దీనికి వర్సిటీ పరిధిలో మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది. లాక్‌డౌన్‌లో తెలుగు పత్రికలు చదవడం, సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నో అంశాలను నేర్చుకున్నా. ఆన్‌లైన్‌లో వర్సిటీ నిర్వహించిన కవిత్వం పోటీలకు లాక్‌డౌన్ సమయం ఉపయోగపడింది. మరిన్ని నిర్వహిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది.

**- కోట మైథిలీ మహాలక్ష్మి, ఎంబీఏ విద్యార్థిని, ఎస్‌కేఆర్ మహిళా కళాశాల, రాజమహేంద్రవరం**

## విద్యారంగంపై కొవిడ్-19 ప్రభావం



కొవిడ్-19 వైరస్ విజృంభించడం వల్ల విద్యాపరమైన అంశాలపై ఎలాంటి ప్రభావం ఉండబోతోందనే దానిపై పోటీలు జరిగాయి. వ్యాసరచనలో మొదటి బహుమతి వచ్చింది. కొవిడ్-19 తరువాత ఆన్‌లైన్ తరగతులకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం, దానికి సంబంధించి ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై వ్యాసరచన చేశా.

**- కోరుకొండ యోజన, డిగ్రీ మూడో సంవత్సరం**

## రాష్ట్రస్థాయిలో నిర్వహణకు ఏర్పాట్లు

లాక్‌డౌన్ సమయంలో విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వారి దృష్టి ఇతర అంశాలపై మరలకుండా ఆన్‌లైన్‌లో వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నాం. క్వారంటైన్ డైరీ పేరుతో నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు విశేష స్పందన వచ్చింది. రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. .



**- వి.పెర్సిస్, క్వారంటైన్ డైరీ పోటీల కోఆర్డినేటర్, నన్నయ వర్సిటీ**

# సమిష్టి కృషితో నాక్ సాధ్యం

రాజానగరం జూన్ 9, ప్రభాతవార్త

సమిష్టి కృషితో నాక్ గుర్తింపు సాదిద్దామని విశ్వవిద్యాయలం అభివృద్ధి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకుపలతి ఆచార్య మొకా z జగన్నాధరావు అన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన నుండి నాక్ సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ మైయిర్ ఎడు ్యకేషన్ ఆదికవి నన్నయ ్య విశ్వవిద్యాలయానికి నాక్ గుర్ి_ంపు సాధనకై ఆన్ లైన్ అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో విశ్వవిద్యాలయం ఐక్యూఎసి కో-ఆర్టినేటర్ డాక్టర్ కెవి స్వామి ఆధ్వర్యలో జరిగిన సదస్సులో ఉపకుపలతి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ నాక్ సాధన ద్వారా రూసా తదితర సంస్థల నుండి పెద్ద మెత్తంలో నిధులు విడుదల అవుతాయని చెప్పారు. నాక్ కమిటీ సభ్యులు అంతా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడు ్యకేషన్ (యాఫ్సీ) సూచనలు, సలహాలు అనుసరించి వారి మార్గదర్శకంలో నాక్‌ను సాధించాలని తెలియజేశారు. దీనిలో యాప్సీ చైర్మెన్ ఆచార్య కె.రామోహనరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు విశ్వవిద్యాలయాలకు నాక్ గురి_ంపు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని అందులో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఒకటి అన్నారు. సమర్థవంతంగా పనిచేసి నాక్ గుర్తింపు గుర్తింపులో మంచి గ్రేడ్‌ను సాధించాలని తెలిపారు. గుర్తింపు కావల్సిన సూచనలు, సలహాలను ఆన్‌లైన్ ద్వారా తెలియజేసా_రని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రిన్సిపాల్స్, డీన్స్,అధికారులు, అధ్యాపకులే పాల్గొన్నారు.

Wed, 10 June 2020
https://epaper.vaartha.com/c/52642397

# సమష్టి కృషితో 'నాక్' గుర్తింపును సాధిద్దాం

రాజానగరం: యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతో అవసరమైన నాక్ గుర్తింపును సమష్టి కృషితో సాధిద్దామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. నాక్ గుర్తింపు సాధనపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో యూనివర్సిటీ మంగళవారం నిర్వహించిన ఆన్‌లైన్ సదస్సులో వీసీ పాల్గొన్నారు. యాప్సీ వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు యూనివర్సిటీలు నాక్ గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని, వాటిలో 'నన్నయ' ఒకటన్నారు. నాక్ గుర్తింపునకు అవసరమైన సలహాలు, సూచనలిచ్చారు. డాక్టర్ కేవీ స్వామి కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన ఈ ఆన్‌లైన్ సదస్సులో ప్రిన్సిపాల్స్, డీన్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**రిమోట్ సెన్సింగ్‌తో భూ వనరుల పర్యవేక్షణ**

భూ వనరుల పర్యవేక్షణలో రిమోట్ సెన్సింగ్ పాత్ర ఎంతో ఉంటుందని 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలోని జీయాలజీ విభాగం ఆధ్వర్యంలో 'భూమి ఉపరితల ప్రక్రియ, వనరుల పర్యవేక్షణ కోసం రిమోట్ సెన్సింగ్, గిస్ అనువర్తనాలు' అనే అంశంపై కూడా యూనివర్సిటీలో మంగళవారం వెబినార్ నిర్వహించారు.

సాక్షి Wed, 10 June 2020
https://epaper.sakshi.com/c/526368

# మెరుగైన పరిశోధనలు అవసరం

**వీసీ ఆచార్య జగన్నాథరావు**

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రసాయన శాస్త్రంలో ఆధునిక అంశాలపై మెరుగైన పరిశోధనలు అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ వెబినార్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను గురువారం ఆయన ప్రారంభించారు. 'రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ అప్రోచెస్ ఇన్ కెమిస్ట్రీ, కెమికల్ బయోలజీ అండ్ డ్రగ్ డిస్కవరీ' అనే అంశంపై జరిగిన వెబినార్‌కు విభాగాధిపతి జగన్‌మోహన్‌రెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కొత్త మందులు కనిపెట్టి సమాజానికి అందించడంలో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ జాతీయ విశ్వవిద్యాలయాలు, కెమికల్ సంస్థల నుంచి నిష్ణాతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో కొత్త విషయాలపై చర్చించేందుకు చక్కని అవకాశం ఏర్పడిందని చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, ప్రిన్సిపల్స్ ఆచార్య కె. శ్రీరమేష్, కె. రమణేశ్వరి, కోకన్వీనర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

**నన్నయ విశ్వవిద్యాలయం:** వ్యక్తిగత జాగ్రత్తలతోనే కరోనాను కట్టడి చేయగలమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. గురువారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నాలుగో తరగతి సిబ్బందికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కెజియా రాణి, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన పరిశోధనలు అవసరం

**విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు**

రాజమహేంద్రవరం : కట్ అండ్ పేస్ట్ మాదిరిగా కాకుండా విలువలతో కూడిన నూతన పరిశోధనలు నేటి సమాజానికి అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. బుధవారం కాకినాడలో నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో వన్ డే ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. 'అకడమిక్ పబ్లికేషన్ స్ట్రేటజీ - ప్లానింగ్ అండ్ ఎగ్జిక్యూషన్' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ మాగంటి శ్రీదేవి కన్వీనర్‌గా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా విసి మాట్లాడారు. పరిశోధనా వ్యాసాలు, పరిశోధనా పత్రాలు, ప్రచురణలు వంటివి ఎంతో బాధ్యతతో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నేటి పరిశోధనలే భవిష్యత్‌లో లిఖిత పూర్వక ఆధారాలని చెప్పారు. కాబట్టి పరిశోధనల్లో వాస్తవం, నాణ్యత, నవీకరణ, సజనాత్మకత ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలిపారు. పరిశోధనలపై వచ్చిన విమర్శలను సరిచేసుకొని ఉత్తమ పరిశోధనలను సమాజానికి అందించాలని చెప్పారు. ఒకే విధమైన అంశంపై చేసిన రెండు పరిశోధనలకు పూర్తి వ్యత్యాసం కనిపించాలని అన్నారు. విలువలతో కూడిన పరిశోధనలు భావితరాలకు ఎంతో అవసరమని తెలిపారు. రిజిస్ట్రార్ బి.గంగారావు మాట్లాడుతూ పరిశోధనలకు కావాల్సిన మార్గదర్శకాలపై చర్చించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు భావి వరిశోధకులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ హిరెన్‌పటేల్ పరిశోధనా పద్ధతులను పద్ధ తులు, ఉత్తమ పరిశోధనలు వ్యూహాలు, అమలుకు సంబం ధించిన అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్.ప్రశాంతిశ్రీ, ఎస్.టేకి, ఆయా విభాగాల అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
Thu, 11 June 2020
epaper.prajasakti.com/c/52666155

# విలువలతో కూడిన పరిశోధనలు అవసరం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, జూన్ 10: విలువలతో కూడిన నూతన వాస్తవ పరిశోధనలు నేటి సమాజానికి అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాధరావు అన్నారు. కాకినాడలోని ఎమ్.ఎస్.ఎన్ క్యాంపస్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అకడమిక్ పబ్లికేషన్ స్ట్రేటజీ - ప్లానింగ్, ఎడ్యుకేషన్ అనే అంశంపై ఒకరోజు ఎఫ్‌డీపీ బుధవారం నిర్వహించారు. శ్రీదేవి మాగంటి కన్వీనర్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ పరిశోధన వ్యాసాలు, ప్రచురణలు, పరిశోధన పత్రాలు వంటివి ఎంతో బాధ్యతతో నిర్వహించాలన్నారు. నేటి పరిశోధనలే బవిష్యత్‌లో లిఖిత పూర్వక ఆదారాలే అని చెప్పారు. పరిశోధనల వాస్తవం, నాణ్యత, నవీకరణ, సృజనాత్మకత ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారాం, రిసోర్స్ పర్సన్ హిరెన్ పటేల్, ప్రత్యేక అధికారి ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ, ఆచార్య ఎస్.టెకీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Thu, 11 June 2020
https://epaper.andhrajyothy.

## వాస్తవాలు ప్రతిబింబించే పరిశోధనలు అవసరం

రాజానగరం: కట్ అండ్ ఫేస్ట్ తరహాలో కాకుండా నూతనత్వంతో కూడిన వాస్తవాలు ప్రతిబింబించే రీతిలో విలువలతో కూడిన పరిశోధనలు నేటి సమాజానికి అవసరమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్ ఆధ్వర్యంలో 'అకడమిక్ పబ్లికేషన్ స్ట్రెటజీ–ప్లానింగ్ అండ్ ఎగ్జిక్యూషన్' అనే అంశంపై బుధవారం వన్ డే ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. పరిశోధన వ్యాసాలు, పత్రాలు, ప్రచురణలు వంటివి ఎంతో బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. నేటి పరిశోధనలే భవిష్యత్తుకు లిఖిత పూర్వక ఆధారాలని, దీనిని గుర్తెరిగి పరిశోధనల్లో వాస్తవం, నాణ్యత, నవీకరణ, సృజనాత్మకత ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు మాట్లాడుతూ పరిశోధనలకు కావలసిన మార్గదర్శకాలపై చర్చించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. డాక్టర్ శ్రీదేవి మాగంటి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ, ఆచార్య ఎస్.టేకి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 11 June 2020
https://epaper.sakshi.com/c/52660119

## మూల్యాంకనాన్ని సమర్థవంతంగా చేయాలి: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, జూన్ 15: విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూల్యాంకనాన్ని సమర్థవంతంగా చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు కోరారు. వర్సిటీలోని బీఈడీ, బీపీఈడీ మొదటి సెమిస్టర్ ప్రశ్నపత్రాల మూల్యాంకన కేంద్రాన్ని సోమవారం ఆయన పర్యవేక్షించారు. కరోనా వైరస్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యా శాఖ బీవోఎస్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడూతు ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగిన మెదటి సెమిస్టర్ బీఈడీ పరీక్షలకు 9449 మంది, బీపీఈడీ పరీక్షలకు 1480 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మూల్యాంకనానికి 60 మంది అధ్యాపకులను నియమించామన్నారు. కార్యక్రమంలో లింగారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 16 June 2020
https://epaper.andhrajyothy.com/c/52780387

# Revise exam, calendar: HRD Min advises UGC

## 'Safety of students and employees should be the key'

**New Delhi:** Union Human Resource Development (HRD) Minister Ramesh Pokhriyal on Wednesday advised the University Grants Commission (UGC) to revise the guidelines it had earlier issued with regards to the examinations and academic calendar.

The UGC last month had issued guidelines during the second phase of the coronavirus-induced lockdown on the Examinations and Academic Calendar, recommending the admission process be started from August 1-31, according to News18 report.

Later, the Delhi University (DU) had said examinations for final year postgraduate and undergraduate students, including those for students registered with the School of Open Learning (SOL) and Non Collegiate Women Education Board (NCWEB), will begin from July 1 in Open Book Examination (OBE) mode. This will also be revisited by the UGC.

Pokhriyal in a tweet said he has advised the UGC to revisit the guidelines issued earlier for intermediate and Terminal Semester examinations and academic calendar. "The foundation for revisited guidelines shall be health and safety students, teachers and staff," he added.

The Delhi University Teachers' Association (DUTA) was against the OBE decision from the day of announcement and in the preceding days had conducted surveys to find out the gap between the decision and the ground realities of students considering not many have access to internet and electronic devices. The DUTA on Wednesday welcomed Pokriyal's advisory to the UGC.

"The DUTA has been opposing Delhi University's decision to hold OBE as it is discriminatory towards a large section of students and erodes the sanctity of the examination process," it said in a statement. "The DUTA's position stands vindicated with this announcement and is a victory of the collective efforts of students and teachers who have been protesting against the OBE."



THE HANS INDIA Thu, 25 June 2020
https://epaper.thehansindia.com/c/52980240

# డిగ్రీ, పిజి పరీక్షలు రద్దు కాలేదు

## • సిఎంతో చర్చించాలి • విద్యాశాఖ మంత్రి సురేష్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించిన తరువాతే డిగ్రీ, పిజి పరీక్షలపై తుదినిర్ణయం వెల్లడిస్తామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. యుజి, పిజి పరీక్షలు రద్దుపై నిర్ణయం తీసుకోలేదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరోనా నేపథ్యంలో పరీక్షలు ఎలా నిర్వహించాలో ఇప్పటివరకూ ప్రయత్నాలు చేశామని వివరించారు. సాధ్యాసాధ్యాలపై అన్ని యూనివర్శిటీల ఉపకులపతులు, ఉన్నతాధికారులతో చర్చించి సూచనలు తీసుకున్నామని పేర్కొన్నారు. అందరి నుంచీ వచ్చిన అభిప్రాయాలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని, ఆ తరువాతే పరీక్షలు నిర్వహించాలా, రద్దు చేయాలా అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ప్రజాశక్తి Thu, 25 June 2020
epaper.prajasakti.com/c/52984568

## 'నన్నయ'లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీకి అవకాశాలు

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలల్లోని కొన్ని కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు పరిశోధనలపై ఆసక్తిగల నిష్ణాతులకు అవకాశాలు కల్పిస్తున్నామని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం దీనికి సంబంధించి విసి ఒక ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మాథ్యమెటిక్స్, జియాలజీ, ఆక్వాకల్చర్ కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంబంధిత రంగంలో పోస్టు గ్రేడ్యుషన్ పూర్తిచేసి రీసెర్చ్, కన్సల్టెన్సీ, టీచింగ్‌లో ఉద్యోగం చేస్తూ అనుభవం కలిగి యూనివర్సిటీలో సేవలందించేందుకు సమయం కేటాయించే నిష్ణాతులైన మేధావులు, ఉద్యోగ విరమణ పొందిన వారు దీనికి అర్హులన్నారు. వీరిలో పిహెచ్,డి ఉన్న వారికి ప్రాధన్యత ఇస్తామన్నారు. దీని ద్వారా యూనివర్సిటీతో అనుసందానమై పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే యూనివర్సిటీ ఫ్యాకల్టీతో కలిసి పరిశోధనా పత్రాలు ప్రచురించవచ్చునన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాజెక్టు మార్గదర్శకం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి, అనుభవం, పరిశోధనలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తులు పంపేందుకు లేదా మరిన్ని నందేహాలకు wishtoserve@aknuedu.in మెయిల్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

ప్రజాశక్తి Thu, 25 June 2020 epaper.prajasakti.com/

# 'నన్నయ'లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీకి అవకాశం

రాజానగరం: యూనివర్సిటీలోని కొన్ని కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు పరిశోధనల పై ఆసక్తి ఉన్న నిష్ణాతులకు అవకాశం కల్పించదల చామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లోను, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మ్యాథ్‌మెటిక్స్, జియాలజీ, ఆక్వాకల్చర్ కోర్సుల్లో ఈ అవకాశాలు కల్పిస్తామన్నారు. సంబంధిత రంగాలలో పీజీలు చేసి రీసెర్చ్, కన్సల్టెన్సీ, టీచింగ్‌లో అనుభవం కలిగి పదవీ విరమణ చేసిన మేధావులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇది పూర్తి గౌరవ ప్రధానమైనదని, అభివృద్ధి చెందిన దేశాలలో మేధావులు తీరిక సమయాన్ని ఈ విధంగా సద్వినియోగం చేసుకుంటారన్నారు. యూనివర్సిటీ ఫ్యాకల్టీతో కలసి ప్రశ్నపత్రాలు ప్రచురించడంతోపాటు ఫైనలియర్ విద్యార్థులకు ప్రాజెక్టుల రూపకల్పనలో మార్గదర్శకులుగా వ్యవహరించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సాక్షి తూర్పుగోదావరి
Thu, 25 June 2020
https://epaper.sakshi.com/c/52993153

# మీడియా వల్లే గూటికి చేరిన వలసలు

- కోవిడ్19లో మీడియా సేవలు ప్రశంసనీయం
- నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు
- 'కోవిడ్- 19, మీడియా సేవలు' పై నేషనల్ వెబినార్
- నిర్వహించిన నన్నయ మీడియా సెల్, 'సాక్షి' మీడియా


వెబ్ సెమినార్‌లో ప్రసంగిస్తున్న వీసీ జగన్నాథరావు

**రాజానగరం:** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ నియంత్రణకు ప్రకటించిన లాక్ డౌన్‌ను విజయవంతం చేయడంలో మీడియా విశేషమైన సేవలు అందించిందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'కోవిడ్-19, మీడియా సేవలు' అనే అంశంపై యూనివర్సిటీలోని మీడియా సెల్, 'సాక్షి' మీడియాతో కలిసి శనివారం నేషనల్ వెబినార్ నిర్వహించింది. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలోనూ, ప్రజల హృదయాలను కదిలించి, వారికి సహాయపడడంలోనే గాకుండా స్వగ్రామాలకు చేర్చడంలోనూ మీడియా నిర్వర్తించిన పాత్ర అభినందనీయమన్నారు. అలాగే కోవిడ్- 19 పై సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో కూడా మీడియా కీలక బాధ్యతలు పోషిస్తోందన్నారు.

**ప్రజల పక్షాన పోరాడేది మీడియా**

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ కీలకోపన్యాసం చేస్తూ సమాజంలో ఎలాంటి సమస్య వచ్చినా దానికి ఎదురు నిలబడి ప్రజల పక్షాన పోరాడేది మీడియా మాత్రమేనని పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కోర్సుగా ప్రవేశపెట్టి విద్యార్థులకు అందించాలని 'నన్నయ' వీసీని కోరారు. అందుకు వీసీ కూడా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కోవిడ్- 19 సమయంలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు విడిచిన పాత్రికేయుడు మనోజ్ మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ల విభాగం ఆచార్యుడు పి. బాబీవర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్లు, కాళ్లు మీడియాయే అన్నారు. విలువలు, నిబంధనలు, పరిమితులు, హద్దులు లేని స్వేచ్ఛతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్నప్పటికీ ప్రజలు పత్రికలను, న్యూస్ ఛానల్స్‌ను మాత్రమే నమ్ముతున్నారన్నారు. ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఏనాడూ కోల్పోరాదన్నారు. 'నన్నయ' రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ నేషనల్ వెబినార్‌కి పీఆర్వో పువ్వల ఆనంద్ కన్వీనర్ గాను, 'సాక్షి' జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఎల్.శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ చింతాడ కృష్ణారావు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వ్యవహరించారు. ఈసీ మెంబర్ డాక్టర్ కేవీఎస్ రమేష్, డాక్టర్ టి.అశోక్, డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి, సలహా మండలి సభ్యులు డాక్టర్ తలారి వాసు, ఎంవీ రమణ గంధం, ఎం. శ్రీరామ్మూర్తి, బీబీసీ న్యూస్ శంకర్, హరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రమణేశ్వరి పాల్గొన్నారు.

సాక్షి Sun, 28 June 2020
https://epaper.sakshi.com/c/53054751

# 40% సిలబస్ బోధన ఆన్‌లైన్‌లోనే!

**సాక్షి, హైదరాబాద్:** ఉన్నతవిద్యలో 40% సిలబస్ బోధన ఆన్‌లైన్‌లోనే సాగేలా వెసులుబాటు కల్పించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కసరత్తు చేస్తోంది. కరోనా నేపథ్యంలో ఉన్నత విద్య కార్యక్రమాలు, విద్యా సంవత్సరం ప్రారంభం, పరీక్షల నిర్వహణకు సంబంధించి యూజీసీ ఇటీవల మార్గదర్శకాలు జారీచేసిన సంగతి తెలిసిందే. అందులో 25% సిలబస్‌ను ఆన్‌లైన్‌లో బోధించేందుకు అవకాశమిచ్చింది. కరోనా అదుపులోకి రాకపోవడంతో ఇటీవల జారీచేసిన మార్గదర్శకాలను మరోసారి పరిశీలించాలని, విద్యార్థులకు భద్రతకు అవసరమైన చర్యలు చేపడుతూ మార్పులు చేయాలని రెండ్రోజుల కిందట యూజీసీని ఎంహెచ్‌ఆర్‌డీ మంత్రి రమేష్ నిషాంక్ పోఖ్రియాల్ ఆదేశించారు. మరోవైపు జూలై 1 నుంచి 15 వరకు ముందు సెమిస్టర్లు, జూలై 15 నుంచి 30 వరకు ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని గతంలో పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో కిందిస్థాయి సెమిస్టర్ పరీక్షలతో పాటు ఫైనల్ సెమిస్టర్ పరీక్షలనూ రద్దుచేసి, ఇంటర్నల్ మార్కుల ఆధారంగా పాస్‌చేసే అంశాలపైనా కసరత్తు చేస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది.

సాక్షి SAKSHI TELUGU DAILY Sat, 27 June 2020
https://epaper.sakshi.com/c

# 'నన్నయ'లో సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యం

దివాన్‌చెరువు, జూన్ 26: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం ఆయన మీడియాకు వివరించారు. ఈ-ఆఫీస్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఆటోమేషన్‌లకు అమోదం లభించిందన్నారు. విశ్వ విద్యాలయం అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించామన్నారు. పరీక్షలకు సంబంధించి తమ అభిప్రాయం తెలిపామని, ప్రభుత్వంతో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తారన్నారు. కొవిడ్-19 దృష్ట్యా కొత్త కోర్సుల ఏర్పాటును వచ్చే ఏడాదికి వాయిదా వేశామన్నారు. బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణాలకు అమోదం లభించిందన్నారు. కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌ల్లో కూడా సాంకేతికతతో కొత్త భవనాలు నిర్మిస్తామని చెప్పారు. కెరియర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్)కు అమోదం తెలిపారన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు, బకాయిలను విడుదల చేసి విశ్వ విద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరామన్నారు. సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదలయ్యే విధంగా చూస్తామని ఉన్నతాధికారులు తెలిపారని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ప్రభుత్వ ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి డి.సురేంద్ర, కళాశాల విద్య ప్రత్యేక కమిషనరు ఎంఎం నాయక్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య టి.గంగారావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 27 June 2020
https://epaper.andhrajy

## 'నన్నయ'లో సాంకేతికతకు ప్రాధాన్యం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సాంకేతికతకు ప్రాధాన్యం ఇచ్చేందుకు పాలక మండలి (ఈసీ) నిర్ణయం తీసుకుందని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఆన్‌లైన్‌లో జరిగిన పాలక మండలం సమావేశం వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిందన్నారు. ఈ–ఆఫీసు, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూములు, ఆటోమేషన్‌కు ఈసీ అంగీకారం తెలిపిందన్నారు. వీటన్నిటిపై ప్రభుత్వంతో చర్చించి, తుది నిర్ణయం ప్రకటిస్తారన్నారు. ఈసీ సభ్యులతో పాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు కూడా ఈ ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్నారు.

సాక్షి Sat, 27 June 2020
https://epaper.sakshi.com/c/53031995

## AKNU to prioritise technological advancement

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) Vice-Chancellor Mokka Janarthana Rao said that e-office, digital library, digital classrooms and automation have been approved by the Executive Council (EC) to prioritise the technological advancement of the University. The V-C organized University Executive Council meeting with the University members and all officials online here on Friday. Several key decisions related to university development were discussed in the meeting. He wanted to take a decision regarding the exams after holding discussion with the government. He also postponed the introduction of new courses to the next year in view of the Covid-19. He said that the government has also given acceptance for construction of the boys hostels as well as girl hostels and started the Career Advancement Scheme (CAS). Janarthana Rao said that new buildings will be constructed at Kakinada and Tadepalligudem campus. He said that the government should release funds allocated to work towards the development of the university. He said that higher officials would take steps to release the funds. Special Chief Secretary Satish Chandra, Joint Secretary D Surendra and others were present.

THE HANS INDIA Sat, 27 June 2020
https://epaper.thehansinc

# 'నన్నయ'లో సాంకేతికతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సాంకేతిక అభివద్ధికి ప్రాధాన్యత ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందని విసి ఆచార మొక్కా జగన్నాథరావు తెలిపారు. ఈ-ఆఫీసు, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆటోమేషన్‌కు ఇసి ఆమోదం లభించిందన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పాలక మండలి(ఇసి) సమావేశాన్ని ఆన్ లైన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత అధికారులతో సహా అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ అభివద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలను ఇసి ఈ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం విసి మాట్లాడుతూ విద్యార్థుల



ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఇసి సమావేశంలో పాల్గొన్న విసి

పరీక్షలకు సంబంధించి అభిప్రాయాన్ని తెలియజేశామన్నారు. ప్రభుత్వంతో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తారని తెలిపారు. కోవిడ్-19 దష్ట్యా కొత్త కోర్సుల ఏర్పాటును వచ్చే సంవత్సరానికి వాయిదా వేశారని చెప్పారు. బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ నూతన భవనాల నిర్మాణాలకు ఆమోదం లభించిందని తెలిపారు. కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలోనూ సాంకేతికతతో కొత్త భవనాల నిర్మాణాలు చేస్తామన్నారు. కెరియర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సిఎఎస్)కు ఆమోదం లభించిందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల బకాయిలను విడుదల చేసి విశ్వవిద్యాలయ అభివద్ధికి కషి చేయాలని కోరామని తెలిపారు. దీనికి ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్ర, జాయింట్ సెక్రటరీ టూ గవర్నమెంట్ ఫైనాన్స్ డిపార్టమెంట్ డి.సురేంద్ర, కాలేజియేట్ ఎడ్యుకేషన్ స్పెషల్ కమిషనర్ ఎంఎం.నాయక్, యాప్సీ చైర్మన్ హేమచంద్రరెడ్డి, ఆచార్య తుపాకుల ఆశోక్, ఆచార్య కొట్టి శ్రీరమేష్, డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి, డాక్టర్ జె.సునీత, డాక్టర్ సిహెచ్.నాగమణి, డాక్టర్ ఐ.సౌమ్య డాక్టర్ గన్ని సాధిక, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sat, 27 June 2020
epaper.prajasakti.com/c/53042824

# మీడియా సేవలకు ప్రశంసలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోవిడ్- 19లో మీడియా సామాజిక బాధ్యతగా అందించిన సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. 'కోవిడ్- 19 మీడియా సేవలు' అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్‌ను నిర్వహించారు. ఈ వెబినార్‌కు కన్వీనర్‌గా పిఆర్‌ఒ పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్.శ్రీనివాసరావు, చింతాడ కష్ణారావు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జ గ న్నా ధ రా వు , కీలకోపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాచార్యులు పి.బాబివర్ధన్ హాజరయ్యారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విజయవంతానికి మీడియా విశేషమైన కషి చేసిందన్నారు. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసి అందరి హదయాలనూ కదిలించిందన్నారు. వారు క్షేమంగా స్వగ్రామాలకు చేరుకోవడంలో మీడియా కీలకంగా వ్యవహరించిందన్నారు.

రిజిస్ట్రార్ బట్టు గంగారావు మీడియా సేవలను అభినందించారు.

ప్రజాశక్తి Sun, 28 June 2020
epaper.prajasakti.com/c/53064297

# మీడియా వల్లే గూటికి చేరిన వలసలు

- కోవిడ్19లో మీడియా సేవలు ప్రశంసనీయం
- నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు
- 'కోవిడ్- 19, మీడియా సేవలు' పై నేషనల్ వెబినార్
- నిర్వహించిన నన్నయ మీడియా సెల్, 'సాక్షి' మీడియా



వెబ్ సెమినార్‌లో ప్రసంగిస్తున్న వీసీ జగన్నాథరావు

రాజానగరం: ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ నియంత్రణకు ప్రకటించిన లాక్ డౌన్‌ను విజయవంతం చేయడంలో మీడియా విశేషమైన సేవలు అందించిందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'కోవిడ్-19, మీడియా సేవలు' అనే అంశంపై యూనివర్సిటీలోని మీడియా సెల్, 'సాక్షి' మీడియాతో కలిసి శనివారం నేషనల్ వెబినార్ నిర్వహించింది. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలోనూ, ప్రజల హృదయాలను కదిలించి, వారికి సహాయపడడంలోనే గాకుండా స్వగ్రామాలకు చేర్చడంలోనూ మీడియా నిర్వర్తించిన పాత్ర అభినందనీయమన్నారు. అలాగే కోవిడ్- 19 పై సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో కూడా మీడియా కీలక బాధ్యతలు పోషిస్తోందన్నారు.

**ప్రజల పక్షాన పోరాడేది మీడియా**

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ కీలకోపన్యాసం చేస్తూ సమాజంలో ఎలాంటి సమస్య వచ్చినా దానికి ఎదురు నిలబడి ప్రజల పక్షాన పోరాడేది మీడియా మాత్రమేనని పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కోర్సుగా ప్రవేశపెట్టి విద్యార్థులకు అందించాలని 'నన్నయ' వీసీని కోరారు. అందుకు వీసీ కూడా సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కోవిడ్- 19 సమయంలో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు విడిచిన పాత్రికేయుడు మనోజ్ మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ల విభాగం ఆచార్యుడు పి. బాబీవర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్లు, కాళ్లు మీడియాయే అన్నారు. విలువలు, నిబంధనలు, పరిమితులు, హద్దులు లేని స్వేచ్ఛతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్నప్పటికీ ప్రజలు పత్రికలను, న్యూస్ ఛానల్స్‌ను మాత్రమే నమ్ముతున్నారన్నారు. ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఏనాడూ కోల్పోరాదన్నారు. 'నన్నయ' రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ నేషనల్ వెబినార్‌కి పీఆర్వో పువ్వల ఆనంద్ కన్వీనర్ గాను, 'సాక్షి' జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఎల్.శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ చింతాడ కృష్ణారావు ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వ్యవహరించారు. ఈసీ మెంబర్ డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ టి.అశోక్, డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి, సలహా మండలి సభ్యులు డాక్టర్ తలారి వాసు, ఎంవీ రమణ గంధం, ఎం. శ్రీరామ్మూర్తి, బీబీసీ న్యూస్ శంకర్, హరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రమణేశ్వరి పాల్గొన్నారు.

సాక్షి Sun, 28 June 2020
https://epaper.sakshi.com/c/53054751

# కరోనా వేళ మీడియా సేవలు ప్రశంసనీయం

## నన్నయ్య వర్సిటీలో మీడియా జాతీయ వెబ్‌నార్



రాజమండ్రి, న్యూస్‌లీడర్, జూన్ 28 : కోవిడ్ 19లో మీడియా సామాజిక బాధ్యతగా అందించిన సేవలు ఎంతో ప్రసంసనీయమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. "కోవిడ్ 19 మీడియా సేవలు" అనే అంశంపై ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌కు కన్వీనార్‌గా పీఆర్‌వో పువ్వల ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్. శ్రీనివాసరావు, చింతాడ కృష్ణారావు వ్యవహరిస్తున్నారు. ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, కీలక ఉపన్యాసకులుగా ఆంధ్రప్రదేశ్ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రధాన వక్తగా ఆంధ్ర విశ్వవిద్యాలయ జర్నలజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగ ఆచార్యులు పి. బాబివర్ధన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో లాక్ డౌన్ విజయవంతం కావడానికి మీడియా విశేషమైన కృషి చేసిందని అన్నారు. వలస కార్మికుల కష్టాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసి అందరి హృదయాలను కదిల్చి వేసి వారిని క్షేమంగా స్వగ్రామాలకు చేరుకోవడంలో మీడియా కీలకంగా వ్యవహరించిందన్నారు. కోవిడ్ సమయంలో వెయి కళ్ళతో ఎదురుచూసిన పాఠకులు, వీక్షకులు, శ్రోతలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజలందరిని మీడియా అప్రమత్తం చేసిందన్నారు. జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ సమాజానికి ఏ విధమైన సమస్య వచ్చిన దానికి ఎదురుగా నిలబడి ప్రజల పక్షాన నిలిచేది మీడియా మాత్రమేనని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మీడియా వారధిగా ఉండి సేవలందించిందని తెలిపారు. సమాజానికి నాల్గొవ స్థంబంగా మీడియాకు ప్రాధన్యతనిచ్చారని దానిని బాధ్యతగా నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. కోవిడ్ సోకి తెలంగాణాలో మృతి చెందిన మనోజ్ ఆత్మకు శాంతి చేకురాలని వారి కుటుంబానికి ఆధరణ కలగాలని నివాలర్పించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విలువలతో కూడిన విభిన్న కోణంలో జర్నలిజం కోర్సును ప్రారంభించాలని అమర్ కోరారు. దీనిపై వీసీ సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిజం కోర్సును ఏర్పాటు చేస్తామన్నారు. ఆచార్య వి.బాబివర్ధన్ మాట్లాడుతూ సమాజానికి కళ్ళు, కాళ్ళు మీడియనే అని మీడియా సేవలను ప్రసంసించారు. విలువలు, నిబంధనలు, వరిమితులు, హద్దులులేని స్వేచ్ఛతో సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా వార్తలు వస్తున్న ప్రజలు పత్రికలను, న్యూస్ చానల్స్ ను మాత్రమే నమ్ముతున్నారని ఆ నమ్మకాన్ని జర్నలిస్టులు ఎప్పుడు కోల్పోకూడదని అన్నారు. రిజిస్ట్రార్ బట్టు గంగారావు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో మీడియా చేసిన సేవలను స్మరించేందుకు జాతీయ స్థాయి వెబినార్ ను నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. దేశం నలుమూల నుండి 550 మంది జూమ్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొని నేషనల్ వెబినార్‌లో ఆన్ లైన్ ద్వారా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సందేశకులుగా యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య కొట్టి శ్రీరమేష్, సలహామండలి సభ్యులుగా డా.తలారివాసు, జి.ఎం.వి.రమణ, ఎం.శ్రీరామమూర్తి, బిబిసి శంకర్, సాక్షి హరేష్, యూనివర్సిటీ ఈసీ మెంబర్లు ఆచార్య టి.అశోక్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.రమనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లీడర్ Mon, 29 June 2020
www.leaderepaper.com/c/53071707

ఈనాడు
epaper.eenadu.net

## పుస్తకాలతో స్నేహం చేయండి: నన్నయ వీసీ



రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం), న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. వర్సిటీలోని డా.బి.ఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో బుధవారం ఎస్.ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పుస్తకపఠనంతో ఎన్నోలాభాలున్నాయన్నారు. పాఠకులకు చక్కని వాతావరణాన్ని కల్పించి సంఖ్యను పెంచాలని గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఈసీ సభ్యులు కె.శ్రీరమేష్, రమణేశ్వరి, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

Date : 13/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి: నన్నయ వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధి సమష్టి కృషితోనే సాధ్యమని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 'గ్రామీణ వ్యవస్థాపకత' అనే అంశంపై ఒక్కరోజు కార్యశాల నిర్వహించారు. ఇందులో వర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డాక్టర్ డబ్ల్యూ జి.ప్రసన్న కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, బి.కెజియారాణి తదితరులు పాల్గొన్నారు.

Date : 20/08/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## సమాఖ్య పరిపాలనతో విపత్తులను అధిగమించవచ్చు

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** సమాఖ్య పరిపాలన ద్వారా కొవిడ్-19 వంటి విపత్తులను అధిగమించవచ్చని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య జగన్నాథరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఎంఎస్ఎన్ క్యాంపస్ పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. భారతదేశంలో సమాఖ్య పరిపాలన, కొవిడ్-19 నేపథ్యంలో దాని ప్రమాణాలు, తీరుతెన్నులు.. అనే అంశంపై నిర్వహించిన వెబినార్‌లో వీసీ జగన్నాథరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆచార్య జి.రామ్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, ఆచార్య ప్రశాంతిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

Date : 21/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

శుక్రవారం 28 ఆగస్టు 2020

## ఐఎస్‌వో సర్టిఫికేషన్ సాధనకు కృషి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్‌వో సర్టిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో సమష్టిగా కృషి చేయాలని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. వర్సిటీలో గురువారం 'ట్రైనింగ్ ఆన్ ఐఎస్‌వో 9001 అవేర్‌నెస్' ఆన్‌లైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీలో నాక్ కోర్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను ఈ టీమ్ అధ్యయనం చేస్తుందన్నారు. ఐఎస్‌వో కోఆర్డినేటర్ వి.పెర్సిస్, మేనేజ్‌మెంట్ రిప్రజెంటేటివ్ ఆచార్య కె.ఎస్.రమేష్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

Date : 28/08/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## 'నన్నయ'లో కొవిడ్ కట్టడి చర్యలు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): జిల్లావ్యాప్తంగా కొవిడ్-19 విజృంభిస్తున్న తరుణంలో కట్టడికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటోందని వీసీ ఆచార్య జగన్నాథరావు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 25, 26 తేదీల్లో విశ్వవిద్యాలయానికి సెలవు ప్రకటించి వర్సిటీ ప్రాంగణం లోని అన్ని భవనాల్లో హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయిస్తున్నామన్నారు.

Date : 26/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## సంక్షిప్తంగా...

**గణితశాస్త్రంలో పట్టుసాధిస్తే అపారమైన విజ్ఞానం**

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** అన్ని శాస్త్రాలకు గణితం అమ్మలాంటిదని, గణితశాస్త్రానికి ఎంతో విస్తృత పరిధి, ప్రాధాన్యం ఉన్నాయని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ గణిత విభాగం ఆధ్వర్యంలో డిఫరెన్షియల్ ఈక్వేషన్ మోడల్స్ ఇన్ మ్యాథమెటికల్ మోడలింగ్ అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. ఇందులో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

Date : 28/08/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు

నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయంలో రెండెకరాల విస్తీర్ణంలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఈ మేరకు కమిటీ సభ్యులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు ఆచార్య కె.ఎస్.రమేష్, వృక్షశాస్త్ర విభాగాధిపతులు పాల్గొన్నారు.

Date : 29/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## సెప్టెంబరు 14 నుంచి నన్నయ పరీక్షలు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ, పీజీ పరీక్షలు సెప్టెంబరు 14వ తేదీ నుంచి నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని ఉభయ గోదావరి జిల్లాల్లో డిగ్రీ చివరి సెమిస్టర్ పరీక్షలు 23 వేల మంది రాయనున్నారన్నారు. సైన్స్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, ఆర్ట్స్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. డిగ్రీ బ్యాక్‌లాగ్స్ విద్యార్థులకు 25వ తేదీ నుంచి పరీక్షలు ఉంటాయన్నారు. పీజీ చివరి సెమిస్టర్ పరీక్షలు ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులకు సెప్టెంబరు 14 నుంచి 24వ తేదీ వరకు, సైన్స్ విద్యార్థులకు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. కొవిడ్-19 నేపథ్యంలో ఒక్కో పరీక్ష గదికి 12 మంది చొప్పున, బెంచికి ఒక్కరు చొప్పున విద్యార్థులు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

Date : 30/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

epaper.eenadu.net

## నన్నయలో భాషా, క్రీడా దినోత్సవాలు

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, ఆచార్య రమేష్ నివాళులర్పించారు.

**రాజమహేంద్రవరం సాంస్కృతికం:** బాల్యం నుంచి పిల్లలకు అమ్మ

Date : 30/08/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

THE HANS INDIA 17.09.2020

# Retired judge probes sexual harassment in varsity

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** High Court retired judge Justice B Seshasayana Reddy has inquired into the sexual harassment case of Nannaya University English professor N Surya Raghavendra in the executive council hall in the campus here on Wednesday.

He visited the area in the campus with other members. Later, he enquired the accused Surya Raghavendra, victims and witnesses relating to the incident.

The professor used to harass the students and they lodged a complaint to the university authorities.

A case was registered in Rajanagaram police station on October 14th, 2019 relating to the issue, which created sensation.

University vice-chancellor Prof Mokka Jagannadha Rao, legal officer Nagendra welcomed Justice B Seshasayana Reddy.



Retired judge Justice Seshasayana Reddy conducting inquiry into sexual harassment allegations in Nannaya University in Rajamahendravaram on Wednesday

THE HINDU

# Probe into ANU sexual harassment case begins

17.09.2020

STAFF REPORTER
RAJAMAHENDRAVARAM

The one-man commission headed by retired High Court Judge B. Seshasayana Reddy on Wednesday began inquiry into the alleged sexual harassment by N. Surya Raghavendra, Assistant Professor of Adikavi Nannaya University (AKU), Rajamahendravaram.

University Registrar B. Ganga Rao said the Executive Council of the university had appointed the inquiry commission to probe the alleged sexual harassment of some students (2017-19 batch) by Mr. Raghavendra.

According to Prof. Ganga Rao, Mr. Raghavendra of the Department of English allegedly resorted to misconduct with girl students in late 2019. The victims reportedly brought the issue of alleged sexual harassment by him to the notice of the Chief Minister's office.

The girl students levelled the charges against the Assistant Professor based on a set of audio recordings. We have communicated about the inquiry to the complainants, respondent, teaching and non-teaching staff and asked them to appear before the Commission to register their statements, said Prof. Ganga Rao.

రాజమహేంద్రవరం
EENADU

● రాజమహేంద్రవరం నగరం ● రాజమహేంద్రవరం గ్రామీణం ● రాజానగరం ● రంపచోడవరం

## విద్యార్థులకు మాస్కులు, శానిటైజర్ల పంపిణీ

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదేశాల మేరకు పరీక్షలు రాసేందుకు వసతి గృహాలకు వచ్చిన విద్యార్థులకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. బాలికల వసతి గృహంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియారాణి ఆధ్వర్యంలో పర్యవేక్షణాధికారిణి కె.రమణేశ్వరి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారిణి ఎ.పద్మవల్లి విద్యార్థినులకు శానిటైజర్లు, మాస్కులు అందించారు. బాలుర వసతిగృహంలో పర్యవేక్షణాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు మల్లిప్రియ, ప్రసాద్ పంపిణీ చేశారు.

సాక్షి

17.09.2020

Main Editin

## నన్నయ వర్సిటీ ఆచార్యుడి

# లైంగిక వేధింపుల కేసు విచారణ

**విద్యార్థినులకు అండగా 'సాక్షి'**

**రాజానగరం:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇంగ్లిష్ విభాగాధిపతి ఆచార్య సూర్య రాఘవేంద్ర లైంగిక వేధింపుల కేసు విచారణ ప్రారంభమైంది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బి.శేషశయనారెడ్డి ఈ విచారణ ప్రారంభించారు. బుధవారం ఉదయం యూనివర్సిటీకి వచ్చిన ఆయనకు ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం యూనివర్సిటీ ఏరియాలో సంఘటన స్థలాలను పరిశీలించారు. తదుపరి యూనివర్సిటీలోని ఈసీ హాలులో వాది, ప్రతివాదులను వేరువేరుగా విచారణ చేశారు. 13 మంది విద్యార్థినులు, ముగ్గురు ఫ్యాకల్టీ సభ్యుల నుంచి 17 అఫిడవిట్లు స్వీకరించారు. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు.

- ✔ ఆచార్యుని వేధింపుల పర్వాన్ని మొదటిగా గత ఏడాది అక్టోబరు 11న నన్నయా.. కనవయ్యా..



విచారణ నిర్వహిస్తున్న హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ శేషశయనారెడ్డి

అనే శీర్షికన సాక్షి వెలుగులోకి తీసుకువచ్చింది. మార్కుల పేరిట తమను ఏవిధంగా వేధింపులకు గురిచేస్తున్నాడో వివరిస్తూ కొందరు విద్యార్థినులు సీఎం జగన్‌కి లేఖ రాయడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది.

- ✔ అక్టోబరు 15న రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ యూనివర్సిటీకి వచ్చి బాధిత విద్యార్థినులకు అండగా నిలబడ్డారు. మరికొందరు విద్యార్థినులు బయటకు వచ్చి ధైర్యంగా తమకు జరిగిన వేధింపులను వివరించారు. దీంతో ఎస్. రాఘవేంద్రను సస్పెండ్ చేసి, ఆపై పోలీసులు అరెస్టు చేశారు.

ఈనాడు

తూర్పుగోదావరి

17.09.2020

# నన్నయ వర్సిటీలో వేధింపులపై విచారణ

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల అధ్యాపకుడు సూర్యరాఘవేంద్రపై గతేడాది అక్టోబరులో వచ్చిన వేధింపుల ఆరోపణలపై బుధవారం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి వర్సిటీలో విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం నియమించిన విచారణ కమిషనర్‌గా ఆయన ఉదయం వర్సిటీకి వచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆంగ్ల అధ్యాపకుడు సూర్యరాఘవేంద్ర తన తరఫున ఇద్దరు అడ్వకేట్లతో విచారణకు హాజరయ్యారు. వర్సిటీ ఈసీ హాలులో సమావేశం నిర్వహించారు. వేధింపులపై ఫిర్యాదు ఇచ్చిన విద్యార్థినులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడితో విచారణ కమిషనర్ వేర్వేరుగా సాయంత్రం వరకు మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం వీసీతో సమావేశమై ఘటనపై చర్చించారు. ఈ నెల 28న మరోసారి విచారించనున్నట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి.



విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

### ఏం జరిగిందంటే....

సూర్యరాఘవేంద్ర విద్యార్థినులపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ గతేడాది అక్టోబరులో ఎంఏ(ఆంగ్లం) రెండో సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ తరువాత మొదటి సంవత్సరం చదువుతున్న ఎంఏ(ఆంగ్లం) విద్యార్థులు సైతం వర్సిటీలో అధ్యాపకుడిపై ఫిర్యాదు చేశారు. దీనితో నిందితుడిని వర్సిటీ అధికారులు విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేసి రాజానగరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై అక్కడ కేసు నమోదైంది. ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఇద్దరు విద్యార్థినులు ప్రస్తుతం తమకేం తెలియదని, సూర్యరాఘవేంద్ర తమ తండ్రిలాంటి వారని విచారణలో చెప్పినట్లు సమాచారం. సూర్యరాఘవేంద్రను మళ్లీ వర్సిటీకి తీసుకొస్తే టీసీలు తీసుకుని వెళ్లిపోతామని మిగతా విద్యార్థినులు చెప్పినట్లు తెలుస్తోంది.

సాక్షి 24|7
తూర్పుగోదావరి

## 'నన్నయ'లో నేడు ఎన్ఎస్ఎస్ ఆన్‌లైన్ వర్క్‌షాప్

19.09.2020



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన 'రీసర్జెన్స్ ప్లానింగ్ ఫర్ అకడమిక్ కంటిన్యుటీ (ఎన్ఈపీ) – 2020' అనే అంశంపై ఆన్‌లైన్‌లో శనివారం వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఉపకుల పతి ఆచార్య ఎం.జగన్నాథరావు శుక్రవారం విడుదల చేశారు. ఈ వర్క్‌షాపును సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి విద్యార్థులకు సూచించారు.

శనివారం 19 సెప్టెంబరు 2020 7

## నేడు 'నన్నయ'లో వర్క్‌షాప్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 18: నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రీసెర్జన్స్ ప్లానింగ్ ఫర్ అకడమిక్ కంటిన్యూటీ (ఎన్ఈపీ-2020)పై వర్క్‌షాప్ శనివారం జరుగుతుందని వీసీ మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, వర్క్‌షాప్ కన్వీనర్ బి.కెజియారాణి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంపై విద్యార్థులను, అధ్యాపకులను మరింత చైతన్యవంతులను చేసేందుకు ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నామన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 19 September 2020
https://epaper.andhraj

THE HANS INDIA
16.09.2020




Nannaya University Vice-Chancellor Prof Mokka Jagannadha Rao speaking at Engineers Day celebrations at the campus in Rajamahendravaram on Tuesday

# Get inspiration from Visvesvaraya, students told

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) observed Engineers Day on the occasion of the birth anniversary of Sir Mokshagundam Visvesvaraya, India's greatest engineer on Tuesday. AKNU Vice-Chancellor Prof Mokka Jaganatha Rao and Registrar Acharya B Ganga Rao garlanded a photo of Mokshagundam and paid tributes to him. They lauded the services of the great engineer. Jaganatha Rao exhorted the engineering students to get inspiration from the great civil engineer Visvesvaraya and at the same time they should update knowledge from time to time. He said that Visvesvaraya has made marvellous designs for water supply, drainage, irrigation system and others. He said that in order to excel in the field of engineering, one has to move forward with scientific ideas from time to time.

Registrar Acharya B Gangarao said that future engineers should focus on environment-friendly development. He said that the role of engineers in the development of the country would be crucial and that engineers would be a testament to history.

Cash prizes and certificates were awarded to the winners of an online competition on "Students' Innovative Ideas for Adikavi Nannaya University Development' to unleash the creativity of the students.

# వినూత్న ఆలోచనలతో గొప్పగా ఎదగాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** దేశాభివృద్ధికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజినీర్లుగా విద్యార్థులు, పరిశోధకులు ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు సూచించారు. ఇంజినీర్స్ డే వేడుకల్లో భాగంగా మంగళవారం వర్సిటీలో 'అద్విక 2020' కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.



విద్యార్థికి బహుమతి అందిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

ఈనాడు
తూర్పుగోదావరి
16.09.2020

ఈనాడు
epaper.eenadu.net

# రారండోయ్... రాసేద్దాం

**14 నుంచి 'నన్నయ' డిగ్రీ, పీజీ పరీక్షలు**

పరీక్షల నిర్వహణపై డిగ్రీ, పీజీ విద్యార్థుల్లో నెలకొన్న ఉత్కంఠకు యూజీసీ తెరదించి ఆఖరి సెమిస్టర్ నిర్వహించాల్సిందే నని మార్గదర్శకాలు జారీ చేసింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉభయ గోదావరి జిల్లాల విద్యా ప్రదాయిని. సుమారు 434 అనుబంధ కళాశాలలకు పెద్ద దిక్కు. రెండు జిల్లాల పరిధిలో డిగ్రీ, పీజీ ఆఖరి సెమిస్టర్ పరీక్షలు రాసే 27,200 మంది విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, నన్నయ విశ్వవిద్యాలయం

### కేంద్రంలో అడుగు పెట్టేముందు...



విద్యార్థులు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలి. పరీక్ష కేంద్రం వద్ద థర్మల్ స్క్రీనింగ్‌తో పాటు విద్యార్థుల వస్తువులు శానిటైజ్ చేసి అనుమతించనున్నారు. విద్యార్థిలో కొవిడ్ లక్షణాలుంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష హాలులో బెంచీకి ఒక్కరు చొప్పున సుమారుగా ఒక గదికి 12 మందిని మాత్రమే కేటాయిస్తారు.

### పరీక్షలు ఇలా..

ఈ నెల 14 నుంచి 24 వరకు డిగ్రీ పరీక్షలు నిర్వహించనున్నారు. 25వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు ఆఖరి సంవత్సరం విద్యార్థులకు మూడు, నాలుగు సెమిస్టర్లలో ఉన్న బ్యాక్‌లాగ్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నెల 14 నుంచి 24 వరకు పీజీ ఆర్ట్స్ కోర్సు విద్యార్థులకు, 28 నుంచి వచ్చే నెల 5 వరకు పీజీ సైన్సు కోర్సు విద్యార్థులకు పరీక్ష నిర్వహించనున్నారు. కొవిడ్ పాజిటివ్ వచ్చిన వారికి, క్వారంటైన్, కంటైన్మెంట్ క్షేత్రాల్లో ఉన్నవారు, ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు, మరే ఇతర కారణాల వల్ల పరీక్షలకు హాజరుకాలేకపోతే నవంబరులో ప్రత్యేకంగా మరోసారి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఇదీ పరీక్షల చిత్రం

- ఏఏ పరీక్షలు: డిగ్రీ, పీజీ ఆఖరి సెమిస్టర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు
- ఎప్పటి నుంచి ఎప్పటివరకు: సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు
- పరీక్షలు రాసే డిగ్రీ విద్యార్థులు: 23,000
- పరీక్షలు రాసే పీజీ విద్యార్థులు: 4,200
- డిగ్రీ పరీక్ష కేంద్రాలు: 113 (జిల్లాలో 72)
- పీజీ పరీక్ష కేంద్రాలు: 25
- పరీక్షల వేళలు: ఉదయం 9 నుంచి 12 గంటల వరకు డిగ్రీ సైన్సు విద్యార్థులకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులకు..
- బ్యాక్‌లాగ్ పరీక్షలు: సెప్టెంబర్ 24 నుంచి.

### అందరి సహకారంతో

కొవిడ్ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షల నిర్వహణకు అనుబంధ కళాశాలలకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీచేశాం. యూజీసీ నెట్, సెట్ పరీక్షల షెడ్యూలు వస్తే దానికి అనుగుణంగా ఒక పరీక్ష తేదీలో స్వల్ప మార్పులొచ్చే అవకాశం ఉంది. పరీక్షలకు ఒకరోజు ముందు వర్సిటీ వసతి గృహానికి అనుమతులు ఇస్తారు. పరీక్షల తరువాత రోజు ప్రాజెక్టులు, వైవా సమర్పించాల్సి ఉంటుంది.

- ఆచార్య మొక్కా జగన్నాథరావు, వీసీ.
ఎస్.లింగారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్



జేఎన్‌టీయూకే కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ బాలకృష్ణ

### నేటి నుంచి జేఎన్‌టీయూకే పరీక్షలు

**కాకినాడ (భానుగుడి సెంటర్)** జేఎన్టీయూకే కళాశాలల్లో చివరి ఏడాది విద్యార్థులకు శనివారం నుంచి నిర్వహించే పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశామని వీసీ ప్రొ. ఎం.రామలింగరాజు, ప్రిన్సిపల్ బి.బాలకృష్ణ తెలిపారు. చివరి ఏడాది విద్యార్థులకు మిడ్ పరీక్షలు జరగనందున ఆయా కళాశాలల అనుకూలత మేరకు 12 నుంచి 30వ తేదీ వరకు ఏదో ఒక ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించుకునేందుకు అవకాశం ఇచ్చామని వీసీ తెలిపారు. ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు మెకానికల్, ఈసీఈ, సీఎస్ఈ విభాగాలకు, 22 నుంచి 26వ తేదీ వరకు సివిల్, ఎలక్ట్రికల్, పెట్రోకెమికల్, పెట్రోలియం విభాగాలకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 33 కేంద్రాల్లో ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ పరీక్షలు నిర్వహిస్తామని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కె.వెంకట్రామిరెడ్డి తెలిపారు.

Date : 12/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

THE HINDU

23.09.2020

# UGC approves 9 new courses for AKNU

STAFF REPORTER
RAJAMAHENDRAVARAM

Adikavi Nannaya University (AKNU-Rajamahendravaram) Vice-Chancellor M. Jagannadha Rao on Monday said that the University Grants Commission(UGC) has approved nine new courses to be offered from the academic year 2021-22 under the National Skills Qualifications Framework (NSQF).

According to an official release issued by the AKNU on Monday, the nine courses include a Ph.D programme in the field of Industrial Chemistry, four Post Graduate Diploma courses and four certificate courses.

The PG Diploma courses would be offered in the subjects of organic chemistry, petrochemicals, pharma industry. The certificate courses would cover the subjects: aquaculture, feed techniques and analysis, English language skills, counselling skills, IT and Internet of Things(IoT). All these courses will be run by the Skill Development Centre on the campus.

Speaking to *The Hindu*, Prof. Jagannadha Rao said: "The UGC has assured us of financial aid to develop infrastructure, such as laboratories, required for some new courses to be offered from next academic year. We will begin the admissions for the courses soon."

AKNU Registrar B. Ganga Rao, Skill Development Centre Co-ordinator B. Jaganmohan Reddy and University UGC Co-ordinator P. Vijaya Nirmala and other teaching staff expressed happiness at the approval.

ఈనాడు
epaper.eenadu.net

## శాంతియుత జీవనం అలవర్చుకోవాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** శాంతియుత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, తద్వారా భవిత బాగుంటుందని నన్నయ వీసీ జగన్నాథరావు పేర్కొన్నారు. అద్దంకి రాజా నెలకొల్పిన గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లోగోను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు.

Date : 23/09/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 08

ఈనాడు
epaper.eenadu.net

# అక్టోబరు రెండో వారంలో నన్నయ సెట్

న్యూస్‌టుడే, నన్నయ విశ్వవిద్యాలయం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రవేశాలకు సంబంధించి పరీక్షను అక్టోబరు రెండో వారంలో నిర్వహించేందుకు అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. యూజీసీ నవంబరు 1వ తేదీ నుంచి 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించిన డిగ్రీ, పీజీ మొదటి ఏడాది విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని మార్గదర్శకాలు జారీ చేసింది. సమయం తక్కువగా ఉండడంతో నన్నయ అధికారులు సెట్ నిర్వహించేందుకు ప్రణాళికలు మొదలు పెట్టారు.

### త్వరితగతిన ఏర్పాట్లు

విశ్వవిద్యాలయంలోని 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ ప్రవేశాలను త్వరితగతిన పూర్తి చేసి యూజీసీ మార్గదర్శకాల ప్రకారం నవంబరు 1వ తేదీ నుంచి తరగతులు నిర్వహించేలా వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అక్టోబరు రెండో వారంలో నన్నయ సెట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే డిగ్రీ ఆఖరి ఏడాది విద్యార్థులంతా దీనికి దరఖాస్తు చేసుకున్నారు. సుమారు ఆరు వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు వర్సిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. సెట్ నిర్వహణ లోపే డిగ్రీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

### కొవిడ్ తగ్గకపోతే ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్ష



కొవిడ్-19 మహమ్మారి ఉద్ధృతి తగ్గకపోతే ఆన్‌లైన్‌లో నన్నయ సెట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. అక్టోబరు రెండో వారంలో దాదాపు సెట్ నిర్వహిస్తాం. రెండు, మూడు రోజుల్లోనే ర్యాంకులు ప్రకటించి అక్టోబరు చివరి వారానికల్లా నన్నయ సెట్ మొదటి విడత ప్రవేశాల ప్రక్రియ పూర్తిచేస్తాం. యూజీసీ మార్గదర్శకాల ప్రకారం నవంబరు 1వ తేదీ నుంచి తరగతుల నిర్వహణ ప్రారంభిస్తాం. సుమారు ఆరు వేల మందికిపైగా విద్యార్థులు ఆరు జిల్లాల నుంచి దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష నిర్వహించి ప్రవేశాలు తీసుకుంటాం.

- ఆచార్య మొక్కా జగన్నాథరావు,
వీసీ, నన్నయ విశ్వవిద్యాలయం

Date : 25/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

సాక్షి 24|7
తూర్పుగోదావరి
మంగళవారం । 3 । మార్చి । 2020

## ఏం పిల్లో.. ఎల్దమొస్తవా..

ఏడున్నర దశాబ్దాల వయస్సులోనూ ఆయన నవయవ్వనుడిలా హుషారుగా ఉంటారు. కాలికి గజ్జె కట్టి.. గళమెత్తి జానపదం ఆలపిస్తూ.. లయబద్ధంగా నర్తించారంటే.. ఆ ప్రాంగణం చైతన్య వాహిని కావాల్సిందే. ఆయనే ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు. తొమ్మిదో తరగతి వరకూ మాత్రయే చదివిన ఆయన.. పాట రాయడం.. స్వరం కట్టడంతో పాటు.. స్వయంగా ఆలపిస్తారు. జనచేతన కోసం నిత్యకృషీవలుడిగా మారిన వంగపండు.. రాజానగరం సమీపంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సోమవారం జరిగిన జానపద విజ్ఞాన జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తనదైన శైలిలో జానపద గీతాలు ఆలపిస్తూ విద్యార్థులను ఉర్రూతలూగించారు.

- వివరాలు
6,7లో



ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి 16.09.2020

## వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలి

» నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు » ఘనంగా ఇంజనీర్స్‌డే

దివాన్‌చెరువు, సెప్టెంబరు 15: దేశాభివృద్ధికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజనీర్లుగా ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు పిలుపునిచ్చారు. ఇంజనీర్స్ డే సందర్భంగా విశ్వ విద్యాలయంలో మంగళవారం అద్విక-2కె20 నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో ప్రత్యేక ముద్ర వేసుకున్న విశ్వేశ్వరయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, ఇంజనీర్లు చరిత్రకు సాక్ష్యాలన్నారు. 'నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి విద్యార్థుల వినూత్న ఆలోచనలు' అంశంపై నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్, అధ్యాపకులు పి.వెంకటేశ్వరరావు, జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: భావి తరాలకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆదర్శమని ఈవోపీఆర్డీ కె.హరికృష్ణసత్యరెడ్డి పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య జయంతిని మండల పరిషత్



నన్నయ విశ్వవిద్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ జగన్నాథరావు, ప్రొఫెసర్లు

సాక్షి 24|7 తూర్పుగోదావరి 16.09.2020

## దేశాభివృద్ధిలో ఇంజినీర్లు కీలకం కావాలి

రాజానగరం: వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించేలా ఎదగాలని యువ ఇంజినీర్లకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. జాతీయ ఇంజినీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 'అద్విక 2 కే 20' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఇంజినీరింగ్ రంగంలో తన ప్రతిభను కనబరుస్తూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకున్న విశ్వేశ్వరయ్యను అంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ రంగంలో రాణించాలంటే ఎప్పటికప్పుడు శాస్త్రీయమైన ఆలోచనలతోముందు సాగడంతోపాటు నేటి ఆధునిక కాలానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పై పట్టును కూడా సాధించాలన్నారు. పర్యావరణానికి హితవైన అభివృద్ధి వైపు భావితరాల ప్రతినిధులైన మీరు దృష్టిని సారించాలన్నారు. అద్విక 2 కె 20లో భాగంగా 'ఆదికవి నన్నయ యూనివర్సిటీ అభివృద్ధికి విద్యార్థుల విన్నూత్న ఆలోచనలు' అనే అంశం




సమావేశంలో మాట్లాడుతున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

పై నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలో విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ప్రథమ బహుమతిని టి. హరికృష్ణ, ద్వితీయ బహుమతులను వై.వెంకటలక్ష్మి, పి.అలేఖ్య, డి.రుచిత, తృతీయ బహుమతులను బి.దివ్యకృష్ణ, ఎం.గాయత్రి కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ కె. రమణేశ్వరి, ఈసీ మెంబరు డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

epaper.eenadu.net

## లా పరీక్షలు నిర్వహించాలని విద్యార్థుల విన్నపం

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో యూజీసీ మార్గదర్శకాల ప్రకారం ప్రస్తుతం డిగ్రీ, పీజీ ఆఖరు సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వర్సిటీ పరిధిలోని 27,200 మంది విద్యార్థులు ఈ నెల 14 నుంచి పరీక్షలు రాస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. లా ఆఖరి ఏడాది పరీక్షలు నిర్వహించకపోవడంపై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. లా మొదటి, రెండో ఏడాది విద్యార్థులను తరువాత తరగతులకు ప్రమోట్ చేయాలని, ఆఖరి ఏడాది విద్యార్థులకు రక్షణ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించాలని అన్ని వర్సిటీలకు ఇప్పటికే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు జారీ చేసిందని విద్యార్థులు చెబుతున్నారు. నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో సుమారు పది లా కళాశాలలున్నాయి. వీటిలో వందల సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు త్వరితగతిన నిర్వహిస్తే ఉద్యోగ, ప్రాక్టీసుకు ఉపకరిస్తుందని కోరుతున్నారు. దీనిపై వర్సిటీ అధికారులను వివరణకోరగా యూజీసీ మార్గదర్శకాల ప్రకారం ప్రస్తుతం యూజీ, పీజీ పరీక్షలు నిర్వహిస్తున్నామని, త్వరలో లా పరీక్షలు, ప్రొఫెషనల్ కోర్సులకు కూడా పూర్తి చేస్తామని వివరించారు.

Date : 16/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

epaper.eenadu.net

## వినూత్న ఆలోచనలతో గొప్పగా ఎదగాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** దేశాభివృద్ధికి ఉపయోగపడే వినూత్న ఆలోచనలతో గొప్ప ఇంజినీర్లుగా విద్యార్థులు, పరిశోధకులు ఎదగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు సూచించారు. ఇంజినీర్స్ డే వేడుకల్లో భాగంగా మంగళవారం వర్సిటీలో 'అద్విక 2కె20' కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.



విద్యార్థికి బహుమతి అందిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

### దేశాభివృద్ధిలో ముఖ్య పాత్ర: రాజా

**వి.ఎల్.పురం:** కొత్త ఆవిష్కరణలతో దేశాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్లడంలో ఇంజినీర్లు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా మంగళవారం రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ మోక్షగుండం, సర్ ఆర్థర్ కాటన్ సేవలు మరువలేనివని, వారిని భావి ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

Date : 16/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

epaper.eenadu.net

## నన్నయ వర్సిటీలో వేధింపులపై విచారణ

**నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల అధ్యాపకుడు సూర్యరాఘవేంద్రపై గతేడాది అక్టోబరులో వచ్చిన వేధింపుల ఆరోపణలపై బుధవారం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి వర్సిటీలో విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం నియమించిన విచారణ కమిషనర్‌గా ఆయన ఉదయం వర్సిటీకి వచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆంగ్ల అధ్యాపకుడు సూర్యరాఘవేంద్ర తన తరఫున ఇద్దరు అడ్వకేట్లతో విచారణకు హాజరయ్యారు. వర్సిటీ ఈసీ హాలులో సమావేశం నిర్వహించారు. వేధింపులపై ఫిర్యాదు ఇచ్చిన విద్యార్థినులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యాపకుడితో విచారణ కమిషనర్ వేర్వేరుగా సాయంత్రం వరకు మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం వీసీతో సమావేశమై ఘటనపై చర్చించారు. ఈ నెల 28న మరోసారి విచారించనున్నట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి.


విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

### ఏం జరిగిందంటే....

సూర్యరాఘవేంద్ర విద్యార్థినులపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ గతేడాది అక్టోబరులో ఎంఏ(ఆంగ్లం) రెండో సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ తరువాత మొదటి సంవత్సరం చదువుతున్న ఎంఏ(ఆంగ్లం) విద్యార్థులు సైతం వర్సిటీలో అధ్యాపకుడిపై ఫిర్యాదు చేశారు. దీనితో నిందితుడిని వర్సిటీ అధికారులు విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేసి రాజానగరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై అక్కడ కేసు నమోదైంది. ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఇద్దరు విద్యార్థినులు ప్రస్తుతం తమకేం తెలియదని, సూర్యరాఘవేంద్ర తమ తండ్రిలాంటి వారని విచారణలో చెప్పినట్లు సమాచారం. సూర్యరాఘవేంద్రను మళ్లీ వర్సిటీకి తీసుకొస్తే టీసీలు తీసుకుని వెళ్లిపోతామని మిగతా విద్యార్థినులు చెప్పినట్లు తెలుస్తోంది.

(c) eenadu

Date : 17/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

## నూతన విద్యా విధానంపై 5న వెబినార్

**నన్నయ విశ్వవిద్యాలయం:** గురుపూజోత్సవం సందర్భంగా నూతన విద్యావిధానంపై ఈ నెల 5న జాతీయ వెబినార్ నిర్వహించనున్నట్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను బుధవారం వర్సిటీలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని ఎడ్యుకేషన్ కళాశాల ఆధ్వర్యంలో 'నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020: ట్రాన్స్‌ఫర్మేషనల్ రిఫార్మ్స్ ఇన్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న వెబినార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని

**ధరవరలు**

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్ళలో) | ధర (రూ.ల్లో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 9,500 |
| ఉరిడి (వెయ్యింటికి) | |
| పాతకాయ: గండేరా | 13,000 |
| గటగట | 8,500 |
| కొత్తకాయ: గండేరా | 12,500 |
| గటగట | 8,000 |
| నీటి కాయ (వెయ్యింటికి) | |
| పాత (ముక్కుడు) కాయ | 10,000-11,000 |
| కొత్త (పచ్చి) కాయ | 10,000-10,500 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 3,300 |
| కిలో | 220 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర

Date : 03/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## న్యాక్ గుర్తింపు త్వరగా సాధించాలి

**రాజానగరం:** నన్నయ వర్సిటీకి న్యాక్ గుర్తింపు త్వరగా సాధించాలని వీసీ జగన్నాథరావు శనివారం సమావేశంలో పేర్కొన్నారు. అధ్యాపకులతో ఆన్‌లైన్ సమావేశంలో మాట్లాడారు.

Date : 13/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## శాంతియుత జీవనం అలవర్చుకోవాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** శాంతియుత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, తద్వారా భవిత బాగుంటుందని నన్నయ వీసీ జగన్నాథరావు పేర్కొన్నారు. అద్దంకి రాజా నెలకొల్పిన గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లోగోను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు.

Date : 23/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

ఈనాడు
epaper.eenadu.net

## 'నన్నయ'లో ఫిట్ ఇండియా రన్

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఫిట్ ఇండియా రన్ నిర్వహించారు. కెజియారాణి, పద్మవల్లి, అనితకుమారి, వాలంటీర్లు పాల్గొన్నారు.

**నూతన విద్యావిధానంతో కీలక మార్పులు : వీసీ**

నూతన విద్యావిధానం-2020తో విద్యా వ్యవస్థలో కీలక మార్పులు వచ్చే అవకాశాలున్నాయని, నాణ్యత పెరుగుతుందని శనివారం నిర్వహించిన వెబినార్‌లో వీసీ జగన్నాథరావు తెలిపారు.

Date : 06/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## 15న నన్నయలో 'అద్విక 2కె20'

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఇంజినీర్స్ డే వేడుకల్లో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 15న 'అద్విక 2కె20' సంబరాన్ని నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. బుధవారం వర్సిటీలో ఈ వేడుకలకు సంబంధించి గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కొవిడ్-19 నేపథ్యంలో పరిమిత సభ్యులతో కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. 'ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి విద్యార్థుల వినూత్న ఆలోచనలు' అనే అంశంపై ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అంశంపై విద్యార్థులు మూడు నిమిషాలకు మించకుండా తమ ఆలోచనలతో వీడియో తయారు చేసి ఈ నెల 13వ తేదీలోపు పంపాలన్నారు. పూర్తివివరాలు వర్సిటీలో వెబ్‌సైట్ పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వి.పెర్సిస్, పి.వెంకటేశ్వరరావు, జి.వెంకట్రావు పాల్గొన్నారు.

Date : 10/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## నేటి నుంచి డిగ్రీ, పీజీ పరీక్షలు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ, పీజీ ఆఖరి సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లోని సుమారు 27,200 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో 72 పరీక్ష కేంద్రాలను పరీక్షలకు ఎంపిక చేశారు. కొవిడ్ నేపథ్యంలో విద్యార్థులు మాస్కు ధరిస్తేనే లోపలకు అనుమతించనున్నారు. పరీక్షకు ముందు, తరువాత హైపోక్లోరైడ్ ద్రావణంతో పిచికారీ చేయనున్నట్లు వర్సిటీ అధికారులు చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలకు మాస్కులు, శానిటైజర్లు, హైపోక్లోరైడ్ ద్రావణాలను పంపిణీ చేశామని వివరించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరవ్వాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సూచించారు.

Date : 14/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## శాంతియుత జీవనం అలవర్చుకోవాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** శాంతియుత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, తద్వారా భవిత బాగుంటుందని నన్నయ వీసీ జగన్నాథరావు పేర్కొన్నారు. అద్దంకి రాజా నెలకొల్పిన గ్లోబల్ పీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లోగోను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు.

Date : 23/09/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 08

ఈనాడు
epaper.eenadu.net

## 'నన్నయ'లో నైపుణ్యాభివృద్ధి కోర్సులకు
# యూజీసీ ఆమోదం

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి తొమ్మిది నైపుణ్యాభివృద్ధి కోర్సుల ఏర్పాటుకు యూజీసీ ఆమోదం లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. వర్సిటీలో సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. వర్సిటీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం నుంచి పీహెచ్‌డీ, పీజీ డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాంలకు సంబంధించిన కోర్సులను ఏర్పాటు చేసేందుకు యూజీసీ పరిధిలోని నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఎస్‌క్యూఎఫ్) దరఖాస్తు చేయగా ఆమోదం రావడం హర్షణీయమన్నారు. వర్సిటీకి 12బీ గుర్తింపు ఉండడం, అభివృద్ధి పథంలో సమర్థమైన పాలన అందించడం తదితర అంశాలను పరిశీలించి యూజీసీ ఆమోదం తెలిపిందని వివరించారు. అనంతరం తొమ్మిది నైపుణ్యాభివృద్ధి కోర్సుల వివరాలను ఆయన వెల్లడించారు. ● పీజీ డిప్లొమా-హైడ్రోకార్బన్స్/మడ్ లాంగింగ్, ● సర్టిఫికేట్ కోర్సు-లైఫ్ సైన్సెస్/ఆక్వాకల్చర్ ఫీడ్ తయారీ, ● పీజీ డిప్లొమా-కెమికల్ అండ్ పెట్రో కెమికల్స్/ఫార్మా ఇండస్ట్రీ టెక్నిక్స్, ● పీహెచ్‌డీ-పారిశ్రామిక రసాయన శాస్త్రంలో కెమికల్ అండ్ పెట్రో కెమికల్స్/రీసెర్చ్ డిగ్రీ ఇన్ ఇండస్ట్రీ కెమిస్ట్రీ, ● పీజీ డిప్లొమా-కెమికల్ అండ్ పెట్రోకెమికల్స్/ఆర్గానిక్ సింథసిస్ అండ్ ఎనలైటికల్ టెక్నిక్స్, ● సర్టిఫికేట్ కోర్సు-ఐటీ/ఐట్/ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ● సర్టిఫికేట్ కోర్సు-ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్, * సర్టిఫికెట్ కోర్సు-కౌన్సెలింగ్ స్కిల్స్, ● సర్టిఫికేట్ కోర్సు-పుట్టగొడుగుల సాగు, శిక్షణ యూనిట్ కోర్సుల ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో పాటు వాటి నిర్వహణకు నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు ఈ కోర్సుల ద్వారా మేలు జరుగుతుందన్నారు. అనంతరం వర్సిటీ నైపుణ్యాభివృద్ధి కేంద్రం కోఆర్డినేటర్ టి.జగన్‌మోహన్‌రెడ్డి, యూజీసీ కోఆర్డినేటర్ పి.విజయనిర్మల, వర్సిటీ అధికారులను వీసీ, రిజిస్ట్రార్ అభినందించారు.

Date : 22/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ వర్సిటీలో వేధింపులపై విచారణ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పరిధిలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ ఆచార్యుడు డాక్టర్ ఎస్.సూర్యరాఘవేంద్రపై వచ్చిన వేధింపుల ఆరోపణలకు సంబంధించి రెండో దశ విచారణను విచారణ కమిషనర్, హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బి.శేషశయనరెడ్డి సోమవారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు తదితరులు మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిశారు. విశ్వవిద్యాలయంలోని ఈసీ హాలులో నిర్వహించిన విచారణకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆచార్యుడు డాక్టర్ సూర్యరాఘవేంద్ర, విద్యార్థినులు, ఇరుపక్షాల న్యాయవాదులు హాజరయ్యారు. సూర్యరాఘవేంద్రపై వేధింపులకు సంబంధించి గతేడాది అక్టోబరు 14న కేసు నమోదైంది. దీనికి సంబంధించి జస్టిస్ శేషశయనరెడ్డి మొదటి దశ విచారణను ఈ నెల 16న నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. రెండో దశ సోమవారం జరిగింది. మూడో దశ వచ్చే నెల 14న నిర్వహించనున్నట్లు వర్సిటీ వర్గాలు తెలిపాయి.



దస్త్రాలను పరిశీలిస్తున్న జస్టిస్ శేషశయనరెడ్డి

eenadu epaper

Date : 29/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

కుంజా సీతారామయ్య సోమవారం పిలుపునిచ్చారు.

**రాజానగరం:** నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ సైన్స్ విద్యార్థులకు ఆఖరు సంవత్సర పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. క్యాంపస్‌లోని సైన్స్ కళాశాల భవనంలో పరీక్ష కేంద్రాలను వీసీ పరిశీలించారు.

Date : 29/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం: నన్నయ వీసీ


దూరదృశ్య సమావేశంలో పాల్గొన్న వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం: నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదికవి నన్నయ వర్సిటీ వీసీ జగన్నాధరావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల ఉపకులపతులతో ఉన్నత విద్యామండలి గురువారం దూరదృశ్య సమావేశం నిర్వహించింది. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నతాధికారులు హాజరై ఉపకులపతులకు పలు సూచనలు చేశారన్నారు.


ఆచార్య ఎస్.టేకి

### ఆచార్యునికి అరుదైన గౌరవం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ఆచార్య ఎస్.టేకికి అరుదైన గౌరవం లభించింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల ప్రాధాన్యతను సమీక్షించేందుకు ఈ ఏడాదికి సంబంధించి మన దేశం నుంచి ఆచార్య టేకిని నియమించినట్లు వర్సిటీ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

Date : 18/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

ఆహార ... పాల్గొన్నారు.

## నన్నయ విద్యార్థుల నూతన ఆవిష్కరణ

నన్నయ విశ్వవిద్యాలయం: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నూతన మొబైల్ యాప్‌ను రూపొందించారు. స్టూడెంట్ సపోర్టు సర్వీస్ పేరిట దీనిని తయారు చేశారు. విద్యార్థులకు వర్సిటీకి ఇది సమాచార వారధిలా నిలుస్తుందని, ఫిర్యాదులూ తెలపొచ్చని కంప్యూటర్ సైన్సు నాలుగో సంవత్సరం చదువుతున్న రాహుల్, గోపీచంద్ వివరించారు.

Date : 20/09/2020
EditionName :
ANDHRA PRADESH
( EAST GODAVARI ) P

ఈనాడు
epaper.eenadu.net

## ఆలోచన మెదిలి... ఆవిష్కరణై మెరిసి

### యాప్ రూపొందించిన నన్నయ విద్యార్థులు


రాహుల్


గోపీచంద్

న్యూస్‌టుడే, నన్నయ విశ్వవిద్యాలయం: వర్సిటీలో తరగతులు సక్రమంగా సాగడం లేదు... ఫిర్యాదు చేయడానికి ఉన్నతాధికారుల వద్దకు వెళ్లనక్కర్లే. వసతిగృహ క్యాంటీన్‌లో భోజనం బాగోలేదు... ఒక్క ఫొటో తీస్తే చాలు. వర్సిటీ, కళాశాల అభివృద్ధికి ఓ మాట చెప్పాలన్నా... క్షణాల్లో పని. వీటన్నింటికి ఒక్క యాప్ రూపొందించి వావ్ అనిపిస్తున్నారు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని బీటెక్ నాలుగో సంవత్సరం బీటెక్(కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్) చదువుతున్న గోపీచంద్, రాహుల్‌లు.. వర్సిటీ అధికారుల సహకారంతో 'స్టూడెంట్ సపోర్టు సర్వీస్' పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించారు. తరగతి గదిలో సమయానికి అధ్యాపకుడు హాజరుకాకపోయినా, వచ్చినా పాఠాలు చెప్పకుండా కాలయాపన చేసినా, పాఠ్యాంశం అర్థం కాకుండా తూతూమంత్రంగా చెప్పినా, క్యాంటీన్‌లో ఆహారం బాగోకపోయినా వెంటనే ఫొటోతో సహా ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదు మొదటిగా ఆ విభాగాధిపతి వద్దకు వెళ్తుంది. ఆ స్థాయిలో పరిష్కారం చూపకపోతే ప్రిన్సిపల్, రిజిస్ట్రార్, ఉప కులపతి వరకు ఫిర్యాదు వెళ్తుంది. వర్సిటీలో జరిగే ఫెస్టలకు సంబంధించి సృజనాత్మక ఆలోచనలు, వర్సిటీ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాల్లో అభిప్రాయాలను వెల్లడించేందుకు, విద్యార్థులకు సమాచారం సులువుగా చేరవేసేందుకు ఇదో చక్కని వేదికవుతుందని వర్సిటీ ఉపకులపతి జగన్నాధరావు పేర్కొన్నారు.

Date : 21/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

## రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ పోటీల ఫలితాలు విడుదల

నన్నయ విశ్వవిద్యాలయం: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల ఫలితాలను సోమవారం వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు విడుదల చేశారు. అన్‌లాక్ ది లాక్ పేరిట నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో విజేతల వివరాలను వెల్లడించారు. ఈ పోటీలకు కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వి.పెర్సిస్, సహాయ కోఆర్డినేటర్ హనుమంతును వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

Date : 22/09/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

# J STORE INAUGURATED AT AKNU

**The store will make research programmes, papers, various publications and journals available to students**

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

ADIKAVI Nannaya University (AKNU) vice-chancellor Prof Mokka Jagannadha Rao inaugurated J Store services in the university here on Tuesday.

Later, he said the university already started J Gate services in the university some months ago. Under J Store services, details relating to 59 subjects would be available.

Research programmes, research papers, various publications, journals, etc., would be available and students and faculty of Kakinada and Tadepalligudem campuses can also avail this opportunity. J Store facility is available in Dr B R Ambedkar central library and the library plays key role in the university. Prof Jagannadha Rao further said that the university was giving top priority for giving quality and advanced education to the students. He advised the students and faculty to avail J Store services.

Registrar Dr Battu Ganga Rao, professors K Sri Ramesh, Dr K Ramaneswari, B Jaganmohan Reddy and others were present.



Nannaya University Vice-Chancellor Prof Mokka Jagannadha Rao inaugurating J Store services in the university on Tuesday. Registrar Dr BG Rao and others are seen.

THE HANS INDIA Wed, 21 October 2020
https://epaper.thehansindia.com/c/55827327

---

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయలో జే స్టోర్ సేవలు ప్రారంభం

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయంలో డా. బీఆర్ కేంద్ర గ్రంథాలయం సేవల అభివృద్ధిలో భాగంగా జే స్టోర్ సేవలను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గుండె ఎంత కీలకపాత్ర పోషిస్తుందో విశ్వవిద్యాలయంలో గ్రంథాలయం అలాంటి పాత్ర పోషిస్తుందన్నారు.



జే స్టోర్ సేవలను ప్రారంభిస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు

### ఫార్మాలో మరింత అభివృద్ధి అవసరం

బహుళ వైరస్‌ల నివారణలకు సంబంధించిన ఔషధాలను తయారు చేయడంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు జరపాలని వీసీ ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్, పార్మ్‌ట్రైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. ఫార్మా, బయోటెక్ రంగాల్లో ఆవిష్కరణలు, వాగ్దానాలు అనే అంశంపై నిర్వహించిన ఈ వెబినార్‌కు విభాగాధిపతి డా.పి.విజయనిర్మల కన్వీనర్‌గా వ్యవహరించారు.

Date : 21/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

---

## ఫార్మాలో మరింత అభివృద్ధి అవసరం

**'నన్నయ' వీసీ జగన్నాథరావు**

దివాన్‌చెరువు, అక్టోబరు 20: కొవిడ్-19 వంటి వైరస్‌లను ఎదుర్కొనే సామర్థ్యమున్న మందులను తయారు చేయడంలో ఫార్మా రంగంలో మరింత అభివృద్ధి అవసరమని నన్నయ వీసీ మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్, ఫార్మా ట్రైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వెబినార్ నిర్వహించారు. ఫార్మా, బయోటెక్ రంగాల్లో ఆవరణలు, వాగ్దానాలపై జరిగిన ఈ వెబినార్‌లో వీసీ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నామని చెప్పుకుంటున్నా ఓ వైరస్ కారణంగా అభివృద్ధి, ప్రమాణాలు శూన్యంగా మారాయన్నారు. కొవిడ్-19 వంటి విపత్తులను ఎదుర్కోవడంలో వైద్య, ఆరోగ్య, ఔషధ శాస్త్ర రంగాలు పని చేస్తున్నా ఆశించిన ఫలితాలను వెంటనే చూడలేకపోతున్నామన్నారు. భవిష్యత్‌లో బహుళ వైరస్‌ల నివారణకు సంబంధించిన ఔషధాలను తయారు చేయడంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు జరపాలని కోరారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మా స్యూటికల్స్ సైన్సెస్ కళాశాల ఆచార్యుడు జి.గిరిజా శంకర్ బయో ఫార్మా స్యూటికల్స్‌లోని సవాళ్లను వివరించారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి, వక్తలు జీఎస్‌వీ చంద్రశేఖరరెడ్డి, ఎంఎస్ సర్వేశ్వరరావు, జేపీ శ్రీనివాసరెడ్డి, కె.తాతారావు, ఎ.మట్టారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 21 October 2020
https://epaper.andhrajyothy.com

---

## 'నన్నయ' గ్రంథాలయంలో జె స్టోర్ సేవలు ప్రారంభం

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో నూతనంగా జె స్టోర్ సేవలను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకి గ్రంథాలయం హార్ట్ వంటిదన్నారు. అందుకనే గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే జెగేట్ సేవలను కొనుగోలు చేయగా, తాజాగా జె స్టోర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 59 పాఠ్యాంశాలకు సంబంధించిన సమాచారం జె స్టోర్ ద్వారా లభిస్తుందన్నారు. కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లకు చెందిన వారు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అలాగే యూనివర్సిటీలోని అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు దీనికి సంబంధించిన ఐడీని గ్రంథాలయం నుంచి పొందవచ్చన్నారు.

**ఫార్మాలో మరింత అభివృద్ధి అవసరం**

కోవిడ్-19 వంటి వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్థాయిలో మందులను తయారు చేయాలంటే ఫార్మా రంగంలో మరింత అభివృద్ధి అవసరమని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. స్కూల్ ఆఫ్ లైఫ్ అండ్ హెల్త్ సైన్సెస్, ఫార్మ ట్రైన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల సహకారంతో యూనివర్సిటీలో మంగళవారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. డాక్టర్ పి.విజయనిర్మ కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 21 October 2020
https://epaper.sakshi.com/c/55827096

# NIRM, AKNU to sign MoU soon

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** National Institute of Rock Mechanics (NIRM) Bangalore chief andscientist Dr DV Subramanyam met Nannaya university Vice-Chancellor Prof Mokka Jagannadha Rao at his office.

The duo said an MoU will be entered between NIRM and Nannaya Universityshortly for the benefit of the university as well as to the students.

Subramanyam said NIRM extends its help to Geology department of the university in all aspects. New projects, research programmes etc are the part and parcel of the MoU, he averred.

The V-C said he is proud ashis student Dr Subramanyam heading NIRM.



National Institute of Rock Mechanics head Dr DVS Manyam meeting Nannaya University Vice-Chancellor Prof MokkaJagannadha Rao at his office

THE HANS INDIA Mon, 19 October 2020
https://epaper.thehansindia.com/c/55778232

# ముగిసిన 'నన్నయ' సెట్

దివాన్‌చెరువు, అక్టోబరు 19: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నన్నయ సెట్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ నన్నయ సెట్‌కు దరఖాస్తు చేసుకున్న దాదాపు ఏడు వేల మంది విద్యా ర్థుల్లో 85శాతం పరీక్షలు రాశారన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 20 October 2020
https://epaper.andhra

ఈనాడు
epaper.eenadu.net

## ముగిసిన నన్నయ సెట్ పరీక్షలు

**రాజానగరం:** నన్నయ సెట్-2020 పరీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ పరీక్షలకు సుమారు ఏడు వేల మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 85 శాతం మంది హాజరయ్యారని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. డి.జ్యోతిర్మయి తెలిపారు.

డవరం

Date : 20/10/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## 'నన్నయ'ను సందర్శించిన ఎన్ఐఆర్ఎం చీఫ్ సైంటిస్టు

రాజానగరం: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ ఐఆర్ఎం) బెంగళూరు డివిజన్ హెడ్ అండ్ చీఫ్ సైంటిస్టు డాక్టర్ డీవీ సుబ్రహ్మణ్యం ఆదికవి నన్నయ యూనివర్సిటీని శనివారం సందర్శించారు. ఉపకులపతిగా ఉన్న తన గురువు ఆచార్య ఎం.జగన్నాథరావును మర్యాద పూర్వకంగా కలుసు కునేందుకు ఇక్కడకు వచ్చారు. గురుశిష్యులిద్దరూ కొంతసేపు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, కుశల ప్రశ్నలు వేసుకు న్నారు. తన శిష్యుడు నేడు దేశప్రగతికి ఉపయోగపడే విధం గా సమున్నత స్థానంలో ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఉం దని వీసీ అభినందించారు. వర్సిటీ జియాలజీ విభాగానికి తమ సంస్థ ద్వారా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని సుబ్రహ్మణ్యం మాట ఇచ్చారు. ఇందులో భాగంగా త్వరలోనే 'నన్నయ' వర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకుం టామని చెప్పారు.



వీసీ ఆచార్య జగన్నాథరావును కలిసిన డాక్టర్ సుబ్రహ్మణ్యం

సాక్షి Sun, 18 October 2020
https://epaper.sakshi.com/c/55753897

## నన్నయ విసిని కలిసిన చీఫ్ సైంటిస్ట్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బెంగుళూరులోని నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ డి.వి.సుబ్రహ్మణ్యం నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావును శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. విద్యాపరమైన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గోదావరి జిల్లాలకు విద్యా కేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా తమ గురువు ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉండడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. జగన్నాథరావు మార్గదర్శకంలో అనేక మంది విద్యార్థులు ప్రపంచ దేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ముఖ్యంగా జియాలజీ విభాగానికి నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ నుంచి అన్ని విధాలా సహకారాన్ని అందింస్తామని చెప్పారు. దీనిపై విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ పని చేస్తుందని, దానిలో చీఫ్ సైంటిస్ట్‌గా, డివిజన్ హెడ్‌గా తన విద్యార్థి సుబ్రహ్మణ్యం ఉండడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్‌లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్, బెంగుళూరు మధ్య అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంటామని అన్నారు.

ప్రజాశక్తి Sun, 18 October 2020
epaper.prajasakti.com/c/55754288

## 'నన్నయ' సెట్‌కు ఆదరణ పెరుగుతోంది : వీసీ

రాజానగరం: పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ నిర్వ హిస్తున్న 'నన్నయ సెట్-2020'కి కోవిడ్ సమ యంలో కూడా ఆదరణ పెరుగుతోందని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఈ నెల 16న ప్రారంభమైన ఈ పరీక్షలు 19వ తేదీ వరకూ జరగనున్నాయి. రాజమహేంద్రవరం ఎస్ కేవీటీ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను శనివారం ఆయన పరిశీలించారు.

సాక్షి Sun, 18 October 2020
https://epaper.sakshi.com/c/5575

## నన్నయ సెట్‌కు పెరుగుతున్న ఆదరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కోసం ఏర్పాటు చేసిన నన్నయ సెట్-2020కు ఆదరణ పెరుగుతోందని, కోవిడ్ సమయంలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు నన్నయ సెట్ పరీక్షలను రాస్తున్నారని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నన్నయ సెట్ పరీక్షలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి కళాశాలలో పరీక్షల నిర్వహణను విసి మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. నన్నయ సెట్ 2020 పరీక్షలను ఈ నెల 16 నుండి 19 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్స్ డాక్టర్ కెవి.స్వామి, డాక్టర్ కె.దీప్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sun, 18 October 2020
epaper.prajasakti.com/c/55754310

# డిగ్రీ పరీక్షల రద్దు కోసం నిరసన




రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

**ప్రజాశక్తి–రాజమహేంద్రవరం, పెద్దాపురం**

రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డిగ్రీ పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన శుక్రవారం డిగ్రీ పరీక్షల టైమ్ టేబుల్ కాపీలను స్థానిక వై.జంక్షన్ సెంటర్‌లో దహనం చేశారు. అనంతరం స్థానిక ఆర్.జె.డి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్‌జెడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎన్.రాజా రత్నకుమార్ మాట్లాడారు. ప్రస్తుతం విద్యార్థులు పరీక్షలు రాయడానికి మానసికంగా సిద్ధంగా లేరని, ప్రస్తుత వాతావరణం కూడా అనుకూలంగా లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.అశోక్ కుమార్ ఎ.రవి కుమార్, ఎస్.అజయ్, కె.నాగు, వి.రాజు పాల్గొన్నారు. కరోనా నేపథ్యంలో విద్యార్థులకు పరీక్షలు పెట్టడం సమంజసం కాదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన పెద్దాపురం ఆర్‌డిఓ ఎస్.మల్లిబాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పంచికట్ల సతీష్, నాయకులు రొంగల రవీంద్ర, అభి, రాంప్రకాశ్ పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షా ఫలితాలు విడుదల

**ప్రజాశక్తి–రాజమహేంద్రవరం**

ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ ఫైనలియర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం 2017-19 డిగ్రీ విద్యార్థుల పరీక్షా ఫలితాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో 22,573 మంది విద్యార్థులు డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాశారని, వారిలో 17,552 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణతా శాతం 77.76గా ఉందని వివరించారు. సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి సకాలంలో ఫలితాలను అందించిన విశ్వవిద్యాలయ పరీక్షా విభాగానికి విసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, డీన్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, అసిస్టెంట్ డీన్ డాక్టర్ డి.కళ్యాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.విజయకుమారి, సిస్టమ్ మేనేజర్ విఎం.జ్యోతి, యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sat, 17 October 2020
epaper.prajasakti.com/c/55731537

# అక్కూ పీజీ సెంటర్‌లో నన్నయ సెట్

**కాకినాడ రూరల్:** మండలంలోని తిమ్మాపురం పంచాయతీ పరిధిలోని అచ్చంపేట జంక్షన్ వద్ద గల అక్కూ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్‌లో శుక్రవారం నన్నయ్య సెట్‌ను నిర్వహించినట్టు ప్రత్యేకాధికారిణి ప్రశాంతశ్రీ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రవేశానికి నాలుగు రోజుల పాటు పీజీ సెంటర్‌లో ఎంట్రన్స్ నిర్వహిస్తామని, విద్యార్థులకు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశామన్నారు.

సాక్షి Sat, 17 October 2020
https://epaper.sakshi.com/c/55730802

ఈనాడు
epaper.eenadu.net

# జాతీయ విద్యావిధానంపై దూరదృశ్య సమీక్ష

**రాజానగరం:** జాతీయ విద్యావిధానం- 2020 ప్రణాళికలు, అమలుపై రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల వీసీలతో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శుక్రవారం దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య జగన్నాథరావు మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని, ఇప్పటికే అనుబంధ కళాశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సమీక్షలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 17/10/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## 'నన్నయ' డిగ్రీ చివరి సంవత్సరం ఫలితాలు విడుదల

దివాన్‌చెరువు, అక్టోబరు 16: ఉభయ గోదావరి జిల్లాల్లో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం పరిధిలో డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షల్లో 77.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వీసీ మొక్కా జగన్నాథరావు తెలిపారు. 2017-19 డిగ్రీ పరీక్షా ఫలితాలను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం 22,573 మంది పరీక్షలు రాయగా 17,552 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, పరీక్షల డీన్ ఎ.మట్టారెడ్డి, సహాయ డీన్ డి.కళ్యాణి, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.విజయకుమారి, సిస్టమ్ మేనేజర్ వీఎం జ్యోతి, లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

**కొత్తగా 608**



ఆంధ్రజ్యోతి Sat, 17 October 2020
https://epaper.andhr

## అబ్దుల్ కలామ్ జీవితం స్ఫూర్తిదాయకం



'నన్నయ' వర్సిటీలో అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాజానగరం: సామాన్యుడి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ అబ్దుల్ కలామ్ జీవితం దేశానికే ఆదర్శనీయమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. కలాం జయంతి సందర్భంగా గురువారం యూనివర్సిటీలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈసీ మెంబరు డాక్టర్ కేఎస్ రమేష్, డీన్స్ పాల్గొన్నారు.

సాక్షి Fri, 16 October 2020
https://epaper.sakshi.com/c/55707719

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన వీసీ

దివాన్‌చెరువు, అక్టోబరు 15: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పరీక్షా కేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం పరిశీలించారు. వివిధ కళాశాలల్లో ఎంఈడీ, ఎల్‌ఎల్‌ఎమ్ చదివే విద్యార్థులు విశ్వవిద్యాలయంలో విద్యా కళాశాల కేంద్రంగా పరీక్షలు రాస్తున్నారు. ఈ కేంద్రాన్ని సందర్శించిన వీసీ కొవిడ్ పరంగా తీసుకున్న జాగ్రత్తలను పరిశీలించారు. నన్నయ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు మాట్లాడుతూ ఎల్‌ఎల్‌ఎమ్ 122మంది విద్యార్థులు, ఎంఈడీ 32మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. శుక్రవారంతో ఈ పరీక్షలు ముగుస్తాయని చెప్పారు.

ఆంధ్రజ్యోతి Fri, 16 October 2
https://epaper.an

## నేటి నుంచి నన్నయ వర్సిటీ సెట్

దివాన్‌చెరువు, అక్టోబరు 15: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశాలకోసం నిర్వహించే నన్నయసెట్-2020 పరీక్షలు శుక్రవారంనుంచి ప్రారంభం కానున్నాయి. 19వతేదీ వరకూ నాలుగురోజులపాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకూ, మధ్యాహ్నం 2:30గంటల నుంచి 4 గంటల వరకూ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ నన్నయ సెట్ పరీక్షలకు దాదాపు 7వేలమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కొవిడ్ నేపథ్యంలో ఉభయగోదావరి జిల్లాలతోపాటు విజయవాడ, విశాఖపట్నంతో కలిపి 11 నన్నయసెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కాకినాడలో ముందుగా నిర్ణయించిన కేంద్రంతోపాటు పీఆర్ ప్రభుత్వ కళాశాలలో మరో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని, దీంతో కాకినాడలో రెండు కేంద్రాల్లో నన్నయసెట్ పరీక్షలు జరుగుతాయన్నారు. తొలిరోజైన 16వ తేదీ ఉదయం ఒకటి, మధ్యాహ్నం రెండు పరీక్షలు, 17, 18 తేదీల్లో ఉదయం ఒకటి, మధ్యాహ్నం ఒకటి వంతున, ఆఖరిరోజైన 19న ఉదయం రెండు, మధ్యాహ్నం రెండు పరీక్షలు జరుగుతాయన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 16 October 2020
https://epaper.andhrajyothy

ఆంధ్రప్రభ శనివారం 17, అక్టోబర్ 2020

# డిగ్రీ ఫైనల్ ఇయర్ ఫలితాలు విడుదల

## గోదావరి జిల్లాల్లో 77.76శాతం ఉత్తీర్ణత వీసీ జగన్నాధరావు



**రాజానగరం, ప్రభన్యూస్** : గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసారు. 77.76 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని వైస్ ఛాన్సులర్ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం 2017-19 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ పరీక్ష ఫలితాలను వీసీ విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో 22,573 మంది విద్యార్థులు డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు వ్రాసారని వారిలో 17,552 మంది ఉత్తీర్ణులైయ్యారన్నారు. ఉత్తీర్ణత శాతం 77.76 గా ఉందన్నారు. ఆయా కోర్సుల వారిగా వివరాలను వీసీ వెల్లడించారు. ఆర్ట్స్ లో బిఏ, బిఏ ఓకేషనల్ కోర్సులలో 1752 మంది విద్యార్థులు పరీక్షు వ్రాయగా 1313 మంది ఉత్తీర్ణులైయ్యారని ఉత్తీర్ణత శాతం 74.94 గా ఉందన్నారు. కామర్స్ లో బి.కామ్, బి.కామ్ కంప్యూటర్స్ కోర్సులలో 6619 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 5427 మంది ఉత్తీర్ణులైయ్యారని ఉత్తీర్ణత శాతం 81.99 గా ఉందని అన్నారు. సైన్స్ లో బిఎస్సీ, బిఎస్సీ ఫుడ్ టెక్నాలజీ, బిఎస్సీ యానిమేషన్, బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులలో 13223 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 9915 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణత శాతం 74.98 గా ఉందన్నారు. ప్రొఫిషనల్ కోర్సులలో బిబిఎ, బిసిఎ లో 979 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 897 మంది ఉత్తీర్ణులైయ్యారని ఉత్తీర్ణత శాతం 91.62గా ఉందని చెప్పారు. సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించి సకాలంలో పరీక్ష ఫలితాలను అందించిన విశ్వవిద్యాలయ పరీక్ష విభాగానికి వీసీ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు డీన్ ఎగ్జామ్నేషన్ డా.ఎ.మట్టారెడ్డి, అసిస్టెంట్ డీన్ డా.డి.కళ్యాణి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్నేషన్ ఎస్.లింగారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.విజయకుమారి, సిస్టమ్ మేనేజర్ వి.ఎ.ఎం.జ్యోతి, యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 17 October 2020
https://epaper.prabhanews.com/c/55732735

## 'నన్నయ' డిగ్రీ ఫైనలియర్ ఫలితాల విడుదల



డిగ్రీ ఫైనలియర్ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

రాజానగరం: ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన అనుబంధ కళాశాలల డిగ్రీ ఫైనలియర్ పరీక్ష ఫలితాలను ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శుక్రవారం విడుదల చేశారు. కోవిడ్–19 ప్రభావంతో వాయిదా పడుతూ వచ్చిన ఈ (2017–19) పరీక్షలను యూజీసీ ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి గత నెలలో నిర్వహించారు. 22,573 మంది హాజరుకాగా వారిలో 17,552 మంది ఉత్తీర్ణులై 77.76 శాతం ఉత్తీర్ణతను సాధించారు. బీఏ, బీఏ ఒకేషనల్ కోర్సుల్లో 1,752 మందికిగాను 1,313 మంది (74.94 శాతం), బీకాం, బీకాం కంప్యూటర్స్ కోర్సుల్లో 6,619 మందికిగాను 5,427 మంది (81.99 శాతం), బీఎస్సీ, బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ, బీఎస్సీ యానిమేషన్, బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సుల్లో 13,223 మందికిగాను 9,915 మంది (74.98 శాతం) మంది, బీబీఏ, బీసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులలో 979 మందికిగాను, 897 మంది (91.62 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

సాక్షి Sat, 17 October 2020
https://epaper.sakshi.com/c/55730683

## ప్రధానాంశాలపై కార్యాచరణ సిద్ధం: నన్నయ వీసీ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వీసీ, రిజిస్ట్రార్

దివాన్‌చెరువు, అక్టోబరు 16: నూతన విద్యా విధానంలోని కొన్ని ప్రదాన అంశాలపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని ఆదికవి నన్నయ వీసీ మొక్కా జగన్నాధరావు అన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలతో శుక్రవారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ జాతీయ విద్యా విధానంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో నన్నయ వీసీ జగన్నాధరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన ఆ విషయాలను విలేఖరులకు తెలిపారు. నూతన విద్యావిధానంపై నన్నయ విశ్వవిద్యాలయం ప్రణాళికను తెలియజేశామన్నారు. ఇప్పటికే విశ్వవిద్యాలయంతోపాటు అనుబంధ కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పామన్నారు. భవిష్యత్తుపై మల్టీ డిస్పెనరీ ప్రాజెక్టులను అర్హత ఉన్న అనుబంధ కళాశాలకు అటానమస్ గుర్తింపును ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని, ఓపెన్ లెర్నింగ్ సిస్టమ్, జాతీయ పరిశోధనా ఫౌండేషన్, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీస్ వంటి వాటిని ఉపయోగించుకుంటామని కాన్ఫరెన్స్‌లో వివరించామని వీసీ తెలిపారు.

ఆంధ్రజ్యోతి Sat, 17 October 2020
https://epaper.andhrajyothy.com/c/55731789

ఈనాడు
epaper.eenadu.net

## నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయంలో అయిదు ఎకరాల నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు నిమిత్తం అవసరమైన స్థలాన్ని సబ్ కలెక్టర్ అనుపమ అంజలి మంగళవారం పరిశీలించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు భూమికి సంబంధించిన వివరాలు ఆమెకు వివరించారు. తహసీల్దారు జి.బాలసుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Date : 14/10/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

దివాన్‌చెరువు, అక్టోబరు 13: నైపుణ్యాభివృద్ధి కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ అనుపమ అంజలి మంగళవారం పరిశీలించారు. నన్నయ విశ్వవిద్యాలయానికి చెందిన ఐదెకరాల భూమిని పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దారు జి.బాలసుబ్రహ్మణం, రిజిస్ట్రార్ బట్టు గంగారావు, ఈసీ సభ్యుడు బి.జగన్మోహనరెడ్డి వున్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 14 October 2020
https://epaper.andhrajyothy.

## స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలకు స్థల పరిశీలన

రాజమహేంద్రవరం : స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలకు అవసరమయ్యే స్థలాన్ని సబ్ కలెక్టర్ అనుపమ అంజలి మంగళవారం పరిశీలించారు. నన్నయ యునివర్సిటీకి చెందిన ఐదెకరాల భూమిని సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆమె వెంట యూనివర్సిటీ రిజిస్ట్రార్ గంగారాం, రాజానగరం తహశీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు.

ప్రజాశక్తి Wed, 14 Octob
epaper.prajas

## లైగింక వేధింపుల కేసు విచారణపై హైకోర్టు స్టే


నందెపు నాగేంద్రరావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఇంగ్లిష్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.సూర్య రాఘవేంద్ర పై గతేడాది అక్టోబరులో నమోదైన లైంగిక వేధింపుల కేసు విచారణపై హైకోర్టు స్టే ఇచ్చిందని యూనివర్సిటీ లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు తెలిపారు. ఈ కేసుపై రిటైర్డ్ హైకోర్టు జడ్జి శేషశయనారెడ్డిని విచారణ కమిషనర్‌గా నియమించిన సంగతి విదితమే. ఇప్పటికే రెండు పర్యాయాలు విచారణ కూడా జరిగింది. మూడో దఫా విచారణ బుధవారం జరగాల్సి ఉండగా నిందితుడైన డాక్టర్ సూర్యరాఘవేంద్ర విచారణ పై అనుమానాలు వ్యక్తం చేస్తూ స్టే ఇవ్వాలని కోరడంతో ఈనెల 19 వరకు కోర్టు స్టే ఇచ్చిందన్నారు. ఈ కారణంగా 19 తరువాతనే తదుపరి విచారణ జరగనుంది.

సాక్షి Thu, 15 October 2020
https://epaper.sakshi.com/c/55671

epaper.eenadu.net

## డిగ్రీ పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్

నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం), న్యూస్‌టుడే: ...గ్రీ సెమిస్టర్ పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌...స్‌యూఐ నాయకులు బుధవారం నన్నయ విశ్వవిద్యాల...యాన్ని ముట్టడించారు. ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ ...ధు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల అభిప్రాయాలను ...లుసుకోకుండా పరీక్షల నిర్వహణకు నిర్ణయించడం దారుణమ...న్నారు. ఆందోళన చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ వారు వర్సిటీ పరిపా...నా భవన ప్రధాన ద్వారం గేట్లను తోసివేయడంతో పోలీసు...కు, ఆందోళనకారులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ...ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థుల డిమాండ్లు ...ఖిత పూర్వకంగా ఇస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా...మన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఇన్‌చార్జి అనులేఖ, ఉపాధ్యక్షుడు ధృవకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ సభ్యులు

...య్యాయి. వరుసగా కురుస్తున్న వర్షాలకు ఇక్కడ ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూములు నీట మునిగాయి. బుధవారం సాయంత్రానికి ప్లాట్లలోకి వరద నీరు భారీగా చేరింది. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణ నియోజకవర్గాలకు చెందిన సుమారు 20 వేల మంది లబ్ధిదారులకు 587 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలకు సేకరించారు. ఈ భూముల్లో ఏర్పాటు చేసిన రహదారులు వరద నీటికి కోతకు గురవుతున్నాయి. ఇలాంటి ముంపు ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఎలా ఇస్తారని హైకోర్టులో కేసు వేసిన రైతు అడపా శ్రీనివాస్ ప్రశ్నించారు. కోతకు గురైన రహదారులను పరిశీలించి, సాక్ష్యాధారాలతో కోర్టుకు అందజేయనున్నట్లు ఆయన 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

Date : 15/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## డిగ్రీ పరీక్షలు రద్దు చేయాలంటూ ధర్నా



యూనివర్సిటీ ముఖద్వారం వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

రాజానగరం: డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను తక్షణమే రద్దు చేసి, అందర్నీ ఉత్తీర్ణులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ వద్ద ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఫైనలియర్ పరీక్షలు నిర్వహించి, మిగిలిన పరీక్షలు రద్దు చేసి, అందర్నీ ఉత్తీర్ణులుగా ప్రకటిస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారని విద్యార్థులు ఆరోపించారు. తమను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని పరీక్షలు నిర్వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరిపాలన భవనం గేటు తీసుకుని ముందుకు ఉరికే ప్రయత్నం చేయడంతో పోలీసులు ప్రవేశించి, వారందరినీ కట్టడి చేశారు. దీంతో వీసీ రావాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. తన చాంబర్ నుంచి బయటకు వచ్చిన వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు విద్యార్థుల విజ్ఞప్తిని తెలుసుకుని, వారి డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి అనులేఖ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, కార్యదర్శి ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 15 October 2020
https://epaper.sakshi.com/c/55672064

epaper.eenadu.net

### 19 తర్వాత వేధింపుల కేసు విచారణ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయంలో ఈనెల 14న విచారణ నిర్వహించాల్సి న విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఆరోపణల కేసు 19వ తేదీ తరువాత నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ లీగల్ అధికారి నందెప్ప నాగేంద్రరావు బుధవారం ...

Date : 15/10/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

# కరోనా వేళ పరీక్షలు వద్దు



నన్నయ యూనివర్సిటీ వద్ద బైటాయించిన విద్యార్థులు

ప్రజాశక్తి - కాకినాడ, రాజమహేంద్రవరం

కరోనా నేపథ్యంలో డిగ్రీ 2, 4 సెమిస్టర్ పరీక్షలను నిర్వహించరాదంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. రాజమహేంద్రవరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'చలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల నుంచి పెద్దఎత్తున విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితిలో పరీక్షలు నిర్వహించడం తగదన్నారు. ప్రజా రవాణా కూడా ఇంకా పూర్తి స్థాయిలో పునరుద్ధరణ జరగలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా సంక్షేమ హాస్టల్స్ ప్రారంభంకాకుండా ప్రతికూల సమయంలో పరీక్షలను నిర్వహించడం సబబు కాదన్నారు. వెంటనే వీటిని రద్దు చేసి విద్యార్థులను ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.గంగారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ మట్టారెడ్డి విద్యార్థులతో మాట్లాడారు. విసి ప్రస్తుతం అందుబాటులో లేనందునా చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రిజిస్ట్రార్‌కు కూడిన వినతిపత్రాన్ని అందించారు. రెండురోజుల్లో సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజమహేంద్రవరం నగర కార్యదర్శి ఎస్.రాజా, నాయకులు డి.అశోక్, భరత్, శ్రీను, సురేంద్ర, బాబీ, సన్నీ పాల్గొన్నారు. కాకినాడ పిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకు పరీక్షలు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. దీంతో ప్రిన్సిపల్ విద్యార్థులతో కమిటీని వేశారు. ఈ కమిటీలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.గంగాసూరిబాబు, టి.రాజా పాల్గొన్నారు. సెమిస్టర్ పరీక్షల డిమాండ్లను ప్రిన్సిపల్ ముందుంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కరోనా విపత్కర సమయంలో పరీక్షల నిర్వహణ తగదన్నారు. సుమారు 2 వేల మంది పరీక్షలు రాయాల్సి ఉందని, వారంతా దూరప్రాంతాలకు చెందిన వారన్నారు. రవాణా సదుపాయం లేని సమయంలో అంత దూరం నుంచి వచ్చి పరీక్షలు రాయాలంటే కరోనా బారిన పడక తప్పదన్నారు. ప్రతిరోజూ పరీక్షలు రాయాలంటే వారు మానసిక ఒత్తిడికి లోనవుతారని ఆవేదన అన్నారు. దీనిపై ప్రిన్సిపల్ కృష్ణ స్పందించారు. పరీక్షలు రద్దుపై యూనివర్సిటితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



కాకినాడలో పిఆర్ ప్రిన్సిపల్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి
Wed, 14 October 2020
epaper.prajasakti.com/c/55657395

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అనుపమ అంజలి

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఐదెకరాల స్థలాన్ని సబ్ కలెక్టర్ అనుపమ అంజలి మంగళవారం పరిశీలించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, తహసీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం తదితరులు ఆమె వెంట ఉన్నారు.

సాక్షి
Wed, 14 October 2020
https://epaper.sakshi.com/c/55657414

ఈనాడు
epaper.eenadu.net

## కరోనా వేళ పరీక్షలు వద్దంటూ ఆందోళన

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ప్రస్తుత కరోనా విపత్కర పరిస్థితుల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించవద్దని డిమాండ్ చేస్తూ 'చలో నన్నయ విశ్వవిద్యాలయం' కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ మంగళవారం నిర్వహించింది. ఉభయ గోదావరి జిల్లాల అనుబంధ కళాశాలల విద్యార్థులు పలువురు పాల్గొని ఆందోళన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ జిల్లాలో, రాష్ట్రంలో కరోనా అధికంగా ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయ డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. ప్రజా రవాణా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదన్నారు. పరీక్షలను రద్దు చేసి ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మట్టారెడ్డి ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీసీతో చర్చించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, విద్యార్థులే మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రిజిస్ట్రార్ ఆచార్య గంగారావుకు విద్యార్థులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజమహేంద్రవరం నగర కార్యదర్శి ఎస్.రాజా, పలువురు నాయకులు పాల్గొన్నారు.



విశ్వవిద్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

Date : 14/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

# ‘నన్నయ’లో జక్కంపూడి పేరు ఉంటుంది

## వీసీ ఆచార్య జగన్నాథరావు

**రాజానగరం:** గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఏర్పాటులో మాజీ మంత్రి, దివంగత నేత జక్కంపూడి రామ్మోహనరావు కృషి ఎంతో ఉందని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఆయన జ్ఞాపకార్థం యూనివర్సిటీ ప్రాంగణంలో ఒక విభాగానికి లేదా ఒక భవనానికి ‘జక్కంపూడి’ పేరు పెడతామన్నారు. జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా యూనివర్సిటీలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి యూనివర్సిటీ సాధన వెనుక కొందరు మహనీయుల కృషి ఉంటుందని, ‘నన్నయ’ యూనివర్సిటీ జక్కంపూడి కృషి, పట్టుదలతోనే వచ్చిందన్నారు. యూనివర్సిటీ ఉన్నంత కాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలచి ఉంటుదన్నారు. ఇటువంటి వ్యక్తుల గురించి భావితరాలకు తెలియజేయవలసిన బాధ్యత మనపై ఉందంటూ ఆయనపై ఒక పుస్తకం రాయాలని సోషల్ వర్క్ విభాగానికి వీసీ సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ పి.సురేష్‌వర్మ, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**యూనివర్సిటీలో జక్కంపూడికి నివాళులర్పిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు తదితరులు**

Sat, 10 October 2020
https://epaper.sakshi.com/c/55562712



**మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి జగన్నాథరావు**

ఆంధ్రజ్యోతి Sat, 10 October 2020
https://epaper.andhrajyothy.com/c/5

# ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు విశిష్ట వక్తగా ‘తరపట్ల’



దివాన్‌చెరువు, అక్టోబరు 9: ఏడవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో విశిష్ట వక్తగా పాల్గొనాలని తనకు ఆహ్వానం అందిందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి తరపట్ల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాల సదస్సులో ఈ నెల 11వ తేదీన అంతరించిపోతున్న అలిఖిత భాషలపై తన ఉపన్యాసం ఉంటుందని ఆయన చెప్పారు.

ఆంధ్రజ్యోతి Sat, 10 October 2020
https://epaper.andhrajyothy.c

# ప్రపంచ తెలుగు సభకు డాక్టర్ తరపట్ల

**ప్రజాశక్తి–రాజమహేంద్రవరం**

భారత్‌తోపాటు వలు దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో నన్నయ యూనివర్సిటీ తెలుగు శాఖాధిపతి డాక్టర్ తరవట్ల సత్యనారాయణ విశిష్ట వక్తగా పాల్గొననున్నారు. ఈ మేరకు తనకు ఆహ్వానం అందినట్టు ఆయన తెలిపారు. ‘అంతరించి పోతున్న అలిఖిత భాషలు’ అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. ప్రపంచ చరిత్రలోనే 32 గంటలపాటు నిర్విరామంగా ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ సదస్సులో లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలు పాల్గొంటారని, ఈ సదస్సును ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ విశిష్ట సదస్సులో పాల్గొనే అవకాశం రావడంపై నన్నయ విసి మొక్కా జగన్నాథరావు, రిజిస్ట్రార్ గంగాధర్, ప్రిన్సిపల్ కె.రమేష్, అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

Sat, 10 October 2020
epaper.prajasakti.com

ఈనాడు epaper.eenadu.net

**సమాజహితమైన పరిశోధనలు అవసరం**

**దివాన్‌చెరువు:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు విశేష కృషి చేసిన మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు చిరస్మరణీయుడని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. జక్కంపూడి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి వీసీ పూలమాలవేసి నివాళులర్పించారు. రామ్మోహనరావు జ్ఞాపకార్థం విశ్వ

ఆంధ్రజ్యోతి Sat, 10 October 2020
https://epaper.andhrajyothy.com/

## పరీక్షలు సరే..
## వసతులపై దృష్టి పెట్టండి సారూ!

'నన్నయ' వీసీకి ఏబీవీపీ విజ్ఞప్తి



'నన్నయ' వీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో గత నెల రోజులుగా డిగ్రీ, పీజీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన రవాణా, వసతి సదుపాయాలు కొంతవరకు అందుబాటులో లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా వాటిపై దృష్టి సారించాలని కోరుతూ ఏబీవీపీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఏబీవీపీ నాయకులు 'నన్నయ' వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్‌తో పాటు భౌతిక దూరం పాటించే విధంగా చూడాలని కోరామని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భీం రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాలను మరోసారి పరిశీలించి, సమీక్షించాలని, అవసరాన్ని బట్టి మరికొన్ని కేంద్రాలను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివ, కోకన్వీనర్ ఆశిష్‌కుమార్, నగర కార్యదర్శి సాయి, కార్తీక్ పాల్గొన్నారు.

సాక్షి Tue, 13 October 2020
https://epaper.sakshi.com/c/55633229

## Need of inventions in research programmes stressed

**Rajamahendravaram:** Andhra Pradesh State Council for Higher Education (APSCHE) chairman K Hema Chandra Reddy has underlined the need of new inventions in research programmes.



AP State Council for Higher Education Chairman K Hema Chandra Reddy speaking in webinar on research methodology held at Nannaya University on Monday

Participating in a webinar held on research methodology by Nannaya University here on Monday, he said the researchers should bring inventions for the benefit of society. The researchers should also put their endeavour to get patents to their inventions. Instead of going for traditional systems, the researchers should follow latest trends.

Nannaya University vice-chancellor Prof Mokka Jagannadha Rao said the webinar on research methodology helps a lot to researches, students and faculty.

Skill Development Centre of Nannaya University conducted the webinar. University registrar Dr B Ganga Rao, professors K Sri Ramesh, BJ Reddy, principals of various colleges participated.

THE HANS INDIA Tue, 13 October 2020
https://epaper.thehan:

ఈనాడు
epaper.eenadu.net

## తిలక్ సాహిత్యంపై వెబినార్

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం) న్యూస్‌టుడే: ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం అనే అంశంపై ఈ నెల 23, 24 తేదీల్లో అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించనున్నామని నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను వర్సిటీలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ, మహర్షి సత్యవతేయ విజ్ఞాన పరిషత్ అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ వెబినార్ నిర్వహిస్తున్నామన్నారు. తిలక్ కవిత్వం, కథలు, పద్యం, పత్రికలు, వర్ణనలు, ఆధునిక కవుల ప్రభావం వంటి అనేక సాహిత్య అంశాలపై పరిశోధనాపత్రాలను ఆహ్వానిస్తున్నామన్నారు.

Date : 13/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## తిలక్ సాహిత్యంపై అంతర్జాతీయ వెబినార్

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

'ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం' అనే అంశంపై అంతర్జాతీయ వెబినార్‌ను ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్నామని విసి మొక్కా జగన్నాథరావు అన్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ, మహర్షి సత్యవతేయ విజ్ఞాన పరిషత్తు అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో ఈ వెబినార్ జరగుతుందన్నారు. ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్ కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో దేవరకొండ బాలగంగాధతిలక్ తనదైన ముద్రను వేసుకున్నారని తెలిపారు. తిలక్ కవిత్వం, కథలు, పద్యం, పత్రికలు, వర్ణనలు, ఆధునిక కవులపై ప్రభావం వంటి అనేక సాహిత్య అంశాలపై పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నారని అన్నారు.

ప్రజాశక్తి Tue, 13 October 2020
epaper.prajasakti.com/c/55633756

ఈనాడు
epaper.eenadu.net

## సమాజహితమైన పరిశోధనలు అవసరం

**నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం):** నూతన ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు ఉండాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై నిర్వహిస్తున్న ఏడు రోజుల జాతీయ కార్యశాల సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హేమచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. సంప్రదాయ పరిశోధనలకు భిన్నంగా నూతన అంశాలపై ఆవిష్కరణలు ఉండాలన్నారు. పేటెంట్ టెక్నాలజీ వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మాట్లాడుతూ పరిశోధనలు శాస్త్రీయబద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్, ఈసీ సభ్యుడు డా.బి.జగన్మోహన్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఈసీ సభ్యుడు ఆచార్య కె.శ్రీరమేష్, ప్రిన్సిపల్స్, అధికారులు, ఆచార్యులు పాల్గొన్నారు.

Date : 13/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## 23న అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సు

దివాన్‌చెరువు, అక్టోబరు 12: ఆధునిక తెలుగు సాహిత్యం-తిలక్ వైశిష్ట్యం అంశంపై అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సును ఈనెల 23 నుంచి రెండురోజులపాటు నిర్వహిస్తున్నామని ఆదికవి నన్నయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాధరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ తిలక్ కవిత్వం, కథలు, పద్యం, పత్రికలు, వర్ణనలు, ఆధునిక కవుల ప్రభావం వంటి అనేక సాహిత్య అంశాలపై పరిశోధన పత్రాలు ఆహ్వానిస్తున్నామన్నారు. అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, తెలుగు సాహిత్య అభిమానులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Tue, 13 October 2020
https://epaper.andhra

# ఆరు నెలల్లో 50 వెబినార్‌లు : విసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆరు నెలల్లో 50 వెబినార్లను నిర్వహించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక జాతీయ, అంతర్జాతీయ వెబినార్లను నిర్వహించిన యూనివర్సిటీగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచిందని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు.' విశ్వవిద్యాలయంలో బుధవారం ఈ మేరకు ముద్రించిన బ్రోచర్‌ను విసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్-19 ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టేసిందన్నారు. అన్ని రంగాలు కుదేలయ్యాయని తెలిపారు. విద్యావ్యవస్థపైనా తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. లాక్‌డౌన్ వంటి క్లిష్టమైన సమయంలో విద్యా విజ్ఞాన వికాసానికి వెబినార్లను నిర్వహించామన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి ఉపన్యాసాలు వీటి ద్వారా అందించామన్నారు. విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాల వారు వెబినార్లు నిర్వహించారని తెలిపారు. మే నుంచి సెప్టెంబర్ నెల వరకు వీటిని నిర్వహించామన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ నుంచి 2 అంతర్జాతీయ వెబినార్లు, 12 జాతీయ వెబినార్లు, 2 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహించారని చెప్పారు. అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి 2 అంతర్జాతీయ వెబినార్లు, 13 జాతీయ వెబినార్లు, 1 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారని అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుంచి 4 జాతీయ వెబినార్లు, 1 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఎడ్యుకేషన్ కళాశాల నుంచి 2 జాతీయ వెబినార్లు, 1 ఎఫ్‌డిపి నిర్వహించారని తెలిపారు. కాకినాడ ఎంఎస్‌ఎన్ క్యాంపస్ నుంచి 1 అంతర్జాతీయ వెబినార్, 5 జాతీయ వెబినార్లు, 1 ఎఫ్‌డిపి జరిగిందన్నారు. అలాగే తాడేపల్లిగూడెం క్యాంపస్ నుంచి 1 జాతీయ వెబినార్ నిర్వహించారని చెప్పారు. యూనివర్సిటీలో డాక్టర్ బిఆర్.అంబెద్కర్ సెంట్రల్ లైబ్రరీ నుంచి 1 జాతీయ వెబినార్, ఎన్ఎస్ఎస్ సెల్ నుంచి 4 జాతీయ వెబినార్లు, మీడియా సెల్ నుండి 1 జాతీయ వెబినార్ జరిగిందని చెప్పారు. మొత్తం 5 అంతర్జాతీయ వెబినార్లు, 43 జాతీయ వెబినార్లు, 6 ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు జరిగాయని తెలిపారు. వేలాది మంది విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు దీనిలో పాల్గొని ఈ-సర్టిఫికెట్లును అందుకున్నారని తెలిపారు. దీనికి సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులకు, అధ్యాపకులకు, సాంకేతిక సిబ్బందిని విసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కె.దీప్తి, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి జగన్నాథరావు తదితరులు

Thu, 08 October 2020
epaper.prajasakti.com/c/55517702

# వెబినార్లలో 'నన్నయ' టాప్

దివాన్‌చెరువు, అక్టోబరు 7: తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక జాతీయ, అంతర్జాతీయ వెబినార్లను నిర్వహించి నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమస్థానంలో నిలి చిందని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో 50 వెబినార్ల బ్రోచర్‌ను బుధవారం వీసీ ఆవిష్కరించారు. కొవిడ్-19 లాక్‌డౌన్ వంటి క్లిష్టమైన సమ యంలో నన్నయలో వెబినార్లను ప్రారంభించామన్నారు. మే నెల నుంచి సెప్టెంబరు వరకు 50 జాతీయ, అంతర్జాతీయ వెబినార్లు నిర్వహించామన్నారు. వర్సిటీ అధికారులకు అధ్యాపకులకు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఈసీ సభ్యులు ఆచార్య కొట్టు శ్రీరమేష్, బి.జగన్మోహనరెడ్డి, వెబ్‌మాస్టర్ ఎం.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్ కె.దీప్తి, లీగల్ అధికారి ఎన్.నాగేంద్రరావు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

Thu, 08 October 2020
https://epaper.andhrajyothy.com/c/55517800

epaper.eenadu.net

# 'వెబినార్ల నిర్వహణలో నన్నయ అగ్రస్థానం'

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం ఆరు నెలల కాలంలో 50 జాతీయ, అంతర్జాతీయ వెబినార్లు నిర్వహించి తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో 50 వెబినార్ల గోడ పత్రికను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవిడ్-19, లాక్‌డౌన్ వంటి క్లిష్ట సమయంలో విద్య, విజ్ఞాన, వికాసానికి నూతన విధానాలు ఆలోచించాలని, వెబినార్ల నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వెబ్‌మాస్టర్ ఎం. శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

Date : 08/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 08

## యువత ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**రాజానగరం:** పోటీ ప్రపంచంలో యువత ఎక్కువగా మానసిక రుగ్మతలకు లోనవుతోందని, వాటిని గమనిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రులు, గురువులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 'నన్నయ' యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథ రావు సూచించారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జీఎస్ఎల్ వెల్నెస్ సెంటర్, స్పృహ అల్యూమ్ని అసోసియేషన్‌లతో యూనివర్సిటీలో శనివారం వెబినార్ జరిగింది. జగన్నాథరావు మాట్లాడుతూ కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో అనేక మంది యువత భయాందోళనలతో మానసికంగా వత్తిడికి గురవుతున్నారన్నారు. మానసిక వత్తిడిని అధిగమించే విధంగా యువతకు మార్గ నిర్దేశం చేస్తూ, మానసిక శాస్త్రవేత్తలు, వైద్యుల సహకారంతో మానసిక రుగ్మతలకు గల కారణాలను అన్వేషించాలన్నారు. సైకాలజీ అధ్యాపకురాలు డాక్టర్ మణిరమణ సీవీఎస్, జీఎస్ఎల్ వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ కర్రి భాగ్యరేఖ సిన్హా కన్వీనర్లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ గౌరవ కార్యదర్శి డాక్టర్ టీఎస్ రావు, డాక్టర్ డి.మీనాక్షి (యూఎస్ఏ), కామిరెడ్డి అర్జున (ఇండియా), డాక్టర్ వీఎస్‌టీకృష్ణ (మైసూర్), డాక్టర్ వీవీజగదీష్ (జీఎస్ఎల్), శోభన్‌కుమార్ ఆన్‌లైన్ ద్వారా మానసిక సంబంధమైన అంశాల పై ఉపన్యసించారు.

**రేపటి నుంచి వర్క్‌షాప్**

సోమవారం నుంచి 17 వరకు 'రీసెర్చ్ మెథడాలజీ' పై నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించనున్నామని 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు తెలిపారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు.



**వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు తదితరులు**

సాక్షి Sun, 11 October 2020
https://epaper.sakshi.com/c/55586898

## 12 నుంచి నేషనల్ వర్క్‌షాపు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 17 వరకు 'రీసెర్చ్ మెథడాలజీ' అంశంపై నేషనల్ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలోని శనివారం నేషనల్ వర్క్‌షాపునకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు.

ప్రజాశక్తి Sun, 11 October 2020
epaper.prajasakti.com/c/55

ఈనాడు
epaper.eenadu.net

ఆదివారం II అక్టోబరు 2020

## మానసిక ఆరోగ్యం చాలా అవసరం

**రాజానగరం:** ఆధునిక పోటీ ప్రపంచంలో యువత మానసిక రుగ్మతలకు గురవుతున్నారని, తల్లిదండ్రులు, గురువులు యువత మానసిక ఆరోగ్యంపై దృష్టిసారించాలని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శనివారం అంతర్జాతీయ వెబినార్‌ను నన్నయలో నిర్వహించారు. టి.ఎస్.రావు, డి.మీనాక్షి, అర్జునా, జగదీష్ తదితరులు ఉపన్యసించారు. పరిశోధనలపై ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు కార్యశాల నిర్వహించనున్నామని వీసీ తెలిపారు.

Date : 11/10/2020 EditionName : ANDHRA PRADESH ( EAST GODAVARI ) PageNo : 07

## యువతకు మానసిక ఆరోగ్యం చాలా అవసరం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, అక్టోబరు 10: యువతకు మానసిక ఆరోగ్యం చాలా అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. నన్నయ విశ్వవిద్యాలయం, జీఎస్ఎల్ వెల్నెస్ కేంద్రం, స్నేహ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ యువతను మానసికంగా దృఢంగా ఉంచడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ గౌరవ కార్యదర్శి డాక్టర్ టి.ఎస్.రావు, దేశ విదేశాలకు చెందిన డాక్టర్ డి.మీనాక్షి, కామిరెడ్డి అర్జున్, డాక్టర్ వి.ఎస్.టి.కృష్ణ, డాక్టర్ వి.విజగదీష్, శోభన్‌కుమార్ వివిధ అంశాలపై మాట్లాడారు. కన్వీనర్లు సీవీఎస్ మణిరమణ, జిఎస్.ఎల్ వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ కర్రి భాగ్యరేఖ, రిజిస్ట్రార్ బట్టు గంగారావు, ఈసీ సభ్యులు ఆచార్య కె.శ్రీ రమేష్, కోకన్వీనర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 11 October 2020
https://epaper.andhra

ఈనాడు
epaper.eenadu.net



జగన్మోహన్‌రెడ్డికి ధ్రువపత్రం అందిస్తున్న ఆచార్య జగన్నాథరావు

## ఈసీ సభ్యుడికి అభినందనలు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(దిల్లీ) నిర్వహించిన సమ్మర్ ఫ్యాకల్టీ రీసెర్చ్ ఫెలో ప్రోగ్రామ్ 2020లో పాల్గొన్న నన్నయ విశ్వవిద్యాలయ కెమిస్ట్రీ అధ్యాపకుడు, ఈసీ సభ్యుడు డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డిని ఉపకులపతి ఆచార్య జగన్నాథరావు ప్రశంసించారు. దీనికి సంబంధించిన ధ్రువపత్రాన్ని ఆయనకు వీసీ అందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డిని రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, విభాగాధ్యాపకులు, విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు.

Date : 09/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## వరహాలదొరకు ఆదర్శ విద్యా సంస్కృతి రాష్ట్రీయ పురస్కారం



**రావికమతం, న్యూస్‌లీడర్,అక్టోబర్ 8 :**ఆదివాసీల జీవనశైలి, విద్యావకాశాలపై దశాబ్దకాలంగా వివిధ పరిశోధనలు కొనసాగిస్తున్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ సహాయాచార్యులు డాక్టర్. ఆర్ఎస్ వరహాలుదొరకు అహ్మదాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సంస్థ ఆదర్శ విద్యా సంస్కృతి రాష్ట్రీయ పురస్కార్ అవార్డును ప్రకటించారు. దీనిని వరహాలుదొరకు విశ్వవిద్యాలయ ఉపసంచాలకులు ఆచార్య జగన్నాథరావు అందజేశారు. రావికమతం మండలంలో బుడ్డిబంద చిన్న మారుమూల గ్రామానికి చెందిన వరహాలు దొర నన్నయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. దశాబ్దకాలంగా ఆదివాసీలు సంస్కృతి, జీవనశైలి, విద్య, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై పరిశోధనలు నిర్వహించి పలు రచనలు చేశారు. ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. దీన్ని గుర్తించిన గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. వరహాలుదొరకు ఈ సంస్థ నిర్వహిస్తున్న శ్లాస్యిర్ జర్నల్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్‌కు ఎడిటోరియల్ మెంబర్‌గా కూడా నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. దీంతో వరహాలుదొరను విశ్వవిద్యాలయం ఆచార్యులతో పాటు, బుడ్డిబంద గ్రామస్తులు అభినందిస్తున్నారు.

లీడర్ Fri, 09 October 2020
www.leaderepaper.com/c/55521891

జగన్మోహనరెడ్డికి

## రీసెర్చ్ ఫెలో సర్టిఫికెట్

దివాన్‌చెరువు, అక్టోబరు 8: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకులు బి.జగన్మోహనరెడ్డికి సమ్మర్ ఫ్యాకల్టీ రీసెర్చ్ ఫెలో ప్రోగ్రాం-2020 సర్టిఫికెట్‌ను ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం అందజేశారు. ఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన సమ్మర్ రీసెర్చ్ ప్రోగ్రాంకు జగన్మోహనరెడ్డి ఎంపికయ్యారన్నారు. ఆన్‌లైన్‌లో రెండు నెలలు జరిగిన ఈ కార్యక్రమంలో రెండు రివ్యూ ఆర్టికల్స్‌ను ఆయన సమర్పించారని వీసీ తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహనరెడ్డిని వీసీ జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టుగంగారావు అభినందించారు.

ఆంధ్రజ్యోతి Fri, 09 October 2C
https://epaper.anc

## 'నన్నయ' అధ్యాపకుడికి వీసీ అభినందనలు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ అధ్యాపకుడు, ఈసీ సభ్యుడు డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డిని ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథ రావు గురువారం అభినందించారు. ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన 'సమ్మర్ రీసెర్చ్ ఫెలో ప్రోగ్రామ్–2020'లో జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. సంబంధిత సర్టిఫికెట్‌ను వీసీ అందజేస్తూ అభినందనలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, సహచర అధ్యాపకులు కూడా జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

సాక్షి Fri, 09 October 2020
https://epaper.sakshi.com/c/5554239

ఈనాడు
epaper.eenadu.net

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొవిడ్-19 ప్రతిజ్ఞను జూమ్ యాప్ ద్వారా గురువారం నిర్వహించారు. కెజియారాణి తదితరులు పాల్గొన్నారు.

Date : 09/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07



Nannaya University Vice-Chancellor Prof Mokka Jagannadha Rao releasing a brochure on 50 webinars in Rajamahendravaram on Wednesday

## AKNU tops in Telugu States in conducting webinars

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) stood in first place in two Telugu states, by conducting 50 national and international webinars from May to September.

Releasing a brochure in this regard at his office here on Wednesday, university vice-chancellor Prof Mokka Jagannadha Rao has said that the university conducted webinars because of Covid-19 pandemic for the benefit of students. Experts in various fields across the world delivered their lectures through webinar on many subjects. The webinars received tremendous response from teaching fraternity and from the students also. The webinars were conducted with less expenditure and received good results, he averred.

University registrar Dr B Ganga Rao, webinar master Prof M Srinivasa Rao, professors D Jyothirmayi, K Deepthi and others were present.

THE HANS INDIA Thu, 08 October 2020 https://epaper.thehansi

## డాక్టర్ దొరకు మరో పురస్కారం



పురస్కారం అందుకుంటున్న దొర

**రావికమతం(చోడవరం):** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న రావికమతం మండలం కవగుంట గ్రామానికి చెందిన డాక్టర్ దొర బుధవారం ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఆ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ చేతుల మీదుగా ఆ పురస్కారాన్ని అందుకున్నారు. దశాబ్ద కాలంగా దొర ఆదివాసీలకు విద్య, వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం శ్రమించినందుకు అహ్మదాబాద్‌కు చెందిన గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఆ యూనివర్సిటీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో దొరను పలువురు అభినందించారు.

సాక్షి Thu, 08 October 2020 https://epaper.sakshi.com/c/55513233

## వెబినార్ల నిర్వహణలో 'నన్నయ' టాప్



50 వెబినార్ల బ్రోచర్‌ని విడుదల చేస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు

**రాజానగరం:** కోవిడ్ – 19 సమయంలో ఇళ్లకే పరిమితమైన విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే దిశగా అధ్యాపకులతో కలిసి వెబినార్లు నిర్వహించడంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచిందని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గడిచిన ఆరు నెలల కాలంలో సుమారు 50 వరకు వెబినార్లు నిర్వహించడం రికార్డు అన్నారు. వాటికి సంబంధించిన బ్రోచర్‌ని బుధవారం విడుదల చేశారు. వీటి నిర్వహణకు తాము పడిన శ్రమను వివరిస్తూనే, అందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి Thu, 08 October 2020 https://epaper.sakshi.com/c/5550

ఈనాడు
epaper.eenadu.net



ఆవిష్కరణ కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు తదితరులు

## నన్నయవాణి వారపత్రిక ఆవిష్కరణ

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నన్నయవాణి పేరుతో వారపత్రికను సోమవారం వీసీ ఆచార్య జగన్నాథరావు ఆవిష్కరించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ ఏ విశ్వవిద్యాలయంలోనూ లేనివిధంగా తొలిసారి తెలుగులో వారపత్రికను నన్నయ విశ్వవిద్యాలయ మీడియా సెల్‌నుంచి ఆన్‌లైన్లో ప్రచురించాలని సంకల్పించామన్నారు. విశ్వవిద్యాలయాలలో తొలి తెలుగు వారపత్రికగా నన్నయవాణి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రతి సోమవారం నన్నయవాణి యూనివర్శిటీ వెబ్‌సైట్, వాట్సాప్, ఫేస్‌బుక్ తదితరాల ద్వారా ప్రజలందరికీ అందుతుందన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు, మేధావులు తమ అమూల్యమైన సమాచారాలను డీటీపీ రూపంలో nannayavani@aknu.edu.in కు మెయిల్ చేయవచ్చన్నారు. రిజిస్ట్రార్ గంగారావు, ఆచార్య కె.ఎస్.రమేష్, డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ తలారి వాసు, పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Date : 06/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## 'నన్నయ' సెమిస్టర్ పరీక్షలకు టైం టేబుల్

దివాన్‌చెరువు, అక్టోబరు 6: ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు సెమిస్టర్, పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించేందుకు టైం టేబుల్ సిద్ధమైందని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. టైంటేబుల్‌ను మంగళవారం ఆయన విడుదల చేశారు. డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 20 నుంచి నవంబర్ 3 వరకు జరుగుతాయని చెప్పారు. ఉదయం సైన్స్ విద్యార్థులకు, మధ్యాహ్నం ఆర్ట్స్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. నవంబర్ 4 నుంచి 17 వరకు డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 114 పరీక్ష కేంద్రాలలో 69,159 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఆర్ట్స్ విద్యార్థులకు ఈ నెల 26 నుంచి నవంబర్ 3 వరకు, సైన్స్ విద్యార్థులకు నవంబర్ 5 నుంచి 10 వరకు, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 11 నుంచి 17 వరకు జరుగుతాయని తెలిపారు. 24 కేంద్రాలలో 6170 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. బీఈడీ, బీపీఈడీ, బీపీఈడీ పరీక్షలు ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకూ 14 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పరీక్షల డీన్ ఎ.మట్టారెడ్డి, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డికి పలు సూచనలు చేశారు. ప్రముఖ ఆడిటర్, నన్నయ పూర్వ విద్యార్థి వి.భాస్కరరామ్ నన్నయ వీసీని మర్యాద పూర్వకంగా కలిశారు. రిజిస్ట్రార్ బట్టు గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 07 October 2020
https://epaper.andhra

## నన్నయ సెట్‌కు 9 వరకు గడువు

**రాజమహేంద్రవరం :** నన్నయ సెట్-2020కు రూ.2వేల ఫీజుతో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 9 వరకూ గడువు ఉందని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి.జ్యోతిర్మయి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 1( నుంచి నన్నయ సెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు సద్వినియోగం చేసువాలని పేర్కొన్నారు.

ప్రజాశక్తి Wed, 07 October 2020
epaper.prajasakti.com/c/55494356

## 'నన్నయ సెట్' దరఖాస్తుకు తత్కాల్‌లో అవకాశం

**రాజానగరం:** కరోనా వైరస్‌తో బాధపడుతూ 'నన్నయ సెట్- 2020'కి దరఖాస్తు చేసుకోలేక పోయిన విద్యార్థులకు తత్కాల్ స్కీమ్‌లో మరొక అవకాశం కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు రూ.రెండు వేలు ఫీజు చెల్లించి, ఈనెల 9వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ డి.జ్యోతిర్మయి తెలిపారు. 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పీజీ కోర్సుల్లో ప్రవేశానికిగాను ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు.

సాక్షి Wed, 07 October 2020
https://epaper.sakshi.com/c/55492201

# AKNU degree fourth semester exams from Oct 20

HANS NEWS SERVICE

**Rajamahendravaram:** Adikavi Nannaya University (AKNU) vice-chancellor Prof Mokka Jagannadha Rao has said degree fourth semester examinations will be held from October 20 to November 3. Degree second semester examinations will be held from November 4 to 17.

The V-C released time-table for degree second and fourth semesters and PG second semester examination here on Tuesday. He said that the degree and PG final examinations under AKNU were conducted peacefully and successfully.

He said a total of 69,159 students will appear for the exams at 114 examination centers in the East and West Godavari districts. The PG second semester exams will be held from October 26 to November 3 for Arts students, from November 5 to 10 for Science students and the MCA fourth semester exams will be held from November 11 to 17. He said that 6170 candidates are appearing at 24 examination centers in the district and the exams will be conducted from 2 to 5 pm.



AKNU Vice-Chancellor Prof Mokka Jagannadha Rao releasing timetable for exams in Rajamahendravaram on Tuesday

THE HANS INDIA Wed, 07 October 2020
https://epaper.thehansindia.com/c/55491597

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయ వర్సిటీ పరీక్షల సమయ పట్టిక విడుదల

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో పరీక్షల సమయ పట్టికను వీసీ ఆచార్య ఎం.జగన్నాథ రావు మంగళవారం విడుదల చేశారు. డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు అక్టోబరు 20 నుంచి నవంబరు 3 వరకు ఉదయం సైన్స్ విద్యార్థులకు, మధ్యాహ్నం ఆర్ట్స్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షలు నవంబరు 4 నుంచి 17 వరకు నిర్వహిస్తామన్నారు. పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు ఆర్ట్స్ విద్యార్థులకు ఈ నెల 26నుంచి నవంబరు 3 వరకు, సైన్స్ విద్యార్థులకు నవంబరు 5 నుంచి 10 వరకు, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు నవంబరు 11నుంచి 17 వరకు నిర్వహిస్తామన్నారు. ✦ కొవిడ్ కారణాలతో నన్నయసెట్-2020కి దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు విశ్వవిద్యాలయం తత్కాల్‌లో రూ.రెండు వేల రుసుముతో ఈ నెల 9 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని, ఇది చివరి అవకాశమని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జ్యోతిర్మయి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16నుంచి సెట్ ప్రారంభమవుతుందన్నారు.

Date : 07/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## డిగ్రీ, పీజీ పరీక్షల టైమ్ టేబుల్ విడుదల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీ పరీక్షల టైమ్ టేబుల్‌ను విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు మంగళవారం విడుదల చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ, పీజీ ఫైనల్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించి విజయవంతంగా ముగించామని అన్నారు. డిగ్రీ రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్షలు, పీజీ, ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్ రెండో సెమిస్టర్ పరీక్షలు, ఎంసిఎ నాలుగో సెమిస్టర్ పరీక్షలను నిర్వహించేందుకు టైమ్ టేబుల్‌ను రూపొందించినట్టు చెప్పారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ పరీక్షలు నిర్వహించే విధంగా పక్కా ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని 114 పరీక్షా కేంద్రాల్లో 69,159 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో కోవిడ్ నిబంధనలను పాటిస్తూ పరీక్షలను నిర్వహించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీన్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డికి విసి సూచించారు.

ప్రజాశక్తి Wed, 07 October 2020
epaper.prajasakti.co

## 20 నుంచి 'నన్నయ' డిగ్రీ, పీజీ పరీక్షలు

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ సెకండ్, ఫోర్త్ సెమిస్టర్స్, పీజీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 20 నుంచి నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన టైమ్ టేబుల్‌ని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు మంగళవారం ప్రకటించారు. ఇప్పటికే ఫైనలియర్ డిగ్రీ, పీజీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే స్ఫూర్తితో కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ ఈ పరీక్షలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిగ్రీ ఫోర్త్ సెమిస్టర్ పరీక్షలు అక్టోబరు 20 నుంచి నవంబరు 3 వరకు, ఉదయం సైన్స్ విద్యార్థులకు, మధ్యాహ్నం ఆర్ట్స్ విద్యార్థులకు జరుగుతాయన్నారు. అలాగే డిగ్రీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు నవంబరు 4 నుంచి 17 వరకు పై విధంగానే నిర్వహిస్తారన్నారు. ఉభయ గోదావరి జిల్లాలో 114 కేంద్రాలలో 69,159 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పీజీ సెకండ్ సెమిస్టర్ పరీక్షల కోసం 24 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని, వీటిలో 6,170 మంది విద్యార్థులు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు రాస్తారన్నారు. వీరిలో ఆర్ట్స్ విద్యార్థులకు ఈ నెల 26 నుంచి నవంబర్ 3 వరకు, సైన్స్ విద్యార్థులకు నవంబరు 5 నుంచి 10 వరకు జరుగుతాయన్నారు. అలాగే ఎంసీఏ ఫోర్త్ సెమిస్టర్ పరీక్షలు నవంబరు 11 నుంచి 17 వరకు ఉంటాయన్నారు. అలాగే మరో 14 పరీక్ష కేంద్రాలలో బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ పరీక్షలు ఈ నెల 20 నుంచి 23 వరకు జరుగుతాయని వీసీ వివరించారు.

సాక్షి Wed, 07 October 2020
https://epaper.sakshi.com/c/55487678

ఈనాడు
epaper.eenadu.net

## 16 నుంచి నన్నయ సెట్



నన్నయ సెట్ సమయ పట్టికను విడుదల చేస్తున్న వీసీ జగన్నాథరావు, ఇతర వర్సిటీ అధికారులు

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం), న్యూస్‌టుడే:** నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల నిమిత్తం నన్నయ సెట్-2020ను ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఉపకులపతి ఆచార్య ఎం. జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో సంబంధిత సమయ పట్టికను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెట్ రాసేందుకు 6,810 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. కొవిడ్ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను పెంచామన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, విశాఖపట్నంతో కలిపి 10 కేంద్రాల్లో సెట్ నిర్వహించనున్నామన్నారు. జిల్లాలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఎంఎస్ఎన్ క్యాంపస్ (కాకినాడ), ఎస్‌కేవీటీ కళాశాల(రాజమహేంద్రవరం), ఎస్‌కేబీఆర్ కళాశాల(అమలాపురం), ప్రభుత్వ డిగ్రీ కళాశాల (రంపచోడవరం)లో సెట్ నిర్వహిస్తామన్నారు. నాలుగు రోజులు నిర్వహించే ఈ సెట్ ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల ఏడో తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. వివరాలకు వెబ్‌సైట్ www.aknu.edu.in ద్వారా తెలుసుకోవచ్చని వీసీ తెలిపారు.

Date : 04/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## 16 నుంచి నన్నయ సెట్ పరీక్షలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈనెల 16వ తేదీ నుంచి 19 వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కోసం 'నన్నయ సెట్-2020' పరీక్షలను నిర్వహిస్తున్నట్లు విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శనివారం స్థానిక యూనివర్సిటీలో పరీక్షలకు సంబంధించిన టైం టేబుల్‌ను విసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఈ పరీక్షలను నిర్వహిస్తోందన్నారు. 6,810 మంది విద్యార్థులు దరఖాస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించామని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాలతోపాటు విజయవాడ, విశాఖపట్నంతో కలిపి 10 నన్నయ సెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్, రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి కాలేజ్, అమలాపురం ఎస్‌కెబిఆర్ కాలేజ్, రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్, ఏలూరు సిఆర్.రెడ్డి పీజీ కాలేజ్, భీమవరం కెజిఆర్‌ఎల్ పీజీ కాలేజ్, జంగారెడ్డిగూడెం రామచంద్రా డిగ్రీ కాలేజ్, విశాఖపట్నంలోని గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్, విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సి.వి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.aknu.edu.inను లేదా 7093008477 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



టైమ్ టైబుల్ ను విడుదల చేసిన విసి

ప్రజాశక్తి
Sun, 04 October 2020
epaper.prajasakti.com/c/55420843

ఈనాడు
epaper.eenadu.net

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాలుర, బాలికల వసతి గృహాల్లో విద్యార్థులకు బుధవారం శానిటైజర్లు పంపిణీ చేశారు. కోఆర్డినేటర్ బి.కెజియారాణి, బాలుర వసతిగృహ ముఖ్య సంక్షేమాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**కానవరం(రాజానగరం):** యోగాచార్య శ్రీరాపర్తి రామారావు

Date : 01/10/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## వెబినార్‌ను వినియోగించుకోవాలి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): గాంధీ జయంతి సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం శుక్రవారం నిర్వహిస్తున్న వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని వీసీ జగన్నాథ రావు కోరారు. దీనికి సంబంధించిన గోడపత్రికను గురువారం వర్సిటీలో ఆవిష్కరించారు.

ate : 02/10/2020 EditionName : NDHRA PRADESH( EAST GODAVARI ) ageNo : 02

## 16 నుంచి 'నన్నయ' సెట్

**రాజానగరం:** నన్నయ యూనివర్సి టీ 'నన్నయ సెట్ - 2020' పరీక్షలు ఈ నెల 16 నుంచి 19 వరకూ జరుగుతాయని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు ప్రకటించారు. జిల్లాలో 'నన్నయ' వర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్–కాకినాడ, ఎస్కేవీటీ కాలేజ్–రాజమహేంద్రవరం, ఎస్ కేబీఆర్ కాలేజ్–అమలాపురం, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్–రంప చోడవరం, పశ్చిమ గోదావరి జిల్లాలో 'నన్నయ' వర్సిటీ క్యాంపస్ –తాడేపల్లిగూడెం, సీఆర్‌రెడ్డి పీజీ కాలేజ్–ఏ లూరు, కేజీఆర్ఎల్ పీజీ కాలేజ్ – భీమవరం, శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజ్ – జంగారెడ్డిగూడెం, విజయవాడలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, విశాఖపట్నంలో గాయత్రీ విద్యా పరిషత్ కాలేజీలను కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 16న ఉదయం లైఫ్ సైన్సెస్(101), మధ్యాహ్నం మ్యాథ్స్(103), జియాలజీ (105), 17న ఉదయం ఫిజికల్ సైన్సె స్ (102), మధ్యాహ్నం కంప్యూటర్ సైన్సెస్ (106), 18న ఉ దయం కెమికల్ సైన్సెస్ (104), మధ్యాహ్నం హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (201), 19న ఉదయం ఇంగ్లిష్ (202), ఎంపీఈడీ (205), మధ్యాహ్నం హిందీ (204), తెలుగు (203) జరుగుతాయన్నారు.

సాక్షి Sun, 04 October 2020
https://epaper.sakshi.com/c/55406997

ఈనాడు
epaper.eenadu.net

## 16 నుంచి నన్నయ సెట్

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల నిమిత్తం నన్నయసెట్-2020ను ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఇందుకు సంబంధించిన టైమ్‌టేబుల్‌ను శనివారం ఆయన విడుదల చేశారు. విశాఖపట్నంలో గాయత్రీ విద్యా పరిషత్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వివరాలకు వెబ్‌సైట్ www.aknu.edu.in

Date : 04/10/2020 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 06



నన్నయ సెట్ ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

# అమ్మాయిలే టాప్!

నన్నయ సెట్ ఫలితాలు విడుదల

చేసిన : వీసీ

దివాన్‌చెరువు (రాజమహేంద్రవరం), అక్టోబరు 21: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన నన్నయ సెట్-2020 పరీక్షా ఫలితాల్లో అమ్మాయిలే అగ్రస్థానంలో నిలిచారు. నన్నయసెట్ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు బుధవారం విడుదల చేశారు. ఈనెల 16 నుంచి 19 వరకూ నిర్వహించిన ఈ పరీక్షలకు 6,810 మంది దరఖాస్తు చేసుకోగా 85 శాతం విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బట్టు గంగారావు, డీవోపి డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరె క్టర్లు కేవీ స్వామి, కె.దీప్తి, ఈసీ సభ్యులు కె.శ్రీరమేష్, బి.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

**టాప్ 3 ర్యాంకర్లు వీరే...**

**లైఫ్ సైన్సెస్** : బినిరాచెల్ యన్నాబత్తుల (రాజమహేంద్రవరం), బత్తుల సుప్రియా గౌతమి (కాకినాడ), జానా శ్రీచంద్రశరత్ (కోనసీమ పేట) జయలలిత కొండపల్లి (పి.వేమవరం) 71 మార్కులతో వరుసగా మొదటి నాలుగు ర్యాంకులను సాధించారు. **ఫిజికల్ సైన్సెస్** : తోలేటి నాగజ్యోతి (అనకాపల్లి) 62 మార్కులతో మొదటి ర్యాంకు, నత్య నంద్యాల (అమలాపురం) 58 మార్కులతో రెండో ర్యాంకు, జి.సుమంత్ (పశ్చిమగోదావరి జిల్లా మాదవరం) 55 మార్కులతో మూడో ర్యాంకును సాధించారు. **మ్యాథమెటికల్ సైన్సెస్** : ఎల్.హేమంత్‌కుమార్ (విశాఖ) 89 మార్కులతో మొదటి ర్యాంకు, తోరాటి నాగదేవి (రాజానగరం మండలం భూపాలపట్నం) 88 మార్కు లతో రెండు, వి.సింధూష (విజయనగరం) 86 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. **కెమికల్ సైన్సెస్** : కోనాల హర్షితభవ్య (విశాఖపట్నం) 90 మార్కులతో మొదటి ర్యాంకు, వేమూరి లక్ష్మీగణేష్ (ఏలూరు) 78 మార్కులతో రెండో ర్యాంకు, కె.హారిక వీర నాగలక్ష్మి (ఆలమూరు మండలం చొప్పెల్ల) 75 మార్కులతో మూడో ర్యాంకు పొందారు. **జియాలజీ** : ఎమ్.రమేష్ (విజయనగరం) 79 మార్కులతో మొదటి ర్యాంకు, ముప్పల చిన్నంనాయుడు (విజయనగరం) 77 మార్కులతో ద్వితీయ ర్యాంకు, ఎలిశెట్టి సత్యశిరీష (రాజమహేంద్రవరం సైక్లోన్ కాలనీ) 74 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. **కంప్యూటర్ సైన్స్**: వెంకటసాయిచరణ్ ప్రతాపజీ (విశాఖ) 62 మార్కులతో మొదటి, బి.హిందు వెంకటదుర్గ (కాకినాడ) 58 మార్కులతో రెండు, దేవిప్రియ దాసరి (పెద్దాపురం) 58 మార్కులతో మూడో ర్యాంకును కైవసం చేసుకున్నారు. **హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్** : ఎల్ఎస్ సౌమ్య అచంట (మలికిపురం) 64 మార్కులతో మొదటి ర్యాంకు, సీహెచ్.సతీష్ (చిన్నశంకర్లపూడి) 63 మార్కులతో రెండో ర్యాంకు, జి.ప్రశాంతి (రాజమహేంద్రవరం) 63 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. **ఇంగ్లీష్** : జి.బ్లెస్సీ హెప్సిబ (రాజమహేంద్రవరం) 89 మార్కులతో మొదటి, బి.గౌతమి మిశ్రా (ఏలూరు) 86 మార్కులతో రెండు, వి.రాగమౌనిక (భీమవరం సమీపంలోని రాయలం) 82 మార్కులతో మూడో ర్యాంకును సాధించారు. **తెలుగు** : దున్నే శ్రీలక్ష్మీదుర్గ (కేశవరం) 48 మార్కులతో మొదటి ర్యాంకు, విజయలక్ష్మి బలుసు (పశ్చిమగోదావరి జిల్లా ములగలంపాడు) 47 మార్కులతో రెండో ర్యాంకు, సత్యసూర్య నాగజాబిల్లి (రాజమహేంద్రవరం) 43 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. **హిందీ** : యలమాటి దేవి శ్రీచందన (రాజమహేంద్రవరం) 67 మార్కులతో మొదటి, పి.జ్యోత్స్నరాణి (కాకినాడ) 62 మార్కులతో రెండో ర్యాంకు, వన్షిక లూనియ (రాజమహేంద్రవరం) 49 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. **ఎంపీఈడీ** : నల్లి రాము (కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేటలోని ఈశ్వరనగర్) 69 మార్కులతో మొదటి ర్యాంకు, పొన్నమండ హేమమాలిని (పశ్చిమగోదావరి జిల్లా నక్కపాలెం) 63 మార్కులతో రెండో ర్యాంకు, వి. సాయి వెంకట నాయక్ (గుంటూరు) 63 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు.

ఇండియన్ బ్యాంక్
"APPENDIX - IV-A"

ఆంధ్రజ్యోతి Thu, 22 October 2020
https://epaper.andhrajyothy.com/c/55844365

# Nannaya CET-2020 results released

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

ADIKAVI Nannaya University vice-chancellor Prof Mokka Jagannadha Rao released Nannaya CET-2020 results at his office here on Wednesday.

He said girl students dominated boys in the results. As many as 6,810 candidates appeared to the CET and 85 percent of them were passed. Dates for counselling will be announced shortly, he added.

University registrar Dr B Ganga Rao, professors K Sri Ramesh, Dr K Ramaneswari, controller of examinations S Linga Reddy and others were present.



Nannaya university Vice-Chancellor Prof Mokka Jagannadha Rao releasing CET-2020 results in Rajamahendravaram on Wednesday

THE HANS INDIA Thu, 22 October 2020
https://epaper.thehansi

# నన్నయ సెట్ పరీక్ష ఫలితాలు విడుదల ..అమ్మాయిలదే అగ్రస్థానం

**రాజానగరం, ప్రభన్యూస్** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పీజీ ప్రవేశాల కొరకు నిర్వహించిన నన్నయ సెట్ 2020 పరీక్షా ఫలితాలలో అమ్మాయిలే అగ్రస్థానంలో నిలిచారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం నన్నయ సెట్ 2020 పరీక్షా ఫలితాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయమైన నన్నయ నిర్వహించిన నన్నయ సెట్‌కు 6810 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 85 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరై ర్యాంకులను సాధించారని చెప్పారు. సోమవారంతో పరీక్షలు ముగిసాయని బుధవారం ఫలితాలను వెల్లడించామని అన్నారు. త్వరితగతిన ఫలితాలను అందించిన డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్



బృందాన్ని వీసీ అభినందించారు. అనంతరం ఆయా పరీక్షల వారిగా మొదటి మూడు స్థానాలు సాధించిన వారి వివరాలను వీసీ వెల్లడించారు.

ఆంధ్రప్రభ Thu, 22 October 2020
https://epaper.prabhanews.com/c/55844877

## సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం చెక్కును అందజేస్తున్న నన్నయ అధికారులు

దివాన్‌చెరువు, అక్టోబరు 23: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సెంటర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ఇటీవల మృతిచెందిన డీఎస్ఆర్ఎల్ సాంబశివరావు కుటుంబానికి రూ.2,25,001 సొమ్మును చెక్కు, నగదు రూపంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు శుక్రవారం అందజేశారు. విశ్వవిద్యాలయ అధికారులు, ఆచార్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఒకరోజు వేతనంతోపాటు కొంత విరాళాన్ని సమకూర్చగా ఆ మొత్తాన్ని సాంబశివరావు భార్యకు వర్శిటీ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యబట్టు గంగారావు. పరీక్షల డీన్ ఎ.మట్టారెడ్డి, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి, సిస్టమ్ మేనేజర్ వీఎం జ్యోతి, లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 24 October 2020
https://epaper.andhrajyothy.com/

## 'నన్నయ' సిబ్బంది చేయూత



సాంబశివరావు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ (ఔట్ సోర్సింగ్)గా పనిచేస్తున్న డీఎస్ఆర్ఎల్ సాంబశివరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి యూనివర్సిటీ సిబ్బంది రూ.2,25,001 ఆర్థిక సాయం అందించారు. యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఒక రోజు వేతనంతో పాటు మరికొంత మొత్తాన్ని విరాళాలుగా సేకరించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు చేతుల మీదుగా సాంబశివరావు కుటుంబానికి శుక్రవారం అందజేశారు.

సాక్షి Sat, 24 October 2020
https://epaper.sakshi.com/c/55898728

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన డిఎస్ఆర్ఎల్.సాంబశివరావు కుటుంబానికి విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. యూనివర్సిటీ కంప్యూటర్ సెంటర్‌లో సాంబశివరావు ఔట్‌సోర్సింగ్ విధానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించారు. సాంబశివరావు కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలనే ఆలోచనతో విశ్వవిద్యాలయ అధికారులు, ఆచార్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఒక రోజు వేతనంతోపాటు కొంత విరాళాన్ని అందించారు. ఈ మొత్తం సొమ్ము రూ.2,25,001 చెక్కు, నగదు రూపంలో సాంబశివరావు భార్యకు అందించారు. రిజిస్ట్రార్ బట్టు గంగారావు మాట్లాడారు. డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగా రెడ్డి, సిస్టమ్ మేనేజర్ విఎం.జ్యోతి, లీగల్ ఆఫీసర్ నాగేంద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sat, 24 October 2020
epaper.prajasakti.com/c/55898834

## ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తిలక్: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, అక్టోబరు 24: ఆధునిక తెలుగు సాహిత్యాన్ని తన రచనలతో సుసంపన్నం చేసిన అనుభూతివాదకవి తిలక్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యం-తిలక్ వైశిష్ట్యం అనే అంశంపై అంతర్జాల అంతర్జాతీయ సదస్సును శనివారం నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అయితంపూడిలోని మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఈ సదస్సు జరుగుతుంది. దీనికి కన్వీనర్లుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, కె.వి.ఎస్.డి.వరప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా వీసీ హాజరై మాట్లాడారు. ఇది తిలక్ శతజయంతి సంవత్సరమని అన్నారు. కవులకు, కళలకు పుట్టినిల్లు అయిన గోదావరి ప్రాంతంలో జన్మించి తన సాహిత్యంతో విశ్వనరుడిగా తిలక్ ఎదిగారన్నారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, కన్వీనర్లు రామ్మోహనరావు, వరప్రసాద్, తిలక్ జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి, సినీ సంగీత దర్శకులు ఈవని సత్యనారాయణమూర్తి, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, తెలుగుశాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Sun, 25 October 2020
https://epaper.andhrajyothy.com/c/55918809

ఈనాడు
epaper.eenadu.net

### సాహిత్య ప్రయోగశీలి తిలక్

**నన్నయ విశ్వవిద్యాలయం:** సాహిత్య ప్రయోగశీలిగా బాలగంగాధర తిలక్ సాహిత్యం వర్ధిల్లిందని నన్నయ వీసీ జగన్నాథరావు పేర్కొన్నారు. శనివారం వర్సిటీలో సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ గంగారావు, సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Date : 25/10/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 10



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ గంగారావు

## మహిళా చట్టాలపై నేడు వెబినార్

దివాన్‌చెరువు, అక్టోబరు 27: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎన్ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మహిళా చట్టాలపై వెబినార్ నిర్వహిస్తున్నామని రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. 'మహిళ లపై నేరాలు-చట్టపరమైన దృక్పథం' అంశంపై జరిగే వెబినా ర్‌లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులు, దాడులు వంటి నేరాలకు చట్టపరమైన శిక్షలు ఏవిధంగా వుంటాయి అనే వాటిపై చర్చిస్తారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బి.కెజియారాణి, ఈసీ సభ్యులు కొట్టి రమేష్, బి.జగన్మోహనరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు రాజామణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 28 October 2020
https://epaper.andhrajyothy.com/c/

## తెలుగు సాహిత్య చరిత్రలో తిలక్‌ది తిరుగులేని స్థానం

రాజానగరం: ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో తిలక్ స్థానం తిరుగులేనిదని, తన సాహిత్యం ద్వారా శ్రీశ్రీ తరువాత ప్రజలకు అత్యంత చేరువైన కవి ఆయనేనని ప్రముఖ సినీ గేయరచయిత భువనచంద్ర అన్నారు. దేవరకొండ బాల గంగాధర్‌తిలక్ శతజయంతిని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీ తెలుగు విభాగం, మహర్షి సాత్యవతేయ విజ్ఞానపరిషత్, అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో 'ఆధునిక తెలుగు సాహిత్యం – తిలక్ వైశిష్ట్యం' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన నేషనల్ వెబినార్ సోమవారం ముగిసింది. 'అమెరికాలో డాలర్లు పండును, ఇండియాలో సంతానం పండును' అంటూ అతి సామాన్యమైన విషయాన్ని కవీత్రీకరించడం ఈ కవి ప్రత్యేకతగా పేర్కొన్నారు. మన దేశంలో పేదరికం, పెరుగుతున్న జనాభా గురించి ఆయన పడిన ఆవేదన దీనిలో కనిపిస్తుందన్నారు. 'భూమి తనచుట్టూ తాను తిరుగుతూ ధనవంతుడి చుట్టు తిరుగుతుంద'ంటూ తిలక్ చెప్పిన రెండు భావాలు అక్షర సత్యాలేనని రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు అన్నారు. సమకాలీన సమాజంలో మానవ విలువలు నశించి ధనానికి ప్రాధాన్యం ఏవిధంగా పెరుగుతుందనే విషయాన్ని ఈ పంక్తుల్లో విశదీకరించారన్నారు. అలాగే పోస్టు మ్యాన్ కవితలో 'తపాలా బంట్రోతు' గురించి చెప్పిన భావాలకు ప్రతి పాఠకుడు కనెక్ట్ అవుతాడన్నారు. ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, డాక్టర్ కేవీఎన్‌డీ వరప్రసాద్‌లు కన్వీనర్లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో జయశేఖర్ తాళ్లూరి (తానా అధ్యక్షుడు, యూఎస్ఏ), ఆచార్య పీఎల్ శ్రీనివాసరెడ్డి (శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ), ఆచార్య వెలమల చిమ్మన్న, ఆచార్య గజ్జా మోహన్‌బాబు (ఆంధ్ర విశ్వకళాపరిషత్), ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు(హైదరాబాద్), తిలక్ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి (ఇంగ్లండ్), మేనల్లుడు ఈవని సత్యనారాయణ మూర్తి (హైదరాబాద్), తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 27 October 2020
https://epaper.sakshi.com/c/55947296

## 28న మహిళా చట్టాలపై వెబినార్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఈ నెల 28న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మహిళ చట్టాలపై వెబినార్‌ను నిర్వహిస్తున్నామని రిజిస్ట్రార్ బట్టు గంగారావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'మహిళలపై నేరాలు – చట్టపరమైన దృక్పథం' అనే అంశంపై ఈ నెల 28న వెబినార్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి కన్వీనర్‌గా ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియా రాణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు, రిసోర్స్‌పర్సన్‌గా రహిమున్నీసా బేగం హాజరవుతారన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని 290 ఎన్ఎస్ఎస్ యూనిట్లకు చెందిన ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లు, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులు, దాడులు వంటి నేరాలకు చట్టపరమైన శిక్షలు ఎలా ఉంటాయనే అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన చట్టాలు, వాటి అమలు తదితర అంశాలను వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Wed, 28 October 2020
epaper.prajasakti.com/c/55970891

## ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తిలక్: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, అక్టోబరు 24: ఆధునిక తెలుగు సాహిత్యాన్ని తన రచనలతో సుసంపన్నం చేసిన అనుభూతివాదకవి తిలక్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యం-తిలక్ వైశిష్ట్యం అనే అంశంపై అంతర్జాల అంతర్జాతీయ సదస్సును శనివారం నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అయితంపూడిలోని మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఈ సదస్సు జరుగుతుంది. దీనికి కన్వీనర్లుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, కె.వి.ఎన్.డి.వరప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా వీసీ హాజరై మాట్లాడారు. ఇది తిలక్ శతజయంతి సంవత్సరమని అన్నారు. కవులకు, కళలకు పుట్టినిల్లు అయిన గోదావరి ప్రాంతంలో జన్మించి తన సాహిత్యంతో విశ్వనరుడిగా తిలక్ ఎదిగారన్నారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, కన్వీనర్లు రామ్మోహనరావు, వరప్రసాద్, తిలక్ జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి, సినీ సంగీత దర్శకులు ఈవని సత్యనారాయణమూర్తి, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, తెలుగుశాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 25 October 2020
https://epaper.andhrajyothy.com/c/55918809

# ‘నాక్’లో మంచి గ్రేడు సాధించాలి

» నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు

దివాన్‌చెరువు, అక్టోబరు 30: నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయం నాక్ కమిటీ సభ్యులు సమష్టి కృషి చేయాలని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావు కోరారు. నాక్ గుర్తింపునకు సంబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ‘పరమర్స్’ అంశంపై అవగాహన కల్పించారు. వీసీ మాట్లాడుతూ నాక్ గుర్తింపునకు అవసరమైన సెల్ఫ్ స్టడీ రిపోర్టును సమర్థవంతంగా తయారు చేయాలన్నారు. హెచ్‌సీయూకు చెందిన ఆచార్య బి.రాజశేఖర్, ఐక్యుఏసీ డైరెక్టర్ ఆచార్య శ్రీనాథ్, నాక్ కన్సల్టెంట్ కృష్ణమూర్తి నాక్ గుర్తింపుపై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, నాక్ కో-ఆర్డినేటర్ కె.శ్రీరమేష్, ఎగ్జిక్యూటివ్ కో-ఆర్డినేటర్ కేవీ స్వామి, ఈసీ సభ్యులు బి.జగన్మోహన్‌రెడ్డి, నాక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

‘విద్యలో సాంకేతిక పరిజ్ఞానం-అనుకూలతలు-పర్యవసానాలు’ అంశంపై వచ్చే నెల 11, 12 తేదీల్లో వెబినార్ నిర్వహిస్తున్నామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు కన్వీనర్ జి.ఎలీషాబాబు, సహ కన్వీనర్లు ఆర్.సాంబశివరావు, ఎం.గోపాలకృష్ణ, జె.రాజమణి, ఎస్.సుజాత, కేఎస్సార్ రాజేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.



వెబినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆంధ్రజ్యోతి Sat, 31 October 2020
https://epaper.andhrajyothy.com/c/56040088

THE HANS INDIA



Nannaya University Vice-Chancellor Prof MJ Rao and others releasing a poster on webinar at the campus in Rajamahendravaram on Friday

# Webinar on ‘Technology in Education’ on Nov 11, 12

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM

ADIKAVI Nannaya University (AKNU) vice-chancellor Prof Mokka Jagannadha Rao has said that a two-day national webinar on technology in education will be held on November 11th and 12th in the university.

He further said professors P Subba Rao, K Pushpanadham, BR Babu and V Persis will deliver the lectures. He asked the students to avail the webinar which helps them a lot.

Prof K Subba Rao acts as chairman, Dr G Elish Kumar as convenor, RS Rao and M Gopala Krishna as co-convenors.

Later, he released a brochure on the webinar. University registrar Dr B Ganga Rao, K Sri Ramesh and others were present.

# నాక్‌లో మంచి గ్రేడ్ సాధించాలి

**రాజానగరం:** యూనివర్సిటీకి ‘నాక్’ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా సభ్యులంతా కృషి చేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ‘నాక్’ గుర్తింపునకు సంబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ‘పరమర్శ్ ప్రోగ్రామ్’ పేరుతో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీకి ‘నాక్’ గుర్తింపు ఎంతో అవసరమన్నారు. ఈ విషయంలో సెంట్రల్ యూనివర్సిటీ అనుభవాలను, సూచనలను, సలహాలను తీసుకుని లక్ష్యాన్ని త్వరితగతిన సాధించాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ బి.రాజశేఖర్, ఐక్యూ ఏసీ డైరెక్టర్ ఎస్.శ్రీనాథ్, నాక్ కన్సల్టెంట్ వి.కృష్ణమూర్తి ‘నాక్’ గుర్తింపును సాధించడంలో చేయవలసిన కృషిని వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ కేఎస్ రమేష్, డాక్టర్ కేవీస్వామి, ఈసీ మెంబరు డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, నాక్ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**11, 12 తేదీల్లో విద్యలో సాంకేతిక పరిజ్ఞానంపై వెబినార్**

‘విద్యలో సాంకేతిక పరిజ్ఞానం – అనుకూలతలు, పర్యవసానాలు’ అనే అంశంపై ఈ నెల 11, 12 తేదీల్లో నేషనల్ వెబినార్ నిర్వహించనున్నామని ‘నన్నయ’ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ని శుక్రవారం విడుదల చేశారు. దీనికి కన్వీనర్‌గా డాక్టర్ కె.సుబ్బారావు, కోర్సు కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎలీషాబాబు వ్యవహరించనున్నారు.

సాక్షి Sat, 31 October 2020
https://epaper.sakshi.com/c/56040685

## 2 నుంచి నూతన విద్యా విధానం

**రాజానగరం:** నవంబర్ 2 నుంచి నూతన విద్యా విధానం ప్రారంభమవుతుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఫ్యాకల్టీ సభ్యులతో వర్సిటీలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన విద్యా విధానాన్ని ప్రారంభించేందుకు వర్సిటీ అధికారులతోపాటు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు కూడా సిద్ధం కావాలని ఆదేశించారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ విద్యా సంవత్సరాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. తరగతులు ఏవిధంగా నిర్వహించాలనే విషయమై ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రణాళికలు సిద్ధం చేసుకుని, విద్యార్థులకు ముందుగానే తెలియజేయాలన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు కూడా పాల్గొన్నారు.

సాక్షి — Sun, 01 November 2020
https://epaper.sakshi.com/c/56063325

## 2 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం

**నన్నయ వీసీ జగన్నాథరావు**

దివాన్‌చెరువు, అక్టోబరు 31: నూతన విద్యా సంవత్సరం నవంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొవిడ్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేస్తూ విద్యాసంవత్సరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కళాశాలలు, తరగతి గతులు, వసతి గృహాలు, ల్యాబ్‌లు వంటి వాటిని పూర్తిగా హైపోక్లోరైడ్ ద్రావణంతో శుభ్రం చేయాలని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా భౌతికదూరం పాటించడం, మాస్కులు ధరించడం తరుచూ శానిటైజ్ చేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తరగతులు ఎలా నిర్వహించాలనే అంశాలపై ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రణాళికను సిద్ధం చేసి విద్యార్థులకు ముందుగానే తెలియజేయాలన్నారు. నన్నయ విశ్వ విద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల యాజమాన్యాలు నూతన విద్యా విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సమర్థవంతమైన విద్యా విధానాన్ని అందించి విజ్ఞానంతో ముందుకు సాగాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొని విశ్వవిద్యాలయం నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి — Sun, 01 November 2020
https://epaper.andhrajyothy.

ఈనాడు
epaper.eenadu.net

## విద్యాసంవత్సరాన్ని సమర్థంగా నిర్వహించాలి

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 2వ తేదీనుంచి 2020-21 విద్యాసంవత్సరం ప్రారంభం కానుందని వీసీ జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, వసతిగృహ పర్యవేక్షణాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కొవిడ్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేస్తూ విద్యా సంవత్సరాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ దూరదృశ్య సమావేశంలో రిజిస్ట్రార్ గంగారావు పాల్గొన్నారు.

Date : 01/11/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01



నన్నయలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వీసీ జగన్నాథరావు

**దివాన్‌చెరువు:** దేశానికే ఆదర్శమూర్తి మన పొట్టిశ్రీరాములు అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి వీసీ పూలమాల వేసి నివాళులర్పించారు. వీసీ, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడారు. ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీరమేష్, కె.రమణేశ్వరి, డీన్ ఎ.మట్టారెడ్డి, పరీక్షల కంట్రోలర్ లింగారెడ్డి, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

**అనపర్తి:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని ఎమ్మెల్యే డాక్టర్ స

ఆంధ్రజ్యోతి — Mon, 02 November 2020
https://epaper.andhrajyothy.com/c/

## కోవిడ్ నిబంధనలు పూర్తి స్థాయిలో అమలుచేయాలి



పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం క్యాంపస్‌తోపాటు సమీపంలో కొన్ని అనుబంధ కళాశాలలను వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. వాసవీ, జీబీఆర్ కళాశాల్లో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. క్యాంపస్‌లో వసతులు, వనరులను పరిశీలించి, అధ్యాపకులతో కొంతసేపు సమావేశమయ్యారు. నూతన విద్యా విధానం అమలుతో పాటు కోవిడ్ -19 నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆయన అన్నారు. క్యాంపస్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నూతన అడ్మిషన్ల ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు ఉన్నారు.

సాక్షి Thu, 05 November 2020
https://epaper.sakshi.com/c/56156484

ఈనాడు
epaper.eenadu.net

## గూడెంలో 'నన్నయ' వీసీ ఆకస్మిక పర్యటన

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల్లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. తాడేపల్లిగూడెంలోని వాసవి, జీబీఆర్ కళాశాలల్లో పరీక్షల నిర్వహణను వీసీ పరిశీలించారు. గూడెం నన్నయ క్యాంపస్‌లో వసతులు, వనరులను పరిశీలించిన అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరం నేపథ్యంలో కొవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. క్యాంపస్‌లోని ప్రస్తుతం ఎంబీఏ, ఫార్మా, కెమిస్ట్రీ కోర్సులు సజావుగా సాగుతున్నాయన్నారు. నూతన ప్రవేశ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కాబోతోందన్నారు. గూడెం క్యాంపస్‌ను బలోపేతం చేసేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ ప్రత్యేక అధికారి, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఆయా విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 05/11/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## నన్నయ పరిధిలో 7 కళాశాలలకు అనుమతులు రద్దు

దీంతో పాటుగా 17 ప్రోగ్రామ్‌లను ఉపసంహరించారు. కళాశాల్లో ప్రమాణాలు పెంచడంతో పాటు గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను కూడా గణనీయంగా పెంచాలనే లక్ష్యంతో 1995లో ప్రభుత్వం మార్గదర్శకాలను జారీచేసింది. అందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రతి కళాశాల సంబంధింత విశ్వవిద్యాలయం నుంచి తప్పనిసరిగా అనుబంధ గుర్తింపు పొందాల్సి ఉంటుంది. అయితే గత మూడేళ్లుగా ఆ విధంగా గుర్తింపు పొందని కళాశాలలపై తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా నిబంధనలు పాటించడంలో విఫలమైన కళాశాలల జాబితాను ఉన్నత విద్యామండలి రూపొందించింది. అలాగే ఆయా కళాశాలలపై ఒక విచారణ కమిటీని గతంలోనే ఏర్పాటు చేసింది. గుర్తింపు పొందని, అడ్మిషన్లు 25శాతం కన్నా తక్కువ ఉన్న కళాశాలల యాజమాన్యాలతో కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 18 నుంచి 25వరకు సమావేశమై, అందుకు సంబంధించిన వివరాలను స్వీకరించింది. అనంతరం అక్టోబరు 10వ తేదీన పూర్తి వివరాల్తో కూడిన నివేదికను ఉన్నత విద్యామండలికి అందజేసింది. నివేదిక ప్రకారం 72 కళాశాలలు మూడేళ్లుగా సంబంధిత యూనివర్శిటీల గుర్తింపు పొందడం లేదని నిర్ధారించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 174 కళాశాలల్లో గత మూడేళ్లుగా సున్నా నుంచి 25శాతంలోపులోనే అడ్మిషన్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రెండు అంశాలను పాటించడంలో విఫలమైన రాష్ట్రస్థాయిలో 48 ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలకు అనుమతులు రద్దు చేస్తూ ఉన్నత విద్యామండలి మంగ్మళవారం అదేశాలు జారీచేసింది. అయితే నన్నయ్య విశ్వవిద్యాలయంలోని 57కళాశాలలతో పాటు 7 కళాశాలను రద్దుచేసిన విషయంపై నన్నయ్య యూనివర్శిటీ రిజిస్ట్రార్ గంగారావును, డీన్ (సిడిసి) కమల కుమారిని వివరణ కోరగా వివరాలు తెలియజేసేందుకు అభ్యంతరం వ్యక్తంచేశారు. విద్యార్ధులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే ఇటువంటి సమాచారాన్ని నన్నయ్య ఉన్నతాధికారులు వెల్లడించడంపై అభ్యంతరం చెప్పడంపై పలుఆనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి.

ఆంధ్రప్రభ Thu, 05 November 2020
https://epaper.prabhanews.com/c/56141351

'నన్నయ'లో

# యుజీసీ ఎన్ఎస్క్యూఎఫ్ ప్రోగ్రామ్స్ ప్రారంభం

**కోర్సుల దరఖాస్తులకు ఆహ్వానం: నన్నయ వీసీ జగన్నాథరావు**

దివాన్‌చెరువు, నవంబరు 6: యుజీసీనుంచి తొలిసారిగా నన్నయ విశ్వవిద్యాలయానికి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌మార్క్(ఎన్ఎస్క్యూఎఫ్)లో తొలి ప్రోగ్రామ్‌ను ప్రారంభిం చేందుకు అవకాశం లభించిందని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వ విద్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 2020-21 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధిని పెంచేం దుకు యూజీసీ విడుదల చేసిన కోర్సులు, నిధుల్లో నన్నయ విశ్వవిద్యాలయానికి తొలిసారిగా స్థానం దొరకడం హర్షణీ యమన్నారు. తొమ్మిది రకాల కోర్సుల ఏర్పాటుకు యూజీసీ ఆమోదం తెలిపిందన్నారు. దీనిలో ఒక పీహెచ్‌డీ, మూడు పీజీ డిప్లమో ప్రోగ్రామ్స్, ఐదు సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు సంబంధించి 9 కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రోగ్రాం రకాలు, కోర్సులు వివరాలను ఆయన వెల్లడించారు.

- పీహెచ్‌డీ-పారిశ్రామిక కెమిస్ట్రీలో కెమికల్ అండ్ పెట్రో కెమికల్స్/రీసెర్చ్ డిగ్రీ ఇన్ ఇండస్ట్రీ కెమిస్ట్రీ యుజీసీ
- పీజీ డిప్లమో కోర్సు హైడ్రోకార్బన్ మడ్‌లాగింగ్‌లో పీజీ డిప్లమో కోర్సు
- ఇన్ ఫార్మా ఇండస్ట్రీ టెక్నిక్స్‌లో పీజీ డిప్లమా కోర్సు
- సేంద్రియ సంశ్లేషణ, విశ్లేషణాత్మకతల్లో పీజీ డిప్లమా కోర్సు
- ఆక్వా కల్చర్ ఫీడ్ తయారీ, విశ్లేషణ, నిర్వహణలో సర్టిఫికెట్ కోర్సు
- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఫండమెంటల్స్, అప్లికేషన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు
- ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్‌లో సర్టిఫికెట్ కోర్సు
- పుట్టగొడుగుల సాగు, స్థాపన, శిక్షణ కేంద్రం, సర్టిఫికెట్ కోర్సు

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 23 లోపు దరఖాస్తు సమర్పించాలన్నారు. ఈనెల 24, 25 తేదీల్లో దరఖా స్తుదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. 26నుంచి విద్యా ర్థులు రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. ఈ కోర్సులకు సంబం ధించిన అడ్మిషన్ ప్రక్రియను డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ నిర్వ హిస్తారని చెప్పారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ లేదా 7093008477 నెంబరును సంప్రదించాలన్నారు. యూజీసీ ఎన్ఎస్క్యూఎఫ్ నోడల్ అధికారి పి.విజయనిర్మళ, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డి.జ్యోతిర్మయి, ఈసీ సభ్యులు కె.శ్రీరమేష్, బి.జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.రమణేశ్వరి పాల్గొన్నారు.



యూజీసీ ప్రోగ్రామ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆంధ్రజ్యోతి Sat, 07 November 2020
https://epaper.andhrajyothy.com/c/56204447

నన్నయ పరిధిలో

# 7 కళాశాలలకు అనుమతులు రద్దు

- 57 కళాశాలలకు షోకాజ్ నోటీసులు
- 17 ప్రోగ్రామ్‌లు ఉపసంహరన
- సమాచారం వెల్లడించేందుకు రిజిస్ట్రార్ అభ్యంతరం



రాజమహేంద్రవరం : రాష్ట్రంలో మూడేళ్లుగా గుర్తింపు పొందని 25శాతం కన్నా తక్కువ అడ్మిషన్లున్న కళాశాలలపై ఉన్నత విద్యామండలి దృష్టిసారించింది. పది విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న 246 కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీనిలో భాగంగానే రాజమండ్రి పరిసర ప్రాంతంలో ఉన్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం పరిధిలో 57 కళాశాలలకు నోటీసులు జారీచేయడమే కాకుండా 7 కళాశాలలను రద్దుచేశారు.

- మిగతా 2లో..

ఆంధ్రప్రభ Thu, 05 November 2020
https://epaper.prabhanews.com/c/56141363

# నన్నయ ఎన్ఓస్క్యుఎఫ్ ప్రోగ్రామ్స్ కోర్సులు

**రాజానగరం, ప్రభన్యూస్ :** యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నుండి తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్.వర్క్(ఎన్.ఎస్.క్యు.ఎఫ్)లో 9 ప్రోగ్రామ్ లు ప్రారంభిం చుకొనేందుకు అవకాశం లభించిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. దీనిపై వీసీ మాట్లాడుతూ 2020-21 విద్యాసంవత్సరంలో నైపుణ్యాభివృద్ధిని పెంచేందుకు యూజీసీ విడుదల చేసిన కోర్సులు, నిధులలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తొలిసా రిగా స్థానం దక్కడం హర్షనీయమని అన్నారు. తొమ్మిది రకాల కోర్సుల ఏర్పాటుకు యూజీసీ ఆమోదం తెలియజేసిందని చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 24, 25 తేదీలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని 26వ తేదీ రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. పూర్తి వివరాల కొరకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.

ఆంధ్రప్రభ Sat, 07 November 2020
https://epaper.prabhanews.com/c/56205822

# 'నన్నయ' వీసీకి కేరళ సమాజం కృతజ్ఞతలు



'నన్నయ' వీసీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న కేరళ సమాజం ప్రతినిధులు

రాజానగరం: ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న కరోనా వైరస్ ప్రభావంతో చదువుకున్న ప్రాంతానికి వెళ్లి పరీక్షలు రాయలేక సతమతమవుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ సదుపాయాన్ని కల్పించి, వారి చదువులకు ఏవిధమైన ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకున్న ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం. జగన్నాథరావుకు 'కేరళ' సమాజం కృతజ్ఞతలు తెలిపింది. సమాజం కార్యదర్శి సీహెచ్ జాన్సన్, మరికొందరు ప్రతినిధులు గురువారం యూనివర్సిటీకి వచ్చి, తమ విద్యార్థులు భవితకు అందించిన తోడ్పాటుకు ధన్యవాదాలు తెలిపారు. 91 మంది విద్యార్థులు 'నన్నయ' అనుబంధంగా ఉన్న ఆదిత్య కళాశాలలో బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సు చదువుకుంటున్నారు. అయితే ఈ విద్యార్థులు కరోనా వైరస్ అలజడితో గత మార్చి నెలలోనే సొంత రాష్ట్రానికి వెళ్లిపోయారు. ఈ తరుణంలో యూజీసీ ఆదేశాలను అనుసరించి అనుబంధ కళాశాలలో డిగ్రీ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న ఆ విద్యార్థులు కరోనా వైరస్ ప్రభావం తగ్గని ప్రస్తుత పరిస్థితులలో ఇక్కడకు వచ్చి పరీక్షలు రాయలేకపోయారు. విషయం తెలుసుకున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావువారి సమస్యను అర్థం చేసుకుని, ఆన్‌లైన్ విధానంలో వారికి పరీక్షలు నిర్వహించే విధంగా ఆదేశాలిచ్చారు. దీనితో అక్టోబరు 13 నుంచి 17 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి, రెండు రోజుల్లోనే ఫలితాలను కూడా వెల్లడించారు. ఈ విధంగా తమ విద్యార్థుల భవిష్యత్తును కాపాడారంటూ వీసీకి కేరళ సమాజం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

సాక్షి
Fri, 06 November 2020
https://epaper.sakshi.com/c/56180503

# నన్నయ వీసీకి కేరళ సమాజం అభినందనలు

దివాన్‌చెరువు, నవంబరు 5: నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కేరళ సమాజం ప్రతినిధులు గురువారం అభినందనలు తెలిపారు. నన్నయ వర్శిటీకి అనుబంధంగా వున్న ఆదిత్య కళాశాలలో బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ చదువుతున్న 91 మంది విద్యార్థులు కొవిడ్ సమయంలో స్వరాష్ట్రమైన కేరళ వెళ్లారు. ఈ క్రమంలో యూజీసీ ఉత్తర్వులతో రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు డిగ్రీ పరీక్షలు నిర్వహించారు. లాక్‌డౌన్ కారణంగా కేరళ విద్యార్థులు ఇక్కడకు వచ్చి పరీక్షలు రాయడం సాధ్యం కాలేదు. దీంతో వారికి గత నెల 13 నుంచి 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి రెండు రోజుల్లో ఫలితాలను ప్రకటించారు. దీంతో కేరళ సమాజం కార్యదర్శి సీహెచ్ జాన్సన్ విశ్వవిద్యాలయంలో వీసీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



వీసీ జగన్నాథరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న కేరళ సమాజం ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి
Fri, 06 November 2020
https://epaper.andhrajyothy.com/c/56180668

# 'నన్నయ' అకడమిక్ క్యాలెండర్ విడుదల



అకడమిక్ కమిటీ సమావేశంలో పాల్గొన్న యూనివర్సిటీ అధికారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యుజి, పీజీ, ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన అకడమిక్ క్యాలెండర్ 2020-21ను శనివారం విడుదల చేశారు. విసి మొక్కా జగన్నాథరావు ఆదేశాల మేరకు అకడమిక్ క్యాలెండర్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. డీన్ అకడమిక్ ఎఫైర్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సమావేశానికి 20 మంది సభ్యులు ప్రత్యక్షంగా, ఆరుగురు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించిన తరగతుల నిర్వహణ, పరీక్షలు, సెలవులు తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 1/3 వంతు తరగతులు నిర్వహించాలన్నారు. ప్రత్యక్షంగా తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులను నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వం సూచించిన సెలవులను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. వేసవి సెలవులు 10.05.21 నుంచి 22.05.21 వరకు ఉంటాయని వెల్లడించారు. అకడమిక్ క్యాలెండర్ కమిటి సమావేశంలో వచ్చిన తీర్మాణాలను, నిర్ణయాలను విసి ఆమోదంతో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీరమేష్, డాక్టర్ రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ డి.జ్యోతిర్మయి, డాక్టర్ ఎం.గోపాలకష్ణ, ఎస్.లింగారెడ్డి ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sun, 08 November 2020
epaper.prajasakti.com/c/56227455

## మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన 'నన్నయ' వీసీ



మూల్యాంకన ప్రక్రియను పరిశీలిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వాల్యూషన్ (మూల్యాంకనం) సెంటర్‌ని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం పరిశీలించారు. ఈ సెంటర్‌లో బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ పరీక్షల మూల్యాంకనం బీఓఎస్ చైర్మన్ డాక్టర్ కె.సుబ్బారావు పర్యవేక్షణలో శుక్రవారం నుంచి ప్రారంభమైంది. 7,800 విద్యార్థులు రాసిన పేపర్లను 32 మంది అధ్యాపకులు మూల్యాంకనం చేస్తున్న ఈ ప్రక్రియ సోమవారం నాటికి పూర్తి కానుంది.

సాక్షి Sun, 08 November 2020
https://epaper.sakshi.com/c/56225670

## సమర్ధవంతంగా మూల్యాంకన నిర్వహించాలి: వీసీ జగన్నాథరా

దివాన్‌చెరువు, నవంబరు 7: సమర్ధవంతంగా మూల్యాంకన ప్రక్రియను నిర్వహి ఫలితాలను త్వరగా అందించాలని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొ జగన్నాథరావు అన్నారు. నన్నయ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో బీఈడీ, బీపీఈడీ, డీపీ పరీక్షలు మూల్యాంకనం 8వతేదీ వరకు జరుగుతుంది. ఈ కేంద్రాన్ని వీసీ శనివా పరిశీలించారు. 32మంది అధ్యాపకులు 7800 పేపర్లను మూల్యాంకనం చేస్తున్నారు. కొ నేపథ్యంలో మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపకులంతా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నా కార్యక్రమంలో బీవోఎస్ చైర్మన్ కె.సుబ్బారావు పాల్గొన్నారు. ప్రముఖ ఆడిటర్ డీఎస్ రామదాస్ వీసీని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆంధ్రజ్యోతి Sun, 08 November 2020
https://epaper.andhrajyothy.com/c/5622

## 'నన్నయ' అకడమిక్ క్యాలెండర్ విడుదల



సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ, ప్రొఫిషనల్ కోర్సుల అకడమిక్ క్యాలెండర్‌ను శనివారం విడుదల చేశారు. వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అకడమిక్ క్యాలెండర్ కమిటీ సమావేశంలో 2020-21 విద్యా సంవత్సరంలో తరగతుల నిర్వహణ, పరీక్షలు, సెలవులు, తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 1/3 తరగతులు నిర్వహించాలని, ప్రత్యక్షంగా తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఏడాది పని దినాలు తక్కువగా ఉన్నందున వేసవి సెలవులు మే 10 నుంచి 22 వరకూ మాత్రమే ఉంటాయన్నారు. కమిటీ తీసుకున్న పలు నిర్ణయాలు, తీర్మానాలను వీసీ జగన్నాథరావు ఆమోదించారు. కమిటీ కన్వీనర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, సభ్యులు కేఎస్ రమేష్, రమణేశ్వరి, కె.సుబ్బారావు, ఎ.మట్టారెడ్డి, డి.జ్యోతిర్మయి, ఎం.గోపాలకృష్ణ, ఎస్.లింగారెడ్డి, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

సాక్షి Sun, 08 November 2020
https://epaper.sakshi.com/c/56225695

## విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు 'మౌలానా'



మౌలానా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న 'నన్నయ' వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం అజాద్ అని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అందించిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 12 November 2020
https://epaper.sakshi.com/c/56318166

ఈనాడు
epaper.eenadu.net

## 'నన్నయ'లో ఉత్సాహంగా ఇంటర్న్‌షిప్ ఎంపికలు

నన్నయ విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బీటెక్, ఎంసీఏ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం ఇంటర్న్‌షిప్ ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల హెచ్ ఆర్ మేనేజర్లు హాజరై విద్యార్థులకు ముఖాముఖిలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులను ఇంటర్న్‌షిప్ శిక్షణ ద్వారా ఉద్యోగాల్లోకి తీసుకుంటామన్నారు. ఎంపికల ప్రక్రియను ఉప కులపతి పి.సురేష్‌వర్మ పర్యవేక్షించారు. త్వరలో మరిన్ని కంపెనీల ప్రతినిధులు విశ్వవిద్యాలయంలో డ్రైవ్ నిర్వహించనున్నారని చెప్పారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంటు అధికారి వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 13/11/2019 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, RAJANAGARAM ) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

## మహనీయుడు మౌలానా ఆజాద్

**రాజానగరం:** విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు అబుల్ కలాం ఆజాద్ అని నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

Date : 12/11/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## 11వ నన్నయలో ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ సెలక్షన్స్

**రాజానగరం, ప్రభన్యూస్** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 11వ తేదిన నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంప్ సెలక్షన్స్ 202021 ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో సోమవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశ రాజదాని డిల్లీలో జనవరి 26వ తేదిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ తరుపున పాల్గొనే అత్యున్నత అవకాశం కోసం ప్రతీ విద్యార్థి ప్రయత్నించాలని అన్నారు. దీనికి సంబంధించి ఈ నెల 11వ తేదిన ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంప్ సెలక్షన్స్ ను విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో అన్ని కళాశాలల నుండి ఎన్.ఎస్.ఎస్ వాలంటరీలు దీనిని సద్వినియోగం



చేసుకోవాలని చెప్పారు. ఉభయగోదావరి జిల్లాలల్లోని విద్యార్థులంతా కోవిడ్ జాగ్రత్తలను పాటిస్తూ ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ సెలక్షన్ కు హాజరుకావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రభ Tue, 10 November 2020
https://epaper.prabhanews.com/c/56272777

ఈనాడు
epaper.eenadu.net

## ఏడు డిగ్రీ కళాశాలల అనుమతులు ఉపసంహారణ

నన్నయ విశ్వవిద్యాలయం: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఉభయ గోదావరి జిల్లాలో ఉన్న ఏడు అన్‌ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల అనుమతులు ఉపసంహరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులు జారీ చేసింది. మరో 20 కళాశాలలకు షోకాజ్ నోటీసులు కూడా జారీచేశారు. విశ్వవిద్యాలయం పరిధిలో మరో 17 కళాశాల్లో 32 ప్రోగామ్‌లను ఈ విద్యా సంవత్సరం నుంచి ఉపసంహరించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. 25 శాతం కన్న తక్కువ ప్రవేశాలు, మూడేళ్లుగా నన్నయ వర్సిటీ ఎఫిలియేషన్ తీసు కోలేని కళాశాలలకు అనుమతులు ఉపసంహరించారు. జిల్లాలోని మహాత్మా గాంధీ డిగ్రీ కళాశాల ఆత్రేయపురం, ఆర్ఎన్ఎం డిగ్రీ కళాశాల రాజమహేంద్రవరం, ఎస్‌బీవీఎస్ డిగ్రీ కళాశాల పిఠాపురం, జీకేఆర్‌వీఎం డిగ్రీ కళాశాల రాజమహేంద్రవరం, శ్రీమతి వీరె సత్యనారాయణమ్మ డిగ్రీ కళాశాల శివకోడులకు అనుమతులు ఉపసంహరిస్తునట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

Date : 09/11/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 02

# నన్నయకు ఐఎస్ఓ సర్టిఫికేషన్: వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజమహేంద్రవరం, డిశెంబరు 29, ప్రభాతవార్త



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టేండడేషన్ 9001-2015 సర్టిఫికేషన్ లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో ఐఎస్ సర్టిఫికేట్‌లను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ఓ సర్టిఫికేషన్ 2020 సంవత్సరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన గొప్ప విజయమన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం లోనికి అడుగుపెట్టి 2021లో ఖచ్చితంగా నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్‌ను సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయం యొక్క నాణ్యత ప్రమాణాలకు ప్రతీకగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయ నాణ్యతతో పాటు ఉద్యోగ నాణ్యత, వ్యక్తిగత విలువలు పాటిస్తూ నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను సాధించిన విశ్వవిద్యాలయ ఐఎస్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ వి పేర్సిస్‌ను వారి బృందానిన వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌కు అందరూ ఎంతో సహకారాన్ని అందించారని వీసీ ఆచార్య జగన్నాథరావు 2020 నాటికి ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించాలనే టార్గెట్‌ను ఇచ్చి దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లును చేసి పూర్తిగా సహకరించారని దాని ఫలితంగానే ఆశించిన సమయంలో ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను సాధించగలిగామన్నారు. వీసీ ప్రోత్సాహంతో తక్కువ సమయంలో విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఐఎస్ఓ కోర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వి.పెర్సిస్, కోర్‌కమిటీ సభ్యులు డాక్టర్ కె.దీప్తి, డాక్టర్ సిహెచ్ ఎన్‌కె భవాని, ఎం.బాలకృష్ణ, గౌతం నాయుడు సన్మానించి శిక్షణ పూర్తిచేసుకున్న ఇంటర్నల్ ఆడిటర్లుకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు ఆచార్య టి.అశోక్, డా. టి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్ టేకి, డా. కె.రమనేశ్వరి, ఐ.క్యూ ఎసి ఎక్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.స్వామి పాల్గొన్నారు.

# నన్నయ విద్యార్థినికి రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో స్వర్ణపతకం



రాజమహేంద్రవరం, డిశెంబరు 29, ప్రభాతవార్త

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎం.తులసి రాష్ట్రస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణపతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తులసిని వీసీ సాలువాతో సన్మానించి స్వర్ణ పతకాన్ని, సర్టిఫికెట్టును అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తాడేపల్లి గూడెం మండలం బంగారు గూడెం గ్రామం నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన తులసి ఎంతో పట్టుదలతో థాయ్ బాక్సింగ్‌లో రాణిస్తుందనానరు. 27వతేదీన తుని పయకరావుపేటలో విశ్వవిద్యాలయం తరుపున తులసికీ కావాల్సిన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విశ్వవిద్యాలయం తరుపున తులసికి కావాల్సిన సహకారాన్ని అందిస్తామని వీసీ తెలిపారు. తులసిని ఆదర్శంగా తీసుకుని సమస్యలపై చూడకుండా లక్ష్యాలను సాధించాలన్నారు. తులసీకి మార్గనిర్దేశం చేస్తున్న పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రాజశేఖర్, కోచ్ బి.మధుకుమార్‌లను అభినందించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, మరియు

వార్త
Wed, 30 December 2020
https://epaper.vaartha.com/c/57384311

## మాస్కుల పంపిణీ



మాస్కులను 'నన్నయ' వీసీకి అందజేస్తున్న ఆ సంస్థ చైర్మన్ రామారావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో కరోనా కట్టడికి చేపట్టిన చర్యలను అభినందిస్తూ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ వైవీ రామారావు మాస్కులను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావుకు అందజేశారు. శనివారం యూనివర్సిటీకి వచ్చిన ఆయన రెడ్ క్రాస్ సహకారంతో నిర్మిస్తున్న బస్ షెల్టర్ పనులను పరిశీలించారు. సేవల ద్వారా యూనివర్సిటీ అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామన్నారు. ఆంధ్ర యూనవర్సిటీ రిజిస్ట్రార్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి కూడా 'నన్నయ' వర్సిటీని సందర్శించారు.

సాక్షి Sun, 13 December 2020 https://epaper.sakshi.com/c/56993405

## రెడ్‌క్రాస్ భాగస్వామ్యం కావాలి

● నన్నయ వీసీ జగన్నాథరావు



వీసీకి మాస్క్‌లు అందజేస్తున్న రామారావు

దివాన్‌చెరువు, డిసెంబరు 12 : విశ్వవిద్యాలయ అభివృద్ధిలో రెడ్ క్రాస్ సేవలతో భాగస్వామ్యం కావాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ వై.వి.రామారావు నన్నయ వీసీని శనివారం కలిసి రెడ్‌క్రాస్ మాస్క్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెడ్‌క్రాస్ బస్‌షెల్టర్‌ను త్వరలో పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 13 December 2020 https://epaper.andhrajyothy.com/

ఈనాడు epaper.eenadu.net

## నన్నయలో రెడ్‌క్రాస్ ఛైర్మన్

**రాజానగరం:** రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ వైవీ రామారావు నన్నయ విశ్వవిద్యాలయం వీసీని వర్సిటీలో శనివారం కలిశారు. రెడ్‌క్రాస్ మాస్కులను అందించారు. వర్సిటీ, సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బస్ షెల్టర్‌ను త్వరగా పూర్తి చేయాలని వీసీ ఆయన్ను కోరారు.

Date : 13/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## ఏయూ వీసీని కలిసిన రిజిస్ట్రార్



ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డిని కలిసిన నన్నయ రిజిస్ట్రార్ గంగారావు

దివాన్‌చెరువు, డిసెంబరు 12 : ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 13 December 2020 https://epaper.andhrajyothy.com/c/5

## నాక్‌లో గ్రేడ్ సాధనకు కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయ నాక్ కమిటీ సభ్యులంతా సమష్టిగా కషి చేయాలని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపునకు సబంధించి మెంటార్ యూనివర్సిటీగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "పరమర్శ్ ప్రోగ్రామ్" పేరుతో నాక్ కన్సల్టెంట్ ఆచార్య వి.కష్ణమూర్తి గురువారం విశ్వవిద్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాక్ అవగాహనా కార్యక్రమంలో విసి మాట్లాడారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు ఎంతో అవసరమని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి అనుభవాలను, సూచనలు, సలహాలు తీసుకొని త్వరితగతిన నాక్ గుర్తింపు సాధించాలని చెప్పారు. నాక్ గుర్తింపునకు అవసరమైన సెల్ఫ్ స్టడీ రిపోర్ట్‌ను సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయానికి ఉన్న విలువైన ప్రత్యేక అంశాలను సెల్ఫ్ స్టడీ రిపోర్టులో వచ్చే విధంగా ప్రత్యేక దష్టి సారించాలని చెప్పారు. కన్సల్టెంట్ ఆచార్య వి.కష్ణమూర్తి అనుభవాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విసి ఆయన్ను శాలువాతో సన్మానించారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, నాక్ కో-ఆర్డినేటర్ ఆచార్య కొట్టి శ్రీరమేష్, ఎగ్జిక్యూటివ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కెవి.స్వామి, నాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Fri, 11 Dec
epaper.pra

## యూజీసీ కోర్సులకు దరఖాస్తు గడువు 20 వరకు పెంపు

దివాన్‌చెరువు, డిసెంబరు 11: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో యూజీసీ-ఎన్ఎస్‌క్యూఎఫ్‌లో తొమ్మిది కోర్సుల్లో అడ్మిషన్ల దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించామని ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. యూజీసీ ఇచ్చిన అవకాశం మేరకు గడువు పొడిగింపుపై విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అర్హత, ఆసక్తి వున్న వారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వారికి ఈ నెల 21 నుంచి 25 వరకు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను గానీ 7093008477 నెంబరును గానీ సంప్రదించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Sat, 12 December 2020
https://epaper.andhrajyothy.com/c

## యూజీసీ కోర్సుల దరఖాస్తుకు గడువు పొడిగింపు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో యూజీసీ, ఎన్ఎస్‌క్యూఎఫ్‌కి సంబంధించిన తొమ్మిది కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకూ పొడిగించామని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీ ఇచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా 7093008477 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

సాక్షి Sat, 12 December 2020
https://epaper.sakshi.com/c/56971698

ఈనాడు
epaper.eenadu.net

## యూజీసీ కోర్సులకు దరఖాస్తు గడువు పెంపు

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయంలో యూజీసీ-ఎన్.ఎస్.క్యు.ఎఫ్.లో తొమ్మిది కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం దరఖాస్తు గడువు ఈనెల 20వ తేదీ వరకూ పొడిగించామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శుక్రవారం తెలిపారు. వర్సిటీలో యూజీసీ, నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేంవర్క్(ఎన్.ఎస్.క్యు.ఎఫ్)కు సంబంధించిన తొమ్మిది కోర్సులను ప్రారంభించామన్నారు. ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు ప్రవేశ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. వీటిల్లో ఒక పీహెచ్‌డీ ప్రోగ్రాం, మూడు పీజీ డిప్లొమా ప్రోగ్రామ్స్, అయిదు సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.aknu.edu.in లేదా 70930 08477 నంబరులో సంప్రదించాలన్నారు.

Date : 12/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

# చిరస్మరణీయుడు పొట్టిశ్రీరాములు

- నన్నయ విశ్వవిద్యాలయం వీసీ జగన్నాథరావు
- జిల్లాలో పలుచోట్ల 'అమరజీవి' వర్ధంతి
- కోరుకొండలో బోధ వ్యాధిగ్రస్థులకు కిట్లు పంపిణీ

దివాన్‌చెరువు, డిసెంబరు 15: ఆంధ్రుల హృదయాల్లో అమరజీవి పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులుగా ఉంటారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. జిల్లాలో పలుచోట్ల పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నన్నయ విశ్వవిద్యాలయం ఈసీ హాలులో జరిగిన కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్యసాధన కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదని గుర్తుచేశారు. బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడిగా పొట్టిశ్రీరాములు కీర్తి గావించారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యబట్టు గంగారావు, అధ్యాపకుడు ఎం.గోపాలకృష్ణ, లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

**రాజానగరం:** స్థానిక శ్రీసంతాన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీ

ఎం దూరిపల్లి శ్రీను, ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, విజయబాబు, శివ ప్రసాద్, అప్పలరాజు వార్డెన్ సత్యనారా

ఆంధ్రజ్యోతి Wed, 16 December 2020
https://epaper.andhrajyothy.com/c/57063061

## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ

దివాన్‌చెరువు, డిసెంబరు 15: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డిగ్రీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ విద్యార్థుల పరీక్షా ఫలితాలను వీసీ మొక్కా జగన్నాథరావు మంగళవారం విడుదల చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో 25854 మంది విద్యార్థులు పరీక్షలు రాసారని, వారిలో 15630 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణతా శాతం 60.40గా ఉందని. పరీక్ష ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, పరీక్షల కంట్రోలర్ ఎస్.లింగారెడ్డి, వర్సిటీ లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 16 December 2020
https://epaper.andhraj

## క్యాన్సర్‌పై అవగాహన పెరగాలి

**రాజానగరం:** క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహనను పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని, దీనిని విద్యావంతులు తమ బాధ్యతగా భావించి సమాజాన్ని చైతన్యపరిచేలా కృషి చేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన 'క్యాన్సర్ నివారణ, ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన' అనే అంశంపై మంగళవారం వెబినార్ జరిగింది. సరైన అవగాహన లేనందువల్లనే చాలామంది క్యాన్సర్‌తో మరణిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని బహిర్గతం చేయడానికి సిగ్గు పడుతుంటారని, దీంతో తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి, సరైన చికిత్స అందించడం వల్ల క్యాన్సర్‌ను జయించవచ్చనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. సంజీవని వ్యవస్థాపకురాలు రూబీ ఆహ్లూవాలియా మాట్లాడుతూ క్యాన్సర్ రకాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.గంగారావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ బి.కెజియారాణి, ఎం.జశ్వంత్, ఎన్ఎస్ఎస్ పీఓలు పాల్గొన్నారు.

సాక్షి Wed, 16 December 2020
https://epaper.sakshi.com/c/57064712

ఈనాడు
epaper.eenadu.net

## క్యాన్సర్‌పై అవగాహన

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** విద్యావంతులు క్యాన్సర్‌పై సమాజాన్ని చైతన్యవంతం చేయాలని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పిలుపునిచ్చారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, సంజీవని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన అనే అంశంపై మంగళవారం నిర్వహించిన వెబినార్‌లో ఆయన మాట్లాడారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించగలిగితే చికిత్స ద్వారా నిరోధించగలమన్నారు. సంజీవని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రూబీ అహుల్‌వాలియా, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.కెజియా రాణి, ఎం.జశ్వంత్, ఉభయ గోదావరి జిల్లాల ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పూలసాగుపై రైతులకు..**

Date : 16/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని ఉభయ గోదావరి జిల్లాలోని అనుబంధ కళాశాలలకు చెందిన నాల్గో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. వర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు మంగళవారం వీటిని విడుదల చేశారు. 25,854 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 15,630 మంది (60.40 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. లింగారెడి పాల్గొన్నారు.

సాక్షి Wed, 16 December 2020
https://epaper.sakshi.com/c/57063447

## చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

**రాజానగరం:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగానే ఉంటారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం .జగన్నాథరావు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మంగళశారం యూనివర్సిటీలోని ఈసీ హాలులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ఎం. గోపాలకృష్ణ, నందెపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 16 December 2020
https://epaper.sakshi.com/c/57063706

## నన్నయలో ఐ.ఎస్.ఓ.ఫైనల్ ఆడిట్ పూర్తి

● ఉపకులపతి జగన్నాధరావు



ఐఎస్‌వో సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, డిసెంబరు 16: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐ.ఎస్.ఓ. సర్టిఫికేషన్‌లో భాగంగా ఫైనల్ ఆడిట్ పూర్తయ్యిందని ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఐ.ఎస్.ఓ. ఫైనల్ ఆడిట్ ముగింపు సమావేశాన్ని బుధవారం ఆన్‌లైన్‌లో నిర్వహించారు. దీనికి వీసీ చైర్మన్‌గా హాజరై వివరాలు తెలిపారు. ఈ ఫైనల్ ఆడిట్ రెండురోజులు నిర్వహించామన్నారు. ఆడిట్ అనంతరం కొన్ని ప్రధాన అంశాలను గుర్తించామని చెప్పారు, మరో రెండు వారాలలో ఐఎస్‌వో సర్టిఫికేషన్ వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధాన ఆడిటర్‌గా చలపతి, అదనపు ఆడిటర్లుగా రామారావు, మైనాజీరావు ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ వి.పెర్సిస్‌చ ఆధ్యాపకురాలు కె.దీప్తి, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 17 December 2020
https://epaper.andhrajyothy.com/

## 'ఈ-కంటెంట్ విజ్ఞానాన్ని అందించాలి'

దివాన్‌చెరువు, డిసెంబరు 16 : గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విజ్ఞానాన్ని అందించేం దుకు ఈ-కంటెంట్ విధానాన్ని అభివృద్ధి చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యా ల యం, విజయనగరంలోని గిరిజన కేంద్ర విశ్వ విద్యా లయం సంయుక్త ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల నుంచి విద్యార్థులకు వర్చువల్ టీచింగ్ సవాళ్లపై అంతర్జాతీయ ఈ-.కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడురోజులు జరిగే అంతర్జాతీయ ఆన్‌లైన్ సమావేశం బుధవారం ప్రారంభమైంది. దీనిలో వీసీ ప్రారంభోపన్యాసం ఇస్తూ కొవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో నూతన విద్యావిధానాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. సాంకేతిక ప్రగతివైపు అడుగులు వేస్తున్నామన్నారు. దేశంలో గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో నేటికీ సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా అందుబాటులో లేదన్నారు. ఈ కంటెంట్ పాఠ్యాంశాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రాంతాలకు రేడియో, టెలివిజన్ సాధనాల ద్వారా విజ్ఞానాన్ని ప్రసరింపచేయాలని తెలిపారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం. వీసీ టీవీ కట్టమణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతప్రజలకు సాంకేతిక విద్యా విజ్ఞానాన్ని ఏవిధంగా అందించాలనే అంశాలపై చర్చించారు. దీనికి కన్వీనర్‌గా ఆర్.ఎస్. వరహాలదొర, కోకన్వీనర్‌గా జె.రాజమణి వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్‌లు బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు, గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ హెచ్.లజపతి రాయ్, పరిపాలనా అధికారి ఎస్.వి.ఎస్.సూర్యనారాయణ, దేశవిదేశాలనుంచి విద్యావంతులు హాజరై తమ అభిప్రాయాలను తెలిపారు.

ఆంధ్రజ్యోతి Thu, 17 December
https://epaper.a

ఈనాడు
epaper.eenadu.net

### 'ఈ- కంటెంట్'తో గిరిజన విద్యార్థులకు విద్యనందించాలి: వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం):** గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 'ఈ - కంటెంట్' విధానాన్ని అభివృద్ధిపరచాలని వీసీ ఆచార్య జగన్నాథరావు పేర్కొన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వర్చ్యువల్ టీచింగ్ సవాళ్ల'పై నిర్వహించే అంతర్జాతీయ ఆన్‌లైన్ సమావేశం బుధవారం ప్రారంభమైంది. నన్నయ విశ్వవిద్యాలయంలో ఐఎస్‌వో ఫైనల్ ఆడిట్ పూర్తి అయిందని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఆడిట్ ముగింపు సమావేశాన్ని బుధవారం ఆన్‌లైన్‌లో నిర్వహించారు. మరో రెండు వారాల్లో సర్టిఫికేషన్ వస్తుందని చెప్పారు.

Date : 17/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## ఈ-కంటెంట్‌తో విజ్ఞానాభివృద్ధి

**రాజానగరం:** గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విజ్ఞానాన్ని అందించేలా ఈ-కంటెంట్ విధానాన్ని అభివృద్ధి చేయాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సూచించారు. గిరిజన ప్రాంతాల విద్యార్థులకు అందించే వర్చువల్ టీచింగ్‌లో ఎదురయ్యే సవాళ్ల పై బుధవారం సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీతో కలసి 'నన్నయ' యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఈ-కాన్ఫరెన్స్ నిర్వహించారు. కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో నూతన విద్యా విధానాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇంటర్నెట్ పూర్తిగా అందుబాటులో లేని ప్రాంతాలకు కూడా రేడియో, టెలివిజన్‌ల వంటి సాధనాల ద్వారా విజ్ఞానాన్ని ప్రసరింపజేయాలన్నారు. డాక్టర్ ఆర్ఎస్ వరహాలదొర కన్వీనర్‌గాను, రాజమణి కోకన్వీనర్‌గాను వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్లు ఆచార్య బి. గంగారావు, డాక్టర్ హెచ్. లజపతిరాయ్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 17 December 2020
https://epaper.sakshi.com/c/57089453

## 'నన్నయ'లో ఐఎస్ఓ ఫైనల్ ఆడిట్

**రాజానగరం:** ఆదికవి నన్నయ యూనివర్సిటీకి ఐఎస్ఓ సర్టిఫికేషన్‌లో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహించిన ఫైనల్ ఆడిట్ బుధవారంతో పూర్తయిందని చైర్మన్‌గా వ్యవహరించిన వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్‌లో ఫైనల్ ఆడిట్ ముగింపు సమావేశాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించారు. మొదటిరోజు కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలో, రెండోరోజు రాజమహేంద్రవరం క్యాంపస్‌లో ఆడిట్ ప్రక్రియ నిర్వహించారు. మరో రెండు వారాల్లో ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధాన ఆడిటర్ చలపతి, అడిషనల్ ఆడిటర్‌గా రామారావు, మైనాజీరావు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

సాక్షి Thu, 17 December 2020
https://epaper.sakshi.com/c/57089479

ఈనాడు
epaper.eenadu.net



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య జగన్నాథరావు

## నన్నయలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** నన్నయలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కును ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వీసీ ఆచార్య జగన్నాథరావు అన్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా జేడీ మల్లేశ్వరరావు గురువారం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకునేందుకు, ఉన్నత శ్రేణి ఉద్యోగాలకు పార్కు దోహదపడుతుందన్నారు. ఈ మేరకు వారితో అవగాహన ఒప్పందం చేసుకుంటామని వీసీ తెలిపారు. అనంతరం జేడీ మల్లేశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, తదితరులు పాల్గొన్నారు.




Date : 18/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## నన్నయలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్

● ఉపకులపతి జగన్నాధరావు



జాయింట్ డైరెక్టర్ మల్లేశ్వరరావును సన్మానిస్తున్న నన్నయ వీసీ జగన్నాధరావు

దివాన్‌చెరువు, డిసెంబరు 17: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సాఫ్ట్‌వేర్‌పార్క్ ను ఏర్పాటుచేసి విద్యార్థులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యశిక్షణను అందించాలని ఉపకులపతి మొక్కా జగన్నాధరావు తెలిపారు. దీంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో సాఫ్ట్‌వేర్ పా ర్క్‌ను ఏర్పాటుచేయాలని గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాల జీ పార్క్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ ఎ.వి.మల్లేశ్వరరావు గురువారం విశ్వవిద్యాల యాన్ని సందర్శించి వనరులను, వసతులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో సాఫ్ట్‌వేర్ పార్క్‌ను ఏర్పాటుచేసేందుకు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా పూర్తి సహకారం అందించాలని కోరారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఒక శిక్షణా కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసి గోదావరి జిల్లాల విద్యార్థులకు సాంకేతిక అభివృద్ధిలో మెరుగైన శిక్షణను అందించాలన్నారు. తద్వారా నన్నయ విద్యార్థులు పెద్ద పెద్ద కంపెనీలలో ఉన్నతశ్రేణి ఉద్యోగాలను పొందగలరన్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఆఫ్ ఇండియాకు దేశంలో 60 కేంద్రాలున్నాయని, నన్నయలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల న్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ నన్నయ విశ్వవిద్యాలయం త్వరలో అవగాహన ఒప్పందం చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మల్లేశ్వరరావును వీసీ సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బట్టుగంగారావు, ప్రిన్సిపాల్స్ వి.పెర్సిస్, కె.రమణేశ్వరి, డీన్ వై.శ్రీనివాసరావు అధ్యాప కులు డి.జ్యోతిర్మయి,కె.నూకరత్నం, కె.వి.స్వామి, కె.దీప్తి, ఎన్.ఉదయ్‌బాస్కర్, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 18 December 2020
https://epaper.andhrajyothy.com/c/5711307

## 'నన్నయ'లో సాఫ్ట్‌వేర్ పార్కు

**రాజానగరం:** నన్నయ యూనివర్సిటీలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఏర్పాటు చేసేందుకు అవసరమైన సదుపాయాలను సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ ఏవీ మల్లేశ్వరరావు పరిశీలించారు. గురువారం యూనివర్సిటీని సందర్శించిన ఆయనకు ఇక్కడ ఉన్న మౌలిక సదుపాయాల గురించి వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలపై విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవసరమైన పూర్తి సహకారాన్ని యూనివర్సిటీ ద్వారా అందజేస్తామన్నారు. సాఫ్ట్‌వేర్ పార్కుకు దేశంలో 60 కేంద్రాలు ఉన్నాయన్నారు. త్వరలో 'నన్నయ' కూడా మరొకటి కానుందన్నారు. ఇందుకు అవగాహన ఒప్పందాలు కూడా త్వరలోనే చేసుకుంటామని వీసీ తెలిపారు. ఈ సందర్భంగా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ మల్లేశ్వరరావును దుశ్శాలువాతో సన్మానించారు.

సాక్షి Fri, 18 December 2020
https://epaper.sakshi.com/c/571049

## రేపు ఏపీ సెట్

**రాజానగరం:** ఏపీ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్)-2020 ఆదివారం జరగనుంది. దీనికి గైట్ ఇంజినీరింగ్ కాలేజీ (ఎన్‌హెచ్-16, రాజానగరం), బీవీసీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ (పాలచర్ల), రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేఆర్ వుమెన్స్ కళాశాల, ఎస్‌కేవీటీ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య డిగ్రీ కాలేజీ ఫర్ వుమెన్‌తో పాటు సూరంపాలెంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో నాలుగు (ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ, ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ, ఆదిత్య ఫార్మసీ కాలేజీ) కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ 11 కేంద్రాల్లోనూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు వీలుగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. ఏపీ సెట్ చీఫ్ సూపరింటెండెంట్లతో వర్సిటీలో శుక్రవారం సమావేశమైన ఆయన పరీక్ష నిర్వహణపై సమీక్షించారు. పరీక్షలకు 5,980 మంది హాజరు కానున్నారని, అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ముందుగానే చేరుకోవాలని సూచించారు. కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో ఏపీ సెట్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కేఎస్ రమేష్, అసిస్టెంట్ రీజినల్ కో ఆర్డినేటర్ ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 19 December 2020
https://epaper.sakshi.com/c/571297

## కొవిడ్ నిబంధనలతో ఏపీ సెట్

దివాన్‌చెరువు, డిసెంబరు 18: ఏపీ సెట్‌ను కొవిడ్ నిబంధనలు పాటిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు సూచించారు. ఏపీ సెట్ చీఫ్ సూపరింటెండెంట్‌ల సమావేశం విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఏపీసెట్ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 5980 మంది విద్యార్థులు సెట్ రాస్తారని, 11 కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వాటిలో గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పాలచర్లలోని బీవీసీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్.కె.ఆర్ మహిళా కళాశాల, ఎస్.కె.వి.టి కళాశాల, ఆదిత్య కళాశాల రాజమహేంద్రవరంలో రెండు, సూరంపాలెం ఆదిత్య కళాశాలలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఏపీ సెట్ ప్రాంతీయ కోఆర్డినేటర్ కె.శ్రీరమేష్, సహాయ ప్రాంతీయ కోఆర్డినేటర్ ఎస్.రామకృష్ణ, చీఫ్ సూపరింటెండెంట్, పరిశీలకులు పాల్గొన్నారు.



సెట్‌పై చర్చిస్తున్న వీసీ జగన్నాథరావు

ఆంధ్రజ్యోతి Sat, 19 December 2020
https://epaper.andhrajyothy.com/c/57137349

## ముగిసిన అంతర్జాతీయ సదస్సు

దివాన్‌చెరువు, డిసెంబరు 18: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, గిరిజన కేంద్ర విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వర్చువల్ టీచింగ్ సవాళ్లపై నిర్వహించిన అంతర్జాతీయ సమావేశం శుక్రవారంతో ముగిసింది. మూడు రోజులపాటు ఈ సమావేశం జరిగింది. దీనికి కన్వీనర్‌గా ఆర్.ఎస్. వరహాలదొర, కో కన్వీనర్‌గా రాజామణి వ్యవహరించారు.

ఆంధ్రజ్యోతి Sat, 19 December 2020
https://epaper.andhra

ఈనాడు
epaper.eenadu.net

## 11 కేంద్రాల్లో ఏపిసెట్: వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ఏపీ సెట్- 2020కు జిల్లావ్యాప్తంగా 5,980 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు పేర్కొన్నారు. ఏపీ సెట్ చీఫ్ సూపరింటెండెంట్ల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈనెల 20న మొత్తం 11 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఆచార్య కె. శ్రీరమేష్, ఎస్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- నన్నయ, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాల సంయుక్త ఆధ్వర్యంలో 'గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వర్చువల్ టీచింగ్-సవాళ్లు' అంశంపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఈ కాన్ఫరెన్స్ శుక్రవారం ముగిసింది

Date : 19/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## 20న ఎపి సెట్

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

ఎపి స్టేట్ (స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్) 2020 పరీక్షలను ఈ నెల 20 నిర్వహిస్తున్నట్టు ఆదికవి నన్నయ యూనివర్శిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఎపి సెట్ చీఫ్ సూపరింటెండెంట్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 5980 మంది విద్యార్థులు సెట్ రాస్తారని చెప్పారు. జిల్లాలో 11 పరీక్షా కేంద్రాల ద్వారా ఎపి సెట్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. దీనిలో గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, బివిసి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ పాలచర్ల, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి ఎస్‌కెఆర్ ఉమెన్స్ కాలేజ్, ఎస్‌కెటి కాలేజ్, రాజమండ్రి, సూరంపాలెంలోని ఆదిత్య కళాశాలలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సూచించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలియజేశారు అభ్యర్థులు కరోనాపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజాశక్తి Sat, 19 December 2020
epaper.prajasakti.com/c/57137964

## 'నన్నయ'లో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కంబాలచెరువు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్టు ఆ సంఘ జిల్లా కన్వీనర్ ఆశిష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. యూనివర్సిటీల్లోని వసతి గృహాలు ప్రారంభించి, కోవిడ్ నిబంధనల ప్రకారం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. బోధన, బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయకు ప్రత్యేక బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ధర్నాలో సంఘ నగర కార్యదర్శి సాయి, సత్య, శంకర్, సంతోష్, అఖిల్, సూర్య, సతీష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

సాక్షి Sat, 19 December 2020
https://epaper.sakshi.com/c/57137286

ఈనాడు
epaper.eenadu.net

## సమస్యలపై గళం

రాజానగరం: రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పీజీ అడ్మిషన్ల ప్రక్రియ వెంటనే చేపట్టి, ఆయా చోట్ల నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆశిష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నన్నయ విశ్వవిద్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బోధన, బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గవర్నర్ జోక్యం చేసుకొని వర్సిటీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు సాయి, సత్యసాయి, శంకర్, సంతోష్, అఖిల్, సూర్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Date : 19/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

# 22న 'నన్నయ'లో జాతీయ వెబినార్: వీసీ

దివాన్‌చెరువు, డిసెంబరు19: జాతీయ గణితశాస్త్ర దినోత్సవం సందర్భందగా ఈనెల 22న రీసెంట్ అడ్వాన్స్‌స్ ఇన్ మేథమెటికల్ సైన్సెస్ అనే అంశంపై జాతీయ వెబినార్ నిర్వహిస్తున్నట్టు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ వెబినార్‌ను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.స్వామి, కె.రేవతి, టి.శ్రీనివాసరావు, వి.మల్లిప్రియ, కె.గీతాలక్ష్మి, ఎల్.సుజాత పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

### బాక్సింగ్ పోటీల విజేతకు వీసీ అభినందన

జిల్లాలో జరిగిన థాయ్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణపతకాన్ని సాధించిన నన్నయ వర్సిటీ విద్యార్థిని ఎం.తులసిని వీసీ జగన్నాథరావు అభినందించారు. రాజనీతిశాస్త్ర విభాగానికి చెందిన తులసి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినిని రిజిస్ట్రార్ బట్టుగంగారావు, రాజనీతిశాస్త్ర విభాగం సమన్వయకర్త ఎస్.రాజశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

### అందరికీ ఉన్నతవిద్య అందించాలి

నాణ్యమైన ఉన్నతవిద్యను అందరికీ అందించాలని, విజ్ఞానవంతమైన ఆలోచనలతో సుస్థిరమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వీసీ జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం రాష్ట్ర ఉన్నత విద్య నిష్పత్తిలో స్థూల నమోదు మెరుగుదల కోసం విధానాలు-వ్యూహాలు అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. వర్సిటీ ఐక్యూఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం 33 శాతంగా ఉన్న ఉన్నత విద్యను 50నుంచి 70శాతం పెంచాలనే లక్ష్యంతో జాతీయ విద్యా విధానం, రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నాయన్నారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఉన్నతవిద్యలో నాణ్యతాప్రమాణాలను పెంచాలన్నారు. గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య టీవీ కట్టమణి మాట్లాడుతూ నూతన విద్యావిధానంతో ఉన్నతవిద్యలో కొత్తమార్పులు వస్తాయన్నారు. గిరిజన, గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులను ఉన్నతవిద్యలోకి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఐక్యూఏసీ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.శ్రీరమేష్, కార్యనిర్వాహక కోఆర్డినేటర్ కేవీ స్వామి, రాష్ట్ర ఉన్నతవిద్యా మండలి వైస్ చైర్‌పర్సన్ ఆచార్య టి.లక్ష్మమ్మ, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ప్రిన్సిపాల్ ఎస్.సత్తిరాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 20 December 2020
https://epaper.andhrajyothy.com/c/57162813

ఈనాడు
epaper.eenadu.net

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** విజ్ఞానవంతమైన ఆలోచనలతో దేశ సుస్థిర అభివృద్ధి జరుగుతుందని నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు పేర్కొన్నారు. ఉన్నతవిద్య-అభివృద్ధికి విధానాలు, వ్యూహాలు అనే అంశంపై విశ్వవిద్యాలయంలో శనివారం ఐక్యూఏసీ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించారు.

★ 22న విశ్వవిద్యాలయంలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మ్యాథమెటికల్ సైన్సెస్ అనే అంశంపై జాతీయ వెబ్‌నార్ జరుగుతుందని వీసీ తెలిపారు.

### బాక్సింగ్ పోటీల్లో నన్నయ విద్యార్థినికి స్వర్ణం

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** జిల్లాస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీల్లో నన్నయ విశ్వవిద్యాలయంలో రాజనీతిశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థిని ఎం.తులసి స్వర్ణ పతకాన్ని సాధించినట్లు రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు తెలిపారు. వీసీ ఆచార్య జగన్నాథరావు విద్యార్థినికి ప్రశంసాపత్రం ఇచ్చి సత్కరించారు.

Date : 20/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 07

### ఉన్నత విద్యతో విజ్ఞానవంతమైన సమాజం

రాజానగరం: ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందని, తద్వారా దేశాభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఇంటర్నెల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య నిష్పత్తిలో స్థూల నమోదు మెరుగదల కోసం విధానాలు వ్యూహాలు' అనే అంశం పై శనివారం ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ ఆచార్య టీవీ.కట్టమణి మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యలో నూతన మార్పులు వస్తాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కేఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### 22న నేషనల్ వెబినార్

జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 22న నన్నయ యూనివర్సిటీలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మేథమెటికల్ సైన్సెస్' అనే అంశంపై నేషనల్ వెబినార్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు విడుదల చేశారు.

సాక్షి Sun, 20 December 2020
https://epaper.sakshi.com/c/57

# నన్నయ విద్యార్థినికి స్వర్ణ పతకం



**రాజానగరం, ప్రభ న్యూస్:** నన్నయ విశ్వవిద్యాలయం లో రాజనీతి శాస్త్రం విభాగానికి చెందిన విద్యార్థిని ఎం. తులసి తూర్పు గోదావరి జిల్లా(థాయ్) బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథ రావు, రిజిస్టార్ బట్టు గంగారావు, రాజనీతి శాస్త్ర విభాగ సమన్వయకర్త ఎన్. రాజశేఖర్ తులసిని అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో అనేక స్వర్ణ పతకాలు సాధించాలని ఆశీర్వదించారు.

ఆంధ్రప్రభ Sun, 20 December 2020
https://epaper.prabhanews.com/c/57162931

ఈనాడు
epaper.eenadu.net



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

## ఏపీ సెట్‌కు 4,454 మంది హాజరు

**రాజానగరం:** ఏపీ సెట్- 2020ను ఆదివారం నిర్వహించారు. 5,980 మంది దరఖాస్తు చేసుకోగా 4,454 మంది హాజరైనట్లు నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సెట్ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ ఆచార్య కె.శ్రీరమేష్, సహాయ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ ఎస్.రామకృష్ణ, ప్రిన్సిపల్ ఎస్.టేకి తదితరులు పాల్గొన్నారు.

Date : 21/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## ప్రశాం

రాజానగ
ఏపీ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్) ప్రశాంతంగా జరిగింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జరిగిన ఈ పరీక్షకు 5,980 మంది దరఖాస్తు చేసుకోగా 4,454 మంది మాత్రమే హాజరయ్యారు. 1,526 మంది గైర్హాజరయ్యారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో 720 మందికి గాను 524 మంది, పాలచర్ల బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో 500 మందికి 376, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో 800 మందికి 613, ఎస్‌కేఆర్ వుమెన్స్ కళాశాలలో 500 మందికి 386, ఎస్‌కేవీటీ కళాశాలలో 500 మందికి 376, ఆదిత్య డిగ్రీ కాలేజీలో 250 మందికి 187, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో 250 మందికి 198, సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 720 మందికి 526, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 800 మందికి 596, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 470 మందికి 347, ఆదిత్య ఫార్మసీ కళాశాలలో 470 మందికి గాను 330 మంది పరీక్ష రాశారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పరీక్షను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు పరిశీలించారు.

సాక్షి Mon, 21 December 2020
https://epaper.sakshi.com/c/57180105

## ఏపీ సెట్ పరీక్షకు 4,454 మంది హాజరు

దివాన్‌చెరువు, డిసెంబరు 20: ఏపీ సెట్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 4,454 మంది విద్యార్థులు హాజరయ్యారని నన్నయ వీసీ మొక్కా జగన్నాథరావు తెలిపారు. 5,980 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 1526 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని చెప్పారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కేంద్రాన్ని ఆదివారం వీసీ పరిశీలించారు. ఏపీ సెట్ ప్రాంతీయ కోఆర్డినేటర్ కె.శ్రీరమేష్, సహాయ ప్రాంతీయ కోఆర్డినేటర్ ఎస్.రామకృష్ణ, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, యూజీసీ పరిశీలకులు మనోజ్ సిన్హా, గోపాల్‌మీనా పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 21 December 2020
https://epaper.andhrajyothy

## 'నన్నయ' బ్లడ్ డోనర్ హబ్ ప్రారంభం




బ్లడ్ డోనర్ యాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

**రాజానగరం:** ప్రమాదాల బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడేందుకు 'బ్లడ్ డోనర్ మెబైల్ యాప్, వెబ్ సైట్'లు ఉపయోగపడతాయని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాథరావు అన్నారు. ఇంతవరకు ఏ యూనివర్సిటీలోనూ లేని విధంగా 'నన్నయ'లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బ్లడ్ డోనర్ మెబైల్ యాప్, వెబ్ సైట్‌లతో కూడిన 'బ్లడ్ డోనర్ హబ్' ని సీఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం ఆయన ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలసిన వారు వీటి ద్వారా నేరుగా డోనర్లను సంప్రదించి రక్తదానం చేయవచ్చన్నారు. బ్లడ్ డోనర్ హబ్‌లో ఇంతవరకు 6వేల మంది రక్తదానం చేసేందుకు సంసిద్ధతను తెలియజేశారన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. కెజియా రాణి ప్రోత్సాహంతో బ్లడ్ డోనర్ యాప్, వెబ్ సైట్‌లను రూపొందించిన బిటెక్ ఫైనలియర్ విద్యార్థులు గోపాల్, వినోద్, నీరజ్, తన్విత‌లను ఈ సందర్భంగా వీసీ అభినందించారు. డాక్టర్ బి. కెజియారాణి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 22 December 2020
https://epaper.sakshi.com/c/571973

## సంక్షేమ పథకాల అమలులో సీఎం ఆదర్శం



కేక్ కట్ చేస్తున్న 'నన్నయ' వీసీ జగన్నాథరావు

**రాజానగరం:** దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. వర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో బోధనేతర సిబ్బంది ఆధ్వర్యాన సీఎం పుట్టిన రోజును సోమవారం వేడుకగా జరుపుకొన్నారు. కేక్ కట్ చేసి 'హేపీ బర్త్ డే సీఎం సార్' అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. వీసీ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే సీఎం పదవి చేపట్టి, ప్రజారంజరక పాలనను జగన్ అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో పాటు విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో దూసుకుపోతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆయనతో పాటు అందరం సమష్టి కృషి చేయాలని అన్నారు.

సాక్షి Tue, 22 December 2020
https://epaper.sakshi.com/c/57203412




బ్లడ్ డోనార్ మొబైల్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

## 'నన్నయ'లో బ్లడ్ డోనార్ హబ్ ప్రారంభం

దివాన్‌చెరువు, డిసెంబరు 21: నన్నయ విశ్వవిద్యాలయంలో బ్లడ్ డోనార్ హబ్‌ను ప్రారంభించినట్టు ఉప కులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలో భాగంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బ్లడ్ డోనార్ మొబైల్ యాప్, వెబ్‌సైట్‌లను ఆయన ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బి.కెజియారాణి, అధికారులు వి.పెర్సిస్, కె.సుబ్బారావు, వై.శ్రీనివాసరావు, జగన్మోహనరెడ్డి, మట్టారెడ్డి, ఉదయభాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గౌతమ్, మనోహర్ ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 22 December 2020
https://epaper.andhrajyothy.com/

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయలో బ్లడ్ డోనర్ హబ్ ప్రారంభం

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా నన్నయ విశ్వవిద్యాలయంలో బ్లడ్ డోనర్ హబ్‌ను ప్రారంభించామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు.

Date : 22/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

## గణితం శాస్త్రాలకు తల్లి వంటిది

రాజానగరం: ఎంతో విస్తృత పరిధి, ప్రాధాన్యం కలిగివున్న గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. శ్రీనివాస్‌రామానుజన్ అయ్యర్ జయంతిని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మేథమెటికల్ సైన్సెస్' అనే అంశంపై యూనివర్సిటీలో మంగళవారం నేషనల్ వెబినార్ నిర్వహించారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశానికి గణిత శాస్త్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. సైన్స్, ఆర్ట్స్, ఎడ్యుకేషన్ వంటి అన్ని శాస్త్రాలలో గణిత శాస్త్రం విశిష్ట పాత్రను పోషిస్తుందన్నారు. రామానుజన్ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం అధ్యాపకుడు ఆచార్య కె.కేశవరెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ అధ్యాపకుడు ఆచార్య జి. నానాజీరావు మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని తెలియజేశారు. డాక్టర్ రేవతి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య గంగారావు, డాక్టర్ టి. శ్రీనివాసరావు, డాక్టర్ మల్లిప్రియ, కె. గీతాలక్ష్మి, డాక్టర్ ఎల్.సుజాత పాల్గొన్నారు.

సాక్షి Wed, 23 December 2020
https://epaper.sakshi.com/c/57230504

## 'డయల్ ఆఫ్ నన్నయ' ఏర్పాటు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ, అధికారులు

దివాన్‌చెరువు, డిసెంబరు 22 : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని సులభంగా తెలిపేందుకు డయల్ ఆఫ్ నన్నయ టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేశామని ఉప కులపతి మొక్కా జగన్నాథరావు తెలిపారు. డయల్ ఆఫ్ నన్నయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విశ్వ విద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై వివరాలు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబరు 1800 891 1801 ద్వారా విశ్వ విద్యాలయ సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డయల్ ఆఫ్ నన్నయ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతినెలా మూడో గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విశ్వవిద్యాలయ అధికారులంతా కార్యక్రమానికి హాజరవుతారన్నారు. విద్యార్థులు, అనుబంధ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు ఎవరైనా టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్‌చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావును వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి. వి.పెర్సిస్, కె.రమణేశ్వరి, డీన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 23 December 2020
https://epaper.andhrajyothy.com/c/57223891

ఈనాడు
epaper.eenadu.net

## 'డయల్ అప్ నన్నయ'తో సమాచారం: వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని విద్యార్థులు తెలుసుకునేందుకు 'డయల్ అప్ నన్నయ' పేరుతో మంగళవారం నుంచి కొత్త ప్రోగ్రాంను ప్రారంభించామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. 1800 891 1801 కు ఫోన్ చేసి సందేహాలు, సమస్యలపై అధికారులతో మాట్లాడవచ్చన్నారు. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సంప్రదించవచ్చని, ప్రతి నెలలో మూడో గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వర్సిటీ అధికారులు కూడా అందుబాటులో ఉంటారన్నారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు, ప్రిన్సిపల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.వి.పెర్సిస్, డా. రమణేశ్వరి, డీన్‌లు డా.ఎ.మట్టారెడ్డి, డా.ఎం.కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

Date : 23/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## 'నన్నయ'లో టోల్ ఫ్రీ ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని సులభంగా తెలియజేసేందుకు 'డయల్ అప్ నన్నయ' టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక విశ్వవిద్యాలయం ఇసి హాలులో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. డయల్ అప్ నన్నయ టోల్ ఫ్రీ నెంబర్ 1800 891 1801 ద్వారా విశ్వవిద్యాలయ సమాచారాన్ని ఉచితంగా తెలిసుకోవచ్చన్నారు. ప్రతి శనివారమూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డయల్ అప్ నన్నయ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మంచెం శ్రీనివాసరావును విసి అభినందించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రినిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ వి.పెర్సిస్, డాక్టర్ కె.రమణేశ్వరి, డీన్స్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ ఎం.కమలకుమారి, డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.కెజియారాణి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.లింగారెడ్డి, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ బి.రామ్ గోపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Wed, 23 December 2020
epaper.prajasakti.com/c/57

# సామాజిక ఆర్థిక అంశాలపై సర్వే

● నన్నయ ఉపకులపతి ఎం. జగన్నాథరావు



సర్వే నివేదికను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, డిసెంబరు 23: రాజమహేంద్రవరంలోని తుమ్మలావ ప్రాంతంలో ప్రజల సామాజిక ఆర్థికాంశాలపై సర్వే నిర్వహించినట్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాధరావు తెలిపారు. విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించామన్నారు. సర్వే నివేదికను బుధవారం వీసీ ఆవిష్కరించి వివరాలు తెలిపారు. విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు ఎస్.టేకి, సాహిత్యవేత్త సన్నిదానంశాస్త్రి సంయుక్త ఆధ్వర్యంలో సర్వే చేపట్టారన్నారు. సర్వే నివేదిక ప్రకారం ఈ వీధిలో బాల బాలికలు సమానంగా ఉండటం అబివృద్ధికి చిహ్నమని చెప్పారు. అక్షరాస్యులు 85శాతం మంది ఉన్నారని, ఉన్నతవిద్యను అభ్యసించేవారు అధికంగా ఉన్నారన్నారు. ఇంకా ఈ సర్వేకు సంబంధించి పలు విషయాలు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ప్రిన్సిపాల్ ఎస్.టేకి, అధ్యాపకులు ఎం.రమేష్, ఎస్. ఉదయభాస్కర్, పద్మవల్లి, ఆలాస్‌జాయ్, రవిశంకర్, రాజు, లయన్స్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శ్రీలక్ష్మీప్రసాద్, నన్నయ లీగల్ అధికారి నందెపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 24 December 2020
https://epaper.andhrajyothy.com/c/57252468

ఈనాడు
epaper.eenadu.net

# సామాజిక నివేదిక ఆవిష్కరణ



సర్వే రిపోర్టును ఆవిష్కరిస్తున్న వీసీ

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు ఎస్. టేకి, సాహిత్యవేత్త సన్నిదానం శాస్త్రి సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సామాజిక, ఆర్థిక విశ్లేషణ చేపట్టి రూపొందించిన సర్వే నివేదికను బుధవారం నన్నయలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య ఎమ్. జగన్నాథరావు ఆవిష్కరించారు.

⚬ అమెరికన్ అసోసియేషన్ ప్రొఫెషనల్ జియాలజిస్టు స్టూడెంట్ ఛాప్టర్‌ను విశ్వవిద్యాలయంతో అనుసంధానం చేసేందుకు కృషి చేస్తానని స్వామి రామానం తీర్థ్ మరఠ్వాడా యూనివర్శిటీ వి విద్యాలయ జియాలజీ ఆచార్యు ఎస్. కె. జి. కృష్ణమాచారి తెలిపార మహారాష్ట్రలోని నాందేడ్‌లో గ స్వామి రామానంద్ తీర్థ్ మ ట్వాడా యూనివర్శిటీలో జియాల ఆచార్యుడు బుధవారం నన్న విశ్వవిద్యాలయాన్ని సందర్శిం మాట్లాడారు.

Date : 24/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

# తుమ్మలోవ సర్వే నివేదిక ఆవిష్కరణ



తుమ్మలోవ సర్వే నివేదికను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు తదితరులు

రాజానగరం: రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ ప్రాంతానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక అంశాలపై తయారు చేసిన నివేదికను ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు బుధవారం ఆవిష్కరించారు. యూనివర్సిటీ పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, సాహితీవేత్త సన్నిధానం శాస్త్రి సంయుక్తంగా తుమ్మలోవలో సర్వే చేసి ఈ నివేదికను రూపొందించారు. ఆ ప్రాంతంలో ఆడ, మగ, యువత సమానంగా ఉండటం ఆర్థికాభివృద్ధికి చిహ్నమని వీసీ తెలిపారు. అక్షరాస్యులు 85 శాతం ఉండటంతో పాటు ఉన్నత విద్యను అభ్యసించే వారు అధికంగా ఉన్నారన్నారు. అక్కడి ప్రజలు కష్టపడే తత్వం, పిల్లలను విద్యా, ఉద్యోగాలలో ప్రావీణ్యులను చేయడంలో ముందున్నారన్నారు. పరిసరాల పరిశుభ్రత, హరిత వనాల పెంపకం బాగున్నాయని తెలిపారు. సర్వే చేసి నివేదిక రూపొందించిన ఆ ఇద్దరినీ వీసీ, రిజిస్ట్రార్‌లు అభినందించారు.

సాక్షి Thu, 24 December 2020
https://epaper.sakshi.com/c/57254817

## సామాజిక సర్వే రిపోర్టును ఆవిష్కరించిన విసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు ఎస్.టేకి, సాహిత్యవేత్త సన్నిదానం శాస్త్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక తుమ్మలోవ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సామాజిక, ఆర్థిక విశ్లేషణ చేపట్టారని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం సర్వే రిపోర్టును విసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ సర్వే రిపోర్ట్ ప్రకారం ఈ వీధిలో మగ, ఆడపిల్లలు సమానంగా ఉండటం అభివృద్ధికి చిహ్నమని అన్నారు. అక్షరాస్యులు 85 శాతం మంది ఉన్నట్లు చెప్పారు. ఉన్నత విద్యనభ్యసించే వారు అధికంగా ఉన్నారని తెలిపారు. కష్టపడే తత్వం, పిల్లలను విద్య, ఉద్యోగాల్లో ప్రావీణ్యులను చేయడం వంటి విషయాల్లో ముందున్నారని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలను పెంచడం వంటి కార్యక్రమాలు చేస్తుంటారని తెలిపారు. సన్నిదానం శాస్త్రి ఈ వీధిని దత్తత తీసుకొని సామాజిక అభివృద్ధికి తోడ్పాటునందించడం పట్ల అభినందనలు తెలియజేశారు. సర్వేలో గుర్తించిన అంశాలను సమస్యలను నివృత్తి చేసుకుంటూ, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ సామాజిక సర్వే నిర్వహించిన ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ ఎం.రమేష్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ లయన్స్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీలక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.టేకి, లీగల్ ఆఫీసర్ ఎస్.నాగేంద్రరావు, డాక్టర్ ఎన్.ఉదయ్‌భాస్కర్, డాక్టర్ ఎం.రమేష్, డాక్టర్ పద్మవల్లి, డాక్టర్ ఆలాస్ జాయ్, రవిశంకర్, ఐఎస్ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Thu, 24 December 2020
epaper.prajasakti.com/c/57254721

## నన్నయ విసిని కలిసిన ఆచార్య కృష్ణమాచారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహారాష్ట్రలోని నాందేడ్‌లో స్వామి రామానంద్ తీర్థ మరత్వాడా యూనివర్సిటీకి చెందిన జువాలజీ ఆచార్యుడు ఎస్‌కెజి.కృష్ణమాచారి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును బుధవారం కలిశారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రముఖ జువాలజీ ఆచార్యులు మొక్కా జగన్నాథరావు నన్నయ విశ్వవిద్యాలయం విసిగా బాధ్యతలు నిర్వహిస్తూ విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగా అభివృద్ధి పథంలో నడిపించడం హర్షణీయమని కృష్ణమాచారి అన్నారు. ఈకార్యక్రమంలో ఐక్యూఎసి ఎగ్జిక్యూటివ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కెవి.స్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి Thu, 24 December 2020
epaper.prajasakti.com/c/572

## నన్నయ వీసీని కలిసిన ఆచార్యుడు కృష్ణమాచారి

దివాన్‌చెరువు, డిసెంబరు 23 : నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావును మహారాష్ట్ర నాందేడ్‌లోని స్వామిరామానంద్ తీర్థ మరత్వాడా విశ్వవిద్యాలయం జియాలజీ ఆచార్యుడు ఎస్.కె.జి. కృష్ణమాచారి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీని కృష్ణమాచారి అభినందించారు. స్వామీరామానంద్ తీర్థ మరత్వాడా విశ్వవిద్యాలయంలో ఉన్న అమెరికన్ అసోసియేషన్ ప్రొఫెషనల్ జియాలజిస్టు స్టూడెంట్ చాప్టర్‌ను నన్నయ విశ్వవిద్యాలయంలో అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ కె.వి.స్వామి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 24 December 2020
https://epaper.andhrajyothy.co

# విద్యా వ్యవస్థలో మార్పునకు ఇదే సమయం




లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ సీడీలను ఆవిష్కరిస్తున్న ఆచార్య హేమచంద్రారెడ్డి

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి
- 'నన్నయ'లో లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రారంభం

రాజానగరం: ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు, విద్యా వ్యవస్థలో మార్పునకు ఇదే చక్కని సమయమని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఏకేఎన్‌యూ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో మార్పునకు నూతన జాతీయ విద్యా విధానం దోహదపడుతుందని భావిస్తున్నామన్నారు. మూడేళ్ల డిగ్రీ చదువుతో పాటు నాలుగో ఏడాది రీసెర్చ్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యా ప్రమాణాల్లో నాణ్యత పెరగాలని, బోధన విద్యార్థులను ప్రభావితం చేయాలని, వారికి ఉద్యోగ, ఉపాధి భరోసా కల్పించే విధంగా ఉండాలని అన్నారు. ఉద్యోగాల కోసం రాజకీయ నాయకుల వద్దకు వెళ్లే పరిస్థితులు మారాలని చెప్పారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత వర్సిటీని విద్యాపరంగా అభివృద్ధి చేస్తున్నారని, ఎక్కువ వెబినార్లు నిర్వహించి కోవిడ్ సమయంలో విజ్ఞానం వికసింపజేశారని అభినందించారు. వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ, సాంకేతిక విద్యాభివృద్ధికి కోవిడ్ చక్కని అవకాశాన్ని కల్పించిందని, భవిష్యత్తులో ఆన్‌లైన్ విద్యకు అధిక ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా అన్ని డిగ్రీ కోర్సుల పాఠ్యాంశాలను వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అనంతరం ఆచార్య హేమచంద్రారెడ్డిని సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, సీడీసీ డీన్ డాక్టర్ ఎం.కమలకుమారి, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 29 December 2020
https://epaper.sakshi.com/c/57360541

## ఉన్నత విద్య మార్పునకు ఇదే సమయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలోని ఉన్నత విద్యలో నాణ్యతను పెంచేందుకు, విద్యా వ్యవస్థ మార్పునకు ఇదే చక్కని సమయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'ఎకెఎన్‌యు లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సిడిలను, యూనివర్సిటీ వన్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్టు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విసి జగన్నాథరావు మాట్లాడారు. హేమచంద్రరెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, సిడిసి డీన్ డాక్టర్ ఎం.కమలకుమారి, ఫ్యాకల్టీ అసోసియేట్ డాక్టర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి Tue, 29 December 2020
epaper.prajasakti.com/c/57

ఈనాడు
epaper.eenadu.net

## ఉన్నత విద్యలో నాణ్యత పెంపునకు సమయమిదే..: హేమచంద్రారెడ్డి

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ఉన్నత విద్యలో నాణ్యత పెంచేందుకు, వ్యవస్థ మార్పునకు ఇదే చక్కని సమయమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి పేర్కొన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో సోమవారం కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకేఎన్‌యూ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సీడీలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వీసీ జగన్నాథరావు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం విద్యాపరంగా అభివృద్ధి చెందుతోందని అభినందించారు. రిజిస్ట్రార్ గంగారావు, ఆచార్యులు కమలకుమారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య హేమచంద్రారెడ్డి, వీసీ తదితరులు

Date : 29/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## నన్నయలో 30న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ఉభయగోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ ప్రవేశాలకు ఈ నెల 30న ప్రత్యేక కేటగిరీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని వీసీ జగన్నాథరావు తెలిపారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్యాప్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. జనవరి 2న స్పోర్ట్స్, ఫిజికల్, విజువల్ హ్యాండీక్యాప్డ్ కేటగిరీకి చెందిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

- **ఈ నెల 30 నుంచి జనవరి 2 వరకు వెబ్ ఆప్షన్లు ఓపెన్:** నన్నయ సెట్‌కు సంబంధించి వెబ్ ఆప్షన్లు ఈ నెల 30నుంచి జనవరి రెండో తేదీ వరకు ఓపెన్‌లో ఉంటాయని, అభ్యర్థులు వారి ర్యాంకు ఆధారంగా ఎంచుకోవచ్చని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య జగన్నాథరావు తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.aknu.edu.inను సందర్శించాలన్నారు.

Date : 29/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 01

## రేపు 'నన్నయ'లో స్పెషల్ కౌన్సెలింగ్

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఈ నెల 30న స్పెషల్ కేటగిరీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. వర్సిటీ వీసీ ఆచార్య ఎం. జగన్నాధరావు ఈ విషయం తెలిపారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్యాప్ కేటగిరీ అభ్యర్థులు తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. జనవరి 2న స్పోర్ట్సు, దివ్యాంగులకు కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30 నుంచి జనవరి 2 వరకు అభ్యర్థుల ర్యాంకుల ఆధారంగా వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు 'నన్నయ' వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించారు.

సాక్షి Tue, 29 December 2020
https://epaper.sakshi.com/c/57360601

# నన్నయకు ఐఎస్ఓ సర్టిఫికేషన్: వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజమహేంద్రవరం, డిశెంబరు 29, ప్రభాతవార్త



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టేండడేషన్ 9001-2015 సర్టిఫికేషన్ లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో ఐఎస్ సర్టిఫికేట్‌లను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ఓ సర్టిఫికేషన్ 2020 సంవత్సరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన గొప్ప విజయమన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరం లోనికి అడుగుపెట్టి 2021లో ఖచ్చితంగా నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్‌ను సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయం యొక్క నాణ్యత ప్రమాణాలకు ప్రతీకగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయ నాణ్యతతో పాటు ఉద్యోగ నాణ్యత, వ్యక్తిగత విలువలు పాటిస్తూ నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను సాధించిన విశ్వవిద్యాలయ ఐఎస్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ వి పేర్సిస్‌ను వారి బృందానిన వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌కు అందరూ ఎంతో సహకారాన్ని అందించారని వీసీ ఆచార్య జగన్నాథరావు 2020 నాటికి ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించాలనే టార్గెట్‌ను ఇచ్చి దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లును చేసి పూర్తిగా సహకరించారని దాని ఫలితంగానే ఆశించిన సమయంలో ఐఎస్ఓ సర్టిఫికేషన్‌ను సాధించగలిగామన్నారు. వీసీ ప్రోత్సాహంతో తక్కువ సమయంలో విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఐఎస్ఓ కోర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వి.పెర్సిస్, కోర్‌కమిటీ సభ్యులు డాక్టర్ కె.దీప్తి, డాక్టర్ సిహెచ్ ఎన్‌కె భవాని, ఎం.బాలకృష్ణ, గౌతం నాయుడు సన్మానించి శిక్షణ పూర్తిచేసుకున్న ఇంటర్నల్ ఆడిటర్లుకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు ఆచార్య టి.అశోక్, డా. టి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ అచార్య ఎస్ టేకి, డా. కె.రమనేశ్వరి, ఐ.క్యూ ఎసి ఎక్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.స్వామి పాల్గొన్నారు.

# నన్నయ విద్యార్థినికి రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో స్వర్ణపతకం



రాజమహేంద్రవరం, డిశెంబరు 29, ప్రభాతవార్త

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎం.తులసి రాష్ట్రస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణపతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తులసిని వీసీ సాలువాతో సన్మానించి స్వర్ణ పతకాన్ని, సర్టిఫికెట్టును అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తాడేపల్లి గూడెం మండలం బంగారు గూడెం గ్రామం నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన తులసి ఎంతో పట్టుదలతో థాయ్ బాక్సింగ్‌లో రాణిస్తుందనానరు. 27వతేదీన తుని పయకరావుపేటలో విశ్వవిద్యాలయం తరుపున తులసికీ కావాల్సిన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విశ్వవిద్యాలయం తరుపున తులసికి కావాల్సిన సహకారాన్ని అందిస్తామని వీసీ తెలిపారు. తులసిని ఆదర్శంగా తీసుకుని సమస్యలపై చూడకుండా లక్ష్యాలను సాధించాలన్నారు. తులసీకి మార్గనిర్దేశం చేస్తున్న పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రాజశేఖర్, కోచ్ బి.మధుకుమార్‌లను అభినందించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, మరియు

Wed, 30 December 2020
https://epaper.vaartha.com/c/57384311

## థాయ్ బాక్సింగ్‌లో 'నన్నయ' విద్యార్థికి స్వర్ణం



తులసిని అభినందిస్తున్న వీసీ ఆచార్య జగన్నాథరావు

రాజానగరం: రాష్ట్రస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి ఎం.తులసి స్వర్ణ పతకం కైవసం చేసుకుని, జాతీయ స్థాయికి అర్హత సాధించింది. ఈ నెల 27న పాయకరావుపేటలో జరిగిన పోటీల్లో ఆమె ఈ విజయం సాధించిందని వర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడేనికి చెందిన తులసి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చింది. చిన్నతనం నుంచీ బాక్సింగ్‌పై ఆసక్తి చూపిస్తూ పాఠశాల, కళాశాల స్థాయిల్లో పలు బహుమతులు అందుకుంది. జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేయాలనే ఆమె లక్ష్యసాధనకు అవసరమైన తోడ్పాటునందిస్తామని వీసీ పేర్కొన్నారు. తులసిని, ఆమెకు మార్గ నిర్దేశం చేస్తున్న అధ్యాపకులు డాక్టర్ ఎన్.రాజశేఖర్, కోచ్ బి.మధుకుమార్‌లను అభినందించారు.

సాక్షి Wed, 30 December 2020
https://epaper.sakshi.com/c/57381979

ఈనాడు
epaper.eenadu.net

## ● నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్‌వో గుర్తింపు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం), న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.వో 9001-2015 గుర్తింపు లభించినట్లు ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఐ.ఎస్.వో సర్టిఫికెట్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో 2021లో నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ సాధించాలని పిలుపునిచ్చారు. వివిధ అంశాలను ప్రామాణికంగా తీసుకుని సర్టిఫికేట్ ఇస్తారన్నారు. ఇందుకు కృషి చేసిన ఐఎస్‌వో కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్‌ను అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.గంగారావు, ప్రిన్సిపల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.రమజేశ్వరి, డా.కె.స్వామి పాల్గొన్నారు.



ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

ధరవరలు

Date : 30/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## 'నన్నయ'కు ఐఎస్ఓ సర్టిఫికేషన్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఒ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టేండడేషన్) 9001-2015 సర్టిఫికేషన్ లభించిందని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో ఐఎస్ఒ సర్టిఫికెట్లను విసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్ఒ సర్టిఫికేషన్ 2020లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన గొప్ప విజయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలోనికి అడుగుపెట్టి 2021లో కచ్చితంగా నాక్ గుర్తింపులో మంచి గ్రేడ్‌ను సాధించాలని తెలిపారు. విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలకు ప్రతీకగా ఐఎస్ఒ సర్టిఫికేషన్ ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయ నాణ్యతతో పాటు ఉద్యోగ నాణ్యత, వ్యక్తిగత వ్యక్తిగత విలువలు పాటిస్తూ నూతన సంవత్సరంలో మరింత అభివద్ధి సాధించాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి ఐఎస్ఒ సర్టిఫికేషన్ సాధించిన విశ్వవిద్యాలయ ఐఎస్ఒ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.పెర్సిస్‌ను వారి బందాన్ని విసి అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు మాట్లాడుతూ ఐఎస్ఒ సర్టిఫికేషన్‌కు అందరూ ఎంతో సహకారాన్ని అందించారని, నాక్ గుర్తింపునకు సహకరించాలని తెలిపారు. ఐఎస్ఒ కోర్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.పెర్సిస్ మాట్లాడుతూ విసి ఆచార్య జగన్నాథరావు 2020 నాటికి ఐఎస్ఒ సర్టిఫికేషన్ సాధించాలనే టార్గెట్‌ను ఇచ్చి దానికి కావల్సిన అన్ని ఏర్పాట్లనూ చేసి పూర్తిగా సహకరించారని దాని ఫలితంగానే ఆశించిన సమయంలో ఐఎస్ఒ సర్టిఫికేషన్‌ను సాధించగలిగామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఐఎస్ఒ కోర్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.పెర్సిస్, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కె.దీప్తి, డాక్టర్ సిహెచ్ఎస్.కె.భవాని, ఎం.బాలకృష్ణ, గౌతమ్ నాయుడు, ఇసి మెంబర్లు ఆచార్య టి.అశోక్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సి పల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.రమనేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి Wed, 30 December 2020
epaper.prajasakti.com/c/57383882

## 'నన్నయ'కు ఐఎస్ఓ గుర్తింపు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీకి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ) సర్టిఫికేషన్ లభించింది. వర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో దీనిని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు ఆవిష్కరించారు. ఇది 2020లో వర్సిటీ సాధించిన గొప్ప విజయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో 2021లో నాక్ గుర్తింపును కూడా సాధించాలని ఆకాంక్షించారు. యూనివర్సిటీ నాణ్యత ప్రమాణాలకు ప్రతీకగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ ఉంటుందన్నారు. దీనిని సాధించేందుకు కారకులైన ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఐఎస్ఓ కోర్ కమిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పెర్సిస్, సభ్యులు డాక్టర్ కె.దీప్తి, డాక్టర్ సీహెచ్ఎస్‌కే భవాని, ఎం.బాలకృష్ణ, గౌతమ్‌నాయుడులను సన్మానించి, శిక్షణ పూర్తి చేసుకున్న ఇంటర్నల్ ఆడిటర్లకు సర్టిఫికెట్లను అందజేశారు.

సాక్షి Wed, 30 December 2020
https://epaper.sakshi.com/c/57382022

## 'నన్నయ' విద్యార్థినికి స్వర్ణ పతకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థిని ఎం.తులసి రాష్ట్రస్థాయి థాయ్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణపతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తులసిని విసి ఘనంగా సత్కరించారు. స్వర్ణ పతకాన్ని, సర్టిఫికెట్‌ను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన తులసి ఎంతో పట్టుదలతో థాయ్ బాక్సింగ్‌లో రాణిస్తోందని తెలిపారు. విశ్వవిద్యాలయం తరపున ఆమెకు కావల్సిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

ప్రజాశక్తి Wed, 30 December 2020
epaper.prajasakti.com/c/57383868



ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన దినేష్ మణిసాయికి అభినందిస్తున్న వీసీ

## 'ప్రణాళికతోనే ఉన్నత లక్ష్యాల సాధన'

దివాన్‌చెరువు, డిసెంబరు 30: ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించాలని నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి మొక్కా జగన్నాథరావు కోరారు. బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ బి. కెజియారాణి కన్వీనర్‌గా కెరియర్ గైడెన్స్ అంశంపై వెబినార్ నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో నిరంతర సాధన ఉంటేనే గానీ ఉన్నత శిఖరాలను చేరుకో లేమన్నారు. రిసోర్స్‌పర్సన్లు ఎం.శ్రీరామ్, బి. కెజియారాణి పలు విషయాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల విద్యార్థి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీరు ఆర్.దినేష్ మణిసాయి ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పేరేడ్‌కు ఎంపికైనట్టు ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ బి.కెజియారాణి తెలిపారు. ఆ విద్యార్థిని వీసీ జగన్నాథరావు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు వి.మల్లిప్రియ, జె.రాజామణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 31 December 2020
https://epaper.andhrajyothy.cc

## డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ సెకండ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వీసీ ఆచార్య జగన్నాథరావు బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి 31,656 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయగా వారిలో 16,150 మంది (51 శాతం) ఉత్తీర్ణతను సాధించారు. పూర్తి వివరాలకు 'నన్నయ' వెబ్‌సైట్‌ని సందర్శించవచ్చు.

సాక్షి Thu, 31 December 2020
https://epaper.sakshi.com/c/574006

ఈనాడు
epaper.eenadu.net

## రిపబ్లిక్‌డే పరేడ్‌కు నన్నయ విద్యార్థి

**నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం):** ఢిల్లీలో నిర్వహించనున్న రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ విద్యార్థి ఆర్.దినేష్ మణిసాయి బుధవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లాడు. అతడిని వీసీ జగన్నాథరావు జ్ఞాపిక, దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దినేష్ ఆదిత్యలో డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు.

Date : 31/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

## ప్రీ రిపబ్లిక్ డే సెలక్షన్స్‌లో నన్నయ విద్యార్థి ఎంపిక



దినేష్‌ను సత్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుంచి ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ ఆర్.దినేష్ మణిసాయి ప్రీ రిపబ్లిక్ డే సెలక్షన్స్‌లో ఎంపికయ్యాడు. యూనివర్సిటీ స్థాయిలో హైదరాబాద్‌లో బుధవారం ఈ సెలక్షన్స్ నిర్వహించారు. ఢిల్లీలో జరిగే ఫైనల్ సెలక్షన్స్‌కు వెళ్తున్న సందర్భంగా దినేష్‌ను నన్నయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

సాక్షి Thu, 31 December 2020
https://epaper.sakshi.com/c/5740453

ఈనాడు
epaper.eenadu.net

**విద్యాపథం:** జనవరి 24న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హాజరయ్యారు. ఈ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Date : 31/12/2020
EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI )
PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

## నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలు

నన్నయ విశ్వవిద్యాలయం(రాజానగరం): ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిరంతర సాధనతోనే ఉన్నత శిఖరాలను చేరుకోగలమని నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. 'కెరియర్ గైడెన్స్' అంశంపై ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వెబినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కోఆర్డినేటర్‌గా డా.బి.కెజియారాణి వ్యవహరించారు. నన్నయ వర్సిటీ డిగ్రీ రెండో సెమిస్టర్ (రెగ్యులర్) పరీక్షల ఫలితాలను వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు బుధవారం విడుదల చేశారు. ఉభయగోదావరి జిల్లాలవ్యాప్తంగా మొత్తం 31,656 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 16,150 మంది ఉత్తీర్ణులయ్యారు.

Date : 31/12/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07